ॐ

ఓం శ్రీ సాయిరామ్

# శ్రీ సాయి సుధా మాధురి

పద్దెనిమిదవ భాగము

( 558 గేయములు )


రచన

**ఎ.వి.యస్. రాజు**

ఛైర్మన్

నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

నాగార్జున హిల్స్, హైదరాబాద్



భక్తిపూర్వక సౌజన్యము

నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

నాగార్జున హిల్స్, హైదరాబాద్.


# SRI SAI SUDHA MADHURI

**18th PART ( 558 poems )**

An anthology of devotional poems in Telugu

by


A.V.S.Raju, Chairman,

**N**agarjuna **C**onstruction **C**ompany **L**imited,

**N**agarjuna **H**ills, **H**yderabad - 500 082

**Andhra Pradesh, India.**

(o) 91 - 040 - 23351753 (R) 23548055


Dedicated at the lotus feet of

**BHAGAWAN SRI SRI SRI SATHYA SAI BABA VARU**

on the occasion of his 79th Birthday Celebration November 23rd, 2004


© Author



**First Edition: 23rd November, 2004.**

కాపీలు : **2000**

కాపీలు లభించు స్థలము :

**శ్రీ సత్యసాయి బుక్స్ అండ్ పబ్లికేషన్స్ ట్రస్ట్**

ప్రశాంతినిలయం - **515134**



**ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్**

నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్,

నాగార్జున హిల్స్, హైదరాబాద్ - **500 082**

ఆంధ్రప్రదేశ్

(0): 91 - 040 23350340 (R) 23548055




భక్తిపూర్వక సమర్పణ

నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

నాగార్జున హిల్స్, హైదరాబాద్.

# భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి

# సువర్ణాక్షర అక్షతలు



భగవాన్
శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి
దివ్య చరణారవిందాలకు
భక్తితో అర్పితము

ప్రతులకొరకు:
®సర్వహక్కులు రచయితవి
శ్రీ సత్యసాయి బుక్స్ & పబ్లికేషన్స్ట్రస్ట్, ప్రశాంతినిలయం - 515134.
ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్, నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, నాగార్జునహిల్స్
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082 . ఫోన్ : 23350340





## అంకితం...

శ్రీ సాయి సుధా మాధురిలోని ప్రతి అక్షరం
ప్రత్యక్ష అక్షరమై ప్రత్యక్షంగా స్వామి సాక్షాత్కారంతో
అక్షర అక్షరాన అక్షయంగా అక్షోహిణీల అక్షరాలతో
అక్షింతలు చల్లించుకొంటున్న అక్షరాల మాల
సాయి శుభప్రద నాకు ప్రాణప్రద పాదములకు ప్రణవ ప్రణామం ఆచరిస్తూ
అదే ఆకారం సాకార రూపంగా చిత్రవిచిత్రంగా ప్రతి క్షణం
సూక్ష్మరూపంగా నా కనులకు గోచరిస్తూన్న
తత్ ముముక్షు అక్షరాల అద్భుత బుద్బుదం కాని భావమాలిక
సాయి వక్షస్థలంలో గళహారంగా వ్రేలాడదీయనున్న
సాక్షాత్ పదమాల ఈ సుధామధుర మాధురీ హేల
ఇది ప్రహసనాలెరుగని విశిష్ట, వశిష్ఠ గోత్రుని, వినీల, విపుల, విమల
వింజామరల విభ్రమ విప్ర ప్రవాహ ప్రవచనాల ప్రహ్లాదంగా ఆవాహనం ఔతున్నప్రహేల!
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి దివ్యచరణారవిందాలకు
ఈ సాయి సుధామాధురిని ఆప్యాయంగా భక్తితో అంకితం చేస్తున్న

భక్తపరమాణువు
అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు
స్వర్గీయ అల్లూరి నారాయణ రాజు గారి
కుమారుడు, వశిష్ఠ గోత్రం
అంతర్వేదిపాలెం, తూర్పుగోదావరి జిల్లా,
వశిష్ఠానదీ తీరం (గోదావరి పాయ).

కార్యాలయం:
**ఎ.వి.యస్. రాజు,** ఛైర్మన్
నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, నాగార్జున హిల్స్,
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082

ప్రస్తుత నివాసం:
**168 - A, రోడ్డు నెం. 10**
**జూబ్లీహిల్స్**
**హైదరాబాద్** - 500 034
Ph: Direct: 040-23548463,
23548055

# శ్రీ సాయి సుధా మాధురి

## పద్దెనిమిదవ భాగము

## రచయిత నుంచి నాలుగు మాటలు

నేను అంతగా సాహిత్య పరిచయం ఉన్నవాణ్ణి కాను, పాండిత్యం అసలే తెలియని వాణ్ణి. స్వామికి నాపై అపారమైన ప్రేమతో నాచే వ్రాయించిన అర్ధవేయినూట పదహార్లు **(558)** కవితలతో ఒక కవితా సంపుటిని " శ్రీ సాయి సుధా మాధురి" పేర ప్రథమ భాగాన్ని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి **72**వ జన్మదినోత్సవ సందర్భంలో స్వామి పాదాలచెంత భక్తి పూజాపుష్పంగా సమర్పించుకొన్నాను. తరువాత స్వామి వారి **75**వ జన్మదినాన స్వామి స్వహస్తాలతో ద్వితీయ, తృతీయ, చతుర్థ మరియు పంచమ భాగాలను ఆవిష్కరించి నన్ను దీవించి ధన్యుణ్ణి చేశారు. స్వామి **76**వ పుట్టినరోజు పండుగనాడు నాచే వ్రాయించుకొన్న "శ్రీ సాయి సుధా మాధురి" ఆరవభాగాన్ని కూడా తమ పసిడి హస్తములతో ఆవిష్కరించి మరోసారి నన్ను ఆశీర్వదించారు. సుమారు అయిదు సంవత్సరాల కాలంలో వ్రాయబడిన ఈ గేయాల్లో ఆరు సంపుటాలను స్వామి చేతులమీదుగ విడుదల చేయబడ్డాయి. మరో ఆరు సంపుటాలు అనగా ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, పదకొండవ, పన్నెండవ భాగాలను భగవాన్ శ్రీ స్వామి **77**వ జన్మదినోత్సవమైన నవంబరు **23, 2002** నాడు కరుణతో ఆవిష్కరించి నా జన్మకు ధన్యతను కలిగించారు. ఒక్కొక్క సంపుటిలో **558** కవితలు చొప్పున **6696** గేయాలు మస్తకం నుండి పుస్తకంలోకి మారిపోయాయి. స్వామి దివ్యానుగ్రహంతో అలా కవితాస్రవంతి నిరంతరం, నిర్విరామంగా సాగి నాచే సంకల్పింపచేసిన **18** భాగాలు పూర్తియై **19, 20, 21, 22, 23**వ భాగాలు (అనగా **12834** గేయాలు) కూడ పూర్తిగావించటం, **24**వ భాగం ప్రారంభించి ఒకవంతు వ్రాయటం జరిగింది. సాయి **78**వ జన్మదిన పండుగ రోజైన నవంబరు **23, 2003** న పదమూడవ, పదునాల్గవ భాగములను కూడ ఆవిష్కరింపచేసి స్వామి **79**వ జన్మదినమైన నవంబరు **23, 2004** న ఈ పదిహేను, పదహారు, పదిహేడు మరియు





పద్దెనిమిదవ భాగములను కూడ విడుదలచేయుటకు అనుమతినిచ్చి నన్నానందింపచేశారు. సాయి సహస్ర చంద్రోదయ ఉత్సవంనాటికి (అనగా సుమారు స్వామి **81** సంవత్సరాల వయస్సు నాటికి) మిగిలిన **19** నుండి **24** భాగాలు కూడ పుస్తక ముద్రణకు ముస్తాబు కాగలవని నా ఆశ! నాచే వ్రాయించిన ఈ గేయాలలో చాలా వరకు ఆది, మధ్య, మరియు అంత్యప్రాసల ప్రాముఖ్యాన్ని గమనించ వలసినదిగా భక్తులకు విజ్ఞప్తి. నక్షత్రపు గుర్తున్న గేయాలన్నీ ప్రాస ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. అలాగే నేను వ్రాసిన **1800** పైచిలుకు సూక్తులలో సూమారు **1400** సూక్తులు రెండవ భాగమునుండి తొమ్మిదవ భాగం వరకు ప్రతి పుట అడుగుభాగమున ముద్రించటం జరిగినది. ఈ సూక్తుల ప్రాముఖ్యమేమంటే, రెండు లేక మూడు పంక్తులు కలిగి, ప్రతి పంక్తిలోను సమాన అక్షరాలు వ్రాయబడి, తొలి అక్షరాలు చివరి అక్షరాలు ఒకేలా ఉండటం గమనార్హం.

ఈ రచన సంకల్పించినప్పటి నుండి అనుక్షణం నా హృదయపరివేష్టితులై నా చేత ధారావాహికంగా వ్రాయించుకొంటున్నారు భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారు. నేను రచయితను, కవిని, పండితుణ్ణి కాను కాని ఒక పారిశ్రామికవేత్తను. బాధ్యతల నిర్వహణలో నిమగ్నమై ఉన్నప్పటికీ శ్రీ స్వామి నన్నుపకరణంగా ఎంచుకోవటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఒకే విషయం మీద సుమారు ఎనిమిది సంవత్సరాల్లో సుమారు **13000** గేయాలు లిఖించటం అనగా సంవత్సరానికి **1600** పైగా వ్రాయటం తలచుకుంటే ఆశ్చర్యంవేయగా అందున సాయిలీల గోచరించింది. మరొక్క విషయం ఏమిటంటే ఒక్క సంవత్సరంలో ఆరు భాగాలకు సరిపడ అనగా **3400** పైచిలుకు గేయాలు వ్రాయడం జరిగినది. ఈ కవితలన్నింటిని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి పాదపద్మాలకు సమర్పిస్తూ అన్యధా శరణం నాస్తి అని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి దివ్య పాదపద్మాలకు శరణు వేడుకొంటూ

ఈ పుస్తకపుష్పాలు పరిపూర్ణంగా వికసింప చేయటంలో నాకు అనుక్షణం తన ఆప్యాయత అనురాగాలను అందించి సహకరించిన నా సహధర్మచారిణి చిరంజీవి లక్ష్మీసౌభాగ్యవతి వేంకట సత్యనారాయణమ్మకు, చిరంజీవులు నా పది మంది సంతానానికి మరియు హితులు, స్నేహితులు, పురోహితులకు అభినందనలు తెలుపుకుంటున్నాను.

**23.11.2004** ఎ.వి.యస్. రాజు.

( నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో )





# కావ్య శిల్పి వంశక్రమం

1

నా రాశి వృషభరాశి, నక్షత్రం మృగశిర, పేరు వేంకటసత్యనారాయణ రాజు, మమ
నామమే మహాఇల్లాలు మత్ ధర్మపత్ని నామధేయంకూడ
కాకతాళీయం కావచ్చు కనకపుతాళీయం, కవనపుతాళీయం, కుంతలతాళీయం ఏదేని
కావచ్చు అది బలీయం
సాయి నామమున్నా సత్యనారాయణరాజు, వంశం రత్నాకరం, అది కాకపోవచ్చు
అంశం అయినా ఆయన ఆధ్యాత్మిక అంకుశం
నాది సూర్యవంశం, కులం క్షత్రియం, కలం సాయిశ్రోత్రియం, హలం, పొలం, నారికేళం
అదే నా బలం
నా గోత్రం వశిష్ఠ గోత్రం, నా గృహనామం అల్లూరి, నా తల్లిదండ్రులు వెంకమ్మ,
నారాయణరాజులు
శ్రీ సుబ్బరాజు, అక్కిరాజులు నా తాతముత్తాతలు, నా గ్రామం అంతర్వేదిపాలెంలోని
ఉపపాలెం పెదపాలెం
మాది జంబూద్వీపం భరతఖండం ఉభయ కృష్ణాగోదావరీ మధ్యప్రాంతం మూడు
దిశలు గోదావరి, నాలుగవ దెస జలనిధి అంబోధి ఇదో ద్వీపంలాంటిది
గోదావరి సప్త ఉపనదుల్లో సుషుప్తంగా, గుప్తంగా సప్తఋషుల పేర పారుచున్నవాటిలో
విశిష్టమైన
వశిష్ఠుని పేర పారేపాయ సముద్రంలో కలసే పవిత్ర స్థలం అంతర్వేది పుణ్యస్థలం,
తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రదేశం
సఖినేటిపల్లి మండలం, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయమునకు సుమారు
రెండు ఆమడల దూరం
కోనసీమగా ప్రసిద్ధిపొందిన పసిడి పవిత్ర భూభాగం భౌగోళికంగా ఇదీ నా జన్మస్థల
విహార విరిహార వివరం

ఈ వసుధైక కుటుంబంలో మాది వ్యావసాయిక కుటుంబం; తండ్రిగారు మాత్రం
గృహ, రహదారులు, నీటికాలువలు ఆదిగాగల
నిర్మాణంలో ఉత్తమ గుత్తవ్యాపారం కూడా చేసేవారు వ్యవసాయంతో పాటు నేనున్నా
అదే సాగించి చేస్తున్నా
నా సంతానం కూడా అదే సాగిస్తున్నది, వారి సంతానం కూడా అదే బాటకావచ్చు;
నాకు పదిమంది పిల్లలు ఏడుగురు కుమారులు, ముప్పురు కుమార్తెలు.
ప్రస్తుతం ఆంధ్రుల రాజధాని నగరం హైదరాబాదు అని పిలువబడే భాగ్యనగరం
నివాసం, అది నా ఆవాసం, ఇదీ ఈ జన్మవృత్తాంతం
మరి గతజన్మసంబంధం అనగా ఏ జన్మసంబంధమో తెలీదు భగవాన్ సత్యసాయితో
అనుబంధం
ఆ భవబంధం బధిరబంధం కాదు తెగనిబంధం, తగినబంధం మా సంబంధం అది
తరుగని బంధం
తరులతల బంధం ఈ బంధమే నాచే శ్రీసత్యసాయి ఇప్పటికి పన్నెండువేల పైచిలుకు
గేయాలు లిఖింపచేశారు ( నేటికి సుమారు ఎనిమిది సంవత్సరాల్లో )
ఇరువదిమూడు భాగములు పూర్తియై ఒక్కొక్క భాగములో ఐదువందల
ఏబదిఎనిమిది గేయములతో అలరారుతూ
పరిపూర్తి ఆర్తితో ఇరువదినాల్గవ భాగాన అడుగిడుగ అదియు అడ్డులేక సాగుతోంది.
ఇరువదినాలుగు భాగాలు భగవాన్ శ్రీ సత్యసాయి సహస్రచంద్రోదయ ఉత్సవంనాటికి
పూర్తిచేయ సంకల్పంతో ఉన్నాను.
మరిన్ని భాగములు వ్రాయగలనో లేదో నాకే తేలని తెలీని తెలివైన విలువైన నిలువైన
ప్రశ్న ఇది, కాదిది చిక్కుప్రశ్న
అయినా అందుకు సమాధానం అక్కరలేదు అది సందర్భానుసారం సాగే శ్రీ సాయి
సుధామాధురి మధురిమతో





పాటలకు మాటలకు పల్లవులు అనుపల్లవులు సాయియే సమకూర్చుతారు,
సరిదిద్దుతారు ముద్దు ముద్దుగా ముద్దమందారంగా
తక్కిన ఒక్క భాగము అనగా వెరశి ఇరువదినాలుగు భాగములు మొత్తం గేయముల
సంఖ్య సుమారు పదునాల్గు వేలు
నే కూర్చి, పేర్చి పేలవంకాని పేశల, ఆశల అవధూతకావ్యం గోప్యంగా గాక దేదీప్యంగా
లిఖించి
సత్యసాయి పాదాలచెంత నుంచి నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని కృషితో నాస్తి
దుర్భిక్షం సాక్షిగా శపథం చేస్తున్నా........

2

సప్త ఋషుల్లాంటి సప్తపుత్రులు నాకు, సప్తాశ్వారూఢునిలా వెలుగులు విరజిమ్ముతూ
వెలలేనివారిగా ఉంటున్నారు
సప్తవర్ణముల ఇంద్రధనుస్సులా మెరిసిపోతూ మంచిని పెంచి పోషిస్తున్నారు; దాన్నే
ఎంచి ఎంతో ఎదుగుతున్నారు
సప్తసముద్రముల ఆవలికి సైతం వెళ్ళి వ్యాపారం అపారంగా చేయగల ధీమంతులు,
నీతిమంతులు, నీతి కోవిదులు
సప్తకొండల దైవం వేంకటేశుని దయకు, అఖండమైన సత్యసాయి దయకు
పాత్రులైనవారు నా పుత్రులు, పౌత్రులు, దౌహిత్రులు.

3

మరినాకు ఉన్నారు ముచ్చటగా ముప్పురు పుత్రికలు, రామాయణ భారత భాగవత
పత్రికల్లా శ్రీదేవి, కౌసల్య, వాణి
శ్రీదేవి సిరులదేవీ నామధేయం నా అభిమాన రామునికి భార్య భావంగా, కౌశల్య
కౌశలంగా, కుశలంగా ఉన్నయామె రాముని తల్లియై రవికి కిరణం ఆయనకు
ఆశాకిరణంగా

ఇక వాణి నేను నమ్మిన సరస్వతి, శారద వీణాపాణి వాణి అలివేణి, గీర్వాణికి పారాణిగా
కనకపు రంగనికి రాణి అక్షరవాణి, అక్షయవాణి, అంతర్వాణి, ఆధ్యాత్మికశ్రేణి
మరి నాకు అష్టాదశ *మనువులు అలరారుతున్నారు అద్వితీయంగా అభ్యుదయంగా
ఆ సభ్య చిన్నారులు శుభప్రదంగా
ఇక వెరశి మా కుటుంబం నాలుగుపదుల సంఖ్యాబలంతో పుంజుకొంటోంది దినదినం
ధనధనంతో దగదగద్ధాయమానంగా
ఇక పున్నామనరకం నుండి తరింపజేసే పుత్రుల పేర్లు, వారు నాకు మిత్రులు,
సౌమిత్రులై సాహసపుత్రులుగా
అందు జ్యేష్ఠునిది జ్యేష్ఠానక్షత్రంతో ఇంద్ర, ఇందిర ఆవాహంగా ప్రతిష్ఠ గల అనంతమైన
ఆరాధనా భావంతో
శ్రీ వేంకటేశుని, రంగనాధుని మేళవింపులతో అనంత వేంకటరంగరాజు నామధేయం
అదే ధ్యేయంగా దివ్యంగా
ద్వితీయపుత్రుడే గాని అద్వితీయపుత్రునిగా, అమృతయశస్సుగా శ్రీమాన్
శ్రీమన్నారాయణరాజు రాజుగా రారాజుగా
తృతీయపుత్రుడు గోపాలకృష్ణుడు గొప్ప కృష్ణుడుకాని, గోపబాల కృష్ణుడు కాడు,
గోవులా సాధు, గోమేధికం సాటి
చతుర్థపుత్రుడు వేంకటనరసింహరాజు, సంకటములు సహించని రాజు సంచలనాల
సముంచితంగా సంతసింపజేసే రాజు
పంచమపుత్రుడు నారాయణరాజు తాతగారి నామధేయం నమోనారాయణః గా అదే
పారాయణగా సాగుతున్నవాడు
షష్ఠమ పుత్రుడు శ్రీరామనవమి పవిత్రదినాన జన్మించిన శ్రీనివాసరామరాజు సిరుల
శ్రీ విరుల రాజుగా, సరాజుగా, మారాజుగా, మా మంచి మహారాజుగా
కనిష్ఠపుత్రుడు కోదండ హరినాధ శ్రీరామరాజు కోటివిధాల ఉత్కృష్టునిగా,
లబ్ధప్రతిష్ఠునిగా, శిష్టునిగా, శ్రేష్ఠునిగా





శ్రీరాముడు జన్మించిన పునర్వసు నక్షత్రములో తత్‌నామమే తనదిగా జేసుకొని
జన్మించినవాడు తన జన్మకు చరితార్థంగా
ఇక కోడళ్లు, అల్లుళ్లు, మనుమల పేర్లువ్రాసి విసిగించదలచనూలేదు, ఇది
పొడిగించదలచనూ లేదు పొడిపొడిగా, వడివడిగా నడయాడే కావ్యంగా.........

*మనువులు అనగా మనుమలు మరియు మనుమరాండ్రు అని అర్థం.

4

నాకు ఐదుగురు సోదరీమణులు అందరూ అక్కలే, అన్న అగ్రజులు ఒక్కరు,
మరొక్కరు పసితనంలోనే గతించారు నేను మా తలిదండ్రులకు అష్టమ మరియు
కనిష్ఠ సంతానం
నా బాల్యమున పసిబాలునిగ నుండగ పాము పడగనీడ నాపైపడి సాయికి జరిగిన
చందముగా అందుకు సాపత్యంగా జరిగెనని వినికిడి
మరి మేనల్లుళ్లు, మేనకోడళ్లు వారి వారి సంతానం మరియు అన్నగారి సంతు అందరం
కలిస్తే శతాధికంగా ఉన్నాం
పెత్తండ్రులు, పినతండ్రులు, మేనత్తలు, మేనమామలు, వారి వారి పుత్రులు, పౌత్రులు,
దౌహిత్రులు కలిస్తే చతుశ్శతాధికంగా ఉంటాం.

శుభం

# శ్రీ సత్యసాయి గేయ మాలికా మూలిక

1. ఆ సత్యసాయిని దర్శించిన క్షణం నాలో భక్తిభావాలు వెల్లివిరిశాయి
2. ఆయన అశేష విశేష శేష శయన శాయి
3. ఆయన ఆర్ద్రపు కనులతో కనుగొనే శివసాయి
4. ఆయన హృదయం కాదు ఎన్నటికి కఠినపు రాయి
5. ఆయన భక్తులకు కాదు ఏనాటికి ముమ్మాటికి పరాయి
6. ఆయనను నమ్మకుంటే ఎవరైనా ఔతారు కిరాయి
7. ఆయనను చూడని నేత్రాలకు మిగిలేదిక రేయి
8. ఆయన మనసు మనిషి ఆరోగ్యాన్ని పెంచే గోక్షీరపు నేయి
9. ఆయన హృదయం నవనీతంటాంటి మృదు మధుర మిఠాయి
10. ఆయనను విశ్వసించనివారు ఔతారు నిజంగా ఆకతాయి
11. ఆయన నమ్మకానికి పాత్రుడవు కాకుంటే నీకు తీరదెన్నటి కా బకాయి
12. ఆయనను నీవు మనఃపూర్తిగా నమ్మితే కాగలవు నీవు కలికితురాయి
13. ఆయన విశ్వాసం పొందకుంటే ఉండదు నీ కెన్నటికీ ఏ విధమైన హాయి
14. ఆయన దర్శనభాగ్యం వేయివేలకోట్ల రూప్యములకు సమానమోయి
15. ఆయన వాత్సల్యం అనుభవిస్తే భక్తితో చమరిస్తుంది నీ కనుదోయి
16. ఆయన అనుగ్రహం లేకుంటే ఔతావు నీవు నీచపు మొక్క గంజాయి
17. ఆయన  అనుగ్రహం పొందితే లభిస్తుంది నీకుత్తమ స్థాయి
18. ఆయన ఏదేమైనా తన భక్తులను కాపాడుకొనగలిగే దైవ దళవాయి
19. ఆయన పవనంలో సృష్టించేవాటి కుంటుంది చిరస్థాయి
20. ఆయన వితరణలో విరగబూసిన విరిజాజికాయిలాటి కర్ణుడోయి
21. ఆయన గడసరులకైనా కాదు గడుగ్గాయి
22. ఆయన అందరి ఆంతర్యాల నెరిగిన గోసాయి





23. ఆయన సాంగత్యం మన మలినాలన్నీ వదల్చగల షీకాయి
24. ఆయన సర్వం త్యజించిన సర్వసంగ పరిత్యాగ కాషాయి
25. ఆయన అందరికి అన్నీ అందించి తనకొరకు మాత్రం ముట్టడు ఒక్క రూపాయి
26. ఆయన అన్యుల ఎడ అన్నెం పున్నెం ఎరుగని చిరుపాపాయి
27. ఆయన అకృత్యాలను ధర్మవిరుద్ధాలను చెండాడే సిపాయి
28. ఆయన సర్వ విభూతి సృష్టికర్తల స్రష్ట  శ్రీసత్యసాయి
29. ఆయనది ఎనలేని ఎవరికీ లేని మంచితనం అదే ఆయన ఆనవాయి
30. ఆయన కిరాతకులకూ కితాబు నీయగల కిరణ్మయి
31. ఆయన ఆర్తులకు పవిత్రమూర్తులకు కూడ అనురాగమయి
32. ఆయన పామరులకు అమరులకు సోమరులకు కూడా ప్రేమమయి
33. ఆయనవి విశ్వామిత్ర సృష్టి కాదు అవి విశ్వానికి మిత్రపు సృష్టి అనిపిస్తాయి
34. ఆయన అవతరించిన పూర్వావతారం షిర్డిసాయి
35. ఆయన ఉత్తరావతారం ఉత్తమ దేవదూత ప్రేమసాయి
36. ఆయన సన్నిధిలో ముముక్షువుల మనసులు తన్మయత్వంతో తరిస్తాయి
37. ఆయన మాంత్రికుడు తాంత్రికుడు అనే రోజులు మారాయి
38. ఆయన ఈ అవనిలో దశవర్ష ప్రాయం వరకూ సర్వసామాన్య అబ్బాయి
39. ఆయన అనంతపురవాసుల కిపుడు దాహార్తి తీర్చిన బాబాయి
40. ఆయన పుట్టిన పుట్టపర్తికే నిలిచాడు పెద్దదిక్కయి
41. ఆయన అన్ని ఆకాంక్షలు పుట్టపర్తికే కాక అనంత విశ్వానికే అంకితమయ్యాయి
42. ఆయనతో పెనవేసుకొని హైందవ భావాలకు ఆలవాలమై ఆ ప్రాంతాలు నిలిచాయి
43. ఆయనను ఆ ప్రాంతవాసుల ఆత్మలు ఆరాధనతో కొలుస్తాయి
44. ఆయనను ఎందరో ఎంతగానో కీర్తించే కీర్తిచంద్రికలు దేశ ఎల్లలు దాటాయి

45. ఆయనను తిలకించిన ఆ క్షణం భక్తితో నా హృదయతంత్రులు మీటాయి
46. ఆయన ఆ ఆరామం నుండి బయల్వెడలే ఆ సన్నివేశం చూశాం అందరం ఆశీనులయి
47. ఆయన రాకకు ఎదురుచూసే మనందరం తారకలుకాగా ఆయన చంద్రుడోయి
48. ఆయన ఆ క్షణంలో అరుదెంచి చూపే ఆ దరహాసాలు మనలను తరిపంజేస్తాయి
49. ఆయన కార్యాలను సాధించే కర్మవీరుడు కాని కార్తికేయి
50. ఆయన ఆర్తులకు అన్నమిడే అన్నదాతగా పేరొందిన అజేయి
51. ఆయన స్థానం ప్రస్థానం అది అందరి ఎదలలో నిలచిన ఆయన నివాసమోయి
52. ఆయన నవరసభరిత గాత్రం అందరికది వీనుల విందోయి
53. ఆయన సప్తపదుల పదును జీవితం ఆయన జీవితంలో అదో మైలురాయి
54. ఆయనను కనులవిందుగ వీక్షించటం అది నయనానందకరమోయి
55. ఆయనను ఉపేక్షించిన వారికందరికి నరకప్రాయమోయి
56. ఆయన అమర ప్రేమకు పాత్రుడవు కావోయి
57. ఆయన పలుకులలోని యతిప్రాసల ప్రాపకోపమానాలు అద్వితీయాలోయి
58. ఆయన సందర్శనం క్షణమే అయినా అది పరమపూజ్యమోయి
59. ఆయన నిరంతర సత్యాన్వేషణలో మునిగి తేలునోయి
60. ఆయన మౌనం మనకు మాన్యం ధన్యం అది పరమ పూజ్యమోయి
61. ఆయన ఆర్తులకు అర్థమిడుటలో ఆర్థికస్తోమత గల అపర కుబేరుడోయి
62. ఆయనను కీర్తించని కీర్తనలకు కీర్తి లేదోయి రాదోయి
63. ఆయనలోని దానగుణం వితరణ పదానికే వింజామర కదటోయి
64. ఆయన సౌశీల్యం సమానత్వాల గుణగణాలకు ఆలవాలమోయి
65. ఆయన జీవితం సంగ్రహాల సాంఘికాల సారూప్య దేదీప్యమోయి
66. ఆయన నా రాముడంతటివాడు, ఆయన తల్లి కౌసల్యయే కాని కాదు కైకేయి





67. ఆయన యెడ జానకిరామయ్య బాధ్యతలు భ్రాత భరతునికి సమానమోయి
68. ఆయన నుండి అంగుళీయకాన్నందుకొన్న క్షణం అయ్యింది నా హృది తుళ్ళింతల తువ్వాయి
69. ఆయనను ఆశ్రయించిన వారికి ఆయన కారుణ్యమయి
70. ఆయన ఆదరపు ఆంతర్య సౌందర్యం అనిపించింది పక్వానికి వచ్చిన బొప్పాయి
71. ఆయన అన్యాయాలను అరికట్టి ఆనందజ్యోతిని వెలిగించి అంటించే చెకుముకి రాయి
72. ఆయన అన్యాయాలనైనా న్యాయబద్ధంగా సాగించగల నిర్మల కొక్కిరాయి
73. ఆయన అనుమతి లేనిదే పుట్టపర్తిలోని వ్యక్తులెవరూ గడపకూడ దాటలేరోయి
74. ఆయన పుట్టపర్తి విడిచిన దినం ఆ ప్రజకు పుట్టె మునుగునోయి
75. ఆయన ఆధ్యాత్మికం అందరికీ అది అమృతసౌరభ విభవమోయి
76. ఆయన దివ్యదృష్టి సృష్టికి సమిష్టి పరాకాష్ఠ ప్రక్రియేనోయి
77. ఆయన ఊహలు ఊహాతీత మతాతీత మౌక్తికాలోయి
78. ఆయన అందరి తప్పుల తుప్పును వదిల్చే ఆకురాయి
79. ఆయన అందరికి ఆప్తమిత్రునిగ మెలగునోయి
80. ఆయన విద్య వివేకం వేదాంతం అది సర్వమానవ సమానత్వంగా నిలిచాయి
81. ఆయన కార్యక్రమాలు అక్రమాలెరుగని విక్రమాలై వెలిశాయి
82. ఆయన అనిత్య అవిశ్రాంతి విక్రాంతి అనుపమమోయి
83. ఆయన ఆ చేష్టల చేష్టితాలు నమ్మని వారికి కడకు ముష్టిఘాతాలే సంభవమోయి
84. ఆయన ఆపాదమస్తక కాషాయ వస్త్రధారణ ఆప్యాయతకు అది సంకేతమోయి
85. ఆయనలో మౌని, మునిత్వాలు మునిగియుండి పెనుగులాటలు ఆడుతుంటాయి
86. ఆయన మంది మార్బలం అక్కరలేని ఏకఛత్రాధిపతి ఆయనే నోయి
87. ఆయన మహిమలు తాయత్తులు అక్కరలేని మహత్తులు చూపగలుగుతాయి
88. ఆయనలో లేనిది కోపం, తాపం, పాపం ఇక ఉన్నది ప్రేమతత్వమేనోయి

89. ఆయన ఆరంభశూరత్వమున్న ఆంధ్రుడు కాదు, పాంధుడు కాదు కార్యదీక్షగల పరమ యోగీశ్వరుడోయి

90. ఆయనలో ధ్యాన నిష్ఠా గరిష్ఠ పరిపుష్టతలు పురివిప్పాయి

91. ఆయన ఆపాదమస్తకం సూక్తుల పుస్తకంగా మారినవాడోయి

92. ఆయన నమ్మినవారి అవసరాలకి ఆదుకొనే ఆప్తమిత్రుడోయి

93. ఆయన జీవితమే మాన్యమైన నిత్య నూతనత్వాన్ని చాటునోయి

94. ఆయనను చేరిన వారికి చేటు లేక చోటు చూపగల చేతనుడోయి

95. ఆయన సాంఘిక దురాచారాలెదిరించిన సాధువోయి

96. ఆయన హైందవ తత్వం పూర్తిగా జీర్ణించుకొన్న వైతాళికుడోయి

97. ఆయన శిష్యప్రశిష్యులు లేని పారమార్థిక ప్రయోక్తోయి

98. ఆయనను ఒక్కసారి దర్శించితేనే పాపాలు పటాపంచలై పోతాయి

99. ఆయన భారతానికి భాష్యం చెప్పగల భాష్యకారుడోయి

100. ఆయన గూర్చి నే లిఖించిన పంక్తులు ఇంతటితో నూరవుతాయి

101. ఆయనకు మరి ముప్పదేండ్లకు నూరేళ్ళు నిండుతాయి

102. ఆయన భావాలు భవిష్యత్తులో భారతావని భావాలై స్పందిస్తాయి

103. ఆయన మమతానురాగాలవి ఈ ఇల తిరిగే తారలై తిరుగుతాయి

104. ఆయన భక్తి భాష్యాలు స్వేచ్ఛానువాదాలై మనల నలరిస్తాయి

105. ఆయన దర్శనంతో అనర్థపు ఆలోచనలు మన నుండి దౌడుతీస్తాయి

106. ఆయనకు వందనం అభివందనం చేయని చేతలతో, చేతులతో పరుండకోయి

107. ఆయన కీర్తిచంద్రికలు చందనపు బొమ్మలై అలరారుతున్నాయి

108. ఆయన ఆ అవతారం సుతారమై ధ్రువతారగా అవతరించిందోయి

109. ఆయన నెలకొల్పిన ఆరోగ్యకేంద్రం సర్వమానవాళికి అది కరుణతో ఒసగిన వరమోయి





110. ఆయన ఆధ్యాత్మిక అధ్యాపకునిగా అవతరించెనోయి

111. ఆయన అవధులులేని ఆత్మీయత అది అనుపమ అపురూపమోయి

112. ఆయన సత్యంగూర్చి బోధించిన సంగతులు దివంగతుల సైతం తరింపజేస్తాయి

113. ఆయన బోధనలు ముమ్మాటికి ముముక్షువులకు మోక్షాన్నిస్తాయి

114. ఆయన తలపులు మన చెడు తలపుల తలుపులు మూస్తాయి

115. ఆయన అన్ని పనులు పాటలు, మాటలు, మధుర భక్తిభావాన్ని బోధిస్తాయి

116. ఆయన మనలను భక్తిజ్ఞాన పల్లకిలో అధిరోహింపజేసి ఆ బరువుకి బాబోయి అనక మోస్తున్న బోయి.

పుట్టపర్తిలో **1996** అక్టోబరులో మా పర్యవేక్షణలో నిర్మించిన "శాంతి భవనం" ప్రారంభోత్సవం ప్రశాంతినియంలో జరిగింది. ఆనాడు బాబావారి దివ్యసన్నిధానం మరొకసారి లభించింది. అప్పటిలో నేను ఆశువుగా రచించిన **116** పంక్తుల పైకవిత "శ్రీసత్యసాయి గేయమాలికా మూలిక"ను స్వామికి సవినయంగా సమర్పించుకొన్నాను. ఆ మూలికలో ప్రతి పంక్తి **"ఆయన"** అనే పదంతో మొదలై సాయిలోని **"యి"** అనే అక్షరం అంత్యమున ఉంది కాబట్టి ప్రతి చరణానికి **"యి"** అనే వర్ణం అంత్యవర్ణంగా నిలుస్తుంది. ఇది సహజసిద్ధంగా సమకూరిన చరణవిన్యాసము. అంతా స్వామివారి దయ. ఈ కవిత "శ్రీ సాయిసుధా మాధురి" ప్రథమ భాగమునందు ప్రచురించబడినది.

# మహాశివరాత్రి పవిత్ర జాగరణం

1. సత్యసాయి హైందవ ఆధ్యాత్మికానికి అద్వితీయ అమర సమర క్షేమకరమైన ఆశాకిరణం
2. ఎవరికెరుక మమతలే కాని మతములక్కరలేని ఆ అభిమాన అవతార కారణం
3. ప్రేమాభిమానాలు ప్రేమతో అందరికి అందించుటే ఆయన సాగించే వితరణం
4. అదే ఆయన అమలు జేస్తున్న సత్యం, శివం, సుందరంల అభ్యాస అవతరణం
5. తత్క్రియే సత్క్రియగా భారతీయులకు ఆయన ఒసగుతున్న దివ్యలోక సంభరణం
6. పవిత్ర పుట్టపర్తిలో ప్రతి అడుగు కొట్టవచ్చినట్టు కాన్పిస్తుంది వివిధ జాతుల పర్యావరణం
7. ద్యోతకమౌతూంటుంది అట అదో అనూహ్య అర్థ, అంగ బలములక్కరలేని వాతావరణం
8. కింకర్తవ్యం తెలియని వారికి ఆయన కర్తవ్యాన్ని చూపుతున్న పుత్తడి ఆభరణం
9. మార్తాండునికైనా మచ్చకలదేమోగాని చేస్తున్నారాయన మచ్చలు లేని వైదిక వేదికా రణం
10. పంచుతున్నారు పుట్టపర్తిలో ఆధ్యాత్మిక ఆర్తులకు ప్రతినిత్యం పౌరోహితునిగా పసిడి చూరణం
11. ఆయన అవనిని అటూ ఇటూ, ఇటూ అటూ ఎటూ ఆధ్యాత్మిక కొలతలు కొలుస్తున్న కరణం
12. వేదాంతాన్ని మయూర వారసత్వంలా నృత్యం చేయిస్తున్నారు అది ఆగితే ఆపితే ఆధ్యాత్మికానికి తథ్యం మరణం
13. ఎందరో భక్తులకు చిరు మహిమలు జూపి కలిగిస్తున్నారు సత్యసాయి వారికి ఆధ్యాత్మిక ప్రేరణం





14. అయ్యిందది ప్రపంచానికి పల్లె కాని పల్లె రేపల్లెగా పుట్టపర్తిని తీర్చిదిద్ది అది ఆయన ఒసగుతున్న వరం ఆ ఆవరణం
15. తను ప్రతి ఉపన్యాసానికి ప్రథమంగా ఆలపించే పాటే గీటురాయిగా సాగే పల్లవి కానక్కరలేదదే రాగం శంకరాభరణం
16. తెలిసీతెలియక కొందరు ఆయన భక్తిని, శక్తిని, యుక్తిని, రక్తిని, అనురక్తిని చేసుకొంటారు అవహేళనలతో మారణం
17. స్వామి ఎంతటి క్లిష్ట, కష్ట కార్యాన్నైనా సాధించి, శోధించి జేస్తారు సర్వవేళలా సర్వేశ్వరునిలా సర్వసమీకరణం
18. ఔతాయి కోకొల్లలుగా స్వామికార్యాలు నిత్యం సత్యంగా జేసే ఓ సూత్ర, గాత్ర పవిత్ర ప్రకరణం
19. స్వామి చేసే ప్రతి మహిమ మహిలో కాదెన్నటికి ఈ ఆర్యావర్తాన అది అకారణం
20. ఆయన పుట్టపర్తిని పట్టుమని ఆ చిన్ని పల్లెను చేస్తున్నారు నిత్యకల్యాణం పచ్చతోరణం
21. స్వామి ఏది చెప్పినా ఏది చేసినా మనకా నిముషం తెలియకున్నా ఔతుందది సత్య సకారణం
22. సత్యసాయి ఎంతటి ఆధ్యాత్మిక వేదాంత సమస్యనైనా అప్పటికప్పుడు ఆశువుగా చెప్పి చేస్తారు పూరణం
23. ఎంతటి జటిల సమస్యకైనా వేదాంత రహస్యానికైనా సాయి తృటిలో ఇస్తారు వివరణం
24. వేస్తారు వేషాలెందరో సాయిలా గుండురాయిలాటివారు కాని కాలేరలా, అయితిమనుకున్న అది అగు ధ్వన్యనుకరణం
25. అందరికి ఆత్మీయునిగా ఆత్మావలోకనంతో ఆప్తబంధువుగా అందిస్తాడు తన అంతఃకరణం
26. నచ్చిన మెచ్చిన భక్తుల మదిలో సదా సదుద్దేశంతో మ్రోగిస్తాడా మ్రోత మన మ్రోల ఈ రణం

27. సత్యసాయి సహజకవి, సహజపండితుడు, సహజ సకలవిద్యల సంజాతుడు
లేదు ఆయనకు తెలియని వ్యాకరణం

28. లేరాయనకెన్నటికి ఎందునా, ఎక్కడా సాటి రాగలవారు ఆయననంటి లేదు ఏ
అనుకరణం ఉన్నదభివ్యక్తీకరణం

29. అధికారాలు అక్కరలేని సర్వాధికారి ఆయన, ఆయనే ఒక నిత్యనూతన అపురూప
అధికరణం

30. చేస్తున్నారు సత్యసాయి సర్వమత సమ్మిళిత, సంఘర్షణ రహిత, రసరమ్య
సంస్కరణం

31. సాయిని ఆయన స్థాయిని, కీర్తిని ఆ మూర్తిని ఎవరూ, ఎన్నడు, ఎక్కడ
చేయలేరు అపహరణం

32. ప్రతి పని తనకు కరతలామలకం అయినా ఎవరైనా తప్పుజేసినా వారికీయడు
మరెన్నడు ఎట్టి వాద ప్రహరణం

33. స్వామి శిష్యులకు వినిపించే రాగాలన్నీ దివ్య, భవ్య పుష్యరాగాలే అదే మనకు
ఆయన అందించే అరణం

34. నాస్తికత్వాన్ని నామ్‌కేవాస్తేగ లేకుండా సలుపుతున్నారా సంఘర్షణల, సంప్రోక్షణల
సంహరణం

35. దాతృత్వం ఆయన సహజ వృత్తి దానికుండదు నివృత్తి అదే ఆయన ప్రవృత్తి
ఈ ధరణికి అదే సాయి చేసే భక్తిధారణం

36. చేస్తున్నారు స్వామి నాస్తికత్వముపై ఆస్తికత్వపు తత్వ అపార కృపాపారావార
విజృంభణంతో అందిస్తున్నారు అమృత లబ్ధీకరణం

37. ఏ క్రియ అయినా మనసా! వాచా! కర్మణా! స్వామి చేస్తారు ఆయన ఎక్కడ
ఏమిజేసినా అది త్రికరణం

38. సర్వజగతికి జాగృతి కల్పించి ఆకృతినీయగలవాడు ఒక్క సత్యసాయి ఆయనే
మానవాళికంతటికి శరణం





39. అఖిల అవనిని ఆంధ్రదేశాన్ని అనంతపురాన్ని, పుట్టపర్తిని స్వామి చేశారు,
చేస్తున్నారు ఆధ్యాత్మికా పారిశ్రామికీకరణం

40. చేయరెన్నటికి శ్రీ సత్యసాయి తన స్థాయి మరచి మతాల మతలబుల మానవత
లేని వర్గీకరణం

41. నైనం చిన్దన్తి శస్త్రాణిగా మరే క్రియ సలుపని క్రియాశీల కార్యకర్తగా చేస్తారు
పరిసరాల నైసర్గికరణం

42. గతాలు స్వగతాలు అక్కరలేని అక్కరకురాని ఆ వివరణాల జోలికిపోయి
చేయరు చర్వితచరణం

43. మమతలు, ఆదరణలు, వితరణలు అవే అట జరుగుతున్న మహోన్నత
మంత్రోశ్చారణం

44. వాయునందన హనుమకు రాముని కార్యంలా, స్వామికి నేనేదేని ఓ కార్యంజేస్తే
అదే నాకు గర్వకారణం

45. సర్వులకు ఆయన దర్శనం, వీక్షణం, కారుణ్యం అవే అందరికీ ఒనగూడే సర్వరోగ
నివారణం

46. కనబోము, వినబోము ఏ స్వాముల్లోను ఆయనిది అంతటి అపూర్వ నిజ నైజ
ఆదరణం

47. పునరపిజననం, పునరపిమరణం అన్నదే స్వామి చేసే పురాకృత, సుకృత,
ఆకృతిగా కృతకంగాని పునః పునః ఉపదేశ పునశ్చరణం

48. చేస్తున్నారు సాయి వర్తమాన ప్రవక్తగా ఓ మహత్తర ఆధ్యాత్మిక
ధనుర్విద్యాధారణా ప్రచురణం

49. స్వామి జీవితమే మనకు సోదాహరణ, ఉజ్జ్వల, ఉపమాన ఉపమేయాల
ఉదాసీనత కాని, అది లేని ఉదాహరణం

50. నిమ్నపు వారైనా, ఉత్తమ సంజాతులైనా నిను నమ్మకంగా నమ్మినవారికి నీవే
భవహరణం

51. కావలె సత్యసాయి సర్వకార్యక్రమాలే మనకు నిత్య, కృత్య, సత్య, ఆవశ్య, ఆధిపత్య ఆచరణం

52. సాయి పంచాక్షరీ, విష్ణు సహస్రనామ, గాయత్రీమంత్ర ఆదిగాగల అధ్యాపక, అధిదేవ, ప్రభావ పరికరణం

53. సత్యసాయి అయ్యారు ఉన్నత భావాల ఉజ్జ్వల భవిష్యత్ భారతావనికి కలిగించగల మానవరూప ఉపకరణం

54. వైదికం, భారతం అంటే యువతరానికి కరతలామలకం చేసి చేస్తున్నారు దానికి ఓ చక్కని నామకరణం

55. రాముడు, సత్యసాయిరాముడు చేసేది త్రికరణ శుద్ధి, బుద్ధి గల సత్య, నిత్య, ధీరోదాత్త ధర్మాచరణం

56. సాయి హైందవాన్ని సైతం సైంధవునిలా అడ్డుకొనే వారిని క్రోడీకరించి చేస్తున్నారు నిజ సూత్రీకరణం

57. ఏలాటి గ్రహపాటు వారినైనా ఆగ్రహపాటు చూపక వారికి చేస్తారు కారుణ్యానంద కరణం

58. ఎన్నో దేశాలవారు, మతాలవారు అవసరమైనవేళ వారందరితో చేయించగలరు స్వామి సత్కార్యాచరణం

59. సాయి మత, మహామహా మౌఢ్యాలకు మతాతీతంగా వివరణఇచ్చి చేస్తున్నారు సవరణం

60. సత్యసాయి చేస్తున్నారు ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెద్దలైనా, యువకునిలా క్రమబద్ధీకరణం

61. ఎందరో ఎరిగీ ఎరుగని వారిని కూడా తన సైద్ధాంతిక, రాద్ధాంతరహిత మహిమల, ప్రేమ ప్రేరణలతో చేస్తున్నారు వశీకరణం





62. స్వామియెడ రోషమున్నవారికైనా రోహిణీకార్తికైనా ఆయన చల్లని చూపు సోకగానే అవుతుందది శీతలీకరణం

63. ఝుమ్మనే తుమ్మెదలా సాయి నెమ్మదిగా నాస్తికులపై వ్రాలి చేస్తారు వారిలో ఆస్తిక ఫలధీకరణం

64. భగవాన్ సత్యసాయి ప్రతి మహాశివరాత్రికి చేయిస్తున్నారు మనతో సంచలనం కలిగించే పవిత్ర జాగరణం

**గమనిక :- 64** పంక్తులున్న పై గేయమందు ప్రతి పంక్తిలోను చివరి పదాలు వేరైనా చివరి రెండక్షరాలు ఒకే అక్షరాలు కావడం ప్రత్యేకం. ఈ అరువదినాలుగు పంక్తుల అక్షరాల మాలలో నా ప్రాసల ప్రాపకాల, ప్రాప్తకాల ప్రమేయాన్ని నిశిత నిశ్చల దృష్టితో పరిశీలించగలరని ప్రార్థన. పై గేయాన్ని శ్రీ సాయిసుధా మాధురి ద్వితీయ భాగమునందు ప్రచురింపబడినది, మరియు ఇదే గేయాన్ని **21-02-2001** మహాశివరాత్రి పవిత్రదినాన ప్రశాంతినిలయంలో స్వామి తన సమక్షంలో వేలాది భక్తుల ఎదుట చదువమని ఆజ్ఞాపించగ చదివి వినిపించడం జరిగినది. ఈ గేయాన్ని ప్రియ పాఠకుల సూచనమేరకు సప్తమ, అష్టమ, నవమ, దశమ, ఏకాదశ మరియు ద్వాదశ భాగములందు కూడ ముద్రించడమైనది.

# అక్షర స్తుతి

అర్ధ పుష్కరం గడచె సాయి భాగ్యనగరం అరుదెంచి పావనంజేసి
ఆర్ద్రమైన ఎదలతో ఎదురుజూచే భక్తకోటికి ముక్తి ప్రసాదించే దేవుడు
ఇన్నాళ్లు, ఇన్నేళ్లు, ఎన్నాళ్లు తాళమందువయ్యా? మీ దివ్యదర్శనం కోసం
ఈ విరహం వరహాలతో పోయే విరహం కానేకాదు అది నీ నిరీక్షణ
ఉన్నదున్నట్లు నీవు ఆగ్రహించినా భాగ్యనగర భక్తుల అంతరంగ బాధ
ఊదుతున్నా నీ కర్ణముల కర్ణకఠోరముగా ఉన్నా కఠినంగా ఉన్నా
ఋణ సంబంధం కాదు, రణభూమి కాదు ఇది భక్తుల భజన భూమి
ౠ అరూను ఏమిచేయాలని అరవను, అది మరవను మనసులో
ఎన్ని మారులు మాట తప్పుదువు విచ్చేసెదనని శిరచ్ఛేదమా మాకిది
ఏమనుకొంటున్నావు మము, నీవు రాకున్నా ఈ శతాబ్దాంతంలో
ఐనవారము కామా? హస్తిన ఆదిగా గల నగరములు వెడలితివి
ఒక్కపరి నీవు ఇంకొక్కపరి పరిశీలించవయా! మా వినయ విన్నపం
ఓ నీ దర్శనంకోసం వచ్చే లక్షలాది భక్తులకు జాగా చాలదనా
ఔను అను, కాదు అనకు, ఆనక నీ భక్తులు నిను ఆహ్వానిస్తున్నారు
అందరి ఆదరణ పొందిన నీవు నీ వారిని నిరాదరణ చేయకు
ఆః అంతఃకరణ కిరణాలతో కిరణజన్య సంయోగం చెందించు
కరుణామయుడవే కాని, కఠినపు యముడవు కావు దయామయుడవు
ఖడ్గ ప్రకరణాలీయవు కనకపు, కవనపు ప్రకరణాల ప్రయోక్తవైన నీవు
గడుచు వాడవనను, గగనాగమనము నుండి ఉర్వికి దిగి వచ్చావు
ఘనా ఘనుడవు నీవు ఘర్మజలంను ధర్మజలంగా మార్చగలవు
జ్ఞ అక్షరారంభముతో పదములులేక పదకోశంలో నీ పాదాన్నే చూచాను
చకోర పక్షిలా భక్తులు సత్యసాయి దర్శనంకోసం తపించి పోతారు
ఛత్రపతియైనా సాయిని చెడ్డవాడు అనలేకపోతున్నారు అదే వింత
జవాబులులేని ప్రశ్నలే సాయి విషయంలో మనకు వినిపిస్తుంటాయి
ఝషకేతుడైనా ఆయన నిష్ఠను, ప్రతిష్ఠను పాడుచేయలేడు ఎన్నడూ
'ఞ' అక్షరాల్లో మణికాదు మాణిక్యమూ కాదు ముత్యమూ కాదు
టపాకాయలా పేలడు, మంచులా చల్లగా మెల్లగా మెలగుతాడు సాయి
ఠక్కరుడే కాని టక్కుఠమారాలెరుగని ధీరుడు, వీరుడు, శూరుడు





డగ్గుత్తికతో మాటలాడుటెరగడెన్నడూ ఎంత కష్టమొచ్చినా స్వామి
ఢక్కాముక్కీలు ఎన్నో అనుభవించిన సాయికి సాయమక్కరలేదు
ణ గుణకారం గుణించినా, గణించినా, గుంభనగా వుంటుందంతే
తక్కువపడదు స్వామి ప్రాంగణంలో ఏ వస్తువూ ఎన్నడూ ఎందరొచ్చినా
'థ' తకు వత్తిస్తే వచ్చేది 'థ' పొట్టలో పుట్టుమచ్చ గల మహాపుణ్యం
దగ్గరవాడే అందరికి కాని, దగావాడుకాడు శ్రీసాయి వాడు నేడు
ధన ధాన్యములక్కరలేనివాడు కాని ధనాధిపుడు ధర్మాధికుడు
నకలు కాడు స్వామి ఎవరికీ, ఎప్పుడూ, ఏ యుగాన, ఈ యుగాన కూడా
పరుల సొత్తులు, ఎత్తులు ఎరుగనివాడు, నిజము తెలిసిన దేవుడు
ఫలపుష్పాదులు పుష్పింపజేసేవాడు వాటికి వాసనలు కూడా అద్దేవాడు
బహుముఖ ప్రజ్ఞలు ప్రదర్శిస్తున్నా, అవి ఏమీ అంటిముట్టనివాడు
భరిణలలో ఆభరణములు భద్రపరచే భగవానుడు శ్రీశ్రీశ్రీ సత్యసాయి
మధ్యాహ్న మార్తాండునిలా గాక, మమతల మార్తాండుడు ఆయన
యముడైనా సరే కయ్యము చేయడు, నెయ్యమే చేస్తాడు సాయి
రమ్యతే ఆయన గమ్యత, సభ్యత ఆయన అభ్యత, సౌలభ్యత, నవ్యత
"ఱ" బండీరా బండకాదురా! నీవు ఉపయోగించటం తెలుసుకో
లక్ష్మి సరస్వతులు సాయి చెంత ఒక ఇంటనుందురు అన్యోన్యంగా సవ్యంగా
"ళ" అక్షరమైనా, మరే అక్షరమైనా సరే శిక్షణనిస్తే విలక్షణం సుమా
వటవృక్షంలా ఎందరికో నీడనిచ్చే పెద్దనీడ ప్రత్యక్షదైవం సత్యసాయి
శక్తి ఎంతో ఉన్నా ప్రదర్శించే శక్తి శ్రీ సత్యసాయి చేతిలో ఆటబొమ్మ
షడ్రుచులు జయించిన జననాథుడు జన్మబంధాల జనాఢ్యుడు
సత్యం చేదేయైనా ఉన్నదున్నట్లు చెప్పటమే సాయి అసలు అభ్యాసం
హవిస్సులు అక్కరలేకుండానే యజ్ఞ ఫలాలను అందిస్తున్న అగ్ని
క్షమకు, రమకు న్యాయం చేస్తున్న క్షాత్రవీరుడు మన సాయివీరుడు.

గమనిక: "అక్షరస్తుతి" పేర ఇదివరలో ప్రచురింపబడిన ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమ మరియు షష్ఠమ భాగములలో ముద్రించడమైనది. భక్తుల కోరికమేర ఈ భాగమునందు కూడ ముద్రించడం జరిగినది. పాఠకులు గమనించగలరు. ఇందున విశేషమేమిటంటే "అ" నుంచి "క్ష" వరకు గల అచ్చులు, హల్లులను తొలి అక్షరాలుగా ఉపయోగించి వ్రాసిన గేయము.

క్రమ సంఖ్య : 1 ధారావాహిక సంఖ్య : 9487

పర్తి ప్రభువుల ప్రాభవాన్ని పదునెనిమిది ప్రభల పతాకాలుగా ఎగురవేయ
నేడు పద్దెనిమిదవ అనగ అష్టాదశభాగాన్ని గౌరీశంకర శిఖరోన్నతితో
గంగాహిమాలయాలంత పవిత్రంగా చల్లగా, మెల్లమెల్లగా, మొల్లరామాయణంగా
సాయిరామ రామాయణంగా సాగించ నేడు ప్రారంభించి పర్తినాధునికి పద పరిమళం
అందించ ఆయత్తమైతిని.

క్రమ సంఖ్య : 2 ధారావాహిక సంఖ్య : 9488

Hస్వామికి చిరు రుగ్మతజేసినట్టు వినికిడి ఆ రుగ్మత రుక్మపు ఏకాగ్రతకు చిహ్నం
స్వామి రుగ్మతకు పరిహారం జరుగుతుందంటె నేను నా రుధిరం చిందించుటకు
వెనుకాడను
స్వామికి స్వకార్యం ఏదిలేదు పరుల పరమార్థం కొరకే స్వామి కార్యాలన్నీ, నాకున్ను
లేదే స్వకార్యం అంతా స్వామికార్యమే నా కార్యం
స్వామి సాధించిన అన్ని అపురూప కార్యాలు ఆ స్వరూపాలు స్వర్గానికి ప్రతీకలే.

క్రమ సంఖ్య : 3 ధారావాహిక సంఖ్య : 9489

అవయవాలు అవ్యయాలు కారాదు అవి అవనీసుతులకు, సతులకు, పతులకు
పనికివచ్చే పనిముట్లుగా అవయవాలు నవయుగాలకు నయాగారాలు కావలె
వినిమయాలుగా వినియోగపడితే ఆ యోగాలు ప్రయోగాలు కారాదు
పర్తిప్రభువులా పరమ యోగాలు పరవశించి వశించి వచించాలని ఆశిస్తున్నా!

క్రమ సంఖ్య : 4 ధారావాహిక సంఖ్య : 9490

Hఅర్థరాత్రి అపరాత్రి అనిలేదు ఉపరాత్రులు స్వప్నరాత్రులు రాశులు రాశులు
అర్థరథుణ్ణి కాను వ్యర్థరథుణ్ణి కాను సమర సాహిత్యరథుణ్ణి సాయిసాహిత్య
సారధుణ్ణి, సాధకుణ్ణి
అర్థములు అన్ని ఎరిగినవాణ్ణి ఆర్థికంగాను ఆధ్యాత్మికంగాను బలసంపన్నుణ్ణి
అర్థభాగం గాక పూర్ణభాగం రచిస్తున్నవాణ్ణి, వాణీ వాణ్ణి, నీ రచనలు చేసేవాణ్ణి,
నీరశించనివాణ్ణి, నిరశించనివాణ్ణి నీ వాణ్ణి.



శ్రీ సాయి సుధా మాధురి

క్రమ సంఖ్య : 5 ధారావాహిక సంఖ్య : 9491

మిత్రులొకరు నే సాయిసుధా మాధురిని వేలాదిగా లిఖించటం అచ్చొత్తించటం
తిలకించి అచ్చెరువొంది మీరు సాయిభక్తులా అని ప్రశ్నించారు?
అందుకు సమాధానంగా నేను మంచి మనసు, మంచి పనులు, మంచిభావాలవారెవరైనా
వారికి భక్తుణ్ణి
మీరు మంచిపనులు చేస్తే బాబాగారిలా మీకు భక్తుణ్ణి ఔతాను అన్నా
అంటే అర్థం సత్యసాయి కాషాయం ధరించారనో, మహిమలు చూపుతున్నారనో గాక
ముఖ్యంగా
ఆధ్యాత్మికం ఆర్యత్వంతో అలరారుతున్నారని అన్నిటికి మించి విద్య వైద్య జలదానాలు
జనులకు చేస్తున్నారని వారి భక్తుణ్ణయ్యాను అని గర్వంగా ప్రకటించుకొన్నా!

క్రమ సంఖ్య : 6 ధారావాహిక సంఖ్య : 9492

Hనాకు ప్రాధాన్యతల్లో ప్రాధాన్యత పర్తి ప్రభునుగూర్చి పాటలు లిఖించటం ఉల్లేఖించటం
నా ప్రాధాన్యంలో ప్రథమశ్రేణి ప్రాధాన్యం పర్తిపతి పదముల ధాన్యం ధ్యానం.
నా ప్రాధాన్యం పంచప్రాణాల్లో ప్రాపంచిక ప్రాణం ప్రణవం పర్తిపద పంచకు పంచుటే
నా ప్రాధాన్యతల ప్రాణదానం ప్రణవనినాదం నిర్జిత కోకిలారవ రమ్యప్రస్థాన
మహాప్రస్థానం సాయి ప్రస్థానం.

క్రమ సంఖ్య : 7 ధారావాహిక సంఖ్య : 9493

Hనేనెవరికి విరోధికాదు ఎవరిని నిరోధించే వాణ్ణి కాను
నే నెవరి కోసం నినదించేవాణ్ణికాను ఒక్క సత్యసాయి బాబాను వినా
నేనెవరి జోక్యం సహించనివాణ్ణి సాయిలో ఐక్యం అగుటకు
నేనెవరివాణ్ణి కాను ఒక్క మాధవుడైన సాయిరామవాణ్ణి మాత్రం.

క్రమ సంఖ్య : 8 ధారావాహిక సంఖ్య : 9494

సాయి విషయంలో నాకు మిడిసిపాటు లేదు గ్రహపాటు లేదు ఆగ్రహపాటు లేదు
నా పాటు ఆధ్యాత్మిక పాటు సాయిసాహిత్యపాటుతో ఏమరిపాటుగా ఉంటాను
సాయికోసం పాటుపడ్డానికి వెనుదీయను వెనుకపాటులేదు కునుకుపాటు లేదు
సాయి చేయు సాయములకు వెసులుబాటుజేసుకొని అందుకు నేనున్నా పాటు
పడుతుంటాను.

క్రమ సంఖ్య : 9 ధారావాహిక సంఖ్య : 9495

బొబా బూచి కాదు బహుముఖ ప్రజ్ఞల కాణాచి
బాబా కోవెల కోణపు ముక్కోణపు ముముక్ష కోణం
బాబా దైనందిన కార్యాలన్ని దైవకార్యాలు, దీనజనోద్ధరణ
బాబా సర్వసాయములు చేసేటి సర్వేశ్వేరుడు, ఈశ్వరుడు, వేంకటేశ్వరుడు.

క్రమ సంఖ్య : 10 ధారావాహిక సంఖ్య : 9496

వాగ్దానము జేసే వాగ్దేవి ఎన్నడో నేను ప్రారంభించిన పాటను
మధ్యలో ఆపనని ఆ ఆపసోపాలు నీకక్కరలేదని అపురూప ఆ వరమిడినది
గత అర్ధశతాబ్ది నుండి ఏ ఒక్క పర్యాయమైనా అందున నిస్పృహకులోను కాలేదు
అది అయోధ్యారాముని రామాయణం కాని, సాయిరామాయణమైనా కాని జరుగలేదు
వాగ్దేవి ఆ మాటనుండి జరుగలేదు.

క్రమ సంఖ్య : 11 ధారావాహిక సంఖ్య : 9497

Hసత్యం, ధర్మం సహాయములు వెనువెంటనే అమలుజేస్తున్నది సత్యసాయి ఒక్కరే
సత్యం సత్యమైనవారు ప్రేమ,మమతలు మాత్రం ఆత్రంగా పంచుతారు దాన్నే వారు
ఎంచుకున్నారు
సత్యం సత్యాన్ని సత్యంగా, సత్వంగా, సత్వరంగా, ప్రత్యేకంగా ఫలించేలా చేస్తారు
సత్యం నిత్యం అనునిత్యం అసత్యాలు చెప్పేవారిని బాగుచేయాలని బాబా
భావిస్తుంటారు.

క్రమ సంఖ్య : 12 ధారావాహిక సంఖ్య : 9498

Hనడక నడవడికకు ప్రతీక అంటారు నడక పుడక కారాదు, పడక కారాదు
నడక పవిత్రంగా ఉండాలి, పాత్రంగా ఉండాలి, సూత్రంగా ఉండాలి
నడక సత్యసాయి నడక, నడవడిక సుతారంగా సుమధురంగా ఉంటుంది
నడకకు నడవడికకు ఒరవడులు సత్యసాయి బాబా ఒక్కరేయని చెప్పవచ్చు,

క్రమ సంఖ్య : 13 ధారావాహిక సంఖ్య : 9499

నే లిఖించే పద్యాలకు ప్రాణం, నేపద్యం సాయియే
ఆ పదాల పద్యాల సేద్యంలో చోద్యం లేదు అనవద్యమే గాని
ఆపదలు లేని ఆ పదాలు జనపదులకు సైతం కరతలామలకం
ఆ ద్విపదలు ద్రుపదరాజపుత్రిగా పంచపాండవ సతిగా పవిత్రంగ పదుగురిని
అలరిస్తుంటాయి.





క్రమ సంఖ్య : 14 ధారావాహిక సంఖ్య : 9500

భారత ధరణిలో, ఆంధ్ర ధరణిలో ధర్నాలకు లోటులేదు దరిద్రానికి లోటులేదు
అవి చేటునే చేస్తాయి ఓటుకోసమే అయినా ఓటమి చవిచూడ్డం తథ్యం
ధర్మం, న్యాయం లేక మర్మం, అన్యాయం, ఖర్మం, ఖరములతో నడుస్తున్నవేళ
సత్యసాయి వచ్చి ధర్నాలులేని ధర్మ న్యాయసమాజాన్ని నిర్మించ నినదిస్తున్నారు.

క్రమ సంఖ్య : 15 ధారావాహిక సంఖ్య : 9501

క్షుద్రము, భద్రము, భాద్రపదము, నిద్రలేమి, చిద్రము
దరిద్రము, నిర్నిద్రము, ఆంధ్రము, సంద్రము, కేంద్రము
శిలీంద్రము, శైలేంద్రము, నరేంద్రము, దేవేంద్రము, నృపేంద్రము
ఈ ఈ ఇంద్రములన్నీ క్షేమేంద్రములుగా సాగేది సాయి సమక్షంలోనే.

క్రమ సంఖ్య : 16 ధారావాహిక సంఖ్య : 9502

Hసాయి వక్షస్థలమే నాకు పద బిక్ష స్థలము
సాయి ఉల్లమే నా పల్లవులకు పరిహార ప్రదేశము
సాయి పాదములే నా పాటలకు పాఠము పీఠము
సాయి సాంగత్యమే నాకు సాంగ్యోపనిషత్ సారము.

క్రమ సంఖ్య : 17 ధారావాహిక సంఖ్య : 9503

Hదుర్నీతికూడ నిర్భీతికొందరికి దుర్బుద్ధికూడ ధర్మబుద్ధిగా పరిగణిస్తారు అట్టివారు
దుష్టచతుష్టయం కలసినదానికన్న మరింత ఎక్కువ దుష్టకార్యాలు జేస్తారు మరి
కొందరు
దుర్నిరీక్షణతో, దుష్టఆలోచనలతో సాలోచనగా సాగిస్తున్న జీవితం కాగా ఎందరో
దుగ్ధ సాయికి అట్టివారిని బాగుజేసి ఆధ్యాత్మిక పంథాకు మరల్చి మరి పోల్చుకోలేని
విధంగా మారుస్తున్నారు సాయి.

క్రమ సంఖ్య : 18 ధారావాహిక సంఖ్య : 9504

నీతికన్నా దుర్నీతి నీతియైన ఈ రోజుల్లో
నీతి నాతిలా అబల, దుర్నీతి దున్నలా బలంగాయుంటున్నది
ఇట భగవాన్ సత్యసాయి బాబా నీతియైతే బాల బాబాలు దుర్నీతి
నాతి కన్న దున్న బలమైనదైన చందంగా అసలు బాబా కన్న పెట్టుడు
పేరు బాబాలే బాగు కాదు కదా!

క్రమ సంఖ్య : 19 ధారావాహిక సంఖ్య : 9505

పర్తి ప్రభువుపై లిఖించిన పాటలు ఫలితం ఈయకున్న నా శ్రమ కాగలదు నిష్ఫలం
దుష్ఫలితం రాదుకాని సమఫలితం సరియైన ఫలితం ఈయలేని ఈ క్రియ కాదా
నిష్ఫలితం
అందుకే ఫల ఫలితాలు పాటల పటుత్వంపై ఆధారపడుతుంది గాని
పవిత్రపదాలనే పంపి పర్తిప్రభువులు నాచేత సాయిసుధా మాధురి సాగింపజేస్తున్నారు.

క్రమ సంఖ్య : 20 ధారావాహిక సంఖ్య : 9506

సాయిసాహిత్య సంరంభం కాదు నాకు గోడమీది పిల్లివాటం
వాటంతటది ఉరికురికి వచ్చే ప్రవాహం
ప్రవాహం ఆగితే గోడుగోడున విలపిస్తా ఆపై సాయిని పిలిపిస్తా
పిలిపిస్తానన్న వట్టిమాట కాదు గట్టిమాట నే పిలిచిన వినరాకున్నది
అనేది లేదింత వరకూ.

క్రమ సంఖ్య : 21 ధారావాహిక సంఖ్య : 9507

Hజయం, విజయం, పరాజయం అవి పరాధీనాలు పరమాత్మాధీనాలు
జయం సిద్ధించాలంటే జయం జయధ్వానాలు పలుకాలంటే
జయం అన్నిట విజయంతో విజయవిహారం జేస్తున్నా
జయమే జీవన విధానంగా అనుసరిస్తున్న పర్తినాధుని ప్రవర్తనను
ఆలంబనంగా ఎంచుకొన్నా
జయ విజయులు ద్వారపాలకులుగాయున్న పర్తిపుర వైకుంఠం ప్రభువైన
సాయినిగూర్చి లిఖించే
జయజయ నాధాల నాధుని చరిత్రకు జయమే గాని రాదెన్నటికి పరాజయం
ఇది పరాధీనం కాదు పర్తి ప్రభు ఆధీనం.

క్రమ సంఖ్య : 22 ధారావాహిక సంఖ్య : 9508

Hచుప్పనాతి శూర్పణఖ ఉప్పుగాఉన్న అప్పడాలన్నీ ఆరగిస్తుంది
కప్పగంతులువేసి అప్పగింతలుపెట్టినా ఆ శూర్పణఖ పప్పులుడకనీయదు
చెప్పకనే చెప్పు తప్పులుచేయుటే తన హక్కని చక్కని పనితీరుతో
తప్పతాగినవానిగ అగుపించినా నగుబాటు బాబావద్ద ఉండదుగాక ఉండదు.





క్రమ సంఖ్య : 23 ధారావాహిక సంఖ్య : 9509

H పిసరంత పెసరట్టునైనా పెట్టని పిసినారి నారికి నవరత్నాల హారాలు ఇస్తానని
నమ్మబలుకుతాడు
పిసినిగొట్టు ఊడగొట్టిన మంచంకోడులా ఎందుకు ఎవరికి అక్కరకు రాడు
పిన్న పెద్ద విన్నా వినకున్నా నమ్మినా నమ్మకున్నా వెన్నలాటి మృధుమధుర
మాటలు ముచ్చటిస్తుంటారు
పిన్ననైనా ఇవ్వని పెద్దమనుషులు సాయి సాయములగూర్చి చర్చించబూనటం
బూటకం కాదా?

క్రమ సంఖ్య : 24 ధారావాహిక సంఖ్య : 9510

Hనాకు నాకము వలదు పినాకము వలదు పర్తివాకిటనున్న శోకము తొలగు
నాకు నాకమదే లేకున్న నరకమది మరెచ్చటనున్నా ఏంచేస్తున్నా అనుభవిస్తుంటాను
నరకయాతన
నాకు నా కరములు రెండు సమానమే పర్తియే ప్రథమ నాకము, పినాకము
నాకు నాకవాటిక వాకిట పుట్టపర్తియే పర్తినాధులే నా భృకిట కొలువైయుండంగ
తక్కిన నాకములు నాకేల!

క్రమ సంఖ్య : 25 ధారావాహిక సంఖ్య : 9511

వ్రాయబోవునది వాస్తవంగా నాకు ముందు తెలియదు కలం తీసి పుస్తకంపై పెట్టగానే
మస్తకం నుండి పదాలు భావాలు భావ పరంపరలుగా భావోద్రేకం లేకుండా
బాబా భాష బాబాపై గోష ఘోషా ఏమీలేకుండా తొణక్కుండా బెణక్కుండా
సాయిసాహిత్యం శ్రీసాయిసుధా మాధురి రూపాన రూపాంతరం చెందిపోతుంటుంది
ఆ భాగాలు ప్రథమ భాగంనుండి ప్రస్తుతం లిఖించే పద్దెనిమిదవ భాగం వరకు
పర్తినాధుని స్తుతించే పరమ పవిత్ర అన్ని భాగాలతో పాటు ఈ భాగం కూడ శరవేగంగా
వెళుతోంది.

క్రమ సంఖ్య : 26 ధారావాహిక సంఖ్య : 9512

కల్యాణరాముడు, అయోధ్యారాముడు, జానకిరాముడు, దశరథరాముడు, భద్రాద్రి
రాముళ్లతో పాటు
నేడు నడయాడుచున్న సాయిరాముడు స్థానికరాముడు, పర్తిరాముడు,
పరపతి రాముడు, సత్యసాయిరాముడు
ఆనాటి ఆ రాముడు నేటి ఈ రాముడు ఈ రామద్వయం అద్వైత ద్వయం కాదు
వారు విశిష్టాద్వైతాద్వైతద్వయంగా వారు అవనిని ఆదుకొన్న ఆర్యులు ఆ రామద్వయం.

క్రమ సంఖ్య : 27 ధారావాహిక సంఖ్య : 9513

చిత్రావతీనది ఒడ్డున చెట్టుపై చిక్కె నొక చిన్నవాడు
చిలుకగా ముముక్షువు మొలకగా అలుకలేని అలుపుసొలుపు ఎరుగని
సత్యం అనే సత్యసాయి బాబాగా మారి భక్తులందరికి బాబా బాబాయిగా పరిచయమై
పరివర్తన ఋజువర్తనలు వారిలో నింపి వారికి ప్రేమ, మమత, ఆప్యాయతలు,
ఆధ్యాత్మికాలు అందించిన ఆర్యులు వారు.

క్రమ సంఖ్య : 28 ధారావాహిక సంఖ్య : 9514

నేనెంచుకొన్నవారు నన్నెంచుకొన్నవారు ఒక్కరే వారే
శ్రీ సత్యసాయి బాబా వారు వారే నా వేలుపు నా గురువు
సాయియే నా సర్వస్వం సాయియే నా సాహిత్యం
సాయియే నన్నాదుకొనగల సాధు, యోధు నాకు నిధి, పెన్నిధి.

క్రమ సంఖ్య : 29 ధారావాహిక సంఖ్య : 9515

నిర్జనం కన్న దుర్జనం మేలు, దుర్జనం కన్న సజ్జనం మేలు
సజ్జనం కన్న సాయి మేలు, సాయి కన్న సాయి సాయములు మేలు
ఆ మేలు రాముడే నన్నేలు రాయుడు రాముడు సాయిరాముడు
అలమేలు పతికన్న సీతాపతికన్నా సీతకన్ను నాపైవేయుడు సాయి.

క్రమ సంఖ్య : 30 ధారావాహిక సంఖ్య : 9516

Hబాధ్యతలెరుగనివాడు కాడు బాబా; బాబాకు నాకు గల బాదరాయణ సంబంధం
అవతరణం
అది సాయిరామాయణం సాయముల ప్రేమాయణం సాదుజన సామవేదపారాయణం
పరుల కారుణ్యా కారణం కాలహరణం ఎరుగని నిరాహారం కాని నిరుపమాన ప్రేరణం
పర్తినాథుని పుట్టపర్తి యోధుని యోగరణం ఆ వితరణం అది చంచలం కాని ఆవరణం.

క్రమ సంఖ్య : 31 ధారావాహిక సంఖ్య : 9517

సాయి సరసన నిరసన లేదెన్నడు నాకు
సాయి చెంత నవరస వరస పనస పఠింపే గాని అన్యంలేదు
సాయి సమక్షం అన్యోన్యమే అనన్యంగా అందిస్తుంది
సాయి పరిసరాలు పతితులకు పూర్వ అపూర్వ ఆనందం అభిలషిస్తూ కనిపిస్తుంది.





క్రమ సంఖ్య : 32 ధారావాహిక సంఖ్య : 9518

సాయి సాక్షాత్కారానికి సాక్ష్యం కావలెనా? ఆ లక్ష్యం అలక్ష్యం చేయవద్దు
సాక్షాత్కారానికి సాక్ష్యం సహస్రాల సాహిత్య సంప్రోక్షణము
అక్షయంగా అక్షౌహిణీల అక్షరాలు సాయి సాక్షాత్కరించి అందించకున్నా
సాగునా ఈ సానబట్టిన పదివేల పాటలు పవిత్రంగా పఠించవీలుగా రావటం
సాధ్యమేనా?

క్రమ సంఖ్య : 33 ధారావాహిక సంఖ్య : 9519

హిమాలయాలు దర్శించాను ఆ హిమ ఆలయాలలో అలరారే గంగను దర్శించాను
అయోధ్య, గయలు తిలకించ దయరాలేదు ఇంకను నాపై రామునికి
ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమును చూడగలేదు వీడగవలె ఇకనైనా మా ఆరామం
ఆరామంగాక
వెనువెంటనే వినువీధిలో పయనించియైనా ఈ ఈ ప్రదేశాలు చూడగవలె
కాని కాయము వలదు వలదని పర్తి పుట్టపర్తి పరికించిన
సర్వతీర్థములు సేవించినట్టేయని సాయి సేవలే సర్వ సర్వేశ్వరుల సేవితాలని
అడ్డుపడుతోంది కాయము ఈ గడ్డుసమస్యను దొడ్డ సమస్యగా స్వీకరించగ
పరికించగ పరికించగ నడయాడే పర్తిప్రభువులున్న పర్తి నడవలేని దేవుళ్ల తావులకన్న
మిన్నయని భావించి అదే ఆచరిస్తున్నా.

క్రమ సంఖ్య : 34 ధారావాహిక సంఖ్య : 9520

సాయి సాన్నిధ్యమే నాకు సన్నిధానం పెన్నిధానం అన్ని దానాలు చేసిన ఫలితం
సాయి సాంగత్యమే గత్యంతరం లేని అత్యంత అనుసంధాన విధి విధానం
సాయికి సారూప్యం ఎన్ని రూప్యములిచ్చినా సాటికాదు దానికి పోటీ లేదు
సాయి సాహిత్యానికి సాయిసుధా మాధురి తలమానికం తలలో నాలికగా సాయి
తలంచే కావ్యం నా ఈ కావ్యం.

క్రమ సంఖ్య : 35 ధారావాహిక సంఖ్య : 9521

హాస్య సన్నివేశాలు సాయి నివాసంలో ఉండవు తన్నివాసం తన్నీరు, పన్నీరుల పరవశం
కన్నీరుకు చోటులేదక్కడ కన్నులపండగే పర్తిలో ప్రతిదినం కానవచ్చేది
విన్నవించ ఉన్నచోటుననే ఉండి ఊరడించే వాడే కాని ఊసరవెల్లి కాడు సాయి
అది ఊసరక్షేత్రం కాదు అది ఆధ్యాత్మిక క్షేత్రం ఆప్యాయతల ఆరామం ప్రేమ,
మమతల కోవెల.

**క్రమ సంఖ్య : 36 ధారావాహిక సంఖ్య : 9522**

Hతప్పుకు తుప్పుపడితే ఒప్పు ఔతుంది ఒప్పుకు తప్పు పడితే తప్పు ఔతుంది
తప్పుకు తప్పు పట్టనీక తప్పక తప్పుకు తిరగకు
ఒప్పుకు ఒట్టేసి కట్టేసి కట్టెల్లో కాల్చక నిట్టనిలువునా దాన్ని ముంచక
తప్పు ఒప్పులు సమంగా స్వీకరించే సాయిని ఉదాహరణగా స్వీకరించు
ఒప్పును తప్పుల తడకగా తీర్చక దాన్ని మరోవిధంగా మార్చక మంచివాడివనిపించుకో
తప్పును తప్పుగా ఒప్పుకో దాన్నదే విధంగా చెప్పుకొని చెంపలేసుకో
ఒప్పును మెప్పుగాను ముప్పుగాను గాక ఉన్నదున్నట్టు
తప్పును తప్పక ఒప్పుకొన్నట్టే ఒప్పును ఒప్పేసుకో ఆ విధంగా మనసు మప్పేసుకో.

**క్రమ సంఖ్య : 37 ధారావాహిక సంఖ్య : 9523**

నాకు సాయిసాహిత్య జ్వరం సోకింది మామూలు జ్వరం సోకితే
ఉష్ణమాపక కొలత పనిముట్టుతో కొలచి ఆ ఉష్ణం లెక్కించవచ్చు
కాని సాయిసాహిత్య జ్వరం కొలచే పనిముట్టు పర్తినాధులే నాకీయగలరు
తక్కిన వారెవరు ఆ జ్వరాల జ్వలింపును ఆర్పలేరు మార్పు చేయలేరు.

**క్రమ సంఖ్య : 38 ధారావాహిక సంఖ్య : 9524**

కరుడుకట్టిన క్రరులాటి తీవ్రవాది, బెరడుకట్టిన బుర్రగల బూర్జువాలు కూడ
అరకొరగా గాక ఆసాంతం సాయి సమక్షంలో మనసు మార్చుకొని మంచివారుగా
మారిపోతున్నారు
నీరజాక్షుడు నిమీలిత నేత్రుడు అవనీపుత్రుడు పర్తిపుత్రుడు సాయికి
విరబూసిన వృక్షంలా మనసును విరబూయించుకొని ద్రోహబుద్ధితోవచ్చినా దేహియని
సాయిమ్రోల మోకరిల్లి పోతుంటారు.

**క్రమ సంఖ్య : 39 ధారావాహిక సంఖ్య : 9525**

ఆపై ఫలితంచూడ అది అద్భుతం మ్రొక్కుబడిగా గాక చిక్కుబడితినసే చిన్నభావంతో
గాక, ఇదో చిక్కుముడి అనుకోక బాబాను బాహ్యంగా గాక
అంతరాత్మతో అంతిమంగా మ్రొక్కిన చక్కని ఫలితాలనిస్తారు పర్తిప్రభువులు
మనసా! వాచా! మంచుగడ్డ ముక్కలా మంచిగుడ్డ అంచులా అంచెలంచెలుగా
ఆరాధించు పెరుగు గడ్డలా చల్లగ అందంగా తీయగా
తీరైనవిధంగా తిరునాళ్లలా గాక కోవెలలో కొలువైయున్న వేలుపుగా భావించి పూజించు.





**క్రమ సంఖ్య : 40 ధారావాహిక సంఖ్య : 9526**

పందిట్లో జరిగేది పెళ్లి గదిలో జరిగేది శోభనం
మదిలో మ్రోగేది సన్నాయి, హృదిలో రగిలేది విరహవేద నాదం
సాయి సన్నిధిలో జరిగేది సాయిసాహిత్య చర్చాసౌరభం
సాయి పెన్నిధిగా భావించేది ప్రేమమందిరం
సాయికి పెన్నిధి మమత సమతల సమతలం
సాయి లేనిది సాయములుండవు అవి పండవు.

**క్రమ సంఖ్య : 41 ధారావాహిక సంఖ్య : 9527**

ఆలుమగలకు వివాహమైన తొలిదినం శోభనం ఆపై ఆలికి సూలింత తదుపరి పిల్లలు
పృథ్వికి వర్షంకురిస్తే శోభనం ఆపై విత్తులు మొలకెత్తి ఫలిస్తాయి, ఫలాలనిస్తాయి
మరినాకు మదినుండి బాబాభావాలు వర్షిస్తే అదే నాకు శోభనం ఆపై శుభప్రద
పదాల వెల్లివిరుస్తాయి
సాయికి సాయములే శోభనం, భక్తుల భజనలే ప్రేమలే ఫలాలు ఫలితాలు.

**క్రమ సంఖ్య : 42 ధారావాహిక సంఖ్య : 9528**

Hసాయి ఆవాహనం అయితిరన్న అవగాహన ఉండదు ఎందరికో
సాయి ఆవాహనతోనే అక్షయం అక్షరాలు అల్లిక మల్లికగా మారుతాయి
సాయి ఆవాహన లేకున్న అయోమయం అవుతాయి అవే అక్షరాలు లక్షచెప్పినా
వినుకోవు
సాయి ఆవాహన నిత్యం నాతో నాలో వివాహంగామారి విరబూస్తుంది
వరి కంకి వేస్తుంది ఆపై కావ్యం రంకె వేస్తుంది.

**క్రమ సంఖ్య : 43 ధారావాహిక సంఖ్య : 9529**

ఏ సన్నాహం లేకుండా సన్యాసం కూడ తీసుకోలేవు
సత్యసాయిని సందర్శించాలంటే ఎంతటి సన్నాహం, సన్నుతి అవుసరం?
ఆత్మబలం, ఆధ్యాత్మిక బలం, ఆప్యాయతల బలం, అన్నిటికి మించి ప్రేమ బలం
ఇవన్ని లేకుండా సాయి దర్శనం దుర్లభం దొర్లుకొంటూ అది రాదు నీవద్దకు
ఎన్ని ఆటంకాలు ఎందరిని అభ్యర్థించాలి అన్ని మీమాంసలే అవి మీ మా అంశాలే
ఆలాగాక నాకు ఏ క్షణం వెళ్లినా సాయి సౌహార్ధదర్శనం లభించటం నా అదృష్టంగా
భావిస్తా.

క్రమ సంఖ్య : 44 ధారావాహిక సంఖ్య : 9530

Hఊరకనే ఊళ్లల్లో రకరకాల ప్రేరకాల పేర్లు చెప్పి పరవశించిపోతారు కొందరు
ఊకొట్టేవాళ్లంటే ఆకట్టుకొంటారు ఊరోళ్లను ఊసులతో ఉసూరుమనిపిస్తారు ఆపైన
ఊసరవెల్లులై అమాయకులను ఆ ఊబిలో దించి ఆనందిస్తుంటారు తమాషా
చేస్తుంటారు
ఊరూ వాడా ఈ గోడు ఆ గోడు వినిపిస్తూ దానికి బానిసలైనవారు బాబాను ఆశ్రయిస్తే
ఆ అపరాధ అలవాటులన్ని మాయమై పోతాయి.

క్రమ సంఖ్య : 45 ధారావాహిక సంఖ్య : 9531

తండ్రులు తనయులు తరించే విధానం నిదానంగా అదే విధి విధానంగా సాగేవిధం
అది ఒకింత వింత అనిపించినా సుంతకూడ విషమింత కాకుండా వినిమయమంతంగా
సాగాలి
అట్టి విధానాల్లో మాకు మా కుటుంబానికి సాయి సహకారం ఆశీర్వాదం ఎంతగానో
ఉంటున్నది
మహా మహా మహితాత్ముడు మహిమల మాననీయుడు మమతల సమతల సచ్చీలుడు
సాయిని ఆశ్రయించి ఆరాధిస్తున్నా!

క్రమ సంఖ్య : 46 ధారావాహిక సంఖ్య : 9532

అన్యం ఎరుగను అన్యోన్యం వినా అనన్యంగానే దాన్ని పాటిస్తాను, పోషిస్తాను
ధన్యంగానే దాన్ని భావిస్తాను, ధాన్యంగా భుజిస్తాను, ధ్యానంగా భజిస్తాను
కాని పైకి కఠినం అనిపిస్తాను అది నటన, ఘటన, సంఘటన అయినా
అది తెలుపని ఎందరికెరుక అయినా నా మనసున చెడులేనంతవరకు నేనెవరిని
ఒప్పించను, నొప్పించను, కుప్పించను, కుప్పకూలను, కప్పలా గెంతను.

క్రమ సంఖ్య : 47 ధారావాహిక సంఖ్య : 9533

ఆధ్యాత్మికానికి ఆచ్ఛాదన ఉండదు అది అట అవగుంఠనంగా సాగే
సాపత్యంలేని సాహిత్యానికి సాక్ష్యంగా అదే లక్ష్యంగా లక్షల పదాలతో
పరదాలమాటున మాటలు దాగి దాగి అవుసరమైనవేళ వచ్చి చేరిపోతుంటాయి
ఆప్యాయతలతో అందరిని అలరారించే మురారి మన సాయి.





క్రమ సంఖ్య : 48 ధారావాహిక సంఖ్య : 9534

ఉప్పు ఉప్పుగా ఉండక తీయంగా ఉంటుందా?
బెల్లం తీయగా ఉండక ఉప్పగా ఉంటుందా?
ఉంటుంది ఉప్పు తీయగాను, బెల్లం ఉప్పగాను ఉంటుంది
పర్తిలోని సాయి దయదలిస్తే ఉప్పు అయినా తీయగా ఉంటుంది
అదే సాయి సాయము చేయకున్న దర్శనంలో బెల్లమైనా ఉప్పగా ,చప్పగా
ఉంటుంది
బెల్లం బల్లెంగా, కలం కవ్వంగా, హలం హాలాహలంగాను అనిపించినా
ఆశ్చర్యపోనక్కరలేదు.

క్రమ సంఖ్య : 49 ధారావాహిక సంఖ్య : 9535

Hపర్తినాథులపై నా ప్రయోగం పాశుపతాస్త్రం కాదు
పర్తినాథులపై నా ప్రయోగం అది పదపాశుపతాస్త్రం
పర్తినాథులు నాపై ప్రయోగించేది ప్రేమ పాశుపతాస్త్రం
పర్తినాథుల దస్త్రంనిండా ప్రేమ, మమతల పాశుపతాస్త్రాలు కోకొల్లలు.

క్రమ సంఖ్య : 50 ధారావాహిక సంఖ్య : 9536

నన్నయ్య అన్నయ్యగా అవతరించి వేయేళ్లు అయినా
త్యాగయ్య త్యాగము నిరుపమానము కృతులు కృతకృత్యంగా నెరవేర్చారు
పోతన్న సీతకన్నువేయక భాగవతాన్ని బహు రమ్యంగా రచించి వాణికి వారసునిగా
వన్నెకెక్కారు
మరి సాయి సాయములు రచించి రుచించేలా అవి ఆచరించి ఆదర్శప్రాయులైనారు.

క్రమ సంఖ్య : 51 ధారావాహిక సంఖ్య : 9537

Hసంజయ ఉవాచకాదు నాకు కావలసినది సాయి ఉవాచ
సంజయ రాయబారం కాదు సత్యసాయి రాయబారం అది భారం కాని రాయబారం
సంజయ రాయబారం కన్న రాయంచలాటి సాయి రాయబారం కావలె
సంజయుడే విజయుడైతే సత్యసాయి విజయుడై విరివిహారం వీరవిహారం
చేయకుండునా?

క్రమ సంఖ్య : 52 ధారావాహిక సంఖ్య : 9538

పాడుపనికి కాడు కాదు కావలసినది కాపాడువాడు కావలె
రేడుయైనా ఆరేడుదశాబ్దాలకైనా కడకు రేవడివద్ద బూడిద కావలసినదే
కారడవియైనా కార్చిచ్చు ముందు బలికావలసినదే సలాము చేయవలసినదే
సాయి సాయములు సాక్షాత్తు సాయియే సలుపువేళ దానికి స్థానభ్రంశముండునా?

క్రమ సంఖ్య : 53 ధారావాహిక సంఖ్య : 9539

మస్తుమస్తుగా శ్రీరస్తుగా మత్తుమత్తుగా గమ్మత్తుగా శిస్తు సాహిత్యశిస్తు చెల్లిస్తున్న
సత్యసాయియే నాకు దోస్తి కాగా ఆయనే నాకు స్థిరచరాస్తి కాగా ఆగని ఆరడులే
ఒరవడులుగా ఒరసినా వెరశి వాదనలు వేదనలు కలిగించుటకే కదలివస్తాయి కాని
అందుకే ఆయన చేయు సర్వ సహాయ కార్యక్రమాలు సందేహరహితంగా సందోహాలకు
సహాయపడుగాక!

క్రమ సంఖ్య : 54 ధారావాహిక సంఖ్య : 9540

దండవేయలేను, దండకము చదవలేను, దండీలు తీయలేను, దాక్షిణ్యం దాచలేను
దణ్ణము మాత్రము పెట్టగలను చేతులు నా స్వాధీనములోనే ఉన్నవి కాబట్టి
ధరణీదేవుడు సత్యసాయి తక్కిన నా అవయవములు మనసు మానినులవైపు, కనులు
కాంతల కదలికలతోను
దేహం ద్రోహచింతలో పరకాంతల పయ్యెదలపై దృష్టిసారిస్తున్నాయని వెనుకటికో
భక్తుడు చెప్పినవిధంగా గాక సత్ప్రవర్తన అనుగ్రహించ వేడుకొంటున్నా.

క్రమ సంఖ్య : 55 ధారావాహిక సంఖ్య : 9541

కారణాలనేకం కాని కావ్యం ఒక్కటే భావ్యం కాదు బాబానుగూర్చిన ఈ కావ్యంలో
పదివేల పైచిలుకు చిలకరించిన పర్తినాధుని పలకరించిన నా మదిలో తొలకరించి
ఇంత బ్రహ్మాండమైన తొలికావ్యం బాబానుగూర్చి బహుశా ఎవరు లిఖించియుండరు
ఈ కావ్యంలో నా కలం కవ్వమై చిలికింది అలనాటి అమృతం కోసం కోలాహలంగా
మందర పర్వతంలా ముందుచూపుతో.





క్రమ సంఖ్య : 56 ధారావాహిక సంఖ్య : 9542

కంచే చేనుని మేస్తే ఆ కంచె కాంచనమగునా? కంచర గాడిదయగునా?
సాయి సమక్షంలో ఉంటూనే సాయిని విమర్శించే వారిని ఏమనవలె?
సాయికి దొంగ మ్రొక్కులు ఎందుకు, ఎక్కువ విమర్శలు ఎక్కుపెట్టుట యెందుకు?
సాయిని నిత్య పరిపూర్ణంగా విశ్వసించని యెడల ఆయన సమక్షం ఎందుకు? వీడు
తక్షణం అది నీకే లక్షణం.

క్రమ సంఖ్య : 57 ధారావాహిక సంఖ్య : 9543

శ్రీసాయిసుధా మాధురి పద్దెనిమిదో భాగం పద్ధతిగా ఉద్ధృతిగా
ప్రారంబించి పది దినాలే అయినా పుష్కలంగా పుష్కరశాతం పూర్తియైనది
ఈ దామాషా సాగినా సాగకున్న పర్వాలేదు ఇంకను నాకు గడువు రెండున్నరేళ్లు కలదు
దానితో ప్రతి భాగంలో అర్ధనూటపదారులు ఆ దారుల్లో పదినేడు భాగాలు పూర్తియైనవి
ఇక ఇంత వరకు అనుకొన్న పద్దెనిమిది భాగాలు భాగాహారాలు గుణకారాలుకావు కాని
ప్రతిదానికి లెక్కఅవుసరమేకదా ఆ లెక్క సాయియే జూచుకొంటారు నాకెందుకావ్యధ!

క్రమ సంఖ్య : 58 ధారావాహిక సంఖ్య : 9544

బందిపోటు దొంగలకు బందూకులు, బల్లెములే బరితెగించిన పోటు
బందిపోటులకు బృందగానం, బృందావనాలు వారికి కత్తులు కటారులే
బాబాకు భక్తుల బాధలు బాపుట బాపురే వారికి సాయములు చేయుటే బృందగానం
బాబాకు భక్తుల భజనలే వారి సృజనలే స్వజనాలు బాబాకు సత్యసాయి బాబాకు.

క్రమ సంఖ్య : 59 ధారావాహిక సంఖ్య : 9545

Hసాయిసుధా మాధురి మధురిమగా ముద్రితమౌతూనే ఉన్నది
సాముద్రికము కాదది సౌభ్రాతృత్వ ముద్రితములే యవి
సాధనతోనే కాని శోధనతో జేసేవి కావివి అలా రావవి
సాయి దయతో, దానంతో, ధర్మంతో దయచేయవలసిన పదాలు, భావాలవి.

క్రమ సంఖ్య : 60 ధారావాహిక సంఖ్య : 9546

సాయి నిజాయితీపరుడు, విజాతీయత లేదు స్వజాతీయతే ఆయన ఆలంబన
సాయి త్యాగధనుడు, రాగధనుడు, సరాగమే కాని పరాగ పరాధీనత లేనివాడు
సాయి సర్వేశ్వరుని సర్వాయుధం ప్రేమాయుధం అదే ఆయన వజ్రాయుధం
సాయి సాంగత్యమే నాకు సారస్వత పరిషత్, సాహిత్య ప్రభావ ఉపనిషత్.

క్రమ సంఖ్య : 61 ధారావాహిక సంఖ్య : 9547

కన్ను కన్ను కలిస్తే మన్ను కారాదు మిన్ను కావలె గాని
సాయి, నేను కలిస్తే సాహిత్యం పొంగాలిగాని కృంగరాదు
సాహిత్యం సాహిత్యం జతకడితే కుడితే కుట్టనీ కన్ను, వ్యంగ్యంగా
కొడితేకొట్టనీ కన్ను
అట్టివారే కొడిగట్టిపోతారు కుడితి తొట్టిలో పడి కడతేరి పోతారు.

క్రమ సంఖ్య : 62 ధారావాహిక సంఖ్య : 9548

వైద్యం వైవిధ్యంగా, విద్య వివేకంగా వెరశి రెండూ నవనవోన్మేషంగా సాగిస్తూ
సారధ్యం వహిస్తున్నారు సాయి
సంగీత సాహిత్యాలు సారహీనంగా గాక సంసార పక్షంగా సాగిస్తున్నారు సాయి
ప్రేమ, మమతలు మతలబులేవీ లేక మతాబుల వెలుగులా వెలయింప జేస్తున్నారు
ఇక సాయి సాయముల విషయానికొస్తే సర్వంసహా సాయములకోసమే తన అవతారాన్ని
అవధరింపజేస్తున్నారు సాయి.

క్రమ సంఖ్య : 63 ధారావాహిక సంఖ్య : 9549

నిర్మాణం నిర్మానుష్యం కానీయను కారడవులనున్నా, కారణాలేవైనా
కరుణ వితరణ విరివిగా విరబూయిస్తున్న విరి సుమ సౌరభంగా
సాయిని, సాయిసాహిత్యాన్ని సాకుతూ సాగుతానేకాని ఆ పనిని ఆపనని
ఆపద్ధర్మంలోకూడ యని మాటిస్తున్నా
సాగే సెలయేరులా గలగలా, జరజరా, బిరబిరా భూమి ఉన్నంత కాలం
బాబా ధ్యాసే కాని అన్యం అనను వినబోను కనబోను.





క్రమ సంఖ్య : 64 ధారావాహిక సంఖ్య : 9550

నాకు సాయికి నీరాజనమిడుటే ఎరుక, ఎరుకలేదు ఏ విధ గోరోజనం
సాయి సాహిత్యంలో ఇంతవరకూ జయమే కాని పరాజయమెరుగను
సాయి నాకు అన్న, బాబా బాబాయిగా అన్న కన్నా మిన్నయైన మన్నుగా భావిస్తాను
సాయిని సాకుటకు సాకులు చెప్పను లోకులు మెచ్చేలా నా మది విచ్చేలా విశ్వరూపం
ప్రదర్శిస్తాను.

క్రమ సంఖ్య : 65 ధారావాహిక సంఖ్య : 9551

సాయి సంరంభాలన్ని నాకు సంబరాలే నా సంబరాలన్ని అంబరాలను అందే సంబరాలే
అవి అనునిత్యం ఆరంభం కావాలని నేను కోరుకొంటుంటాను
నే కోరుకొనేది జరుగటమే ఇంతవరకు జరుగుతున్న నిజం
అందుకే ఆలా కోరుకోవటమే ఆనవాయితిగా, నిజాయితిగా అలవరుచుకొన్నా!

క్రమ సంఖ్య : 66 ధారావాహిక సంఖ్య : 9552

కొలనులోని కలువలు కొన్ని తమ తమ విలువలు కాపాడుకొంటూ వికసించి ఉన్నాయి
మిగిలినవి మునిగి మొగ్గల రూపంలో నిగ్గుతేల్చ నిలచి ఉన్నాయి కొలను అంతర్భాగంలో
అవి మరుదినం మరులుగొలిపే రూపంలో పైకెదిగివచ్చి వికసించకున్న వికటించినట్టే
ఆ నట్టేట అవి మునిగినట్టే వికటాట్టహాసం జేసినా అవి వివిధ రూపాల్లోను వికసించలేవు
అదే విధంగా సాయి ఎన్ని మహిమలు, మమతలు జూపినా మరెన్నో
ఆయనలో నిబిడీకృతమై నిండియున్నవి, పండియున్నవి
ఆయన ఆ పండ్లను పంచటమే తరువాయి ఆయన దళిత భక్తుల దళవాయి
రేయి కలువలా గాక పగలు పద్మంలా పాంచజన్య జన్యువులా ఆ సాయముల యజ్ఞంలో
ఆయనే సోమయాజి.

క్రమ సంఖ్య : 67 ధారావాహిక సంఖ్య : 9553

నే ఆశించేది సాయి, నే ఆశ్వాదించేది సాయి
నే శ్వాసించేది సాయి, నే విశ్వసించేది సాయి
నే ఆరాధించేది సాయి, నే అభిమానించేది సాయి
నే ఆదరించేది సాయి, నే ఆగ్రహించనిది మన సాయి
నే మ్రొక్కులిడేది సాయి, నే కోరేది వరాలను సాయి
నే సాధించిన సాహిత్యం సాయి, నే కోరిన కోరికలను మన్నించేది సాయి.

క్రమ సంఖ్య : 68 ధారావాహిక సంఖ్య : 9554

Hఅర్ధరాత్రి, వ్యర్ధరాత్రి, అపరాత్రి, ఉపరాత్రి, స్వర్ధరాత్రి, స్వార్థరాత్రి
సాహిత్యరాత్రి, సాధనలరాత్రి, శోధనలరాత్రి, శోభనలరాత్రి
సాయిరాత్రి, సాక్షాత్కార రాత్రి, సాదృశ్యం లేని రాత్రి, రాగరాత్రి, అనురాగ రాత్రి
సాధారణరాత్రి సోదరరాత్రి, సాదర ధరహాసరాత్రి, స్వాగతరాత్రి, స్వచ్ఛందరాత్రి
నాకు ప్రతి రాత్రి సాయిరాత్రి.

క్రమ సంఖ్య : 69 ధారావాహిక సంఖ్య : 9555

నా మృతిలోను సాయి స్మృతి, భృతి, కృతి వీడను, వాడను కాని వేడను అని అనను
సాయి నీవే వాడ వాడవు? ఏ ఊరి వాడివి? నీవు ఎక్కడి వాడవో ఎన్నడు ఎరుక
తెలుపుదువు? పలుకుదువు?
కడలి నుండి కదలివచ్చిన వాడవా? దివి నుండి దిగివచ్చిన వాడవా?
లేక భువిలోనే భుజంగాల పల్లి పుట్టలపర్తి పుట్టపర్తి నుండి పుట్టుకొచ్చావా?
చెప్పు సాయీశా! విప్పు ఆ రహస్యం ఆవశ్యం ఆలస్యం లేకుండా ఆశ్చర్యం వేసినా
వినగోరుతున్నా!
నిన్ను నమ్మినవాణ్ణి, నిను సాహిత్యంతో కమ్మినవాణ్ణి, అట్టినాకు తెలుపవా!

క్రమ సంఖ్య : 70 ధారావాహిక సంఖ్య : 9556

సాయినిగురించి లిఖించే నా సాయిసాహిత్య ప్రక్రియకు లేదు వ్యూహం
అది కాదేలాటి వ్యూహం కాదది పద్మవ్యూహం కాని పవిత్ర వ్యూహం
ఇది ఊహల ఊసుల ఉత్తమ భావాల పదాల పరదాల పల్లవుల ఉల్లముతో
ఊహించని విధంగా ఉత్తరోత్తరాకూడా ఎవరూ చేయనివిధంగా సాగిన సాహిత్య
ప్రక్రియ అది.

క్రమ సంఖ్య : 71 ధారావాహిక సంఖ్య : 9557

పుష్కర పుణ్యకాలం ముష్కరులకు అగునా! ముముక్ష కాలం?
పుష్కరాలు ఏ నదికైనా పన్నెండేళ్లకోసారి వస్తాయి
కాని చిత్రావతీనది ప్రతిదినం, ప్రతి వత్సరం ప్రగతి వత్సరంగా వన్నెకెక్కింది
పుష్కలంగా పుష్కరాల పుణ్యఫలం నిత్యం ప్రసాదిస్తుంది చిత్రావతి నది పుట్టపర్తిలో.





క్రమ సంఖ్య : 72 ధారావాహిక సంఖ్య : 9558

కూరిమి కలిగినవారు కూడబెట్టరాదు ఆ కలిమి పూర్తిశాతం
అందు కొంతశాతం దానధర్మాలకు వినియోగించకున్న
పసరములకు ఈయవలసిన కుడితి తను కుడిసినట్టే కూరిమి ఒడిసి పట్టినా
జడిసి పెట్టినా అది అవ్వదు ధర్మగుణం అది మర్మగుణమే కాని మనిషి గుణమని
అనిపించుకోదు
దానధర్మాల్లో సత్యసాయిని అనుసరిద్దాం కనీసం అనుకరిద్దాం ఆయనది అంతా ధర్మం
జేసే గుణం
కనీసం అందులో పదిశాతంచేసిన మనంకూడ మాన్యమైన మనుష్యులమే జీవితాంతం
ఆలాజేసి తరిద్దాం సాయిలా!

క్రమ సంఖ్య : 73 ధారావాహిక సంఖ్య : 9559

అద్భుతాలన్నీ బుద్బుదాలే, ఆధ్యాత్మికమే కలకాలముండేది
ఆర్థికమూ బుద్బుధమే, ఆప్యాయత ఆద్యంతమూ అవనిలో ఉండిపోయేది
ఇలలో ఇంగితజ్ఞానానికి మించిన చదువులేదు
ఈశ్వరుడైన సత్యసాయీశ్వరునికి పైన చెప్పినవన్ని దండిగా ఉన్నాయ్.

క్రమ సంఖ్య : 74 ధారావాహిక సంఖ్య : 9560

కన్నుకు కన్ను కన్నమేసి కన్నుగీటితే కన్నె కదలకుండునా?
వెన్ను కదలి మనసు మాట కలిపితే హృది మీటకుండునా?
దన్నుగల దళవాయి మన్ను దున్నలేడు దున్నను తోల లేడు?
పన్ను కట్టలేడు, పంట పండించలేడు దన్ను పన్ను ఉన్నా లేకున్నా
సాయి సర్వం సహా సాయము చేయుటలేదా!

క్రమ సంఖ్య : 75 ధారావాహిక సంఖ్య : 9561

Hవేదం వద్దు, వాదం వద్దు, నాదం వద్దు, సింగినాదం వద్దు
వేగం వద్దు, రాగం వద్దు, అనురాగం వద్దు, సరాగం వద్దు
వేషం వద్దు, రోషం వద్దు, శేషం వద్దు, సశేషం ముద్దు
వైద్యం వద్దు, నైవేద్యం వద్దు, సేద్యం వద్దు, సాయి సారద్యం సుద్దు.

క్రమ సంఖ్య : 76 ధారావాహిక సంఖ్య : 9562

నే లిఖించే సాయిసాహిత్యపు సాయిసుధా మాధురి పద్దెనిమిది భాగాలు
ఒక్కొక్క భాగంలో అర్ధవేయిన్నూటపదారుల చొప్పున పదివేల పైచిలుకు పాటలు
ఏడేండ్లలో అనగా ఎనుబదినాలుగు మాసములు, నూటఅరువదెనిమిది పక్షములు
వారములు మూడువందల తొంబది రెండుగాను, రోజులు రెండువేల ఐదొందలు
గంటలు రోజుకు ఇరువైనాలుగు ఉన్నా ఇందు నిమిత్తం వెచ్చించినవి సుమారు
ఐదువందల గంటలుగా గంటంకు పని కల్పించటం జరిగింది
నిముషాలకొస్తే ముప్పదివేల నిముషాలు, క్షణాలేతే పద్దెనిమిది లక్షలు పద్దెనిమిది
భాగాలు పూర్తిచేయుటకు కాలం పట్టింది
ఇవి రేయింబవళ్లు వేళపాళ లేకుండా నా వ్యాపార పనులు జూచుకొంటూ కుటుంబం
సాగించుకొంటూ
మధ్య మధ్య సాయిని సందర్శించుకొంటూ అన్ని ఆధ్యాత్మిక ఆర్థిక ఆప్యాయతల
అనుబంధాలతో
బంధుమిత్రుల పరామర్శలు కొండొకచొ విమర్శలు, రాజకీయ సాంఘిక కార్యక్రమాల్లో
పాల్గొంటూ
అతిధిమర్యాదలు, అభ్యాగతుల గతులను ఆదుకొంటూ సంసారం ఈదుకుంటూ
ఆత్మపరిశీలన జేసుకొంటూ పరమాత్మను క్షణం మరువకుండా మననం జేసుకొంటూ
విశ్రాంతికి సైతం తిలోదకాలిచ్చి అనుకొన్న సాయిసుధా మాధురి పద్దెనిమిది భాగాలను
పరంధాముడైన సత్యసాయి అనుగ్రహంతో పూర్తిజేస్తున్నా!

క్రమ సంఖ్య : 77 ధారావాహిక సంఖ్య : 9563

Hసత్యసాయిమూర్తి మానవమూర్తి కాదు మాన్యమూర్తి, మాధవమూర్తి, మర్యాదలమూర్తి
సత్యసాయిమూర్తి, మమతలమూర్తి, మహిమలమూర్తి, సాయములమూర్తి, ఆర్యమూర్తి
సత్యసాయి మానవతామూర్తి, ప్రేమమూర్తి, ఆధ్యాత్మికమూర్తి, అపురూప రూపమూర్తి
సత్యసాయి సాహిత్యసంగీతాల సాధనలమూర్తి, సాగరమంత విశాల హృదయమూర్తి.





క్రమ సంఖ్య : 78 ధారావాహిక సంఖ్య : 9564

అరక కట్టమని పరక పాతిక చేతిలో పెడితే కట్టడు సరికదా కట్టడిచేసి
గురకపెట్టి నిద్దురపోతాడు చురక పెడితే మెరక చేనులో కట్టకడపటికి కట్టకదలుతాడు
దొరకపుచ్చుకొని బొక్కినదే దక్కుదలగా దిక్కులేనివానిగా దుక్కుదున్నుతాడే తప్ప
ఊరకనే సాయిలా ఏ సాయములైనా ఎవరు జేస్తారు ప్రతిఫలం మెండుగా లేకుండా.

క్రమ సంఖ్య : 79 ధారావాహిక సంఖ్య : 9565

Hసంద్రం సాంద్రత పెరిగితే అలలు అల్లరిజేసి ఎగసి ఎగసి ఎత్తుకు ఎదిగి క్రింద
పడుతుంటాయి
సాయి సాంద్రత పెరిగితే సాయములు సాక్ష్యాలక్కరలేని దశకు చేరుకొంటాయి
సాహిత్యం సాంద్రత పెరిగితే గీతం సంగీతం సంగతులుతో సరితూగుతాయి
సాయిసాహిత్య సాంద్రత పెరిగితే సాయిసుధా మాధురి పద్దెనిమిది భాగాలు
పూర్తియైపోతాయి.

క్రమ సంఖ్య : 80 ధారావాహిక సంఖ్య : 9566

ఉరితీత ఏరివేతతోను, కలుపుతీత వెలికితీతతో సరిపుచ్చవచ్చు సందియము లేదకాని
సాయి మతాతీత, మానవాతీత అతీత శక్తులు దేనితో సరిపోల్చ గలవు?
సాయిసాహిత్య సంగీతాలు దేనికి ప్రతీక ప్రతీతి ప్రీతి
అవి ఆయన ఆత్మసౌందర్యానికి అభిరుచుల ఆలంబనకు మచ్చుతునకలు.

క్రమ సంఖ్య : 81 ధారావాహిక సంఖ్య : 9567

Hనిరవధికం అధికం కారాదు సమధికోత్సాహంతో సరిపుచ్చ వచ్చు నిద్ర పుచ్చనూవచ్చు
నిర్దుష్ట కార్యక్రమం సక్రమంగా నెరవేర్చకున్న నీరుగారి పోతావు
నివురుగప్పిన నిప్పులాటి సాయికి సాటి ఎవరున్నారు?
నిజం సాగరంలా అంతుచిక్కని లోతుల్లో సాగాలి దానికి ఒడ్డులు లేవు ఒరవడులు
నిజాలే!

క్రమ సంఖ్య : 82 ధారావాహిక సంఖ్య : 9568

పర్తి పవిత్రతలకు వేదిక, కాదది వట్టి నివేదిక
దానికి సాటిలేదిక ఉన్నా ఆ పేరు,ప్రతిష్ఠ పోదిక మరి మరో పేరు రాదిక
ఎన్నడు ఎవరు దానినిక ఆశించలేరు అనలేరు అవనిలో ఇది నాదిక అని
అది అంతటి అద్భుత అవనిక వచ్చునా! ఎవనికిక?

క్రమ సంఖ్య : 83 ధారావాహిక సంఖ్య : 9569

వాస్తవంగా వాస్తవం, అవాస్తవం అన్నదమ్ములు దమ్ములున్నవా! ఎవరికైనా! కాదనుటకు!
వాస్తవం పుట్టి బట్టకట్టిన బిడ్డ, అవాస్తవం ఊహాజనిత పుత్రుడు
వాస్తవం విభీషణునిగా నిజాయితి, మంచిపనులు జేసేటిది
అవాస్తవం రావణకుంభకర్ణుల్లా అసురగణాలకు ఆలవాలపు అలవాటు
వాస్తవం సాయి అయితే, అవాస్తవం సాయిలా పేరు వస్త్రధారణలు జేసిన బాబాలు వారు ఎన్నటికి కాలేరు అసలుబాబాలా
మన సత్యసాయి వీచికయైతే ఆలాటి బాబాలు మరీచికలు.

క్రమ సంఖ్య : 84 ధారావాహిక సంఖ్య : 9570

భూత భవిష్యత్ కాలాల కన్న వర్తమానం నా కభిమానం
భూతకాల క్రియలు దేవుళ్లకన్న భవిష్యత్ కార్యాలు వేలుపులకన్న
వర్తమానంలో మన కళ్లెదుట ఉన్న సత్యసాయి బాబా అన్న నాకభిమానం
ఉన్నవారి కన్నా, ఉన్నారన్న వారి కన్న, ఉండబోయేవారు కాదు కదా అధికం.

క్రమ సంఖ్య : 85 ధారావాహిక సంఖ్య : 9571

సాయి ముఖదృశ్యం నాకు ప్రముఖదృశ్యం అది నా మదినుండి అదృశ్యంకాని దృశ్యం
సాయి సముఖదృశ్యం సైతం సతతం సాదృశ్యంలేని దృశ్యంగా గోచరిస్తూనే ఉంటుంది నాకు
సాయి సుముఖ సాహిత్యదృశ్యం సాపత్యంలేని సాధనల సాధు దృశ్యంగా దృగ్గోచరమౌతూనే ఉంటుంది
సాయి శ్రీముఖ సాయముల దృశ్యం ఏ సాయము లేకుండానే నా కనులలో కదలాడుతూనే ఉంటుంది.





క్రమ సంఖ్య : 86 ధారావాహిక సంఖ్య: 9572

చేవ్రాలుకు చేతి వ్రేలు పనిముట్టు కాదన్న అది నీ పని పట్టు
చేజారిపోనీకు సాయములు చేస్తానన్న సత్యసాయిని
చేతివెన్నముద్ద చెంగల్వ పూదండ రాయుడు కృష్ణుని కృపయున్న
చేదు కార్యమైనా సాధు కార్యంగా రూపాంతరం చెందుతుంది.

క్రమ సంఖ్య : 87 ధారావాహిక సంఖ్య : 9573

పసరములు అవుసరములు ప్రజకు, పరువము అవుసరము పర్తినాధులకు
పసరములు పాలు, పెరుగు, నేయి, వ్యవసాయము చేయుటకు ప్రయాణములకు అక్కరకు వస్తాయి
పర్తి పురాధీశులు పరాధీనులు కారు ప్రేమ, మమత, మహిమ సర్వ సాయములకు వారే కావాలి
పర్తిలేనిది పరివర్తనం లేదు, పర్తికిపోనిది దివ్యప్రాప్తి రాదు, పర్తినాధుని తలువని తనువు తనువు కాదు

క్రమ సంఖ్య : 88 ధారావాహిక సంఖ్య : 9574

విరులకు వివరాలు కావలెనా! జవరాలి జవసత్వాలు ప్రియునకు తెలియవా?
విరులన్ని సువాసనలు, సోయగాలు మృదువైన రేకులు వాటిసొత్తు
సాయి సాయముల వివరాలు వివరించ ఎవరి తరము?
ఆ వితరణలు, ప్రేమలు, మమతలు, మహిమలు మహికి మహా సత్కారాలు కావా?

క్రమ సంఖ్య : 89 ధారావాహిక సంఖ్య : 9575

భూమిలోపలపడిన విత్తు అదే భూమిని పెగల్చుకొని పైకివచ్చి మహావృక్షంగా మారును
బుర్రలో పడిన పదవిత్తు పద పదమంటూ పైకి వచ్చి ఆ మస్తకం నుండి పుస్తకంలోనికి రావటానికి
ఆపై ముద్రణకు ముస్తాబుచేయటం అందుకు తగిన ఆర్థికం, సమయం వెచ్చించటం లాటి ఇబ్బందులున్నా
అవన్ని అధిగమించి సాయిసాహిత్యంతో సాహసం చేస్తున్నా ఆ మహాకావ్యం ఆవిర్భావంలోనే ఆవిరైపోయినా వెనుకడుగు వేయను.

క్రమ సంఖ్య : 90 ధారావాహిక సంఖ్య : 9576

ఎవరినైనా నీవెవరివంటే నేను ఫలానా, నా ఊరు ఫలానా అని చెపుతారు
కాని ఆ ఊరే నాది అనలేడు నాది ఆ ఊరని చెప్పగలడు
ఆలానే అది మనలాటివారికి వర్తిస్తుంది, నర్తిస్తుంది
కాని సత్యసాయిది పుట్టపర్తి ఊరని చెప్పక్కర లేదు పుట్టపర్తే సత్యసాయిది.

క్రమ సంఖ్య : 91 ధారావాహిక సంఖ్య : 9577

తోడుపెట్టకున్న పాలు పెరుగుకాదు, తోడులేకున్న పడతి తల్లికాదు
సాయి లేకున్న భక్తులు లేరు, భక్తులు లేకున్న సాయి లేరనలేను
కాని సాయికి భక్తులు అన్న ఉన్నప్రేమ మరొకరికుండదు
నాకు సాయి కావలె, కావలి ఆయన నాకే, ఆవల ఉన్నా సాయి నాలోనే ఉంటారు.

క్రమ సంఖ్య : 92 ధారావాహిక సంఖ్య : 9578

నా కాంతతో ఏకాంతంలో ఉన్నా సాయియే నాకు అయస్కాంతం
ఏకరాత్రి కూడ సాయిని మరువకుండా ఉండలేదు
ఏకాదశి నాకు సాయి మనమున మననం కాకున్నా
అది శివరాత్రిగా జాగరణమే కాని జాగుజేయను
జారను వాగులోని నీరుగా, వగవను మగువ లేదని దిగువకు దిగజారను
భక్తిలేనిపూజ పత్రి చేటన్నట్టు బాబాలేని నా మనసు, వయస్సు, నా యశస్సుకే
చేటుగా భావిస్తాను.

క్రమ సంఖ్య : 93 ధారావాహిక సంఖ్య : 9579

ఆర్ద్రం, సౌహార్థం సాయిస్నేహార్థం చేతులు సాచి అర్థిస్తాను
సాయిసాహిత్య చేతలు సాంద్రంగా సంద్రమంతలోతు భావాలు
అవి కావు ముభావాలు ముముక్ష భావాలు బాబా భాగ్య భావాలు
అందలం అక్కరలేదు ఆతిథ్యం అక్కరలేదు ఆధ్యాత్మికమే నాకు కావలసినది.

క్రమ సంఖ్య : 94 ధారావాహిక సంఖ్య : 9580

బాబా బాబాయే బంగారం, బంగారం బంగారమే, శింగారం శింగారమే
బాబా బాబాయికి మించిన బాబా ఎవరుందురు?
బాబాలా బంగారంకు మెరుపు ఎన్నడు ఎక్కడ తగ్గదు
బాబాకు ప్రేమ, మహిమ, మమత తగ్గెనా ఎన్నడైనా?





క్రమ సంఖ్య : 95 ధారావాహిక సంఖ్య : 9581

Hమాతృదేవత, మాతృదేశం, మాతృభాష, మాతృబాబా మన సత్యసాయి బాబా
మాతృమమత మాతృమహిమ, మాతృప్రేమ మాతృసాయములు
మాతృ మన మాతృ సాయిబాబాకు మాతృకలు పితృప్రతీకలు
మాతృసాహిత్యం నాది నా సర్వసాహిత్యం సాయిసుధా మాధురి మాతృమాధురే.

క్రమ సంఖ్య : 96 ధారావాహిక సంఖ్య : 9582

నేను మరచిపోలేను సత్యసాయిని అని ఏమార్చిపోను పోను పోనుకూడ
నా మనసున నున్న సాయిని ఎన్నడు ఎక్కడ ఏ విధంగాను
నవ్యమైన నవ విధంగా నవనవలాడే లావణ్య సౌరభంగా సాహిత్యాన్ని అందించే వరకు
నా కలం ఆగదుగాక ఆగదు అది సాగుతూ సాహిత్యసాగరంగా మారే వరకూ.

క్రమ సంఖ్య : 97 ధారావాహిక సంఖ్య : 9583

Hనిర్మమతను నిర్మించలేవు నినదించవచ్చు గాని
నిర్మితం దానికి ధార్మికమే పునాది అనాది నుండి
నిర్మూలించలేవు నిర్మమతను నిబిడీకృతం కాదది
నిర్నినాదంగా నిమ్నంగా సాగే సాధనతో సాయి నివాసం నిండియున్నది
నిర్దుష్ట ప్రతిష్ఠతో ప్రకాశంతో ఆకాశమంత ఎత్తుకు ఎదగవచ్చు, దాన్ని పొదగవచ్చు
అని పొగడవచ్చు కాని
నిర్నిబంధనలు సాయిని ఏమిచేయలేక నీరసించి నశించిపోతూనే ఉన్నాయ్.

క్రమ సంఖ్య : 98 ధారావాహిక సంఖ్య : 9584

పర్తినాధుని పదవిన్యాసం ఏ నిష్పత్తిలో ఉత్పత్తి జరిగింది ఆ ఉత్పత్తికి
ప్రతిపత్తి పర్తినాధులే లేకున్న నే ననాధుడనే ఆ క్షేత్రోత్పత్తికి పదోత్పత్తికి
కలదు అవినాభావ సంబంధం ఆదివారం నుండి ఆదివారం వరకు
అర్ధరాత్రి నుండి అర్ధరాత్రి వరకు అక్షరాల ప్రవాహం ఆవాహమై అధికంగా
పదాలు పాటలై పరువంగా పరుగులు తీస్తుంటాయి.

క్రమ సంఖ్య : 99 ధారావాహిక సంఖ్య : 9585

బ్రహ్మచారులు, వరదాచారులు, గోచారులు, పాదచారులున్నారు
నే మాత్రం పదచారుడను పర్తినాధుని పదకోశ చోరుడను
వీరుడను, వీరవరుడను, విరివరుడను, సాహిత్యసిరి వరుడను
నరుడను కాని కాను నారాయణుడను భగవాన్ సత్యసాయిలా.

క్రమ సంఖ్య : 100 ధారావాహిక సంఖ్య : 9586

నేటికి నా కలం సాయిసుధా మాధురి పద్దెనిమిదో భాగంలో పదిశాతం పూర్తిచేసి
మొత్తం పద్దెనిమిది భాగాల్లో తొంబదైదు శాతం శాంతంగా ప్రశాంతంగా
ప్రశాంతినిలయవాశుని వాసనలను పసిగట్టి ఒడగట్టి పూర్తిజేసినదీ మృగశిరకార్తి
ప్రథమభాగం వర్షాగమనంకోసం వేచియున్నట్టు నేనున్ను అక్షయ అక్షర వర్షం
వర్షింపజేయాలని సాయిమ్రోల సాష్టాంగపడుతున్నా.

క్రమ సంఖ్య : 101 ధారావాహిక సంఖ్య : 9587

సాయి అనుగ్రహిస్తేనే నేను సాహిత్యాన్ని సాగించగలను
కాని నేనాగ్రహిస్తే సాయిసాహిత్యం అనునిత్యం సాగునా?
సగం నిండిన నీటిపాత్రలో రాళ్లు వేస్తే నీరు పైకి రావచ్చు
కాని సగం నిండిన రాళ్లపాత్రలో నీరుపోస్తే రాళ్లు పైకిరావు కదా?
ఆలానే సాయి దయతోనే సాయిసుధా మాధురి ఆవిర్భావం జరుగుగాని
నా గొప్పతనం ఇందులో ఇసుమంతైనా ఉండదన్నది నా ఉవాచ.

క్రమ సంఖ్య : 102 ధారావాహిక సంఖ్య : 9588

శ్రీరస్తు శుభమస్తు మస్తు మస్తు అవిఘ్నమస్తు
అన్ని మస్తులకు కావలె శ్రీరస్తు అదే కావాలి శుభమస్తు అని ముగించను
నా సాయికావ్యాన్ని అది ఆలా ఆలా సాగాలని ఆశీర్వదించమని
సాయిని వేడతా వేడి వేడి వాడిగా వేడతా వెడతా సాయి సమక్షంకు.





క్రమ సంఖ్య : 103 ధారావాహిక సంఖ్య : 9589

Hకాకి ముక్కుకు దొండపండులా నాకు సాయిసాహిత్యం లభించింది
కాకికి కాకి ముక్కుకి వర్ణం నలుపే నాకు నా సాహిత్యానికి సాయి దయే దిక్కు అదే నాకు దక్కు
కాకి కీకారణ్యంలోనైనా నెగ్గుకు వచ్చినట్టు నా సాహిత్యం ఎక్కడైనా నెగ్గుతుంది దిగ్గజంలా ఉగ్గడించనూ గలదు
కాకికి కారణాలక్కరలేదు మారణాలు అక్కరలేదు కేయూరాలు అక్కరలేదు
కాకి బాల్య, యవ్వన, కౌమారం, వృద్ధాప్యంలోను ఒకే రంగు రంగులుమార్చే మానవునిలా కాదు
కాకి కాకే, కోకిల కోకిలే, సాయి సాయే, నేను నేనే సాయిసాహిత్యం నేను మాత్రం ఒక్కటే.

క్రమ సంఖ్య : 104 ధారావాహిక సంఖ్య : 9590

తిరుగలిలో వేసి గోధుమలు విసిరితే పిండి వస్తుంది
అదే పిండిని తిరుగలిలో వేసి విసిరితే గోధుమలు రావు ధుమధుమలే మిగులుతాయి
అధికార మధములున్నవారు గోధుమలే వస్తాయంటారు
సత్యసాయి బాబా మహిమలు చూపగలరు ఎన్నో మరెన్నో ఎన్నెన్నో
మరో బాబాలు అలా చేయగలమని గళంవిప్పి చెప్పుతారు గరిటతిప్పి పిప్పిని వండుతారు గాని
వేషం వేసి చూపుతారు విషంపిండి మెలిపెడతారు మహిమ, మమత, ప్రేమ చూపలేరు.

క్రమ సంఖ్య : 105 ధారావాహిక సంఖ్య : 9591

శ్రీరాముని సంతు లవకుశలు, శ్రీకృష్ణుని సంతు అనిరుద్దు
శ్రీ సత్యసాయి బాబాకి సొంత సంతు లేకున్నా అనేకానేక భక్తులే వారి సంతు
నాకు సంతు నా సొంతసంతు సాయిసుధా మాధురిలోని
నా పదములు, పాటలు, పల్లవులే నాకు కడకంటా కడతేరని సంతు ఇది అసాధారణ సంతు.

క్రమ సంఖ్య :106 ధారావాహిక సంఖ్య : 9592

సాయిసుధా మాధురిలో పదాలను గుమ్మరిస్తున్నా గుమ్మపాలలోని నురగలాటి తెల్లని పదాలను
గుబాళిస్తున్నాయ్ గులాబుల్లా, జిలేబుల్లా తీయదనం ఇస్తున్నాయి
అవి వివిధ విధ విచ్చిన పూరేకుల సౌరభంగా, సులభంగా, మచ్చికగా
సాయి మానవత్వానికి ప్రతీకలుగా పరవశత్వంలో ప్రతి పంక్తి అలరారుతూనే ఉన్నవి.

క్రమ సంఖ్య : 107 ధారావాహిక సంఖ్య : 9593

అలలు అలలుగా అ ఆ లు వచ్చి ఉ ఊ లై ఊరిస్తున్నాయ్
అవి విరుగని అలలై అలరారుతున్నవి అనేకానేకంగా వినేందుకు విరులై
సాయికి కురులై నాకు కురుచగాని పదాలై పద పదమంటూ
పాడుకొనే పర్తిప్రభువుల పాటలుగా పరిపరివిధాలుగా పరుగులు పరుగులుగా వస్తున్నాయ్ మస్తుగా.

క్రమ సంఖ్య : 108 ధారావాహిక సంఖ్య : 9594

నా సాయిసాహిత్యం అర కొర సాహిత్యంకాదు అరవిరిసిన విరి సాహిత్యముకాదు
అది పూర్ణంగా పూచిన పూచిగల పరిపూర్ణ విరిసాహిత్యమే గాని ఆవిరి సాహిత్యంకాదు
అది నేల విడచి సాము జేస్తున్న సాముద్రిక సాహిత్యమూ కాదు ముద్దులొలికే ముముక్ష సాహిత్యం
ముద్రణ రెండొంతులు భాగాలు ముద్రితమై సాయి చేతుల మీదుగా అవి విడుదలై
తక్కిన భాగాలు ముద్రణకు ముస్తాబౌతూ బేషరుతుగా అవిన్ని సాయి కరహస్తాలతో
పరులపాల పడకుండ పాలకుండగా పాలకుడైన పర్తినాధుల ప్రాప్తి దీప్తితో విడుదలకు సిద్ధమౌతున్నాయి.

క్రమ సంఖ్య : 109 ధారావాహిక సంఖ్య : 9595

నాకు వచ్చింది జ్వరం అంటే అది నా శరీరానికి వచ్చింది
కాని నా సాయిసాహిత్యానికి రాలేదు జ్వరం అది జ్వలిస్తూనే ఉంది ఉజ్వలంగా
మనసుకు రాలేదు జ్వరం మానసికంగా నేను దృఢంగా ఉన్నాను ఒకింత శరీరం సడలింది గాని
సడలలేదు సాహిత్యం పర్తినుండి కడలి అంచుల వరకు అంటియే ఉన్నది నాలోని అణువణువు నా సాయిసాహిత్యం.





క్రమ సంఖ్య : 110 ధారావాహిక సంఖ్య : 9596

వ్యాసుడే నాకు ఈశుడు, పరమేశుడు, సాయీశుడు
భారత భాగవతాల కర్త భర్త నాకు కర్తృత్వం ఆయనే
సాయీశుని చరితం చరితార్థంగా కృతార్థంగా వచింపజేసెను నేను నేడు
సాయి సామర్థ్యం వ్యర్థంకాదు అది మానవాళికి దీపావళి.

క్రమ సంఖ్య : 111 ధారావాహిక సంఖ్య : 9597

సాయికి సత్యసాయికి నే హితుణ్ణే కాని స్నేహితుణ్ణి కాను
సాయికి నే భక్తుణ్ణే కాని భుక్తి కోరేవాణ్ణికాను కాని ముక్తికోరేవాణ్ణి
సాయి ఉభయ సంధ్యల్లో చేయించే భజనలు ఆస్వాధించే వాణ్ణి
సాయి భజనల్లోని చరమగీతం పుణికి పుచ్చుకొంటుంది లోకాసమస్తా సుఖినోభవంతుగా ఆ భవనం శాంతి శాంతిఃకి ఆరామంగా.

క్రమ సంఖ్య : 112 ధారావాహిక సంఖ్య : 9598

మ్రొక్కితి సాయినిగూర్చి పదివేల పాటలు వ్రాయాలని సాయినే మ్రొక్కుకున్నా
మ్రొక్కిన మ్రొక్కులు ముక్కలుచేయరు సాయియని నాకు తెలుసు
గుక్కత్రిప్పు కోకుండా గ్రక్కున మ్రొక్కులుతీర్చి అక్కునజేర్చుకొంటున్నారు సాయి
చక్కగా చిక్కగా ఎంచక్కగ మిక్కిలి మ్రొక్కిన మ్రొక్కులు తీరుస్తున్న సాయికి నా ధన్యవాదాలు.

క్రమ సంఖ్య : 113 ధారావాహిక సంఖ్య : 9599

వాలము వానరానికి, దూలము ఇంటికి, దుకూలము ఒంటికి, శూలము శివునికి ఆదరణలు
కరవాలము కసాయికి, ఆలవాలము సాయికి, ముముక్ష మూలము మనందరకు ముఖ్యం
సాయిసాహిత్యానికి మూలము నా కలము నా కలమే దానికి కరవాలము, దూలము, దుకూలము
మరి నాకు మూలము సాయి సానుకూలముతో నా కందిస్తున్న సాహిత్య అంతర్గత అనుకూలము.

క్రమ సంఖ్య : 114 ధారావాహిక సంఖ్య : 9600

లయలా కలయ తిరిగితే విలయములోను ఆ లయములోను
మలయ మారుతంగా మారుతుంది మనసు
కాలయమునిగా నిలువబడే నిలయము నా మదిగా
దేవాలయములోని దేవతగా సాయిమాలో లయము కాగోరుతున్నా!

క్రమ సంఖ్య : 115 ధారావాహిక సంఖ్య : 9601

Hవామనుడు వేడెను బలిచక్రవర్తిని మూడడుగుల స్థలం
నే వేడినది సత్యసాయిని ఒక్క అడుగు స్థలం అదే సాయి వక్షస్థలం
అదే నాకు రక్షణస్థలం శిక్షణాస్థలం కాని కాదు శిక్ష స్థలం
నేను విడిచి రాలేనిది నను విడువక విడిది నాకు సాయి ఏర్పాటు చేసినది ఆ స్థలం.
నే వటుడను కాను నటుడను కాను కాని వటవృక్షఛాయలాటి సాయి వక్షస్థలం
సాయముతో సాష్టాంగం సమర్పించి అందు వసించాలని ఆరాటపడేదే ఆ స్థలం.

క్రమ సంఖ్య : 116 ధారావాహిక సంఖ్య : 9602

Hముష్టి ఎత్తటం తెలీదు ముష్టి యుద్ధాలు చేయటం తెలీదు
ముముక్షం పంచటం తెలుసు సేవించటం తెలుసు, ఆరాధించటం,
అభిమానించటం తెలుసు
మునిగా మునగాలని మనగలగాలని మనందరం ఆశించటం అవసరం
మున్ముందుగా నేను సాధించవలసినది సాయిసాహిత్యం పూర్తికావించ
వలసినదిగా సాయి సాయము అర్థిస్తున్నా.

క్రమ సంఖ్య : 117 ధారావాహిక సంఖ్య : 9603

మాతృదేవోభవ, పితృదేవోభవ, గురుర్దేవోభవ, అతిథిదేవోభవ అన్నది ఆర్యోక్తి
కాని నా ఉక్తి ఉటంకించేది కాదు ప్రథమాన సాయిదేవోభవ
ఆపై తక్కిన దేవోభవలకు లేదు నాకభ్యంతరం సత్యసాయి దేవోభవకే నా అభ్యంగనం
అది నాలో గుబాళించే గుంభనం చుంబనం పరులకిది కాకపోవచ్చు అంగీకారం
నా అంగీకారం నాది.





క్రమ సంఖ్య : 118 ధారావాహిక సంఖ్య : 9604

నా చేతివ్రేళ్లకు వేవిళ్ల వెలదిగా కొలది అస్వస్థతజేసినా తిరిగి వ్రేళ్లానుకొని
నవమాసాలు నిండగ చక్కని పండంటి బిడ్డ ప్రసవించినట్లు
నా సాయిసాహిత్యం మరి తొమ్మిది పక్షాల్లో పూర్తిజేసి ఏ పక్షపాతం లేకుండా
పక్షవాతం వచ్చినా
కాంచన కావ్యం సాయిసుధా మాధురి అష్టాదశ భాగాలను
బాలచంద్రునిలాటి పండంటి కోటి కళలతో కళకళలాడే కావ్యం
భావ్యమైన బాబాకు ప్రతిరూపంగా రూపం దిద్దుకొని వెలువడబోతోంది.

క్రమ సంఖ్య : 119 ధారావాహిక సంఖ్య: 9605

రఘుడవా? దశరథుడవా? దశరథరాముడవా? సాయి రాముడవా?
ఎవరు నీవు? ఎందుకు సాయిరాముడవయ్యావు?
ఏ ముద్ధరించటానికి? ఎవరిని ఉద్ధరించటానికి?
అది నీవే చెప్పి ఈలా అడిగిన నన్ను మన్నించమని వేడుకొంటున్నా
నీవెందుకు చెపుతావు? అదిన్నూ నేనే చెప్పగోరుతున్నా అలనాడు రాముడు, కృష్ణుడు
అవతారాల్లో ఏంసాధించారో అదే సాయిరాముని అవతారానికి జవాబు.

క్రమ సంఖ్య : 120 ధారావాహిక సంఖ్య : 9606

Hపుట్టపర్తి పిల్లోడు పట్టుమని పదేళ్ళైనా లేనోడు
మహిమ, మమతల పెట్టుబడి కలోడు పుట్టపర్తిని పెద్దపట్టణం చేసినోడు
ఎవడువాడు, సత్యం అనే చిన్నోడు చిన్మయరూపమున్నోడు
వాడు నేడు డెబ్బదేడుల ఏడులున్న పిన్నవాడు అన్నీ ఉన్నవాడు
ఆధ్యాత్మికమే అన్నము, జన్నము కలవాడు వెన్నలాటి మనసున్నవాడు
ఎన్నో మతములున్నా వాటిలో తేడాలు లేవన్నవాడు వాటి తేడాలను విప్పి
చెప్పినవాడు ఎవడు వాడు వాడే సాయిరాముడు.

క్రమ సంఖ్య : 121 ధారావాహిక సంఖ్య : 9607

కన్నులు కరుణరసం కరుణ కిరణరాగం
అరుణరాగం అనురాగ రాగం అభిమాన రాగం
ఆప్యాయతల రాగం ఆదరణల రాగం అతులిత రాగం
అవి సాయికన్నులు ఆపన్నుల బాధలుబాపే బాపురే బాబా కన్నులు.

క్రమ సంఖ్య : 122 ధారావాహిక సంఖ్య : 9608

ప్రపంచసుందరి పోటీలో ప్రథమురాలుగా ఎన్నికైనామె
వచ్చిన వారిలో ఆమె కావచ్చు అందగత్తె
అంతమాత్రంచేత అంతకు మించిన అందగత్తెలు అవనిలో ఉండరా?
ఆలానే పెద్ద గెడ్డం ఒడ్డూ పొడవూ ఉన్న కాషాయవస్త్రధారులున్న
సత్యసాయి కురుచవాది అయినా మహిమల్లో ఎంతొ పొడగరి
మమతల్లో మరెంతో సొగసరి, ఆదరణలో గడసరి, సరిసరి ఆతని సరి ఎవరు?

క్రమ సంఖ్య : 123 ధారావాహిక సంఖ్య : 9609

వృత్తిపనివారల కడగండ్లకు నివృత్తి లేదా!
మంగలి, చాకలి, కమ్మరి, కుమ్మరి, దొమ్మరిలాటి వారికి
మంగలికి గొంగళి, ఇన్ని ఎంగిలిమెతుకులు ఇచ్చినచాలు అనుకొంటాడు
చాకిలి ఆకలి తీరుటకు రోకలిపోటు కాదు కావలసినది
సాయిలా ఆదరణ ఆ ఆవరణలో జరిగిన రీతి నీతి అది కావలె
ఇక కమ్మరి, కుమ్మరి, దొమ్మరిలతో దొమ్మీ కాదు కావలసినది
దమ్మున్న వానిగా సాయి ఒక్కరే వారికిన్ని విద్యావైద్య జల దానాలు జేస్తూ
ఆదరించటం ఆప్యాయతలు కురిపించటం ఎందరు జేస్తున్నారు? ప్రభుత్వాలు
ఏమీ చేయుటలేదు ఇది నిజం.

క్రమ సంఖ్య : 124 ధారావాహిక సంఖ్య : 9610

వస్తు, వస్త్ర దానాలు విస్తృతంగాను విద్య, వైద్య దానాలు వైవిధ్యంగాను
ఏ వైరుధ్యం లేకుండా
జనులకు జలదానం, గృహదానం తానంతటది సాయి చేస్తున్న సాయములు
జగతిన మరెవరు జేయగలరు అది ఒక్క సత్యసాయి వినా విన్నావా?
అందుకే సాయిని సాయముల స్వామిగా స్వానుభవంతో చెప్పుతున్నా!





క్రమ సంఖ్య : 125 ధారావాహిక సంఖ్య : 9611

తెల్లారితే గాని తెల్లారదు నా-ఈయజ్ఞం ప్రజ్ఞం ప్రాజ్ఞుడనైన నేను నానా నీనీ నేనూగా గాక
సాయి వానిగా
సాయములుపొంద అర్హుడనే కాని సాయి సాయము సాహిత్యముననే వినా
తక్కినవేళ వారి సాయమును అంగీకరించను అనుభవముతో ఈ చర్యకుపక్రమించా
ఆయనకు అభ్యంతరం ఉండదు అన్నివేళల సాయమందించుటకు కాని
నేనంగీకరించను అందుకు.

క్రమ సంఖ్య : 126 ధారావాహిక సంఖ్య : 9612

నా కలం పర్తి గుడితో చెడుగుడి ఆడి ఆడిపోసుకుంటున్న అసూయాపరులను
ఒక్కించుక కూడ లెక్కించక తన తపన, తపస్సు కొనసాగిస్తూనే ఉంటుంది
నక్కవినయాలు కావవి నక్కి నక్కి చేసే పనులు కావవి
పదుగురు మెచ్చే పదాల విరుపులతో పెరుగులా చిక్కగ చక్కగ నడక సాగిస్తూనే
ఉంటుంది సతతం.

క్రమ సంఖ్య : 127 ధారావాహిక సంఖ్య : 9613

వినదగు నెవ్వరు చెప్పిన వినినంతనే వేగపడక అన్నారు కదా!
సత్యసాయి బాబాలా ఇతర బాబాలు చెప్పిన చూపిన ఆ ప్రకారం
మనం నడుచుకోనక్కరలేదు నక్కజిత్తుల బాబాలున్నారు
తస్మాత్ జాగర్త జాగర్త జాగర్తకోల్పోతే జాగిలంజేసి నిన్ను ఆడిస్తారు.

క్రమ సంఖ్య : 128 ధారావాహిక సంఖ్య : 9614

నక్కవినయాలు లేవు అవి రావు నక్కినక్కి చేయను ఏ కార్యాలనైనా ఎన్నడు
కుక్కిన పేనును కాను కక్కిన కూటికాసించను రాజులనైనా రారాజులనైనా వేడను
సాయిరాజును వినా
దేశరాజధాని, రాష్ట్ర రాజధానులు వ్యాపారంగూర్చి రాయంచలా విహరిస్తాను
ఏ పంచను చేరను సత్యసాయి పంచ వినా, ఆ పంచే నాకు పంచాక్షరీ మంత్రం.

క్రమ సంఖ్య : 129 ధారావాహిక సంఖ్య : 9615

Hసాయికైనా, ఏవ్యక్తికైనా, వ్యవస్థకైనా విజయవిహారంకన్న వినయవిహారమే పరిహారం
సాయికి ఏకోశాన సాయములు చేస్తున్నానన్న విజయగర్వంలేదు
సాయి సాహిత్యం విస్తృతంగా రచించానన్న గర్వం నాకులేదు
సాయి సర్వం ఆయనే అయినా గర్వం లేదు సరి కదా! ఎన్నో
సాయివి గుప్త దానధర్మాలు, మహిమలు కోకొల్లలు చూపరు ఎన్నడు ఎక్కడ
సాయి చేయు సాయములకు లేవు ఎల్లలు ఎల్లకాలం.

క్రమ సంఖ్య : 130 ధారావాహిక సంఖ్య : 9616

Hసహనంకు దహనం కాదు పరిష్కారం
సహనం సహాధ్యాయిగా సాగుటే సరియైన సంస్కారం
సహనాలు సాగరాలు కావాలి కాని సరిరాగాలు కారాదు దానికి లేదు ఆ ఆస్కారం
సహనశ్రేయస్సు శ్రేయోదాయకం సాయి సహనం సర్వం సహ పూలహారం.

క్రమ సంఖ్య : 131 ధారావాహిక సంఖ్య : 9617

పర్తిలో పుట్టపర్తిలో పర్తినాథునిదే ఏకవాక్యం ఏకీకృతం
సత్యసాయితోనే సంఘటితం సంచలనం సంభవం
సాయి కనుసన్నలే కార్యక్రమాలకు ఆరంభం ఆ సంరంభం
ప్రజాప్రతినిధులులా తలోమాట, తలోబాట కాకుండా బాబాకు
తలలో నాల్కగా నాణ్యంగా నడుస్తుంటారు భక్తులు.

క్రమ సంఖ్య : 132 ధారావాహిక సంఖ్య : 9618

పర్తికి ప్రతిదినం నా నయనం పయనం జేస్తూంటుంది ఆ వయనం సాయికే ఎరుక
తక్కినవారు ఇది చెప్పినా నమ్మలేని నిజం దీనికి లేదే విధ భేషజం
ఇది విషబీజంకాదు వినిమయ బీజం వినీల సాయి సాయుజ్యం
సందర్భానుసారం సాగించే ధనుర్బాణం కాని కాదు దగుల్బాజీ కారణం.

క్రమ సంఖ్య : 133 ధారావాహిక సంఖ్య : 9619

నినదించిన నీ సాహిత్యానికి నిష్కృతి తిరస్కృతి కాదు సాయీ
నినాదాల విధానాలు వివిధ రూపాలతో విగత విషయం కారాదు
నిన్నారాధించే నాకు నాకమే కాని నరకము లేదు
నీ కనికరమే నాకు నా సాహిత్యమునకు శుభకర సుముఖ మార్గము కావలె.





క్రమ సంఖ్య : 134 ధారావాహిక సంఖ్య : 9620

Hశకునాలు శుభశకునాలు కావచ్చు అపశకునాలు కావచ్చు
శకునిలాటి వారికి ఏ శకునాలు వచ్చినా అవి అపశకునాలు కావు శుభశకునాలే
శకునాలు శుకమహర్షిలాటి వారిని ఏమిజేస్తాయి అన్ని శకునాలు వారికి శుభశకునాలే
శకునాలు శతసహస్రాలైనా సత్యసాయిని సాకి పాదాభివందనం చేయవలసిందే
శకునాలు శ్రావణ భాద్రపద వర్షాల్లా ఎన్ని కురిసినా పదపదార్థాలు
శకునాలు శుద్ధార్థాలుగా మారినా అనర్థాలేవి లేక సాయిసుధా మాధురి సవినయంగా
సాగుతూనే ఉంది.

క్రమ సంఖ్య : 135 ధారావాహిక సంఖ్య : 9621

Hకుంకుమ పాపిట, ఫాలమున ధరించిన పడతి కుడితిలో పడ్డ ఎలుకలా కొట్టుమిట్టాడ
వలసినదే
కుంకుడుకాయ రసంలా ఆమె మాట చూపు చేదుగా వాదుగా వివాదుగా మారి
నీరసించి పోవలసినదే
కాషాయం ధరించని యోగి కషాయం మ్రింగినవాని ముఖంలా ముముక్షానికి
దూరంగా ఉంటాడు
కాని సత్యసాయికి ఏ వేషభాషలు లేకున్నా భేషైన, భేషజం లేని బీజం సమాజం
సతతం ఆయన కందిస్తూనే ఉన్నది
కారుణ్యమే కాషాయంగా, దానధర్మాలే దయగా ప్రతిఉదయం భాసించే భానుడబాబా
కారణాలేవైనా కమనీయం ప్రేమ, మమత, మహిమ, సాయములు సాయి సాపేక్షకు
ఆపేక్షకు ఏ రుద్రాక్షలు ధరించని రుద్రుడు నిర్నిద్రుడు మన సత్యసాయి
కోపాలులేని పాపాలుచేయని పాలు మురిపాలు, దీపాలు రూపాలు గల స్వరూపాల
సంభవాల సాయి
కోటానుకోట్ల నక్షత్రాల ఆకసాన గల పాలపుంతలోని దివ్యక్షేత్రమున ధ్రువనక్షత్రం
సరసన నవ నక్షత్రంగా సాయి వెలుగుగాక.

క్రమ సంఖ్య : 136 ధారావాహిక సంఖ్య : 9622

వర్తమానమున కూడ ప్రవర్ధమానంగా నీ సాహిత్యాన్ని సాగించ వరమీయమని
సాయి నిన్నర్థించ నను నీవు సమర్థించి సాయము చేతువని నీ నా స్నేహాభిమానాలకు
సాహిత్యమే సేతువని నీకు నే హిత స్నేహిత సుతగా నన్నెంచి
ఈ కట్టె కాలిపోయే వరకు నా కలం కదిలించి నా ఈ కథను కంచికి చేర్చమని ఈ
కనీస కోర్కెను ఈడేర్చమని వేడుకొంటున్నా సాయీశా!

క్రమ సంఖ్య : 137 ధారావాహిక సంఖ్య : 9623

నిర్దిష్ట సమయానికి నిర్దిష్టకార్యం చేయకున్న నికృష్టుడౌతాడు
విష్ణువైనా వికృత చేష్టలవాడౌతాడు నష్టజాతకుడౌతాడు
నిగ్రహం లేని విగ్రహం ఆగ్రహం చెందితే చిందుతుంది రుధిరం
సాయి అందుకే నిర్దిష్ట కార్యాలన్నీ నిర్దిష్ట సమయంకన్న ముందే పూర్తిచేయటం
ఆయన ఆనవాయితి.

క్రమ సంఖ్య : 138 ధారావాహిక సంఖ్య : 9624

నా చెంత ద్రవ్యనిధి లేదు దివ్యనిధి కలదు అదే సాయి కావ్యనిధి
నవ్యనిధిగా, సవ్యనిధిగా, భవ్యనిధిగా, సాహిత్య సేవ్యనిధిగా
కలకాలం కలం నిధిగా అదే నే భావిస్తా కలిమినిధిగా విధిగా, నవరసాల నదిగా
పద పెన్నిధిగా సాయి సన్నిధిలో సాగాలని ఆశిస్తా సాయిశా! నా పరమేశా!

క్రమ సంఖ్య : 139 ధారావాహిక సంఖ్య : 9625

సాయిసాహిత్య తరంగం నా అంతరంగంనుండి ఆవిర్భవించి
అది అచ్చొంత్తించుటకు ఆయత్తమౌతూనేఉన్నా నే నందున నిమిత్తమాత్రుడనే
సాయియే సర్వం తానై మ్రానై మ్రాన్పడేట్టు నను జేసి ఆయనాకార్యాన్ని
పూర్తిజేస్తుంటారు
ఏ కార్తిలోను అది ఆగదు గాక ఆగదు సాగుతూ సాహిత్యవీణ మ్రోగిస్తూనే ఉంటుంది
ఉర్విలో సర్వవేళలా.

క్రమ సంఖ్య : 140 ధారావాహిక సంఖ్య : 9626

మదిలో మెదిలే కదిలే భావాలు బాబా బాహువులనుండి విడుదలై విడిది జేస్తాయి
నా మస్తకంలో అవి ఆ మస్తకం నుండి విడివడి పుస్తకంలోనికి ప్రవహిస్తాయి
ఆ ప్రవాహం అప్రతిహతంగా వెలుగుతూ వెలుగుజూస్తాయి విశ్వవ్యాప్తంగా
ఆపై తిరిగి విశ్వవ్యాపకుడైన సాయి సమక్షంలో చేరిపోతాయి మేఘంలా
మేఘం వర్షించి ఆపై అదే వర్షం ఆవిరై మేఘంగా మారిన విధంగా
ఆ చర్విత చరణ కార్యక్రమంలో క్రమక్రమంగా క్రొత్త క్రొత్త పదాలు పల్లవులు
భావాలుకూడ పాలు పంచుకొంటుంటాయి.





క్రమ సంఖ్య : 141 ధారావాహిక సంఖ్య : 9627

H సాయి సజీవశిల్పం ఆయన జీవనం అనల్పం అది ఆధిపత్యంలేని శిల్పం
సాయి సాహిత్యశిల్పం సత్యమైన, నిత్యమైన, నిజరూప శిల్పం
సాయి సాయములు కాదు స్వల్పం అసహాయాల శిల్పం
సాయి కల్పకం కనుమరుగయ్యే వరకు ఉండే అపురూప శిల్పం
సాయి సమక్షం సుభిక్షం అది విశ్రమించే తల్పం
సాయి శ్రేయస్సు నిచ్చే ఒయాసిస్సు ఆయన అందరికి అందిచేది ఆశీర్వాదాల శిల్పం.

క్రమ సంఖ్య : 142 ధారావాహిక సంఖ్య : 9628

H ఆంధ్రదేశం అనావృష్టితో అతలాకుతలం కాగా అది కుతూహలం రేకెత్తించే క్రూర
కరువుకు, అరువుకు ఆలవాలమై
ఆంధ్రుడు ఆది యాంధ్రుడై నిమ్నజాతి వానిగా సాటివారిలో కూటికిలేని వానిగ
ఆంధ్రులు కూకటివేళ్లతో పెళ్లగింపబడి నీళ్లులేక నీళ్లు నములుతున్నా
ఆంధ్రజాతి జాతియావత్తు కసరత్తుజేస్తు నింగివంక గుడ్లప్పగించి చూస్తున్నా
ఆంధ్రదేశంలో చుక్కనీరు కారక చిక్కిపోతున్నారు స్రుక్కి సోలిపోతున్నారు
మగ్గిపోతున్నారు
ఆంధ్ర రైతులు గుక్కతిప్పుకోలేక తప్పుకు తిరుగుతున్నారు అప్పులు తీర్చలేక
దైవోపహతులైన వారికిసైతం సాయి సాయములే దిక్కు.

క్రమ సంఖ్య : 143 ధారావాహిక సంఖ్య : 9629

H దుర్భిక్షం దుర్భరమై దర్భలపై జేర్చేకాలం ఆసన్నమైనటుల దుర్భీతితో కాలం గడిపే
వారధికమైతే నేరుస్తారు అక్కరలేని మతమౌఢ్యం
బక్కచిక్కిన ఆ చిక్కదనం ఔతొంది ఆ అనాధలకు బలాఢ్యం
అదే వారికి ఎన్నడు అగు వెన్నెలలు కురిసే శుక్లపక్ష పాద్యం
కాకున్న వారికది అగు అడుగువేయ వీలుకాని కుడ్యం
అట్టివేళ కూడ సాయి చేయిపడితే తొలగు వారి వారింప వీలులేని ఆ పెను జాడ్యం
అందుకే అరమరికలు మాని ఏ చురకలు వేయక అందుకో సాయి ప్రేమహస్తం
అపుడు నీలో నీరసం తొలగి వృద్ధియగు దేహదారుడ్యం.

క్రమ సంఖ్య : 144 ధారావాహిక సంఖ్య : 9630

Hఆగమేఘాలపై చేయవలసినది మేధోమధనంకాదు కావలసినది మేఘమదనం
ఆ మేఘమదనం అవుసరమే అయితే అది చేయవలసినది ఆషాడశ్రావణ
మాసాలు కాదు
ఆషాఢభూతులు ఆషాఢమాసం ఎన్నుకోక దేశకాలపరిస్థితులు తెలుసుకొని
మసలుకోవలె
ఆలాగాకపోతే సత్యసాయిని ఆశ్రయిస్తే ఆశీర్వాదంతో పాటు ఆదరణ ఆహారం
అందిస్తారు.

క్రమ సంఖ్య : 145 ధారావాహిక సంఖ్య : 9631

Hఎరువు వేస్తే ఎదుగుతుంది సస్యం ఆపై అది సస్యశ్యామలమూ ఔతుంది
ఎదకు ఏ ఎరువు వేస్తే ఎదుగుతుంది ఎద అనే పొలంకు ఏరువాక ఎన్నడు సాగవలె?
ఎదకు సుధామాధురి రసం అందిస్తే అందిపుచ్చుకొన్నట్టు ఎదుగుతుంది
ఎదలోని భావాలకు సాయిసుధా సౌరభం ఆ విభవం విరియింప జేస్తుంది,
వికసింపజేస్తుంది.

క్రమ సంఖ్య : 146 ధారావాహిక సంఖ్య : 9632

గురుపూర్ణిమ పూర్ణంగా పరిపూర్ణంగా పర్తిలో అనువర్తిగా గాని మధ్యవర్తిగాను
అన్నివిధాల సంప్రదాయానుసారంగా సాయి సాగిస్తున్నారెన్నో ఏళ్లనుండి
గురుపూర్ణిమ అనగ వ్యాసపూర్ణిమగాని కాదది వ్యాకుల పూర్ణిమ
పుత్తడి బొమ్మపూర్ణిమగ పుట్టపర్తిలో వేసవి అనంతరం పునఃపునః ప్రతి వత్సరం
సాగించే ప్రథమ పండుగ గురుపూర్ణిమ.

క్రమ సంఖ్య : 147 ధారావాహిక సంఖ్య : 9633

Hకప్పుకొన్నా కండువ మండవాలో ఉన్న చలి, వేడి వాటివాటి ఋతువుల్లో అవి ఆగవు
కప్పుల కప్పుల కాఫీలు మరియు భోజనాలు సేవిస్తున్నా!
కప్పు గృహకప్పు ఎంత పటిష్టంగా ఉన్నా కప్పదాటువేయక
కప్పులు కాదు కావలసినది కనువిప్పులు సాయి మెప్పులు పొందాలి.





క్రమ సంఖ్య : 148 ధారావాహిక సంఖ్య : 9634

నే వసించే మా ఆరామంలో మరియు మా కార్యాలయంలో అన్నిటికన్న అధికంగా
సతతం ఉండేది
నా గదుల గోడలనిండా, నా హృదిగదిలో ఉండెడివి సాయీ చిత్రపటాలే వ్రేలాడు
తుంటాయి
అట్టి సాయిరూపాన్ని విడచి నా మది ఎన్నడూ ఖాళీగా ఉండదు మరో రూపం అది
అందుకొనుటకు
అందుకే అన్ని అందాలు అందలాలకన్న నాకు సాయిరూపం ఆ ప్రతిరూపం నాలో
ముద్రింపబడిపోయాయి కదలకుండా.

క్రమ సంఖ్య : 149 ధారావాహిక సంఖ్య : 9635

Hఆకసాన పూర్ణిమలా అవనిలో గురుపూర్ణిమ పూర్ణకుంభ స్వాగతంగా స్వాగతిస్తోంది
పర్తిలో నేడు
ఆలుమగలు పయనమై పుట్టపర్తికి పరుగులు తీస్తున్నారు పగలు రాత్రి అని చూడక
పగలు, రాగ ద్వేషాలు విడచి
ఆ వ్యాసభగవానుడు ఈ సాయీశ భగవానుడు పర్తి పరమేశుడు ఈ ఈ ఈశుడు
సాయీశుడు
ఆ అ ఆలు ఇ ఈలు ఇలలోని సాయీశునిగూర్చి నే లిఖించి లిఖించి నేనును నేను
నేనుగా గాక నేరుగా సాయీశుని బంటునైతిని అంటునైతిని సూదంటు నైతిని.

క్రమ సంఖ్య : 150 ధారావాహిక సంఖ్య : 9636

Hవెలలేనిది కోవెల బాహ్యవిలువల ప్రాతిపదిక కాదు కోవెలది
వెలది వెలలేనిది నిన్ను నన్ను సృష్టించేది, జన్మనిచ్చేది మగువ మగువకు వెలకట్టలేము
వెలకట్టలేనది సాయిప్రేమ వెసులుబాటునుబట్టి ప్రేమించేదికాదాయన ప్రేమ
వెలకుమించినది నాకు తలకుమించినది సాయిని అర్థంజేసుకోవటం సాయి మహిమ,
మమతలు
వెలవెలపోనిది రంగు సాయి కేశముల రంగులా కోకిల ఛాయలా నలుపులో దానికి
లేదు సాటి
వెలకి రానిది కిలకిలా కోకిల కేకలా ఆకలి ఆర్తనాదంగా కీర్తనల కీర్తికి ప్రాకారంగా
సాయి సాకారంగా.

క్రమ సంఖ్య : 151 ధారావాహిక సంఖ్య : 9637

H అంతుచిక్కనిది సాయిప్రేమ
అంతుబట్టనిది సాయిప్రేమ
అంతమే లేనిది సాయిప్రేమ
అంతంత మాత్రము కానిది ఆ ప్రేమ
అంతంకానిది ఆయన ఆ అపారప్రేమ
అంతం చేయాలన్నా ఎవరూ చేయలేనిది ఆ ప్రేమ
అంతర్గతం ఆ ప్రేమసీమ అది కాదా రాయలసీమ ప్రేమ
అంతమందికి పంచుతున్నా తరుగనిది తిరుగులేనిదాయన ప్రేమ.

క్రమ సంఖ్య : 152 ధారావాహిక సంఖ్య : 9638

రామం శ్రీరామం సాయిరామం సాయిరాముని కరమున ఒక రోమంగా
రామ రామంకు, సాయిరామంకు రోమాంచలంగా అచంచలంగా కనీసం
అవతరించినా నాజన్మ ధన్యమైనట్టే
సాయితో పాటు సాయుజ్యం చేరుటకు నేనున్ను రోమ రూపంగా
ఆ సాయుజ్య ఆరామంలో అడుగిడగలను
విడిగా నేనెన్నటికి చేరుకోలేనన్నది చేదు నిజమే అయినా అది
సాయి అనుగ్రహంతో సాధించాలన్నది నా ఆశ.

క్రమ సంఖ్య : 153 ధారావాహిక సంఖ్య : 9639

నా సాయిసాహిత్య సాంద్రత సంద్రమంత విశాలం, అగాధం
అనురాగంలో చంద్రునికో నూలుపోగులా పదాలు ప్రోగుజేసి
పాటలకు పల్లవులు పల్లవింపజేస్తూ
ఇంద్రవైభవంగా దేవేంద్ర దేదీప్యంగా నా కలాన్నే వజ్రాయుధం జేసుకొని
వజ్రవైఢూర్య గోమేధికాలలాటి గొప్పగొప్ప పదాలతో సాయి గోత్రనామాలను
విష్ణుసహస్ర నామంగా రచిస్తున్నా పాటల రూపంగా దశ సహస్రాలుగా.





క్రమ సంఖ్య : 154 ధారావాహిక సంఖ్య : 9640

H విద్యలేని వాణ్ణి, వైద్యం తెలియనివాణ్ణి కాని వైవిధ్యంగా సాయి రచనలు సాగించేవాణ్ణి
విద్యలేనివాడు వింతపశువు అంటారు కాని విద్య ఎంతో ఉండి వింత పశువుల్లా,
సంత పశువుల్లా ఉన్నవారు లేరా?
విద్యయున్న విముఖత లేదు కాని సాగక సాగిలపడిపోయాను నేడు అదే మంచిదిగా
మంది అంటున్నారు
విద్య ఉన్నత విద్య అభ్యసించియున్న యెడల మీరు ఇంత ఉన్నతికి వచ్చేవారు
కాదేమో అన్నవారున్నారు ఏది నిజమన్నది పాఠకులే చెప్పాలి
విద్యకు విజ్ఞానానికి ఉన్న వ్యత్యాసం సాహిత్యానికి చదువుకున్న తేడాలు సాహిత్యమున్న
నా భావనలో సాయిసాహిత్యం
విద్య కన్న లోకజ్ఞానం, లోకవిద్య, అలౌకిక శక్తులున్న సాయి ముందు ఎందరు
విద్యావేత్తలు తీసికట్టుగా ఉన్నారన్నది జగద్విదితం.

క్రమ సంఖ్య : 155 ధారావాహిక సంఖ్య : 9641

సాయికి ఒకింత రుగ్మత కలిగెనన్నది వినికిడి కాని నేను నేడు పర్తికి వచ్చి
తిలకించంగ తిలతండుల న్యాయంగా మంచి ఆరోగ్యంగా మరో వంక కించిత్
అనారోగ్యంగా ఉన్నా
సాయి సాగివచ్చి భక్తులకు దర్శనమీయటం సుదర్శన చక్రంకు ధీటుగా
అది ఏక్షణమైనా సంధించవచ్చు ననుటకు ఆధారంగా సాయి ఏ క్షణం
విశ్రమించని వినూత్న వ్యక్తిగా అవతరించిన ఆర్యుడు కాడా?

క్రమ సంఖ్య : 156 ధారావాహిక సంఖ్య : 9642

ఓ దుర్దినం నా మనసును మర్దనం జేస్తున్న వర్దనంగా ప్రవర్దనంగా ప్రకాశిస్తూ
పరవశంగా నా వశం జేసుకొని పర్తినాథుల నాదాన్ని నినాదంగా వివాదంలేని రీతిలో
లిఖిస్తూ, స్మరిస్తూ, సాయిని స్పృశిస్తూ, సావధానంగా గాక అదో అవధానంగా
అందుకొంటూ
అందున్న అన్ని మెళుకువలు సరళంగా, సవ్యంగా సాయిసాహిత్యాన్ని సాగిస్తున్నా.

క్రమ సంఖ్య : 157 ధారావాహిక సంఖ్య : 9643

నేడు పుట్టపర్తిలో పూర్తియైనది యధావిధిగా సభాస్థలి భక్తులతో
పూర్తికానిదెన్నడని అడుగవద్దు; సాయిని విడివడి భక్తులుండలేరు
నీరము విడిచిన జలచరముగా, నింగిలేని నేలగా వంగిపోతారు భక్తులు
అది ఒక అనిర్వచనీయ అనుబంధం ఆ భవబంధం బాబా బాహ్య
బాహుబంధం కన్న మరి లేదే బంధం.

క్రమ సంఖ్య : 158 ధారావాహిక సంఖ్య : 9644

Hపంచభూతముల పని ఏమిటని? ప్రశ్నించేవానిని ఏమనవలె?
పంచతంత్రము కాదు ప్రపంచపట ప్రయోజకత్వం అది సాయి
సాధించిన నాయకత్వం
పంచపాండవుల నే నెరుగనా మంచం కొళ్లలా అన్న సామెతగా
పంచ అక్షరాల పరపతిగా నేను పర్తినాధునిగూర్చి లిఖిస్తున్నా గాని
పంచభూతములు సాగించే సాధన అర్థం చేసుకోగలమా? అవి
ఆచరించే మనకు కానరాని
పంచ ప్రమాణాలతో ప్రాపంచికంగా జూచినా మనిషి సాధించలేనిది
సాయి పరమాత్మ సాధిస్తున్నారు.

క్రమ సంఖ్య : 159 ధారావాహిక సంఖ్య : 9645

జీవజాలము, పశుపక్ష్యాదులు, మానవులు అందరికి కావలసిన గాలి, నీరు
ఆ గాలి ఆగిన మనం రెండు నిముషములకు మించి బ్రతకలేం నీరు లేకున్న రెండు
రోజులు మించి జీవించలేం
ఇన్ని వందల కోట్ల జనాలకు వేలకోట్ల జంతుజాలాలు లక్షల కోట్ల క్రిమికీటకాలు
ఎన్ని లక్షల ఆశ్విక శక్తిగల మరలు మరలా మరలా తెచ్చినా అంత గాలి నీయగలవా!
ఎన్ని నీరుతోడు యంత్రములున్న చాలునా! ఆలాగాక వర్షం వర్షించే సూత్రంగా
సముద్రపు నీరు ఆవిరై మేఘాలరూపంగా వర్షం వర్షించకున్న ఆ నీరు లేకున్న
మనం మనగలమా?
ఇది సృష్టిని కాదని సర్వ పంచభూతముల సమిష్టి సహాయం లేకున్న మనకు నీరు,
ఆహారం
ఎట్లా లభిస్తున్నాయ్ ఆ శక్తి ఎవరు అందిస్తున్నారన్నది అర్థం జేసుకొని ఆ శక్తినే
ఆరాధించమంటున్నా.





క్రమ సంఖ్య : 160 ధారావాహిక సంఖ్య : 9646

Hకరుణించనివేళ సాయి కాలుకాలిన పిల్లిలా తిరుగుతాను
కదంత్రొక్కుతూ పదాలు కదలిరాకున్న కదలిపోతోను, కమిలిపోతాను, కుమిలిపోతాను
కనుక సాయి పద పల్లవులతో ఉల్లము నింపకున్న ఉసూరుమని వేసారి పోతాను
కనకమునైన నేను శునకమై మొరిగి మొరిగి సాయిమ్రోల వ్రాలతాను ఆపై అనుగ్రహం
చేస్తారు ఇదే నిత్యం జరిగే క్రియ పరమ ప్రక్రియ.

క్రమ సంఖ్య : 161 ధారావాహిక సంఖ్య : 9647

వరుణుడు కరుణించక వర్షించనివేళ మేధినిపై మేఘాలే నిండకున్న సమయాన
పృథ్వి దిక్కులేనిదై పోతుంది
సాయిసాహిత్య ప్రక్రియలో సాయి దయలేకున్న నేననాధనై అలమటించవలసినదే
ఆధ్యాత్మికం అవధులు దాటించే క్రియలోనే సాయిసాహిత్య క్రియకుపక్రమించ
సాహసించాను గాన
సాయి ఏ ఒక్కపరి నన్ను అసహనానికి గురిచేయలేదు ఆలస్యం చేయలేదు సాహిత్య
పద పల్లవులు అందించుటలో.

క్రమ సంఖ్య : 162 ధారావాహిక సంఖ్య : 9648

సాయి భక్తుల దర్శనార్థం గృహాంతర్భాగం నుండి ఏగుదెంచి వచ్చువేళ
బాలురు వారి వారి జన్మదిన ఆశీర్వాదాలు పొంద వేచియున్నవేళ వేసారక
మరోసారికి అని అనక వారే స్వయంగా వారి దాపునకు స్వయంభవంగా అరుదెంచి
ప్రేమపూర్వకంగా ఆశీర్వదించి విబూది సృష్టించి ఆ పదైదు మంది బాలురకు
పంచటం
అలనాడు విష్ణువు మోహినిరూపాన వచ్చి దేవతలకు అమృతం పంచినరీతి
ఆ మోహిని అందమైన అధరాలకు తీసిపోని దొండపండులాటి అధరాలనేదానికన్న
పండిన దొండలాటి దొడ్డపెదవులు గల సాయి మందగమనంతో మరాళమై
నడచివచ్చిన వేళ
సాయిమా సోయగం చూడాలి అది ఆదిశేషునికైనా వర్ణించ వీలులేని అందంగా
అగుపిస్తారు.

క్రమ సంఖ్య : 163 ధారావాహిక సంఖ్య : 9649

ఆబాలగోపాల భక్తులు, బాల బాలికలు, మగువలు, మగవారలు సాయి ప్రాంగణంలో
భజనలు కరములు కలుపుతూ కరతాళధ్వనులను ధ్వనింపజేస్తూ గొంతెత్తి గానం
చేయటం
అదిన్నీ తన్మయత్వంగా తమ్ముతాము మరచి మైమరచి ఆనందిస్తున్నవేళ
సాయిన్నీ అంతకుమించి ఆనందిస్తూ శిరఃకంపనంజేస్తూ భక్తులనుత్సాహపరుస్తూ
అభిమానంతో ఆదుకోవటం ఆదరణకు ప్రతిరూపంగా ప్రతిపొద్దు ద్వి సంధ్యలు
ద్విగుణీకృతం చేయటం
అది వేలాది మంది గొంతులొక్కటై ఆలపించటం ఆ దృశ్యం అదృశ్యం కాని కలకాలం
మదిలో నిలిచిపోయే అపూర్వ దృశ్యం.

క్రమ సంఖ్య : 164 ధారావాహిక సంఖ్య : 9650

భక్తులు భజన చేయువేళ ఆ పాటలలో పవిత్రపదాలు పరిపరి విధాల పలికే పల్లవులు
పరవసించి చేసే ఆ భజనలో నారాయణ సాయినారాయణ అన్నారు కాని
మరోపదం సత్యన్నారాయణ అని కలిపిన తప్పు లేదనుకొంటాను నిజంగా
ఆయన నారాయణుడే కాదు
సాయి సత్యన్నారాయణుడు సైతం జేర్చిన ఆ పాట పరిపూర్తి భావపు పాట
కాగలదని నా భావన.

క్రమ సంఖ్య : 165 ధారావాహిక సంఖ్య : 9651

మనిషి ఎదగకున్నా మా బాగే మనసు, మది, హృది ఎదగటం అవుసరం సత్యసాయిలా
అది ఆప్యాయతలకు, ఆదర్శాలకు, ఆధ్యాత్మికాలకు ప్రతిపరి ప్రతిరూపం కావలె
అది అవనిలో ఆరడుగుల వారికన్నా, ఆరడులు పెట్టేవారికన్న అత్యుత్తమం కదా!
అందరిని ఆదరించి ప్రేమ ప్రోదిజేసి ఇరుగు పొరుగు వారికందించటం అది
గర్వకారణం ఎవరికైనా ఎన్నడైనా ఎక్కడైనా.

క్రమ సంఖ్య : 166 ధారావాహిక సంఖ్య : 9652

సత్యసాయినిగూర్చి ఎక్కువగ ఎరుకలేని ఓ విదేశీయుడు
స్వామి విబూది సృష్టించి ఈయగ వైట్ శాండ్(తెల్లని ఇసుక) అదియా యని అన్నాడట
భారతీయులువినా ఇట్టి మహిమలు తెలియని విదేశీయులు అట్లనుటలో వింతలేదు
హైందవంతో అలరారే ఈ అవనిలో చిత్ర విచిత్ర వైచిత్రితములు అరుదుకదా!
ఎటులైనా!





క్రమ సంఖ్య : 167 ధారావాహిక సంఖ్య : 9653

సాయికి వెనుక ఎముకా, వెన్నెముకా విరిగినా కరిగినా తిరిగి అతికేనా అన్నది
అతి కష్టంమీదైనా నానా విధ ఆరాలతోనైనా నాకు పూర్తిగా తెలియరాలేదు ఏదేమైనా
ఆ విషాదయోగం విషమించకుండ తిరిగి యధావిధిగ కుసుమించి వికసించటంతో
అవనిలోని భక్తులంతా ఎంతో ఎంతెంతో అమితానంద భరితులైరి
గురుపూర్ణిమ నాటికి తిరిగి బృందావనంనుండి పర్తిప్రవేశం జరిగెను
భక్తులు బారులుతీరి తీరుబాటున్నా లేకున్నా పుట్టపర్తి వచ్చి వ్రాలిపోయారు.

క్రమ సంఖ్య : 168 ధారావాహిక సంఖ్య : 9654

వాయిద్యం వైవిద్య వాయుద్యం, వైవిద్య వైద్యం, వైవిద్య నైవేద్యం
ఏదైనా వైవిద్య వాయిద్యం వీనుల విందుకు అది మందు ఆ వాయిద్యమే కామందు
మరి వైవిద్య వైద్యం జీవించడన్న వానిని జీవింపజేయటం సాయి వైద్యాలయాల్లో
అది ప్రాణం పోయటంతో సమం సాయి సుమంకు సుమధుర అర్పణం అర్పించాలి
ఇక వైవిద్య నైవేద్యం ఆకలిగొన్నవారు వాకిట నిలచినవేళ వారినాదరించటం
తక్కిన జలదానం, గృహదానం, భజన, సృజన దానంలు దానంతటదేజేసే సాయిని
భగవంతుడనుటలో వింతేమున్నది?

క్రమ సంఖ్య : 169 ధారావాహిక సంఖ్య : 9655

Hకాలుడు వచ్చి కాటికి కాళ్లీడ్చుకొని పోవువేళకూడ కామం పోదు, నీవు చచ్చిపోబోతున్నా
కామం చావదు నీ కన్నా ముందు కాటికి పోదు నీ తరువాతే దాని వరుసవలస
కాలిపోవువరకు కాలిప్రేలిని అంటి, నిన్నంటి ఉంటూనే ఉంటుంది నీతో వెన్నంటే
ఉంటుంది
కారణజన్ముడైన సత్యసాయి సాంగత్యంఉన్న తక్కిన అనర్థాలు అన్నీ అడుగంటిపోవును.

క్రమ సంఖ్య : 170 ధారావాహిక సంఖ్య : 9656

గురుపూర్ణిమ పూర్వదినం సాయంసంధ్యలో కువైట్ దేశ బాల బాలికలు బాబావగూర్చి
బంగారు బాబాగా సంబోధన గీతంతో ప్రారంభించటం ఎంతో ముదావహం
ముముక్షానికి ముందు మెట్టుగా, మాటగా, ఆ బాటలోనే బాబా బాట, మాటను
పలికించిన వారెంతో ధన్యులు మరెంతో వదాన్యులు
లేకున్న వారంత దవ్వ నుండి ఎన్నో శ్రమ, ద్రవ్యములు వెచ్చించి పర్తికి వచ్చి
పవిత్రులయ్యారు.

క్రమ సంఖ్య : 171 ధారావాహిక సంఖ్య : 9657

భక్తులు నాకాధారం నేను భక్తులకాధారం కాదిది ఏ విధ అంధకారం ఇదే సాయి మమకారం
ప్రతి ప్రాకారం కావలె పర్తినాధుని హృదయ ప్రాకారం అపుడదిఅగు అందరికి సాకారం
విద్యార్థులు కర్నాటకలో సాంకేతిక వైవిద్య విద్యార్థులు పరీక్షలో ప్రథమశ్రేణిలో ప్రథమభాగాన పదిహేనుమంది రాగా
అటనున్న వారొకరు ఒక విద్యార్థిని చూపి ఈతడే ఆ ప్రథమశ్రేణి విద్యార్థి అనిచెప్పి
హిస్టరీక్రియేట్ చేశాడని అది మీ దయే అనగ స్వామి వెంటనే దటీజ్ స్టోరీ అని
ఆ క్రెడిట్ ఆ విద్యార్థికే అందించిన సాయి ఎంతటి ధన్యులో మనం ఊహించుకోవచ్చు.

క్రమ సంఖ్య : 172 ధారావాహిక సంఖ్య : 9658

నాకున్నది ఉద్వేగమే కాని ఉద్రేకం కాదు ఉద్వాసన నే నెరుగ ఉద్వాహమే నా కెరుక
నా ఉల్లము బెల్లమే కాని అల్లముగా అభినయిస్తాను నా రాగము ప్రేమ పరాగము సాయి రాగములా
నల్లనివన్నీ నీళ్లని, తెల్లనివన్నీ పాలని నమ్ముతా తెల్లనివి కాకులు కావని, నల్లనివి కొంగలు కాదని ఆలా అన్నా
నేను కాదనను, ఔను అని అనను, కాని వినదగు నెవ్వరు చెప్పిన అన్నారు కదా! అదే ఆచరిస్తా! ఆలా వ్యవహరిస్తా!

క్రమ సంఖ్య : 173 ధారావాహిక సంఖ్య : 9659

సాయికి బృందావనంలో వెన్నెముక చిట్లిన సందర్భంగా భక్తులు ఎంతో ఆతృతగా వచ్చి
'స్వామీ' బాధపెట్టుచున్నదా! ఎట్లున్నదని అడుగంగ చిరునగవుతో
సాయి 'నేను చాలా హాయిగ ఉన్నాను బాధ శరీరానికి గాని నాకు కాదుకదా!' అని బదులిచ్చారని
సాయికి తగిలిన గాయం గురించి బృందావనంలో ఉండే నరశింహమూర్తిగారు
ఆయా వివరాలతో సంఘటనను అదో ప్రవాసనంమాదిరి ప్రవాహంగా తన ఉపన్యాసంలో
చక్కగా నిజాలన్నిటిని, నిజంగా ఎంతోచక్కగ చెప్పిన వారిని అభినందిస్తున్నా.





క్రమ సంఖ్య : 174 ధారావాహిక సంఖ్య : 9660

పదపదమంటూ పద ప్రవాహం పారుతూ ఉంటే పారిపోకుండా పర్తినాధులు
పద పదార్థాలకు అడ్డుకట్టవేసి ఆ ప్రవాహాన్ని పుస్తక పొలంలోకి పారిస్తుంటారు నాద్వారా
పద పదవే వయ్యారి పద పటమా గాలిపటమా అన్నట్టు అది విన్నట్టు
పదముల తిట్టుగా గాక గుట్టుగా గుట్టలుగుట్టలు పదపర్వతాలలో పొరాడింపజేస్తారు నను
పద విన్యాసం చేయిస్తూ చాలు చాలన్న పద సన్యాసం కావాలన్నా ఈయక
పదములలోనే నను పరుండబెట్టి, జోకొట్టి తన అపారప్రేమను నాకు జూపి నను కట్టిపారేస్తూ కట్టడి జేసేస్తున్నారు సాయి.

క్రమ సంఖ్య : 175 ధారావాహిక సంఖ్య : 9661

నావ నీటిలో ఉంటే నలుబదిమందినైనా మోస్తుంది
అదే నావ భూమ్మీద ఉంచితే ఆ నలుబదిమంది నావను మోయాలి
గాన ఎవరు ఎక్కడుండాలో అక్కడున్నపుడే తన శక్తిసామర్థ్యాలు చూపగలరు
స్థానభ్రంశం పొందితే స్థాణువులా కావలసినదే
కాని సత్యసాయి ఎక్కడున్నా నేల మీద, గాలిలో, నీటిలో
వారి శక్తికి, ముక్తికి, భక్తికి, మమతకి ఎన్నడు ఢోకాలేదు.

క్రమ సంఖ్య : 176 ధారావాహిక సంఖ్య : 9662

ఏకగవాక్షంగా సాయిసాహిత్య ప్రక్రియ సాగిస్తున్న ఏక వ్యక్తిగా వ్యక్తీకరిస్తున్నా నాలోని భావాలను
ఏరువాక గంటం హలం జేసుకొని ఈ సాయి నిఘంటువును నిర్మిస్తున్నా నిర్మమతతో
ఏ నిముషము వృథా చేయక సదా సాయిసుధా మాధురి సాగిస్తున్నా అందలి సారం గ్రోలుతున్నా
ఏ దేశమేగినా ఎందుకాలిడినా సాయి ఆదేశాన్ని ఆచరిస్తూ చరిస్తున్నా చర్వితచరణంగా.

క్రమ సంఖ్య : 177 ధారావాహిక సంఖ్య : 9663

సత్యసాయికి లక్షలాది కోట్లాది భక్తులున్నారు అందు ఎందరికి
ఏకాంత వ్యక్తిగత సంభాషణ సాయినుండి లభించినది?
అది అరుదైన అవకాశం కొద్ది బహుకొద్ది మందికే అందినది వారు అదృష్టవంతులు
వారు పూర్వజన్మ సంబంధం సాయితోఉన్న ఉన్నతులు, ఉత్తములని భావిస్తా నేను.

**క్రమ సంఖ్య : 178 ధారావాహిక సంఖ్య : 9664**

H ఆత్రుతలు అనేక విధాలు అన్నం ఆకలి ఆత్రుత, ఆలి ఆగమన ఆత్రుత
అసహనంలేని ఆత్రుత ఒకటున్నది అదిఏదన్నది చెప్పగోరుతా అది ఆధ్యాత్మికఆత్రుత
ఆలయంలోని దైవదర్శనానికి ఆత్రుత, అరదములో వేంచేయ దేవుని తిలకింప ఆత్రుత
ఆరాధన భక్తులు బాబాను వీక్షించాలనే ఆత్రుత అది అన్ని ఆత్రుతలకన్న మిన్న
ఆత్రుత అది పవిత్ర ఆత్రుత
ఆదేశం ఏ దేశంవారికి లేకున్నా ఆ ఆ ఆత్రుతలకు మాతృక అపారమైన అద్వితీయ
అపురూప ఆత్రుత భక్తులమనస్సుల్లో మండే మహా ఆత్రుత అదే అసలు ఆత్రుతకు అర్థం.

**క్రమ సంఖ్య : 179 ధారావాహిక సంఖ్య : 9665**

నేడు గురుపూర్ణిమరోజున సత్యసాయి ప్రశాంతినిలయంలో జరిగిన ఉత్సవంలో
వృద్ధులైన ఇందూలాల్‌షా దంపతులకు సన్మానం సాయి సమక్షంలో జరిగింది అందు
వారి గుణగణాలగూర్చి
ఉపన్యాసకులు శ్లాఘించారు వారికి సాయితో ఉన్న సాన్నిహిత్యాన్ని విశదీకరించారు
ఈ సన్మానం వారికి తగిన సన్మానమని నే భావిస్తున్నా, భాసిస్తున్నా బాబావారితోసహా.

**క్రమ సంఖ్య : 180 ధారావాహిక సంఖ్య : 9666**

ఈ గురుపూర్ణిమ దినం "సర్వేభవంతు సర్వేసుఖినంతు" అంటూ సందేశాన్నందించే
ప్రారంభ వాక్యాలుగా శ్రీ సత్యసాయి బాబా ఆరంభించారు.
ఆపై ఆ ఉపన్యాసం ఎన్నో ఎన్నెన్నో విషయాలపై అనర్గళంగా ధారాళంగా ధారగా
మందారగా సాగింది
విశ్వం అనగా విశ్వసించవీలులేని విధంగా వివరించారు సత్యసాయి సవివరంగా
అదంతా ఇక్కడ వ్రాయాలంటే సమయం, జాగా రెండూ చాలవు దాన్ని నేను వ్రాయలేని
అశక్తుణ్ణి
అందుకే సాయి చెప్పే సంగతులు స్వచ్ఛమైనవి, స్వచ్ఛందమైనవి, నిశ్చలమైనవిగా
విశ్వసిస్తా
పద్మనాభుడని పేరు ఎందుకు వచ్చినది? హిరణ్యగర్భుడని ఏల పిలవవలసి వచ్చినది
ఆదిగా గల ఆది విషయాలను
ఎన్నడు ఎవరు వివరించని, వివరించలేని విధంగా సాయి వివరించి విరించారు మనం
అనుకొనే తప్పులను సవరించారు
ప్రపంచ ఆధ్యాత్మిక వేదిక బొంబాయిలో పందొమ్మిదివందల అరువదైదవ సంవత్సరం
ఆరంభించుటకు ఆద్యులు ఇందూలాల్‌షా అని చెప్పారు.





**క్రమ సంఖ్య : 181 ధారావాహిక సంఖ్య : 9667**

ఎందరో ఎన్నో ఎన్నెన్నో మాటలు చెపుతారు కాని ఆచరించరు
మాటలు కోటలు దాటుతాయి కాలు గడపదాటదు అట్టివారు ఎండమావిలాటివారు
భ్రమింపజేస్తారు వీచికలుండవు మరీచికలే గాని పాచికలు వారిసొత్తు
ఇందూలాల్‌షా బొంబాయిలో ఉంటారు బొంబాయి అంటే సామాన్యమైనది కాదు
బొంబాయి బాంబులాటిది అట్టి బొంబాయిలో నలుబదేడుల నుండి నెట్టుకొస్తున్నాడు
సాయిని సాకుతూ సాకుతూ ఎంతో మధనపడుతూ పడుతూ ఆ భార్యాభర్తలు
జీవితం ధన్యమైనదని వారిని ఆశీర్వదించారు.

**క్రమ సంఖ్య : 182 ధారావాహిక సంఖ్య : 9668**

దేశదేశాల నుండి ఎందరో సాయి భక్తులు ఎన్నోయజ్ఞాలు, తపస్సులు జేయుట వల్లే
నేను మీ ముందు నిలబడి ఈ దినం మాటలాడగలుగుతున్నాను అది మీ అందరి
ఆశీస్సులే నాకు అయినది శ్రీరామరక్ష
అని సాయి దేహము నాదికాదు అది మీది, దేహమే నేనుకాదు నేను వేరు, నేను
దేహినేకాని దేహముకాదని వ్రాక్రుచ్చారు
నేను నా దేహంగూర్చి బాధపడను మీ గురించే నా బాధంతా అందుకే తిరిగి మీరంతా
సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తున్నా!

**క్రమ సంఖ్య : 183 ధారావాహిక సంఖ్య :9669**

మహిలో మహిమల మహారాజు సత్యసాయి మహారాజు
మహికి మంచులాటి మంచి దేదీప్య దీవెనలందించే దేవుడు సాయిదేవుడు
నా మనసుకు, ఎందరి మనసులకో మెచ్చిన స్వామి సాయిస్వామి
మనుగడ గడబిడలు లేకుండా కాపాడే గోసాయి భగవాన్ సత్యసాయి.

**క్రమ సంఖ్య : 184 ధారావాహిక సంఖ్య : 9670**

H విశ్వంలో విశ్వాసం నీకు శ్వాసగా ఉండవలె సాయియెడ నీ విశ్వాసం
విశ్వ విపంచి విరించిగా సవరించి వచించి అందున నే నివశించాలి
విశ్వంలో విశ్వాసంతో శ్వాసించాలి అదే ఆచరించాలి దానితోనే ఆనందించాలి
విశ్వవీధిలో విధులు విధిగా నిర్వర్తించే నాధుడు సాయినాధుడు.

**క్రమ సంఖ్య : 185 ధారావాహిక సంఖ్య : 9671**

ఆర్భాటాలు, ఆదుర్దా, ఆలస్యం వద్దు, ఆదరణ ముద్దు, ఆప్యాయతఅంతకన్నా ముద్దు
ఆటలాడవద్దు పేదవారి జీవితాలతో ప్రేమ చూపుమనుటే సాయి సుద్దు
ఆ అగంతకుడవు కావద్దు, ఆదర్శవంతుడవు కమ్ము సాయిలా నడచుకొమ్ము
ప్రతిపొద్దు
ఆలుమగలు అన్యోన్యంగా గడపాలి జీవించినంతకాలం జీవితచరమాంకంలో అది ఖద్దు.

**క్రమ సంఖ్య : 186 ధారావాహిక సంఖ్య : 9672**

ఐయామ్ గోయింగు టు పుట్టపర్తి ఫర్‌లెర్నింగు, నాట్ ఫర్ యర్నింగు
విత్ వోషన్ ఆఫ్ డివోషన్, సాయి యూనివర్సిటికి చాన్సలర్ అని
ఒకరు నన్నడుగగ నా ప్రక్కనున్నాయన స్వామియే "చాన్సలర్"అని బదులు చెప్పెను
వెంటనే నేను కాదు అని అనగ ఆయన ఎంతో కోపముగ నావంక జూచి మరెవరు?
వైస్ చాన్సలర్ గిరిగారు, చాన్సలర్ సాయియే అని కటువుగా నా వంకజూచి చెప్పారు
నేను చిరునగవుతో వారితో మీరు చెప్పినది తప్పుకాదు కాని ఆయన యూనివర్సిటీకే
కాదు చాన్సలర్, యూనివర్స్‌కే చాన్సలర్ అని బదులు చెప్పగా ఆయన నొచ్చుకొని
క్షమించాలి నేను మీరు స్వామిని చిన్నబుచ్చుతున్నారనుకొని
ఆలా అన్నాను నిజమైన విషయాన్ని మీరు చెప్పారు మీరు చెప్పినదే అసలైన సత్యం
అని నన్నభినందించారు.

**క్రమ సంఖ్య : 187 ధారావాహిక సంఖ్య : 9673**

ఈ ఉదయం గురుపూర్ణిమ ఉత్సవానంతరం గృహోన్ముఖం అయినవేళ
నా వాహనంలో నాతోపాటు శ్రీ గండికోట సుబ్బారావు గారు కూడ వచ్చారు
నేనుండే నివాసం దారిలో వారి ఆవాసం ఉన్నది వారింటివద్ద దిగిపోయేలోగా వారు నాకు
ఒక విచిత్రసంఘటన చెప్పారు అదేమంటే వారికిమూత్రవిసర్జనంలో అవరోధంఉన్నదని
అందునిమిత్తం వారు బెంగుళూరు వచ్చి శస్త్రచికిత్స జేసుకొనుటకు వచ్చే సోమవారం
వైద్యులు నిర్ణయించారని
నిన్న ఆ విషయం స్వామికి చెప్పి వారి అనుమతి కోసం సాయిని కలువగ
వద్దు తగ్గిపోతుందిలే నీవు వెళ్లవద్దు వాయిదా వేసుకోమని చెప్పగా ఆలాగే అని
వైద్యులకు తంతి ద్వారా తెలియపరిచితిని
నేడు నాకు పూర్తిగా ఆ ఇబ్బంది తొలగిపోయిందని ఆ వివరములన్నీ వివరించంగా
వారితోపాటు నేను ఆశ్చర్యపోయాను.





**క్రమ సంఖ్య : 188 ధారావాహిక సంఖ్య : 9674**

సత్యసాయి గృహాంతర్భాగం నుండి భక్తుల దర్శనార్థం ఏగుదెంచి ఒకపరి నలుదెసల
పరికించి ఆసనమున ఆశీనులు కాగానే వేలాదిగాయున్న భక్తసమూహం
ఆకాశానంటే విధంగా కరతాళధ్వనులు మారుమ్రోగుతాయి అది సాయియెడ వారికున్న
అపార భక్తికి తార్కాణం అందు తర్కించవలసినదేమి లేదు ఉండదు.

**క్రమ సంఖ్య : 189 ధారావాహిక సంఖ్య : 9675**

నేడు గురుపూర్ణిమ రోజున వక్తలందరు సాయితోసహా అద్భుత అభిభాషణ జేశారు
ఉదయ సంధ్యల్లో ఉదయింపజేశారు ఉదరం నుండే గాక నాణ్యమైన ఉపన్యాసం
నాభి నుండి రాబట్టారు
సాయంసంధ్యలో నెదర్లాండు దేశీయులు స్త్రీ పురుషులు ఏబది మంది పైగా ఆదేశపు
శాస్త్రీయ గానాన్ని సాయి సత్యసాయిబాబా అంటూ అద్భుతంగా ఆలపించి ప్రేక్షకులను
రంజింపజేశారు.

**క్రమ సంఖ్య : 190 ధారావాహిక సంఖ్య : 9676**

Hమనసు మార్థవం, ఆత్మ ఆర్ద్రత, మాట మమతల బావుటా ఎగురవేసేబాట బాబాబాట
మహిలో మరెవ్వరికి లేని మహిమ, సాపత్యంలేని సాయములు, సాంద్రత గల
లలితసాహిత్యం
మనిషి మమతల మనసు మహిమల మనిషిగా ఖ్యాతికెక్కిన వారు సాయి
మద్దతు ఎందరిదో గల దొడ్డమనీషి అట్టి మనీషావంతునికే నా మ్రొక్కులు స్రుక్కుట
లేక సమర్పించుకొంటున్నా.

**క్రమ సంఖ్య : 191 ధారావాహిక సంఖ్య : 9677**

Hసాయి సాధ్యాసాధ్యాల సామర్థ్యం సాధనల సాధుత్వం
సాగరమంత లోతు, విశాలమైన మనసు, మమత
సామ దాన దండోపాయాల్లో సాయమే క్షేమముగా ఎంచుకొన్న వారు
సాపేక్ష ఆపేక్ష అతిగా గల అతివాదులు అందున ఎందునలేని విరాట్ స్వరూపులు
సత్యసాయి.

క్రమ సంఖ్య : 192 ధారావాహిక సంఖ్య : 9678

నేను ఓ వార్త అది ఓ దుండగుని దురాగతం విన్నా పర్తిప్రభువుల ప్రాణ పరిరక్షణకు
నా ఆవేశం ప్రాయోపవేశంతో ప్రారంభమై
ఆపై ఆతనిమీద క్రోధంగా మారిన నేను నేను నేనుగాక నేరుగా తీరుగా తారుమారు
అది జేసి
ఆతనిని హతమార్చవలె నన్నంత ఆక్రోశం నా హృదయకోశం నుండి ఆవిర్భవించింది
ఆపై సాయి ప్రకటన పూర్తిపాఠం విని మంచుచల్లిన మంచిగంధంగా చల్లబడిపోయాను.

క్రమ సంఖ్య : 193 ధారావాహిక సంఖ్య : 9679

ఉదయ సంధ్యలు ఆ ఉభయ సంధ్యలు ఉభయ కుశలోపరిగా
పరిపరి విధాల పర్తిలోని ప్రశాంతి నిలయం ఆధ్యాత్మిక వివాహానికి విడిదిగా
అది విడివడని వినికిడిగా నడచివచ్చే నవ్యవైదిక వేదికగా
నూతనోత్తేజం, నూతన ఆధ్యాత్మిక జంటలకు కనులపంట పర్తిపురప్రాంగణం.

క్రమ సంఖ్య : 194 ధారావాహిక సంఖ్య : 9680

మధ్యే మధ్యే పానీయం సమర్పయామిగా గాక మధ్య మధ్య మిధ్యగాను గాక
సయోధ్యగా సర్వకాలాల్లోను పానీయం అందించే సాయి పావనుడు
సాయి సాగించే సాయములు సాయుజ్యంకు బాటలు వేస్తున్న బాబాకు
ఆ బాటలకు బీటలు తీయిస్తూ ఆ సాయములు సైతం సాగకుండ పీటముడులు
వేసేవారుకూడ కాలక్రమంలో నిజం ఎరిగి మంచివారుగా మారిపోతున్నారు.

క్రమ సంఖ్య : 195 ధారావాహిక సంఖ్య : 9681

సాయి సమక్షంలో ముముక్షం ముప్పొద్దులా తిష్ఠవేసుకొని ప్రతిష్ఠగా పడిగాపులు
పడిపడి ఉంటుంది
ఆ ముముక్ష గవాక్షం గయ, కాశీ, మధురలు వెళ్లినా తెరుచుకోనిది ఇట పర్తిలో నిత్య
దర్శనం ఇస్తుంటుంది
అందుకే అందని ఆ అందలం అందుకోవాలని ఆరాటపడక అందిన ఈ అందలాన్నే
అందుకోమంటున్నా
వస్తానన్నదాన్ని, ఇస్తానన్నదాన్ని, విడచిరానిదాన్ని, లేనిదాన్నిగూర్చి ప్రాకులాడ్డం
ఎందుకంటున్నా!





క్రమ సంఖ్య : 196 ధారావాహిక సంఖ్య : 9682

ద్రవ్యోల్బణం ఆధ్యాత్మికోల్బణం లేవు కాని దళితులకు కలదు ద్రవ్యోల్బణం
దరిద్రనారాయణులకే ద్రవ్యోల్బణం ధనికులకు అది చేస్తుంది పాదాభివందనం
లక్ష్మీపుత్రుల లలాటం పసిడి ఫాలముగా పరిఢవిల్లువేళ ఫాలాక్షుడైనా మమ్మేమిచేయ
గలడనే ధైర్యం వారికుంటుంది
అదే లక్ష్మి అలిగితే అంతటి లక్ష్మీపుత్రులు నలిగిపోవలసినదే అందుకే ఎన్నడూ
ఒకేవిధంగా జూసే సాయిని నమ్ముకోమంటున్నా.

క్రమ సంఖ్య : 197 ధారావాహిక సంఖ్య : 9683

"క్రొత్త ఒక వింత పాత ఒక రోత" అన్నది వెనుకటి సామెత నేటికీ అదే సామెత
వర్తిస్తోంది
కాని పుట్టపర్తిలోని సత్యసాయి ప్రశాంతినిలయంలో 'పాత వింత కొత్త రోతగా 'ఉంటుంది
సాయి అలనాటి వేషధారణ మమత, మహిమ సాయములు అన్ని పాతవేయైనా
నేటికి అవి వజ్రసంకల్పంగా మణిమయ మకుటహారాలుగా విరాజిల్లుతూనే ఉన్నవి.

క్రమ సంఖ్య : 198 ధారావాహిక సంఖ్య : 9684

Hసాయిగూర్చి ఎదురు చూడ్డంలో ఎద ఎండిపోదు మండిపోదు
సాయిగూర్చి మది తలపులతో ద్రవించి ద్రవించి పారుతుందే తప్ప ఘనీభవించదు
సాయి తలపులు తరుముకొస్తున్నవేళ హృది తృణీకరించదు
సాయిబాబా భావాలు ద్విగుణీకృతంగా దివ్యంగా, నవ్యంగా, భవ్యంగా బారులుతీరి
నడుస్తూనే ఉంటవి.

క్రమ సంఖ్య : 199 ధారావాహిక సంఖ్య : 9685

దేవదేవ సాయిదేవుని సాయముతో సాగించే నా సాహిత్య ప్రక్రియ ఆ పరమక్రియకు
చరమక్రియ లేదు రాదు ఎందుకంటే ఎందరికో మస్తకం ప్రాణం కాని నాకు మస్తకం
నుండి ప్రవహించిన పదాలు చేరిన పుస్తకం ప్రాణం
ఆ పుస్తకంకు పుస్తె కట్టకపోయినా పుస్తె కట్టిన ఇల్లాలికన్న నాకది మిక్కిలి ఎక్కువ
మక్కువ గలది ఆ పుస్తకం
ఆ పుస్తకముంటే పస్తులుండాలన్నా నా కభ్యంతరం ఉండదు నిరభ్యంతరంగా ఆ
ప్రతిపాదనైనా నా కంగీకారమే.

క్రమ సంఖ్య : 200 ధారావాహిక సంఖ్య : 9686

దేవళంలో దేవుని విగ్రహం తిలకిస్తే పులకించిపోతాను
పుట్టపర్తిలో నడయాడే దేవుడైన సాయిదేవుని జూస్తే వెర్రెత్తిపోతాను
సాయి దర్శనం లభించకపోతే చిర్రెత్తిపోయి చిందులేస్తుంది మనసు మారాంజేస్తుంది
ఇది ఏ సంబంధమో, ఎన్నేళ్ల సంబంధమో, ఎన్నాళ్లకీ తెగని తగినదీ సంబంధం అని
భావిస్తా బాబా.

క్రమ సంఖ్య : 201 ధారావాహిక సంఖ్య : 9687

జనులారా! కనులారా! కాంచ సాయికాంతుడు కాచుకొని వేంచేసియున్నాడు పర్తిలో
మునులను సైతం ఊరించే ఊహించ వీలులేని మరోవాలులేని మహాముని సాయిముని
తనువును, మనసును తనివితీర పర్తి తీరాల్లో పరపతి తరింపజేయ తరలిరండు
తరుణులారా!
కనులను కనురెప్పగా కాపాడే సాయి గోసాయిగా సాకే సాయి సమక్షంకు కదలిరండు.

క్రమ సంఖ్య : 202 ధారావాహిక సంఖ్య : 9688

Hకదనరంగముననైనా కలం వదలను, మదన రంగముననైనా కలం కదిలించను
సదనముననైనా, సందెవేళనైనా, అర్ధరాత్రియైనా, తొలిజాముననైనా అదనుకు
పదును కలసిరాకున్నా సాయిసాహిత్యం సాగిస్తూ జీవితాన్ని సాగిస్తున్నా
వదలను ఎవరువలదన్నా తరతరాలు నిలచివుండే సాహిత్యాన్ని సాయికొరకే సాధిస్తాను.

క్రమ సంఖ్య : 203 ధారావాహిక సంఖ్య : 9689

పర్తిప్రభువులు ప్రభవించి పలకరించి పలకనిస్తే పల్లవుల పల్లవింపుతో పదాలువ్రాసి
దిద్దుకొంటాను
పర్తిలో ప్రాప్తమున్నవేళ సాయి ఏకాంత సహ పలకరింపుతో సహకరిస్తే
ఆ సంభాషణ సంభవంగా గుంభనగా గాక అంతరంలో ఉన్న అక్షరాల అల్లికను
విని ఆనందిస్తారు ఆపై ఆదరిస్తారు తదుపరి అందిస్తారు తన సంపూర్ణ సహకారాన్ని.

క్రమ సంఖ్య : 204 ధారావాహిక సంఖ్య : 9690

Hసాయిసాహిత్య సంగీతాలకు సాధన అవుసరం
సాయి భక్తి ముక్తికి ఓంకారం, శ్రీకారం ఔతుంది
సాయి సాయములకు సాపత్యంలేని మంచి బుద్ధి అవుసరం
సాయి మమత, మహిమలకు మహోన్నత గతజన్మ సౌశీల్యం ముఖ్యం.





క్రమ సంఖ్య : 205 ధారావాహిక సంఖ్య : 9691

Hకోటి కోర్కెలను కూకటివ్రేళ్లతో కూల్చివేసుకొని, పేల్చివేసుకొని,
కోటికి పడగెత్తినవాణ్ణైనా కూటికి లేనివానిగా, గూడు లేని గువ్వగా, హవ్వా! అయ్యా!
అని నవ్విపోనీ ఎందరో నివ్వెరపోని
కోటిరాగాల వీణ సాయి వీణనే మీటుతూ మాటిమాటికి మాటల మూటలనే మోస్తూ
కోటి పదాలు శతకోటి బాబా భావాలే గాని తక్కినవన్ని ముభావాలుగా మార్చివేసుకొన్న
మూగవాణ్ణి నేను నేడు.

క్రమ సంఖ్య : 206 ధారావాహిక సంఖ్య : 9692

Hపేద దేశం ప్రేమ ఆదేశం ప్రేక్షకులకు సందేశంగా
పేరెన్నికగన్న ప్రేరణల పురం పుట్టపర్తి పురాధీశులు
పేశల ఆశల ఆశయాల అభిరుచుల మేరకు అత్యుత్సాహంగా
పేరు పేరున పిలచి వారి వారిని కొలచి వలచి వలపించుకొనే సాయి ఎంతటి ధన్యులు?

క్రమ సంఖ్య : 207 ధారావాహిక సంఖ్య : 9693

Hసత్యసాయి మగదేవుడు గాని మూగదేవుడు కాదు రాగ దేవుడు అనురాగ దేవుడు
సత్యసాయి మమతల మహిమలదేవుడు, ఇట్టిదేవుడు మహిలో మరొక్కదేవుడు లేడు
సత్యసాయి సాహిత్య సంగీతాల సారం తెలిసిన దేవుడు, సాధువులకు దేవుడు,
సామాన్యుల దేవుడు
సత్యసాయి సాయములు చేయుటలో సాటేలేని దేవుడు సాక్షాత్ దేవ దేవుడు.

క్రమ సంఖ్య : 208 ధారావాహిక సంఖ్య : 9694

Hసాయితో నా పరిచయం వ్యక్తిగతం వ్యవస్థాగతం కాని కాదు అవస్థాగతం
సాయి వ్యవసాయగతం కాదు కాని అది సాయిసాహిత్య వ్యవసాయగతం
సాయితో ఆత్మ పరమాత్మలగతం అది గతంగతః గా గాక నిరంతరం సాగే
ఆప్యాయతల స్వాగతం
సాయిమా నాకు "మా" నా కలంకు "మా" నా పుస్తకంకు "మా" నా మస్తకంకు "మా"
నా యావత్ జీవితానికే అది తిరుగులేని గతంకాని మాత తను.

క్రమ సంఖ్య : 209 ధారావాహిక సంఖ్య : 9695

Hఆ నీలి ఆకాశం నీలి అర్ణవం మధ్య పచ్చని అవని ఆ అవనిలో
ఆర్యావర్తం అందు ఆంధ్రదేశం అందున అనంతపురంలో పుట్టపర్తి
ఆ పర్తిలో ప్రశాంతి నిలయం ఆ నిలయంలో అనిలంలాటి స్వచ్ఛమైన సత్యసాయి
ఆ సాయి గోసాయిగా, సిపాయిగా మారి కసాయిలను శిక్షిస్తూ, సహాయిగా
సామాన్యులకు సేవలందించే సాయికి స్వాగతం సుస్వాగతం.

క్రమ సంఖ్య : 210 ధారావాహిక సంఖ్య : 9696

సాయిపై నాకున్నది మోహం, ఆ మోహం చేయగ చేయగ వ్యాయామం అది మారె వ్యామోహంగా
ఆ వ్యామోహం వ్యాయామం చేయగ వచ్చింది మెచ్చింది సమ్మోహం
ఆ సమ్మోహం సమ్మెచేసి వమ్ముజేసింది సాయిపై కలిగిన వ్యామోహం వదలుకోనని
సమ్మెను సమ్మెటతో మోది సాయి సమక్షంలో సంహరించవలెనని అనుకొన్న నేను
కడకు సాయి సహకారంతో మమకారం పెంచుకొని ఆ ప్రాకారంలో ఆ ప్రకారం అతుక్కుపోయాను
అది అవధులు మేర అగాధ అక్షయ అక్షరాల ఆరాటం పోరాటంగామారి సాయితో సమైక్యం కాగోరుతున్నా.

క్రమ సంఖ్య : 211 ధారావాహిక సంఖ్య : 9697

Hనాకున్నది మగతనమే కాని మృగతనం కాదు నాకు కావలసినది ముముక్షతనం
సాయికి సాయితనం ఉన్నది, కాని కసాయితనం లేదు ఆయనది గోసాయితనం
సాయికున్నది సాయములతనం, అసహాయశూరతనం, కాని ఆయనకు లేనిది అసూయాతనం
సాయికున్నది మమతలతనం, ప్రేమలతనం, మహిమలతనం, మంచి మానవత్వతనం.

క్రమ సంఖ్య : 212 ధారావాహిక సంఖ్య : 9698

Hవిధి వినువీధికి నిధి కావలె గాని నిశీధి కారాదు
విధి విధిగా వినువీధికి పెన్నిధి కావలెగాని సమాధి కారాదు
విధి విధిలేని పరిస్థితులలోను తులతూగలేదు సాయితో తధిగిణతోం అనలేదు
విధి వీధిలో విసిరేసిన నిధిగా తరుగని సాహిత్య సంపదగా నాచేతిలో చిక్కిపోయింది.





క్రమ సంఖ్య : 213 ధారావాహిక సంఖ్య : 9699

సాయియెడ నా ఆలోచనలు మోక్షపూరితం మోహపూరితం కావవి ఎన్నటికి వ్యామోహం
సాయియెడ నా దృక్పధం తక్కిన భక్తుల్లా మూసపోసినటులు ఒకే రకంకాదు అందలి భావాలు తధ్భిన్నం
సాయి సాయములు సైతం అందరిలా జేసేటివికావు అవి భావిభారత పౌరులైన బాలబాలికలను గొప్పవారిగ తీర్చిదిద్దే కార్యక్రమం
అందుకే ఆయన తక్కిన అందరిలాగాక ఓ నిర్దుష్ట కార్యక్రమంకోసం శ్రమిస్తున్న ఆర్యావర్తపు వర్తమాన శ్రామికుడు.

క్రమ సంఖ్య : 214 ధారావాహిక సంఖ్య : 9700

సాయిలోనున్న సాహిత్యసంపదను కాంచితిని వారిలోనున్న కాంచనాన్ని సైతం
అది కంచె మంచెగా మంచిగా కాపాడ నే పొంచియుంటి ఎంచికూడ ఉంటి
వారి బంగారు పిలుపు బంగారంగా మెరిసిపోతుంటుంది
బంగారు బాబాకు బంగారు పిలుపే సింగారం శృంగారం.

క్రమ సంఖ్య : 215 ధారావాహిక సంఖ్య : 9701

Hసాయిమా సమతల, మమతల మాతగా మారినది "సాయిమా"
సాయిమా ప్రేమల, ప్రేమపూరణల, పరిపూర్ణ ప్రేమలో, పౌర్ణమిలాటి "మా"
సాయిమా మహిమల్లో, మహిలో, మానవత్వంలో సాటిలేని "మా"
సాయిమా సాయములు సామాన్యంకాదు అసమాన్యం అవి అసావేరిరాగంలా, కావేరిలా, దేవేరిలా, దైవత్యం ఉట్టిపడే "మా."

క్రమ సంఖ్య : 216 ధారావాహిక సంఖ్య : 9702

Hమహిమల మహారాజు మా సాయిరాజు మహిమలకు మరిది బాబాకు బావమరిది
మమతలకు మరదలు మా సాయి, మామకు మరదలులా మమతలు పంచే సాయిమా
మనసున్న మగమహారాజు తెగడని ఆమె మా సాయిమా తగినవాడు సాయిరాజు
మగువకాదు దిగువకాదు సాయిమా మా "మా" మానవత్వంఉన్న మనిషిగా మెలగేవాడు సాయిరాజు.

క్రమ సంఖ్య : 217 ధారావాహిక సంఖ్య : 9703

Hకష్టపడి ఇష్టపడి నిష్టవీడక సాయిసాహిత్యాన్ని సాగిస్తున్నా
నష్టములెన్నున్న ప్రతిష్ఠగా పరమనిష్టగా అష్టాదశ భాగములు
నిష్ఠగా బాబానుగూర్చి ఏర్చి కూర్చి మార్చిమార్చి మనసును మాన్యంగా మార్చుకొని
తిష్ఠవేశాను సాయిగుండెల్లో, గుబులు ఇక నాకేల సాయియే నా మ్రోల నుండంగ
దిగులేల నాకు? దిగువకేల దిగజారతాను?

క్రమ సంఖ్య : 218 ధారావాహిక సంఖ్య : 9704

కోర్కెలకు కోరలు వచ్చినవేళ కొరివిదెయ్యాలు కొరుక్కుతినేవేళ
కొరతలేదు గురుతేకాని షరతులేదు షర్బత్‌కాని మహబత్ కూడ అంటేవేళ సాయిని
తలచుకో నీ కోర్కెలు, కొరివిదెయ్యాలు దూరమైపోతాయి అందుకే అన్నివేళల
సాయిని అందుబాటులో ఉంచుకొని అందున అందెవేసిన చెయ్యిగా మారిపో!

క్రమ సంఖ్య : 219 ధారావాహిక సంఖ్య : 9705

వర్షం కురుసినవేళ హర్షం కూనిరాగాలు తీస్తుంది
ఆ ఆ సరాగాలు అనురాగాలుగా అన్నివేళల ఉంచుకో
విరాగాలుగా వాటిని మార్చక ఆ సరాగాలు సాయిరాగాలుగా
రూపాంతరం చెందించి అందించు నీ అనురాగం అందరికి
అపుడు నీవున్ను ఔతావు సాయివి గోసాయివి
కావాలన్నా కాలేవు కసాయివి, పరాయివి అపుడు నీవే ఔతావు నిరుపమానం.

క్రమ సంఖ్య : 220 ధారావాహిక సంఖ్య : 9706

Hఖరీదైన వలువల కన్న ఖరీదైన విలువలు మిన్న
చవుకబారు వాగ్దానాల కన్న వాగ్దేవికి నచ్చే వారసత్వ వాగ్దానాలే మిన్న
సాయిలా అమలుజరిపే వాగ్దానం అన్నిటికన్న ఎంతోమిన్న లేకున్న అవుతుందది సున్న
చెప్పకనే చేసిచూపే సాయములు సాయిలా అమలుజరిపే సాయములు మరింత మిన్న.





క్రమ సంఖ్య : 221 ధారావాహిక సంఖ్య : 9707

Hఆర్యావర్తంలో ఆధ్యాత్మిక రణరంగంగా మార్చవలసినదిపోయి
ఆర్థిక రుణరంగంగా మార్చివేస్తున్నారు మన నేతలు జామాతలై దేశాన్ని దోచేస్తున్నారు
ఆదరణ లేదు, సమాదరణ లేదు, సందేశాలు లేవు సందోహాల సందడే అధికం
ఆగ్రహావేశాలు అధికం అస్పృశ్యత అటనటను ఇంకనూ పోలేదు
ఆదర్శవాది సాయిలాగాక సాయములు మృగ్యం ప్రభుత్వాలకు, పరగడుపు దిగదుడుపు
నాయకులకు ఎంతిచ్చినా
ఆరుగాలం శ్రమించే రైతు మట్టిగొట్టుకొని పోతున్నాడు మండి మసైపోతున్నాడు ఇది
నేటి ఆర్యావర్తం అవస్థ.

క్రమ సంఖ్య : 222 ధారావాహిక సంఖ్య : 9708

బాబా భావాలు మాటలు వరాలు నా నరాల్లో రుధిరరూపంలో ప్రవహిస్తూనే ఉంటాయి
అదే రుధిరం రూపాంతరం చెంది సిరాగామారి కరమునుండి కలంద్వారా పుస్తకంలోనికి
తర్జుమా ఔతుంటుంది
నేను, సాయికూడ బూర్జువాలము కాదు బూజుపట్టిన భావాలు మనసులు కావు మావి
పూచిన గున్నమావిలా పచ్చటి భావాలు
ఎచ్చటను అవి అరువు తెచ్చుకొన్నవికావు పరువుగలవి, బరువుగలవి బాబా భావాలు.

క్రమ సంఖ్య : 223 ధారావాహిక సంఖ్య : 9709

ద్రవ్యములు దృశ్యములు ఎన్నిజూచినా నా మదిలో స్థిరంగా నాటుకుపోయిన దృశ్యం
అది సాయిదృశ్యం అదృశ్యంకానిదా దృశ్యం ఆధ్యాత్మికద్రవ్యం కావలెకాని మామూలు
ద్రవ్యాలు హవ్యాలు ద్రవ్యంగా కరిగిపోతాయి, మరిగిపోతాయి, మారిపోతాయి
నా మానసం మానససరోవరంలా స్వచ్ఛమైనది నిశ్చలమైనది నిబిడీకృతమైనది
కృత కృత్యమైనది.

క్రమ సంఖ్య : 224 ధారావాహిక సంఖ్య : 9710

Hఅలమేలు అలిగితే పదివేలు పదాలు పరదాలు అడ్డుపెట్టినా వేంకటేశునికి సంకటము
తప్పునా?
ఆలి అలిగినవేళ ఆ ఆలి అందం ఆరగిస్తాడు వేంకటేశుడు వెనువెంటనే
అలిగితే ఈశుడు పరమేశుడు సాయీశుడు పదివేలపాటలతో ఊరడిస్తాను ఊకొట్టిస్తాను
ఆలి లేని సాయికి నేనే ఆలస్యం లేకుండా అచ్చమైన ఆంధ్రత్వం ఉట్టిపడే పాటలతోనే
బంధించివేసేస్తాను బాబాను.

క్రమ సంఖ్య : 225 ధారావాహిక సంఖ్య : 9711

సాయితో నా సమావేశం నాలో రేపుతుంది ఆవేశం
ఆ ఆవేశం కాదు నా ఆశయం అది అనుకోకుండా జరిగే ఆవేశ్రపవేశం
అందుకే ఆవేశం అవుసరం ఉన్నా లేకున్నా అది ఆగక నాగుండె గృహ్రపవేశం జేస్తుంది
సాయిని చూడంగానే సాహిత్యావేశం అదికాదు సాధారణావేశం అది సాదృశ్యంలేని
సత్యమైన ఆవేశం.

క్రమ సంఖ్య : 226 ధారావాహిక సంఖ్య : 9712

నే మన్నులో మొలచిన మొక్కను, సాయి మిన్నుపై మెరిసే చుక్క
మన్నులోని మొక్క ఎదిగి చెట్టుకావచ్చు కాని మిన్నుపై మెరిసే చుక్క గుట్టు విప్పలేము
పర్తిలోని ప్రశాంతినిలయ పరిసరాల్లో పేదఅనాథలకు ఇళ్లు వాళ్ల కాళ్లుచేతులు వారేయై
అవి పిచ్చుకగూళ్లే అయినా ఆ గూళ్లను పచ్చికబీళ్లు జేశారు పరమహంసగారు
అవి ఒకటా రెండా రెండొందల ఇళ్లు పర్తినాథుల ఆసరాతో అభిమానంతో
అధునాతనంగా తీర్చిదిద్దారు
అక్షరాలు దిద్దిస్తూ ఆ బాలబాలికల బాగోగులు బాబాగారు బహురమ్యంగాఆ అనాథల
రూపే మార్చేశారు.

క్రమ సంఖ్య : 227 ధారావాహిక సంఖ్య : 9713

రోళ్లన్నీ రాళ్లే, కళ్లన్నీ కుళ్లే, కాళ్లన్నీ కరకు రోకళ్లే
నీళ్లన్నీ దురద నీళ్లే, బురదనీళ్లే వరదల పరవళ్లే
సాయి సాయములన్నీ సానబట్టక్కరలేని సాక్ష్యాలే అవే ఆయన లక్ష్యాలు
ఇక వారి ప్రేమ, మమత, మహిమలు మహికి మతరహిత మతాబుల వెలుగులే.

క్రమ సంఖ్య : 228 ధారావాహిక సంఖ్య : 9714

అక్షరాల అలజడి కొరవడలేదు అది అర్ణవపు అలలా పైబడి పైబడి
అరుదెంచేది అంతర్గత అక్షరాల జడివానలాగాని తడిపొడి పుప్పొడిగా గాక
అవి తలనిడి తలగడను దాటి సాయిబడి నుండి నా మస్తకం ఆపై ఈ పుస్తకంలోనికి
ప్రవహించే పద్రపవాహంకు
అడ్డుకట్టలెన్నివేసినా ఆ కట్టలు కట్టకడపటికి కొట్టుకుపోయి, నెట్టుకపోయి పోయిపోయి
అగాధంలోనికి ఆ గాథల గోదాంలోనికి చేరిపోయి చెరిసగం సగంగాక పూర్తిగా
అమరగానం జేసి పర్తినాథులగానం సమరభేరి మ్రోగించి మ్రోగించి ముగించిగాని,
తెగించిగాని, తేటతెల్లంజేసిగాని వదలనిదీ అక్షరాల అలజడి.





క్రమ సంఖ్య : 229 ధారావాహిక సంఖ్య : 9715

నేనొక నది దినదినం ఈ నదిలో ప్రవహించేది జలంకాదు అక్షరాలు ఇది నిజం
సాయి ఒక సంద్రము ఈ అక్షరాల నది కడకు చేరేది సాయిసంద్రంలోనికే
అది పుట్టపర్తి అనే చెలియలి కట్టవద్ద కలసిపోతుంది సమైక్యమైపోతుంది సాయి
సాగరంలో
ఆపై జలాలు ఆవిరిరూపంలో మేఘాలై తిరిగి వర్షించి పునః పునః చర్వితచరణంగా
ఆ పర్వం పదే పదే సాగుతూనే ఉంటుంది సతతం.

క్రమ సంఖ్య : 230 ధారావాహిక సంఖ్య : 9716

దశరథరాముడవా? దశగలరాముడవా? సాయిరాముడవా? సాయముల రాముడవా?
సచ్ఛీలరాముడవా? సత్ప్రవర్తనల రాముడవా? సర్వసంగతులు తెలిసిన రాముడవా?
సర్వేజనాః సుఖినోభవంతు జేసేటి రాముడవా?
మమతలరాముడవా? మహిమలరాముడవా? మహిలో రాముడవా? మతరహితరాముడవా?
సంప్రదాయముల రాముడవా? సాహిత్యరాముడవా? సంగీతాలరాముడవా?
సాదృశ్యంలేని రాముడవా?

క్రమ సంఖ్య : 231 ధారావాహిక సంఖ్య : 9717

H బాసరక్షేత్రం ఊసరక్షేత్రం కాదు ఊసరవెల్లిలా రంగులుమార్చే క్షేత్రమూ కాదు
బాసర స్వరాలవతి సరస్వతి ఊసుల ఊర్వశి ఊహల సరస్వతి
బాసరమాత ఉదాత్త ఊహాతీతాల అతీతశక్తుల అమ్మ అద్వితీయ
అపురూప రూపపురెమ్మ
బాసరమాతకు ముద్దుబిడ్డడు ఆమెను దిద్దుబిడ్డడు సత్యసాయి బాబా బాబాయి
బాసర గోదావరికి నా సాదరస్వాగతాల గోదాశబరి నీరదల నిధి సాహిత్యసారథులనిధి
బాసరభామ ఇర్వురు సోదాహరణల సోదరీమణులు, ఆంధ్రదేశపు ఆణిముత్యాలు.

క్రమ సంఖ్య : 232 ధారావాహిక సంఖ్య : 9718

H ఫాలమున కుంకుమ, పాపిట సింధూరం పడతికి పరువం
ఫాలాక్షునికి పాశుపతం అశనిపాతంనుండి రక్షించే అస్త్రం
ఫాలమున బ్రహ్మవ్రాసిన గీతలు చేతలు బాగుపడాలంటే బాబాను ఆశ్రయించు
ఫాలము పసిడి కావాలంటే ఒడిసిపట్టుకో సాయి పాదములు సాధనతో.

క్రమ సంఖ్య : 233 ధారావాహిక సంఖ్య : 9719

మమతలమాత సరస్వతికి సహదేవతలు లక్ష్మీపార్వతులు
త్రిమూర్తులకు త్రి దేవేరులు వారైతే నాకు ఆ దేవేరులందరూ మాతలే
ఆ మాతల మాతృప్రేమకు నా ప్రేమ జోడించి ఓడించేస్తాను
లోకంలోఉన్న అందరి భక్తుల భక్తిని, ముక్తిని, శక్తిని ఒక్క బాబా శక్తిని వినా!

క్రమ సంఖ్య : 234 ధారావాహిక సంఖ్య : 9720

పర్తిప్రభువులపై నే లిఖించే పదివేల పాటలకు
పెద్ద వ్యూహమేమీ లేదు అది పద్మవ్యూహమూ కాదు
ప్రేమవ్యూహమే అందిమిడియున్నది అది పసిడి ప్రేమల ప్రేరణే
పుట్టపర్తియన్న ఆ దేవుడన్నా నాకు ఎనలేని ప్రేమ వారికిన్ని నాపై అపారప్రేమ ఇది
తిరుగులేని ప్రేమవ్యూహంకు ప్రతీక.

క్రమ సంఖ్య : 235 ధారావాహిక సంఖ్య : 9721

Hనాది తెలుగుతేజము అదే ఉత్తేజము ఇదికాదు ఉత్తి తేజము ఇది ఉత్తమతేజము
నా సత్తముడు సాయి, నా ఉత్తముడు సాయి, నా దేవుడు సాయి, నేనమ్మినవాడు
సత్యసాయి
నా సాహిత్యానికి సాపత్యంలేని విధంగా వివిధ ప్రక్రియలు అమలు జరుగుతూఉన్నవి
నా సర్వం సహా సంప్రదింపులు సాయితో సాహిత్యపరమే పర్తిపురములో, నా దేహమే
సత్యసాయిది.

క్రమ సంఖ్య : 236 ధారావాహిక సంఖ్య : 9722

Hముఖ్యాంశాలు ముఖ్యంకాదు, బాబా భావాలు ముఖ్యం
ముఖ్యంగా బాబాపై భక్తి ముఖ్యం అదే సాయికి సఖ్యం
ముఖ్యంగా ప్రామాణికంగా సత్యసాయి సాయములకున్నది ప్రాముఖ్యం
ముఖ్యంగా ప్రేమ, మమత, మహిమలు మహికి బాబా పంచటం ముఖ్యం సమైఖ్యం.

క్రమ సంఖ్య : 237 ధారావాహిక సంఖ్య : 9723

Hతల్లీ సరస్వతీ నమస్తుభ్యం అదే నాకు సభ్యం, లభ్యం
తల్లీ సరస్వతి నా కందించే సాయిసాహిత్యం నా సౌలభ్యం
తల్లి సరస్వతికి నాకు మధ్య లేదే విధ మభ్యం
తల్లి సరస్వతీ నను ఎన్నడు తల్లడిల్ల చేయలేదు అందుకే ఆమెకు చేస్తున్నా మనస్తుభ్యం.





క్రమ సంఖ్య : 238 ధారావాహిక సంఖ్య : 9724

సంబంధం, సంరంభం, స్పదించం, వండించం, మండించం పంచాంగం, అంగాంగం
పండించం, సంధించం, అందించం, ఖండించం, లంఘించం, శంకించం, సంగరంగం,
అంతరంగం, చిందించం కుందించం, రంజింపం, శృంగం, భంగం, అందం, బంధం
ఇవన్నీ ప్రతిపద అక్షరాంతంలో సున్న ఉన్నవి సాయి సాయములో, సత్యంలో ప్రతిపద
ప్రారంభంలో "సా" ఉన్నటు విన్నట్టు వినికిడి.

క్రమ సంఖ్య : 239 ధారావాహిక సంఖ్య : 9725

ఏడేళ్ల శని కాదు ధుని సప్త వత్సరాల ధ్వని నాకు ధమని
అవనిలో ఆయెను అది ఆమనిగా ఆ మునిగా ఏమని చెప్పుదు సాయీ!
నీదు చరిత్ర ఈ ధరిత్రిలో రచయితగా రచించాను రుచించే విధంగా
ఇది ఏడేళ్ల బంధంకాదు ఏడుజన్మల బంధం సంబంధం మనది సాయీశా!

క్రమ సంఖ్య : 240 ధారావాహిక సంఖ్య : 9726

సంఘం శరణంగచ్ఛామి, ధర్మం శరణంగచ్ఛామి, బుద్ధం శరణంగచ్ఛామి అన్నాడకాని
యుద్ధం శరణంగచ్ఛామి అనలేదు అందుకు ఆయన నిషిద్ధం అందులోన ప్రసిద్ధం
ఆలాగే సాయి ప్రేమ శరణంగచ్ఛామి, మమత శరణంగచ్ఛామి, మహిమ శరణంగచ్ఛామి,
మతరహితంగచ్ఛామి, సాయి సాయములుగచ్ఛామి అన్న నేటి సత్యసాయి ధన్యుడు
వదాన్యుడు.

క్రమ సంఖ్య : 241 ధారావాహిక సంఖ్య : 9727

Hబాసరలో వెలసిన భామ ఆమే మన సరస్వతిగ మెరుపుతీగ
భామ ముక్కున ముక్కెరే ఆమె అందానికి చక్కెర అంత తీపి
భానూదయమే భామకు భాగ్యోదయం అక్షరాల తీర్థోదయం
బాబాకు సైతం భాషను అందించే అలివేణి బాసరవేణి బ్రహ్మరాణి ఆ గీర్వాణి.

క్రమ సంఖ్య : 242 ధారావాహిక సంఖ్య : 9728

బాసరలోని జ్ఞాన సరస్వతివా? వాసర శ్రీ జ్ఞాన సరస్వతివా?
శ్లోకాలరాణివి అవి రానివారికి శోకాలరాణివి కావద్దు
బాసరలో భూసురులకు భూరివిరాళాలు సాయిలా ధనవస్త్ర దానాలు విరివిగా ఇచ్చువేళ
ఆలస్యం చేయవద్దు భూసురులు అలిగినవేళ అసురులై ఉసూరుమనిపిస్తారు.

క్రమ సంఖ్య : 243 ధారావాహిక సంఖ్య : 9729

Hసాయి కథకుణ్ణి కాను కాని సాయికావ్య కారకుణ్ణి
సాయికి సాయకుణ్ణి కాను సాయిసాహిత్య కారకుణ్ణి
సాయి ధ్యేయం మధ్యేమార్గంలో గాక మిధ్యగా గాక సయోధ్యగా సాగిస్తున్నవాణ్ణి
సాయి భజనలు బాబా భావాలు బాగుబాగని భలే బాగని భజనతో భావాన్ని
వ్యక్తీకరిస్తున్నవాణ్ణి.

క్రమ సంఖ్య : 244 ధారావాహిక సంఖ్య : 9730

సాయి కావ్యవృక్షం పదివేల అడుగుల పొడవు పెరిగినది
మరింత నిడివి పెరగటమన్నది కష్టం కనాకష్టంగా పెంచాలన్నా
ఇంకొంచెం పెరిగినా పెరగవచ్చు కాని మనిషి ఇరువదేడులే పెరుగుతాడు
ఆపై కొంచెం కొంచెం లావు కావచ్చునేమోగాని జీవించే నూరేళ్లు ఎదుగడు కదా!
ఆ రీతిలోనే ఈ నీతికూడ ఇమిడియున్నది కాని సాయి దయ, ఆశీర్వాదం ఉన్న
మరి రెండుమూడువేల అడుగులు పెరిగినా ఆశ్చర్యపోనక్కర లేదనుకొంటా!

క్రమ సంఖ్య : 245 ధారావాహిక సంఖ్య :9731

సాయి ఊసులు రాశులు రాశులుగా రుచించేలా రచించి, వచించి
అవి స్వజనంగా గాక సజ్జనంగా సర్వేసర్వత్రా సర్వోత్తమంగా సాగే సాహితీస్రవంతిగా
మా భవంతి నుండి బయలుదేరి పర్తిలో పరివర్తనం చెంది పుస్తకరూపంగా
రూపాంతరంచెంది మస్తకం మస్తు విధాల ప్రశస్తమై పరిఢవిల్లుతూ ఉంటుంది
ఆ పర్జన్యం పాంచజన్యమై ధన్యమైతిని, నాదం ఏ శంకలులేని శంఖారావంగా
పృథ్విలోని పర్తిలో ప్రవర్తన చెంది ప్రపంచపర్యంతం సాహిత్యవేదికకు మూలమై
అలరారుతూంటుంది.

క్రమ సంఖ్య : 246 ధారావాహిక సంఖ్య : 9732

Hసతతం సంతసంగా సత్యసాయి సాహిత్యాన్ని సర్దించటం, మర్దించటం,
సమర్ధించటం వర్ధమానానికి వర్ధిల్లింపజేయటం సమభాగంగా ఆ విభాగాల తప్పొప్పులు
సరిజేయటం, సమతూకంగా సంధిల్లింపజేయటం సత్యమైన సాయిసుధా మాధురిలోని
సుధలు గ్రోలటం, గ్రోలింపజేయటం నా నిత్య విధులో ముఖ్యమైనవి నాకు సఖ్యమైనవి.





క్రమ సంఖ్య : 247 ధారావాహిక సంఖ్య : 9733

కావ్యం వ్రాయటానికి కార్యవర్గాలక్కరలేదు కార్యక్రమాలు అక్కరలేదు
కావ్యం సాయికావ్యం లిఖించుటకు మనసు, మస్తకం, హృది, మది గాని మనిషి కాదు
కావలసినది
కావ్యం కదలటానికి గుండె చలించాలి సంచలనంగా విప్లవాత్మకంగా
కావ్యం కాళ్లకు, కళ్లకు బంధాలు బాబాకు భావ్యమా! కాదా! అన్నది కాదు ఇక్కడ
ప్రశ్న, దానికిలేదు సమాధానం అదే సవ్య విధివిధానం.

క్రమ సంఖ్య : 248 ధారావాహిక సంఖ్య : 9734

సరస్వతి నా సమక్షంలో సుభిక్షంగా ప్రత్యక్షంగా పరోక్షంగా ఏ పక్షపాతం లేకుండా
సాయిసాహిత్యానికి నాకు కావలసిన పదాలు, పల్లవులు పల్లవింపజేస్తూ నా ఉల్లమును
ఉటంకింపజేస్తూంటుంది
అందుకే నా సర్వస్వం సాయికి సరస్వతికే అర్పితమై, ఆయత్తమై ఆరాటపడుతుంటాను
అట్టి స్వరధునియైన శారదకు నేనేమిచ్చి రుణం తీర్చుకోవలెనో నాకే అర్థంగాక
సతమతమౌతుంటాను సతతం.

క్రమ సంఖ్య : 249 ధారావాహిక సంఖ్య : 9735

నా సాయిసాహిత్య సుధా మాధురి సంబరం అంబరం అంటుటకిక ఆరడుగుల
దూరంలో ఉండే
అది ఆరడులన్నీ అధిగమించి అధిక సంతోషంతో నిశ్చయించుకొన్న సంఖ్యకు చేరువేళ
నిశ్చితార్థంగా ఎంచి ఇక వివాహం ఆవాహంగా అమలు జరుపువేళ
ఎగసివచ్చు ఉత్సాహం ఉర్వి వదలి ఆకసం అంటువేళ నా ఉత్సాహం ఉరకలువేస్తోంది.

క్రమ సంఖ్య : 250 ధారావాహిక సంఖ్య : 9736

Hతరుణికి తలంబ్రాలు తలపులకు తలవ్రాలు అదే నుదుటివ్రాలు చేతల చేవ్రాలు
తరువుకు అరువు లేదు, కరువు లేదు, బరువు కాదు తరువుకు కాయ
తగిన విధంగా తరుగని విధంగా సాయి సాయములు సాగిస్తుండగ
తక్కిన కష్టములు కుక్కినపేనులు కావలసినదే సాయి సామ్రాజ్యాధినేతముందు.

క్రమ సంఖ్య : 251 ధారావాహిక సంఖ్య : 9737

H వాణిజ్య సరళికాదు నా సాయిసాహిత్య సరళి అది వాణి దయాదాక్షిణ్య సరళి,
వాత్సల్య సరళి, వాస్తవ సరళి, వారధి ప్రశస్తసరళి, వామనావతార సరళి,
వాయన సరళి, ఆధ్యాత్మిక వాతావరణ సరళి, వాయులీన సరళి, వాస్తవాధీనరేఖ
సాయికి నాకు గల సరళి
వాయువు సాహిత్య వాయువు వీచే పూచే పావన సరళి వాదోపవాదాలెరుగని అదిలేని
సరళి, వర్జ్యం వారాలులేని సరళి
వానర సరళికాదు, వాన సరళి, వైఖానస సరళి, వాలము సరళికాదు, కఠిన పదాలకు
కరవాలము సరళి,
వాతాపిగణపతే సరళి, వాయువేగ మనోవేగ సరళి, మానససరోవర ప్రశాంత పావనసరళి,
వానప్రస్థ సరళి కాదు, ఇది ఇంద్రప్రస్థ సరళి, ఇందిరా ప్రశస్త సరళి, వజ్రాయుధ
పలుకుల పల్లవుల సరళి
వాదనలు లేని నిదాన నినద సరళి, బలిదాన సరళి, బాబా జన బాహుళ్య సరళి, అదే
సాయిసాహిత్య సతత సరస సవ్య కావ్య సరళి.

క్రమ సంఖ్య : 252 ధారావాహిక సంఖ్య : 9738

వింత వింత ఆలోచనలు లేక విశ్వమంతా నా కలం కొనలో ఇమిడి
పసిడి పదాల పిడివాదంగా ఏ రాపిడి, దోపిడి లేక
అన్ని ఒరవడులు, అలజడులు అధిగమించి ఆధ్యాత్మిక సాయిరామాయణంగా
రచించి భగవాన్ సత్యసాయికే అంకితం ఈయగోరుతున్నా.

క్రమ సంఖ్య : 253 ధారావాహిక సంఖ్య : 9739

నాది దౌర్జన్యం కాదు అది పర్జన్యం పరులకది కావచ్చు నిర్జనం
నాది దౌష్ట్యం కాదు దురదృష్టమూ కాదు అది అదృష్ట ఆధార సాహిత్యం
నాది దౌర్భాగ్యం కాదు అది దుర్భల జీవితమూ కాదు నాది సాదృశ్యంకాని
సాహిత్య జీవితం
నేను సాయి, సరస్వతులతో దౌత్యం నెరపి సాహిత్యసామ్రాజ్యాధినేతగా
కావాలని యత్నిస్తుంటాను.





క్రమ సంఖ్య : 254 ధారావాహిక సంఖ్య : 9740

శ్రీ మహారాజశ్రీ శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి బాబా గారి దివ్య సముఖమునకు
మీ రాజు వ్రాయు లేఖాంశం అది సాహిత్య రేఖాంశంగా అది అక్షర అక్షాంశంగా
నేను ఇంత వరకూ నా దేవుడైన సత్యసాయినిగూర్చి లిఖించబూనిన
పదివేల పాటలు పూర్తికావస్తున్నాయని ముందుగానే విన్నవించుకొంటున్నా
ఇంత వరకు పద్దెనిమిది భాగాలలో పదునాలుగు భాగాలు బాబాగారి కరముల మీదగా
విడుదలైనవి
తక్కిన నాలుగు భాగాలు మీ జన్మదిన పండుగరోజున విడుదలచేయ చేయిఎత్తి
మ్రొక్కుతున్నా
అప్పటికి తమకు ఎనుబది వత్సరాల వసంతాలు నిండును నిండుకుండయైన తమకు
తొమ్మిదోదశాబ్దారంభం సహస్రచంద్రోదయం నాటికి మరిన్నివ్రాసి సమర్పించుకో
గలనని విన్నవించుకొంటున్నా.

క్రమ సంఖ్య : 255 ధారావాహిక సంఖ్య : 9741

H కవలలు కాదు, కలువలు కాదు, కువలయాలు కాదు
కమనీయ కావ్యపు నవ వేదికకు వనసీమగా
కథలు కథలుగా సుధలునింపే సాయిసుధా మాధురి మధురిమతో
కనకపు కవనపు కవిగా నా సర్వశక్తులు ధారబోసి ఈ కావ్యం రచిస్తున్నా.

క్రమ సంఖ్య : 256 ధారావాహిక సంఖ్య : 9742

H చక్రాలయంత్రం నడుస్తుంది వక్రాల వణిజుని వక్రబుద్ధి బుద్ధి గడ్డితింటుంది
చకచకా నడచి ఆపై తోకముడిచి మడముతిప్పి ఎడము పెంచుకొని కడకు
చనటిగామారి వెనకటి బుద్ధి ఏలమారు అన్నట్టు తప్పులుజేస్తూ తప్పటడుగులేస్తాడు
చతురతతో చిత్రావతీ నదీనాధుడు పర్తినాధుని సైతం పరాభవించ యత్నిస్తారు.

క్రమ సంఖ్య : 257 ధారావాహిక సంఖ్య : 9743

నెమ్మది నెమ్మది నెమ్మదిగా తమ్మదికి తరలించిన తరుణంలో
తరంగాలు తరంగాలుగా పదాలుబంపి నన్నాదుకొంటున్నందుకు సాయీ!
మీకు నా హృదయపూర్వక అక్షర అభివందనలు అభినందనలు అర్పిస్తూ
ఆ ఆ అవకాశాన్ని ఆకాశమంత ఎత్తుకుగొనిపోయి నన్నాదుకొంటున్నందుకు మరోపరి
మనఃపూర్వక వందనం అందిస్తున్నా.

క్రమ సంఖ్య : 258 ధారావాహిక సంఖ్య : 9744

H సాయి సానుభూతి పరుణ్ణి
సాయిసాహిత్య భూసురుణ్ణి
సాయిసాహిత్య వీరుణ్ణి
సాయికి సాపత్యం లేనివాణ్ణి
సాయికి సాదృశ్యం కానివాణ్ణి
సాయికి సామవేదం వంటివాణ్ణి
సాయిని సాగరమంత అభిమానించే వాణ్ణి
సాయి సాహస సాహిత్య వరుణ్ణి
సాయి సాంద్రత తెలిసినవాణ్ణి
సాయితో సామరస్యంగా తిరిగేటోణ్ణి
సాయి సాధుత్వం అబ్బినోణ్ణి
సాయి సాధనలు ఏవీ తెలీనోణ్ణి

క్రమ సంఖ్య : 259 ధారావాహిక సంఖ్య : 9745

మిత్రులొకరు మా ఆరామంకు అరుదెంచి అడిగారు ఏమిటి వ్రాస్తున్నారని
భగవాన్ సత్యసాయి బాబాగారిగూర్చి అని బదులిచ్చాను
వెంటనే వారు పుస్తకమా? కావ్యమా? కృతియా? అని తిరిగి నన్నడుగంగా
నేను వెంటనే మీరడిగినమూడింటి భావము ఒక్కటే దీన్ని కృతియనవచ్చు
ఈ కృతి సాయి ఆకృతే కృతి ఇది కృతికం కాదు ప్రకృతి ఆధార సాయికృతి
ఈ కృతికి కృతి కర్త నేను కృతి భర్త సత్యసాయి భక్తులందరు పఠితులు,
పాఠకులని బదులిచ్చాను.

క్రమ సంఖ్య : 260 ధారావాహిక సంఖ్య : 9746

వర్షం వర్షాకాలం వస్తుంది, శీతలం శీతాకాలం వస్తుంది, వేడి వేసవి కాలం వస్తుంది
వాడివాడి పదాలు అన్నికాలల్లో వస్తాయి నాకు
కాని సాయి సాయములు సర్వేసర్వత్రా ఇతరత్రా ఏమున్నా లేకున్నా సర్వకాలాల్లోను
సహకరించి సాగివస్తుంటాయి
సాయి ప్రేమ, మమత, మానవత్వాలకు మాసములు పక్షములు పక్షపాతం లేకుండా
పారిస్తుంటారు సాయి
ఇక మహిమల మాటంటారా! మహిలో మరెవ్వరికిలేని రాని రాగ అనురాగ రాజు
మన సాయిరాజు మనసులోనే ఉంటుంటారు.





క్రమ సంఖ్య : 261 ధారావాహిక సంఖ్య : 9747

సత్యసాయి బాబా మహిమలను ఎవరూ అపహరించ లేరు ఉపసంహరించనూ లేరు
అవి అపహాస్యంచేయ అవకాశమూ లేదు ఆ ఆశ అడియాస కావలసినదే
చిత్తశుద్దిలేని ఇత్తడి మాటలే కాని అవికావు పుత్తడి పలుకులు
ఉత్త ఉత్పత్తిలేని అవి ఎరుగనివారు వాదించే వాస్తవంకాని వాస్తవాలు అవి.

క్రమ సంఖ్య : 262 ధారావాహిక సంఖ్య : 9748

పర్తినాథుని ప్రేమ మమతలు అవి ఏ ఒక్కరు దోచుకోలేని దొర కమతాలు ఎందుకంటే
ఏ పడతియైనా తను ఏదైనా చిన్న వస్తువును
తాను ఎవరికి ఈయనని పట్టుబట్టి తన రవికలోపల దాచుకొన్నవేళ
పరపురుషులది దోచుకోలేని ఇనుపపెట్టెలాటిది అదే రీతి సాయిప్రేమను, మమతను
ఏ ఒక్కరు దాడిచేయలేని కంచుకోట, ముళ్లకంచె, గుళ్లపిస్తోలు ముట్టితే పేలిపోతుంది
తట్టితే తట్టుకోలేరెవరూ.

క్రమ సంఖ్య : 263 ధారావాహిక సంఖ్య : 9749

H సాహిత్యం ఒక గిత్త, వాణిజ్యసామ్రాజ్యం మరో గిత్తగా బ్రతుకుబండిని లాగిస్తున్నవాణ్ణి
గిత్తలను గుత్తకు తీసుకొన్నవాణ్ణి, నత్తనడక నే నడువలేను గిత్తలా ఉరుకగలవాణ్ణి
సాయిసాహిత్యంలో సత్తా చూపుతున్నవాణ్ణి పత్తాగా పర్తినాథుల పాత్ర పాత్రోచితంగా
పోషిస్తున్నవాణ్ణి
వారి ఆశీర్వాద పారితోషికం అందుకొంటున్న వాణ్ణి, అవి అనుభవిస్తున్నవాణ్ణి.

క్రమ సంఖ్య : 264 ధారావాహిక సంఖ్య : 9750

సాయి నుండి నేనేమి ఆశించలేదు కాని ఊహించినదే వారు నాపై
అపారప్రేమను చూపుతారన్నది నా ఆశ ఆశయం నా సాహిత్యం ఆణిముత్యంగా
అపురూప సత్వంగా అనునయించి అభినందించిన సాయికి నా సర్వశక్తులు
క్రోడీకరించి అదో క్రీడగాను క్రీనీడగాను గాక కావ్యక్రీడగా ఎంచి సాగిస్తున్నా.

క్రమ సంఖ్య : 265 ధారావాహిక సంఖ్య : 9751

నేను ఇంతి పుత్రుణ్ణి కాని కుంతీ పుత్రుణ్ణి కాను, కంత్రీకి పుత్రుణ్ణి కాను
నేను ఓ మహావ్యక్తికి పుత్రుణ్ణి, మరో మహావ్యక్తికి పౌత్రుణ్ణి
అట్టి నాలో క్షుద్రముండదు నిర్నిద్రము ఆర్ద్రము మాత్రమే కాపురముండును
ఇట్టి నేను సాయిసాహిత్యాన్ని సహస్రాలుగా సాగిస్తా తప్పక మాట నిలబెట్టుకొంటా
ఇది సత్యం అది తథ్యం.

క్రమ సంఖ్య : 266 ధారావాహిక సంఖ్య : 9752

అశక్తుణ్ణికాని ఆశక్తిలేనివాణ్ణి కాను మరిన్ని భాగములు బాబాగారిగూర్చి వ్రాయుటకు
అందుకే అశక్తతను మాపి ఆ శక్తిని, భక్తిని, ముక్తిని, ఆ రక్తిని, అనురక్తిని
పునః పునః ప్రవేశింపజేయమని అజేయుడైన సాయిని అర్థిస్తున్నా అట్టి
నా అర్థింపును సమర్థించి మన్నిస్తాడని నేను మనఃపూర్వకంగా అపూర్వంగా ఆశిస్తున్నా.

క్రమ సంఖ్య : 267 ధారావాహిక సంఖ్య : 9753

రాక్షసుణ్ణి కాను రావణాసురుణ్ణి కాను విభీషణున్నే కాని
హిరణ్యకశిపుణ్ణి, హిరణ్యాక్షుణ్ణి కాను, ప్రహ్లాదుణ్ణే కాని
మూర్ఖుణ్ణి కాను, కాని విక్రమార్కుణ్ణే శ్రీ సాయిసుధా మాధురి రచనలో
అర్భకుణ్ణి కాను, కాని అర్చకుణ్ణే సాయిసాహిత్య దేవాలయంలో.

క్రమ సంఖ్య : 268 ధారావాహిక సంఖ్య : 9754

శిల్పికి శిల ఉలి ప్రాణం, చిత్రకారునికి కుంచె రంగులు ప్రాణం
కవికి కలం పదాలు పల్లవులు ప్రాణం, రైతుకు పొలం హలం జలం ప్రాణం
గాయకునికి గొంతు రాగం ప్రాణం, కమ్మరి కుమ్మరి దొమ్మరివారికి వారి పనిముట్లు
వారికి ప్రాణం
కాని సాయికి సాయములు, ప్రేమ, మమతలు, మహిమలే ప్రాణం ఆయనకవే
ఆరోప్రాణం.

క్రమ సంఖ్య : 269 ధారావాహిక సంఖ్య : 9755

నిప్పు, నీరు, భూమి, ఆకాశం, గాలి ఈ పంచభూతములే గాక
మనిషికి మరో ఆరోభూతమను, ప్రాణమను అది భగవాన్ సత్యసాయి అవుసరమే
ప్రేమ, మమత, మహిమ, సాయములు, వితరణలు విరివిగాజేసే సాయీ అంతే
అవుసరం
మనిషికి నిప్పు, పప్పు, నీరులాటి వాటికన్నా ప్రేమ ఎంతో ముఖ్యం.





క్రమ సంఖ్య : 270 ధారావాహిక సంఖ్య : 9756

వృత్తిపరంగా హాలికుడను, ప్రవృత్తిపరంగా ప్రవక్త కాకున్నా ప్రబంధకర్తను
పర్తినాధుని ప్రబంధాన్ని రచించుటలో వృత్తిని మరచి ప్రవృత్తిగా ప్రవరగా
ప్రామాణికంగా పర్తిప్రభువు కావ్యానికి శ్రీకారం ఆ ప్రాకారంలో చుట్టినవాణ్ణి
వృత్తి ప్రవృత్తులకు ప్రపత్తులకు నివృత్తిగా నిష్పత్తి వ్యత్యాసం ఎంతోఉన్నా అదే
చేపట్టినవాణ్ణి.

క్రమ సంఖ్య : 271 ధారావాహిక సంఖ్య : 9757

H రాకాసుధాకరుణ్ణి కాకున్నా రాకాశి బల్లిలా వికృతరూపంవాణ్ణి కాను
రాజును సాయిరాజును నమ్మినవాణ్ణి, కాని అమ్మినవాణ్ణి కాను
సాయిసాహిత్యంలో రారాజును
రాద్ధాంతాలు లేవు సిద్ధాంతాలు నమ్మశక్యం కానిరీతిలో నమ్మినవాణ్ణి
రాశుల రాశుల పదాలు పేరుపుజేసి రాశి, వాశిలలో పేరెన్నికగన్నవాణ్ణి.

క్రమ సంఖ్య : 272 ధారావాహిక సంఖ్య : 9758

H కన్నవారే కాల్చుకుతింటుంటే, కన్నవారిని కాల్చుకుతినేవారు ఉన్నారు
కన్నములే వృత్తిగా ఉన్నవారు, కలిమిలో కన్ను మిన్ను కాననివారూ ఉన్నారు
కన్నములోనే కాపురము మూషికాలకు, పన్నగాలకు, కొన్ని చీమలకు
కన్నవారిగా భక్తులందరిని జూచుకొంటారు బాబాగారు కన్నుకు కనురెప్ప
సాయి తప్ప మరెవ్వరు కాగలరు?

క్రమ సంఖ్య : 273 ధారావాహిక సంఖ్య : 9759

H తల్లివేరు తెగిన తరువు, తల్లిప్రేగు త్రెంచుకోని తరుణి రాణించవు
తల్లిగా తల్లడిల్లవచ్చు ప్రేగుతెంచుకొని పుట్టినబిడ్డ తగనిపనులు జేస్తున్నవేళ
తల్లిగా సాయిమాగా సాయి సాయములు తన భక్తులను సాకు సాయికి
తల్లితనమున్నా లేకున్నా తల్లికన్న మిన్నగా తక్కిన తనయులందరిని కాపాడేవారే
సత్యసాయిమా.

క్రమ సంఖ్య : 274 ధారావాహిక సంఖ్య : 9760

H రాయంచకు రాజ్యములేల రాజ్యపాలనములేల? పాలు నీరముల నిష్పత్తిని తెలుపుటే
తన విధి అదే ప్రపత్తి సంపత్తి ప్రతిపత్తి ఉత్పత్తి
రాయంచకు కావలసినది రాజ్యముకాదు స్వరాజ్యము అనగ స్వేచ్ఛ తనకదే ఇచ్ఛ
ఎచ్చటైనా అదే ముచ్చట
రామచిలుకకు చిలుక పలుకులే కులుకులు పంజరమే కుంజరమంత బలం
రామ సాయిరామకు సాయములే సాకారం అదే ఆయన ఆకారం ఆ ప్రాకారంలో
అదే ప్రకారం శ్రీకారం ఓంకారంగా చుట్టుతుంటారు
రాగము అనురాగము నెమలికి నాగును నమిలినవేళ, కమిలినవేళ, కుమిలినవేళ కలుగు
కాని తన్ను తన్నువాడు వచ్చినవేళ రాగమురాదు అనురాగము అసలే ఉండదు
రాబందుకు కళేబరాలే కళ సజీవులన్నీ తనకు అసహ్యం హాస్యం అపహాస్యం దానికి
లాస్యం విగతజీవులే
రాణి విధాత రాణి విధివ్రాత వ్రాసేవాని రాణి ఆ రాణికి పదాలే పారాణి ఆ పూబోణివాణి
ఆ గీర్వాణికి వాత్సల్యం విచ్చుకత్తులు కావు కుత్తుకలు కత్తిరించటమూ కాదు
రాత్రులు పగలు అను భేదము లేక మమతనుపంచే మగమహారాజు సాయిరాజుకు
సాయములే శ్రీరామరక్ష శృతజన దీక్ష.

క్రమ సంఖ్య : 275 ధారావాహిక సంఖ్య : 9761

జాంపండుతో, జాజుల చెండుతో, జాపత్రితో రండు రయమున రారండు
రమణీయ కమనీయ కావ్యకండూతితో దండగాపేర్చి సాయి చెంతకేగుమంటాను
సాయికి సాక్ష్యాలుకాదు కావలసినది లక్ష్యాలు నెమరువేసుకొని నెరవేర్చటం
సాయిచేయు ఏ కార్యమైనా నిర్ధుష్టకాలంలో పూర్తిచేయటమే సాయి సంప్రదాయం.

క్రమ సంఖ్య : 276 ధారావాహిక సంఖ్య : 9762

H దైవజ్ఞులు సత్యసాయి దైవోపహతులందరికి హితులు
దైవం దయామయుడేకాని దగాలమయుడు కాడు ఎన్నటికి ఆలా మారలేడు
దైనందిన కార్యక్రమాలు క్రమంతప్పకుండా విక్రమంగా సాగించేవాడు సాయి
దైవంకు సాయిదైవంకు సాటి, పోటీ మరెక్కడా ఎవరూలేరు మరిరారు.





క్రమ సంఖ్య : 277 ధారావాహిక సంఖ్య : 9763

H వైఖానసం, వైష్ణవం, వైకుంఠం ఏ వైఫల్యం చెందకుండాలంటే
వైరి మతాల వితరణలతో వైకక్ష్యకంతో వైతరణి అధిగమించినా
వైవిధ్యంగా వైశాల్యంగానైనా వైద్యం విషయంలో సాయిని అనుసరించక తప్పదు
వైశ్యులైనా, వేశ్యలైనా వర్తకాలను నర్తనాలను విడచి సాయిసమక్షంకు రావటం
శుభ పరిణామం
వైశంపాయనుడైనా వైమనస్కంగా అన్యంగా ఆలోచించక ఆదరిస్తారు సాయి
వైఢూర్యమైనా గాజురాయియైనా ఒకే తరహ వైభోగంతో చూస్తారు సాయి
వైణికుడవైనా వాయులీనపువాడవైనా అన్ని సంగీతాలను ఆచరింపజేస్తారు
వైద్యోనారాయణ అన్నారు తాను వైద్యుడుకాకున్నా వైద్యులను రప్పించి వారిని
మెప్పించి ఇప్పిస్తున్నారు మందులనెందరికో అందుకే సాయి వైద్యోనారాయణుడే.

క్రమ సంఖ్య : 278 ధారావాహిక సంఖ్య : 9764

H మేరానామ్ సత్యసాయికా కామ్, కామ్‌గా నడిచే ఈ కావ్యంకు బాబాయే భావ్యం
మేఘంలా వర్షిస్తున్నాయ్ మేటి మేటి పదాలు సాయిపాదాల ఆశ్రయించిన నాకు
మేరుపర్వతం నా ధ్యేయం దాన్నేవరూ కదిలించలేరు, వదిలించలేరు
మేలిమి బంగారు పల్లవులతో నా ఉల్లము ఉరికురికి ఊసుచెపుతూ ఉంటుంది.

క్రమ సంఖ్య : 279 ధారావాహిక సంఖ్య : 9765

H కల్పనక్క నక్కవినయాలు చూపుతుంది
స్వల్పంగా స్వయంగా నయ వినయాల నారీమణి
అల్పఆయుష్కురాలు కాదు పిడుగులు మీదపడ్డా చావదు
అల్పసంతోషి సాయిని అల్లంతదూరాన చూడ్డంతోనే సంతోషపడిపోతుంది
అదే ఆమె ప్రత్యేకత.

క్రమ సంఖ్య : 280 ధారావాహిక సంఖ్య : 9766

సాయిసమక్షంకు వెళ్లవలెనన్నది జ్ఞప్తిలేకున్నవేళ నా విజ్ఞప్తి నీ జ్ఞప్తిభాండంలో
సాయినిజేర్చి ప్రతి ఉదయసంధ్యలు దాన్ని అనుసంధానం చేయ
నా విజ్ఞప్తి వివేకమనుకొంటే మమేకం కమ్ము సాయితో సతతం సత్యంగా
జ్ఞప్తి, విజ్ఞప్తిల కలయిక కల కానీయక కల్ల కానీయక మసలుకో.

**క్రమ సంఖ్య : 281 ధారావాహిక సంఖ్య : 9767**

తినే పదార్థాల్లో నాకు నచ్చినవి వెన్నపూస, కారప్పూస
వినే పదాల్లో సాయిపదాలే నాకు శ్రవణానందం, నయనానందం
కనేరూపాల్లో సత్యసాయిరూపమే నాకు నచ్చే మేచ్చే రూపం
మనే జీవితంల్లో మన సాయితో జీవించటమే నాకు మక్కువ ఎక్కువ.

**క్రమ సంఖ్య : 282 ధారావాహిక సంఖ్య : 9768**

నా అంతరంగమంతా సాయి తరంగమై సాయి తురంగమై పరుగుతీస్తున్నవేళ
అది అంతటి అంతరంగంగా అంతే ఆదరణతో సమాదరణతో సాయిసాహిత్యం సాగువేళ
అంతర్గతంగా అంతిమంగా ఎంతకాదన్నా సాయిపదాలు ప్రత్యక్షమౌతున్నాయి
అది ఏ విధియో, నిధియో, పెన్నిధియో, పరమాత్మమైన సాయిమే వక్కాణించాలి.

**క్రమ సంఖ్య : 283 ధారావాహిక సంఖ్య : 9769**

నిర్యాణము, నిర్వాణము, నిర్మాణము, నిర్వేదము, నిర్నిబంధము, నిమ్నము
నిర్మాణాత్మకము, నైనం చిన్దంతి చిత్రాణి నైమిశారణ్య నాణ్యం నైరాశ్యం
నైసర్గికం, నవ్యం, నవయవ్వనం, నయనం, నశ్యం, నాగుబాము, నాగలి
నాగ లోకం, నాగేంద్ర, నారి, నారాయణలకన్న పర్తినాధుని పారాయణ పరమ పవిత్రం.

**క్రమ సంఖ్య : 284 ధారావాహిక సంఖ్య : 9770**

H ప్రతి సుప్రభాతం కావలె నాకు పద సుధల ప్రవాహం
ప్రతి పద ప్రవాహం ఆవాహమై ఆలోచింపజేస్తుంది
ప్రతిదినం పర్తినాధుల ఆర్తితో కీర్తిగా కార్తులు ఎంచక్కరలేకుండా ఎంచక్కా
ప్రతిహతం అప్రతిహతంగా ప్రతి ప్రభాతం పద ప్రవాహమై అలరారుతూనే ఉంటుంది.

**క్రమ సంఖ్య : 285 ధారావాహిక సంఖ్య : 9771**

Hనయాపైసా ఇచ్చినా పర్వాలేదుకాని నకిలీపైస మాత్రం ఈయరాదు
నయా బాబాలు అభ్యంతరం కాదు నకిలీ బాబాలతోనే ఉన్న అభ్యంతరం
నయా భావాలు తప్పుకాదు నాణ్యంకాని భావాలే ఉండరాదు
నయా వ్యక్తులతో స్నేహం భావ్యమే కాని వారు నయవంచకులేమో పరిశీలించి మరీ జూసుకో.





**క్రమ సంఖ్య : 286 ధారావాహిక సంఖ్య : 9772**

సనాతన సారధి అధునాతన అతిరథి మహారథి
అది సనాతన అధునాతనల మేళవింపు ఆ సాయి మాసపత్రిక
అది మూసపోసినట్లు గాక నెల నెల నెలవంక పెంచే కాంతిగా క్రాంతిగా
క్రొత్తకొత్త సాయి ఉపన్యాస ఉపమానాల వెల్లువతో వెలయిస్తూ ఉంటుంది.

**క్రమ సంఖ్య : 287 ధారావాహిక సంఖ్య : 9773**

సాయిసుధా మాధురి ప్రారంభించినవేళ ప్రథమంలో పద్దెనిమిది లిఖించి
మిత్రులు సుబ్రహ్మణ్యం గారికి చూపగా వారు మీరు ఇందుతోఆపరు కనీసం వంద పూర్తిచేస్తారని అన్నారు
నేను వెంటనే అన్ని వ్రాయుట మాటలటండి అంటి ఆనాడు
నెల దాటకుండానే వంద వ్రాయటం జరిగింది ఆ వంద వ్రాసిన తరువాత
ఇంకేమి వ్రాయగలనులే అనుకొంటి కాని ఆలాఆలా ఐదొందలు,వేయి దాటిపోయాయి
సహస్రం పూర్తిజేశా! ఇంకేమి వ్రాయగలను మరి సాయినిగూర్చి క్రొత్తసంగతులు ఇంకేముంటాయి అనుకొన్నా
కాని సాయిరూపాలు, భావాలు, ప్రేమలు, మమతలు, మహిమలు, సాయములు
దశసహస్రాలుగా సాగి వచ్చినవి నేటికి అంటే ఆంధ్రభాషకు అన్ని పదాలు, పల్లవులు
బాబాగారి భావాలకు లోటులేదన్నది నాకు నేటికి అవగతమైనది.

**క్రమ సంఖ్య : 288 ధారావాహిక సంఖ్య : 9774**

Hసాయి ధ్రువనక్షత్రం నేను సాయిసాహిత్యం సాగించే సారంగల రసధ్రువ నక్షత్రం
సాయి ధ్రువనక్షత్రమై కలకాలం ఉండే నక్షత్రమైతే నా సాహిత్యము అంతే కాలం ఉండాలని ఆశిస్తా
సాయి ధ్రువనక్షత్రంగా ఉత్తర దక్షిణ ధ్రువాలకు వారధిగా సారధిగా తూర్పు పశ్చిమ దేశాలు నడిపేవేళ
సాయి ధ్రువనక్షత్రంగా దృవపడినవేళ నా సాహిత్యమూ దృఢమైతీరుతుంది.

**క్రమ సంఖ్య : 289 ధారావాహిక సంఖ్య : 9775**

Hనాకు పద్మశ్రీ బిరుదు కన్న, పద్మవిభూషణముల బిరుదల కన్న
సాయి ఇచ్చెడి పద్దతైన బిరుదులే నాకు మిన్న, సడలని ఆ బిరుదులు బిగువులు ఎంతోమిన్న
స్వచ్ఛమైన స్వచ్ఛంద సచ్ఛీల నిచ్చల ఆకృతిగల ప్రకృతిపర ఆ బిరుదులే వెన్న
తక్కినవారొసగెడి బిరుదులో ఆత్మపరం, పరమాత్మపరం ఆత్మీయత సున్న.

క్రమ సంఖ్య : 290 ధారావాహిక సంఖ్య : 9776

Hఆ సాయి సాక్షిగా సారస్వతం సాగించి సాగించి
ఆ కావ్య కన్యనే కట్నంగా సాయి కాళ్లవద్ద ఉంచి కాళ్లు కడుగుతా
ఆరాటంతో ఆ రాట్నంలో నేసిన చీని చీనాంబరాలను కానుకలుగా ఇస్తా
ఆపై ఆ శ్రీవారు నా కావ్య కన్యను స్వీకరించి నను చేస్తారు ధన్యుణ్ణి.

క్రమ సంఖ్య : 291 ధారావాహిక సంఖ్య : 9777

పర్తి ప్రభువులు ప్రతీ స్పందన నాకు ప్రతిస్పందనే
ప్రతి ప్రతిస్పందన పదములై, పల్లవులై, పాటల రూపంలో
అదో రూపకమై సాయికి అదే జ్ఞాపకముగా, దీపికగా, దేదీప్యంగా
కలకాలం నిలచే కావ్యమై కారణాలేవైనా కాంచనమై లాంచనమై పోతాయి.

క్రమ సంఖ్య : 292 ధారావాహిక సంఖ్య : 9778

సాయియెడ నా ప్రేమ అభిమానం ఏ కారణంచేతనైనా
నే ఉరిపాలైనా నా మురిపాలు వారియెడ ఎడంకావు ఎండిపోవు
ఇదే వారికి నే నిడబోతున్న నీరాజనం, వీర రాజనం
ఇది ఎవరు చేయలేని నే మాత్రం చేయగల చేవగల కార్యం.

క్రమ సంఖ్య : 293 ధారావాహిక సంఖ్య : 9779

Hమయుడు మయసభ ఎంతో అద్భుతంగాను అందంగాను నిర్మించియుండవచ్చుకాని
మయూరమంత అసలు అందంకు తీసికట్టే అది పురివిప్పి నాట్యంజేస్తే
మయసభలు యమసభగా గోచరించవలసినదే మయూర అందం స్వతఃసిద్ధం దానికి లేదే నిషిద్ధం
మయూరంలాటి స్వచ్ఛమైన స్వతఃసిద్ధ అందంగల సాయికి పోటీ మరిలేదు ఇకరాదు.

క్రమ సంఖ్య : 294 ధారావాహిక సంఖ్య : 9780

Hజాతరలతో జాతకాలు మారినవారూ ఉన్నారు జాతరలను పాతర వేసినవారూ ఉన్నారు
జాతకాల మాటెట్లున్నా పాతకాలు చుట్టివేస్తాయి ఆ పాతకాలు రోతకాలు కారాదు
జాతస్యమరణం ధృవం అంటారు కదా! కాని సాయిలాటి వారు మరణించినా కలకాలముంటారు
జాతకాల జాతకాలను మార్చగలవారు అవనిలో సాయి ఒక్కరే ఒక్కరు.





క్రమ సంఖ్య : 295 ధారావాహిక సంఖ్య : 9781

పృథ్వి వాస్తవం, ఆకాశం వాస్తవం, గోదావరినది వాస్తవం
కాని పుష్కరం వాస్తవంకాదు అది పుష్కరానికోసారి వచ్చే మెరుపులాటిది
భక్తులకు తరువులాటి సాయి వాస్తవం, సాయి భక్తులు వాస్తవం
వారి మహిమ అది అపుడపుడు మెరిసే మెరుపులాటిది ఆ మెరుపు మరుపురానిది
తూరుపునే సూర్యుడుదయిస్తాడన్నంత వాస్తవం, సాయి సాయములు పరిపూర్ణ వాస్తవం,
ఆ వాస్తవాధీనరేఖకు జరుపు చెరుపు మరుపులేని వాస్తవం అది.

క్రమ సంఖ్య : 296 ధారావాహిక సంఖ్య : 9782

సంపదకు ఆపద ఉండవచ్చు ఆపదలేని సంపద ఉండదు
కాని అక్షరసంపదకు ఆపద ఉండదు అది ద్విపదమై ద్విగుణీకృతంగా
ఏ తృణీకారం లేకుండా అక్షరసంపద వాడేకొలది పెరిగినట్టు
సాయి ప్రేమ, మమత. మహిమ ఇచ్చేకొలది పెరిగే అక్షర సంపదలాటివి.

క్రమ సంఖ్య : 297 ధారావాహిక సంఖ్య : 9783

సాయిసాహిత్యంలో మీరు రెచ్చిపోతున్నారు మరీ రెచ్చిపోతే చచ్చిపోగలరని
ఓ మిత్రుడు నన్ను హెచ్చరించటం జరిగింది నేననుకొంటున్న నిజంగా ఆ రెచ్చిపోవుటలోనే
నే చచ్చిపోవటం జరిగితే నాకు అంతకుమించిన ఆనందం ఉండదన్నదే నా భావన
అందుకే ఎవరెందరు ఎన్ని అడ్డులుచెప్పినా నా ధ్యేయం మారదుగాక మారదు.

క్రమ సంఖ్య : 298 ధారావాహిక సంఖ్య : 9784

బిడ్డకు మొదటి జన్మదినం దంపతులకు తొలిరాత్రి
నేను అనే ఈ నాకు సాయినిగూర్చి పూర్తిజేసిన పదివేల పాటలరోజు మధురం
అది అనగ నాది ధ్యేయం నెరవేరిన దినం మరి దంపతులు ఎవరికివారు గాక
ఇద్దరు ఏకమైనదినం మరి బిడ్డ ఈ లోకంలోకివచ్చి వత్సరం పూర్తియైన దినంగా
ఆయా సంఘటనలు జీవితంలో సంఘటితమైన క్షణాలుకావచ్చు అపురూపం
కాని ఆ బిడ్డ నూరేళ్లలో చనిపోవచ్చు దంపతులు ఆయువు తీరగానే పోవచ్చు
కాని నా సాయిసుధా మాధురి కావ్యంకు మరణంలేదు రాదు
అది చిరంజీవిగా సాయి పేరున్నంతకాలం ఈ పృథ్విపై అలరారుతూనే ఉంటుంది.

క్రమ సంఖ్య : 299 ధారావాహిక సంఖ్య : 9785

నా ఈ సాయిసుధా మాధురి అష్టాదశ భాగాలు పూర్తికాగలవా! అన్న కలవరము లేదు
ఎందుకుంటే ఇది కాదు నాకు తుది వరము మరిన్ని భాగాలు వ్రాయ
సాయి అనుగ్రహిస్తారని అనిపిస్తోంది అది ఆశకావచ్చు కాని కాదు అత్యాశఅనుకొంటా
అవి మరి ఎన్నిభాగాలన్నది నేనిపుడు చెప్పలేనుగాని తప్పక మరికొన్ని భాగాలని
మాత్రం చెప్పగలను.

క్రమ సంఖ్య : 300 ధారావాహిక సంఖ్య : 9786

ఆయుర్వేదం ఆయుర్ధాయాన్ని పెంచుతుందని, ఆంగ్లవైద్యం ఆయుర్ధాయాన్ని
చించుతుందన్నది ఓ అభిప్రాయం
సాయిసాహిత్యానికి సాంబ్రాణివేసి అక్షరాలహారతి ఇచ్చి అగరుబత్తీలు వెలిగించి
జేగంటలు మ్రోగించి
సాయికి సాంద్రతల సాహిత్యాన్ని ఏ సాధనలులేక ఆశువుగా అందిస్తున్న అది
అందుకొంటున్న సాయి
ఆశీర్వాదంచేసి ఆదరించి తన అమృతహస్తాలతో వాటిని స్వీకరించి నను కృతార్థుని
జేస్తున్నారు.

క్రమ సంఖ్య : 301 ధారావాహిక సంఖ్య : 9787

Hపున్నమిరాత్రి అంటారు అది సరికాదు పున్నమి రాత్రికి కాదు అది ధరిత్రికి
పున్నమి వచ్చేది రాత్రేయైనా మెచ్చేది ధరిత్రి జనం, ఆనందించేది అవని ప్రజ
పుట్టపర్తికి పున్నమి సత్యసాయి ఆ ఆనందం సాయిది కాదు సాయి భక్తులది
పుట్టపర్తిలో పున్నమి అన్నిరోజులు అలరిస్తుంది అవనిలోలా నెలకోపరి కాదు అదే
సాయిపున్నమి ప్రత్యేకత.

క్రమ సంఖ్య : 302 ధారావాహిక సంఖ్య : 9788

Hపూల పొదరిల్లు కాదు నీ మనసు అది పదాల పొదరిల్లు
పూలమాలకాదు నా మనసు అది అక్షరాలమాల
పూలరేకులు కాదు సాయి పాదాలపై చల్లేవి అవి పల్లవుల పూలు
పూలగుత్తు కాదు పాటల గుత్తును గుత్తకు తీసుకొని సత్తాచూపుతాను
సాయికి వత్తాసు పలుకుతూ.





క్రమ సంఖ్య : 303 ధారావాహిక సంఖ్య : 9789

Hనా చిరునామా కాకపోవచ్చు ఫలక్‌నామా
పర్తినాథుని నామం నా నామం అదే నా ఆఖరి వీలునామా
పుట్టపర్తికే పెట్టవద్దు ఎవరూ ఎన్నడూ పంగనామా
అది సాయి సాయముల క్షేమసమాచారముల సంక్షేమ సరంజామా!

క్రమ సంఖ్య : 304 ధారావాహిక సంఖ్య : 9790

సాయికావ్య క్షీరభాండాన్ని కలమనే కవ్వంతో చిలుకుతున్నవాణ్ణి
చిలుకగా చిలుకగా నవనీతం అమృతంగా అరుదెంచి
సాయిసాహిత్య సేవ్యానికి కావ్యమై, భావ్యమై, భవ్యమై సాగుతూ
భవబంధాలను త్రెంచుతూ త్రుంచుతూ తరించబడుతూ విరించి
వివరిస్తూనే ఉంది సాయికావ్యం.

క్రమ సంఖ్య : 305 ధారావాహిక సంఖ్య : 9791

Hనాది కాదు వేదాల వేదిక అది సాయిసాహిత్య నివేదిక దానికి సాటి ఏదీ లేదిక
అది అందరికి పంచు ఆ పంచాక్షరి మీదిక
అది ఎవరువద్దన్న నిను వదలక పోదిక
అనుకొంటున్నారిపుడు అందరు అది మాదిక
నేడు ఆలస్యంజేస్తే కావాలన్నపుడు రాదిక
అవకాశాన్ని విడిచినవేళ ఔతుందది శాశ్వతంగా నాదిక.

క్రమ సంఖ్య : 306 ధారావాహిక సంఖ్య : 9792

సాయికి నేను జతగాణ్ణి కాని జీతగాణ్ణికాను
జత అనగ సమ ఉజ్జీ అని కాదు సాయి జగతికి
నాకు నాయకుడు ఆ నాయకునితో జతకలసిన జాతకుణ్ణి
జీతం తీసుకోకుండా జీతగానికన్న ఎక్కువసేవ జేస్తున్నవాణ్ణి.

క్రమ సంఖ్య : 307 ధారావాహిక సంఖ్య : 9793

మనం జేస్తున్నట్టి తెలియని రాగాలు మౌనరాగాలు
అవి ఆరాధ్య అనురాగాలు సాయి సరాగాలు
ఎన్నటికి చెరగని విరాగాలు అవి, అవి వైరాగ్యరోగాలు కావు
సాయికి కనుపించని నయన నయరాగాలవి అందలి భాగాలవి.

క్రమ సంఖ్య : 308 ధారావాహిక సంఖ్య : 9794

ద్విపదులుగా ద్వి పదులు లిఖిస్తే దశసహస్రాలు పూర్తియౌతాయి
దశ తిరిగిపోతుంది దానితో నాకు పదివేల పాటలు పూర్తిచేశాననే ఖ్యాతి వస్తుందికాదు
ఇది ఖ్యాతి కోసం కాదు నే రచించేది నీతి కోసం నా జాతిరత్నం రత్నాకర వంశజుడు
భగవాన్ సత్యసాయికి నీరాజనంగా సమర్పించిన సాయి సాహిత్యం.

క్రమ సంఖ్య : 309 ధారావాహిక సంఖ్య : 9795

సాయిసాహిత్యం నాకు అంటువ్యాధియా? అంటుకోని వ్యాధియా?
పర్తిలో ఆరేడు ఏడులనాడు పదాల అంటు పాతగా అది నేడు ఇంతై ఇంతింతై అన్నట్టు
ఆ అంటు మహావృక్షమై సూదంటుగా చూపరులను భక్తులను ఆకర్షిస్తూ
ఆ సాయి అంటు వృక్షం ఊడలువేసి ఒడలు జలదరించేలా సాయిసాహిత్య తరువు తరింపబడి పోతోంది
నాకు ఆ తరువే ఆదరువుగా ఆదమరిచినవేళ సైతం ఆమడల దూరంలో నున్నా
అది నేడు మధుర ఫలాలనిచ్చే సాయివంశవృక్షంగా రూపాంతరం చెందిపోయింది.

క్రమ సంఖ్య : 310 ధారావాహిక సంఖ్య : 9796

Hపదాల పరుగు పందెంలో జందెం జారిపోయినా కానక
పదాలు పల్లవులుగా మార్చుటకే నా కాలం, కలం కలకాలం వెచ్చిస్తూ
పదాలు హెచ్చివేత, గుణకారాలు, భాగహారాలు ఏవీలేక బాబా భావాలే భావ్యంగా
పదాలు పోతనభాగవతంగా కాకున్న సాయిభాగవతంగా ఏభాగోతం లేకుండా సాగిపోతుంటాయి.

క్రమ సంఖ్య : 311 ధారావాహిక సంఖ్య : 9797

గోదావరి ఈ పుష్కరాలకు జలాలతో ఉండదని మొదట భావించినా
నేడు గోదావరిలో పుష్కలంగా నీరు వచ్చిచేరుతోంది
నా సాయిసాహిత్యానికి పదాలు ఉధృతంగా వస్తున్నట్టు ఈ మాసంలో
ఆ పుష్కర జాలలు పుష్కలంగా పుష్పించి ప్రవహిస్తున్నాయి
నాలోని పదాల ఉధృతి దానికితోడై తొడకొడుతూనే ఉన్నవి గోదావరి వాశినైన నేను
నా కవితాగోదావరికి పునీత పదాలవెల్లువ పెరుగుతూనేఉంది నాలో.





క్రమ సంఖ్య : 312 ధారావాహిక సంఖ్య : 9798

Hశాంతిలేదు విశ్రాంతిలేదు పదివేలపాటల ధ్యేయం పూర్తిఅయ్యే వరకు
శాంతియే అందుకు ఆయుధం సాహిత్యమే సాయుధం పూర్తికాగానే చేస్తానది నిరాయుధం
శాంతి వచనాలు వల్లించవచ్చు అల్లించవచ్చు అవి జల్లించవచ్చు
శాంతిః శాంతిః లోకాసమస్తా సుఖినోభవంతు అని అంత్యమున శాంతిః శాంతిః
అన్నదే భజనల సారాంశం అది సాయి అంశం అదే ఆయన అంకుశం.

క్రమ సంఖ్య : 313 ధారావాహిక సంఖ్య : 9799

Hపెరిగే పిల్లలకు పాలు బలం, బలపాలు బలం
పెరిగిన పిల్లలకు మురిపాలు, భజనలే బలే బలం
బాబాకు భక్తులు బలం, భక్తులకు బాబా బలం అందరికీ బాబా బలం
బాబాకు ప్రేమ, మమత. మహిమ బలం భక్తులకు బాబా సాయములు బలం.

క్రమ సంఖ్య : 314 ధారావాహిక సంఖ్య : 9800

వ్యాసులవారు వ్యాకులంతో ఉన్నారు మహాభారత భాగవతాలు ఎవరూ పట్టించుకోవటం లేదని
ఇపుడు ఎవరినోటవిన్నా అయోధ్య అయోధ్యారాముని మందిరమని ఇల్లుపీకి పందిరి వేస్తున్నారని
ఇకపోతే భారతీయులే గాక అన్నిదేశాలవారు మతాలవారు వారి మమత, మహిమ, ప్రేమలు సాయములుగూర్చి
లిఖిస్తున్నారు వేలకువేలని అందున సాయిసుధా మాధురి కూడ ఒకటని అక్కసుకాదు కాని అక్కటాయని ముక్కుపైవేలేసుకొని విస్తుపోతున్నారు.

క్రమ సంఖ్య : 315 ధారావాహిక సంఖ్య : 9801

పద్దెనిమిది వ్యూహముల పద్దతైన పెద్దదైన పద్మవ్యూహం
ఈ సాయిసుధా మాధురి ఆ వ్యూహములు వ్యూహాత్మకం కావు
వ్యవహారాత్మకం కావు, వ్యవసాయాత్మకం కాదు, వ్యయాత్మకం కాదు
ఇవి ఆత్మపరంగా అవతరించిన అత్యుత్తమ సర్వోత్తమ సాయిసాహిత్యం.

క్రమ సంఖ్య : 316 ధారావాహిక సంఖ్య : 9802

పర్యావరణం బాగుంటే పర్యాటకుల ప్రవాహం ప్రభలంగా ఉంటుంది
పర్తినాధుల ప్రేమ, మమత, మహిమ పెరిగేకొలది భక్తుల ఆవాహం ఆగదు
ఎందరెందరో ఎన్నెన్నో దేశాలనుండి దేహబాధలను లెక్కచేయక
పర్తిప్రభువుల వద్దకు అందరు స్త్రీ, పురుష, బాల, వృద్ధ భేదాలులేక ఎందుకు వస్తున్నారు?
వస్తుతః మనిషి సుఖసంతోషాల కోసం పరితపిస్తుంటాడు
అట్టి సుఖం అది ఆధ్యాత్మిక సుఖంకావచ్చు మనిషి కోరుకోనిది బాధ, శత్రుత్వం
కోరుకొనేది సౌఖ్యం, సఖ్యం
అట్టివి అట లభించకున్న ఎందుకు అటకే పరుగులు తీస్తారు!
మనిషికి సుఖసౌఖ్యాలులేక జీవితం వ్యర్థం అవే మనం మననం చేసుకొంటూ నమోదు
జేసుకోవలసినవి కదా!

క్రమ సంఖ్య : 317 ధారావాహిక సంఖ్య : 9803

నా పేరు చలం కాని మనసు చెంచలం నేను మాత్రం పర్వతమంత పెద్ద శరీరంలాటి
చలం
అది కాదు అచలం అది అజరామర వింజామరలాటి వీచికల సూచిక
కాని కాదది మరీచిక అది మరో వీచిక ఆ వీచిక కాదు పాచిక అది పావన పారిజాత
సుమహారం
సాయిసాహిత్యం అచంచలం అద్వితీయం అపురూపం, ఆరాధ్య ఆధ్యాత్మికం అది
సంచలనం.

క్రమ సంఖ్య : 318 ధారావాహిక సంఖ్య : 9804

పాండవులకు దుర్యోధనుడు సూదిమోపినంత స్థలమైనా ఈయనన్న వాడే కడకు
సోదిలోకి లేకుండా పోలేదా ఆలానే
సత్యసాయివి అన్ని టక్కుటమారులు, మోసాలు, ఇంద్రజాలాలని ఈసడించినవారే
కడకు సాయికి దాసులై అసలుదాసులకన్న దాసాను దాసులైపోయిన వారెందరు
అందుకే ఏదైనా అర్థం జేసుకోకుండ తెగేవరకు తెంపటం తన బ్రతుకునుతానే
త్రెంచుకోవటం కాదా!





క్రమ సంఖ్య : 319 ధారావాహిక సంఖ్య : 9805

ధర్మార్థకామ మోక్షముల అర్థమునెరిగిన వారెందరు?
ఎరిగినా! ఆచరించే వారెందరు? మోక్షగవాక్షము తెరచిన వారెందరు?
సాయి భక్తులందరు ఆ ఆ అర్థములెరిగినవారు మోక్షగవాక్షం తెరువకున్న
కనీసం గడియపెట్టనివారు ఘడియ ఘడియకు అది మననం జేసుకొంటున్నవారు
సాయి భక్తులందరున్నూ.

క్రమ సంఖ్య : 320 ధారావాహిక సంఖ్య : 9806

Hతెరమరుగుకాలేదు తాత్కాలికంగా తెరను మరుగుజేసుకొంటిని
తెరలు తెరలుగా తరలివచ్చే తెలుగుపదాలతో సాయి సమక్షంలో
తెరచాప నెత్తి ఓడను నడుపుతున్నవాణ్ణి కాని ఓడిపోయినవాణ్ణి కాను
తెరచిన పుస్తకంలా మస్తకాన్ని మచ్చికజేసుకొని పిచ్చుకగా యున్న ఆ మస్తకం
పులియై విజృంభించింది.

క్రమ సంఖ్య : 321 ధారావాహిక సంఖ్య : 9807

Hపక్షిజాతికి పక్షపాతములేదు పక్షవాతమూ రాదు
పక్షిజాతికి జాలి, మత, కులములు లేవు
పక్షిజాతికి ఐకమత్యమే కులము వేటగాళ్లనుండి అదే వాటికి రక్షణ శిక్షణ
పక్షి రాక్షసముకాదు, చేయదు పర్తినాధులా వర్తనమే దానికి నర్తనలు వర్తకము చేయదది.

క్రమ సంఖ్య : 322 ధారావాహిక సంఖ్య : 9808

Hపర్తిపురము వరముల స్థావరము భక్తుల కరముల కండకావరము
పర్తి నగరము భక్త చండశాసనులకు చండీవరము
పర్తికి నాగరము సత్యసాయి, నాగరికము సాయములే
పర్తికి పేరుప్రతిష్ఠలు సాయి మానవత మహిమలు ఈ మహికి వరములు.

క్రమ సంఖ్య : 323 ధారావాహిక సంఖ్య : 9809

వ్యాజ్యం, వాణిజ్యం, రాజ్యం, సామ్రాజ్యం, సాయి సాయుజ్యం
ఆజ్యం, భోజ్యం ఇవన్నీ వీరభోజ్యం వైభవసామ్రాజ్యం
అవన్నీ ఎన్ని ఎన్నెన్ని ఉన్నా సాటిరావు సాయిసమక్షంకు
అందుకే ముముక్షంకోరే ఎవరైనా ఎన్నుకోవలసినది పుట్టపర్తి ప్రశాంతినిలయమే.

క్రమ సంఖ్య : 324 ధారావాహిక సంఖ్య : 9810

ఏ నదికైనా జలాశయానికైనా ఎంత ఆయకట్టు అన్నదే ఆయువుపట్టు
ఏ బాబాలకైనా, స్వాములకైనా, మహంతులకైనా, జీయ్యరు స్వాములకైనా
వారు ప్రభోదించే ప్రవచించే పలుకులతోపాటు సామాన్యులకు పేదలకు
విద్య, వైద్యం, జలం గృహం ఇత్యాదివి ఎన్ని జేస్తున్నారు, ఎందరకు జేస్తున్నారు
అన్నదికూడ ఆలోచించాలి అందులో అగ్రగణ్యులు భగవాన్ సత్యసాయి బాబా
వారు దేశానికి అవనికి ఆశాదీపాలుగా పాపాయిలకు విద్య, నైవేద్యాలిడుతూ
ఆదర్శవంతులవటం విశేష విషయం కాదా!

క్రమ సంఖ్య : 325 ధారావాహిక సంఖ్య : 9811

శ్రీ సాయిసుధా మాధురి పదివేల పాటల అంత్యం మరియు లక్ష్యం చేరుటకు
ఇక ఐదడుగుల దూరమేయున్నది ఏ నిముషమైనా అది చేరిపోగలను
మరి పద్దెనిమిది భాగాలు పూర్తిచేయుటకు ఏబదడుగుల దవ్వు కలదు
అయినా అదిన్ని ఐదారు వారాల్లో ముగించగలననే నమ్మకం నాకున్నది
నా నమ్మకాన్ని సాయి ఎన్నడు వమ్ముకానీయక తన రొమ్మును అడ్డుపెట్టియైనా
కాపాడుతుంటారు
అందుకే నాకు విశ్వమంత విశ్వాసం పాదుకొల్పిన సత్యసాయికి పాదాభివందనం.

క్రమ సంఖ్య : 326 ధారావాహిక సంఖ్య : 9812

అదిగో అల్లదిగో ద్వారక అన్నట్టు అదిగో అదిగదిగో పదివేల పడగల పాటల మయం
పర్తిప్రభువులపై పాడే పాటల ప్రాభవం పదిలంగా పూర్తిచేయుటకు పడేవి పాట్లు కావు
అవి నాకు పరిపాట్లు, వరినాట్లు వాటిని నాటి నీటిని సిరా రూపంగా ప్రవహింపజేసి
ఆపై ముద్రణకు ముస్తాబు వస్తాదుగాజేస్తున్న నాకు సాయి వత్తాసు లభిస్తూనే
ఉంది అపూర్వంగా.

క్రమ సంఖ్య : 327 ధారావాహిక సంఖ్య : 9813

నా కలమే నాకు నాకము పినాకము
కలము కొందరికి నాకము కన్న నరకముగా యుండవచ్చు
కలకాలము నా కలము నాకు నాకముగానే యుండవలెనని వాంఛిస్తా
కాకున్న కలకలం రేపుతుంది నా మది, హృది, మనసు, వయస్సు, యశస్సు.





క్రమ సంఖ్య : 328 ధారావాహిక సంఖ్య : 9814

అవాంతరాలు అంతర్గత అవాంతరాలు అధిగమించి సమధికోత్సాహంతో
ఏ తస్సారం చేయక దానిని నిస్సారము చేయక, నిరుత్సాహము పడక నిరంతరం
అంతర్గత మధనంతో మధించగ అమృతం అనలేనుగాని అవినాభావ అమృత పదాలతో
పల్లవించిన పల్లవులతో ఊసరక్షేత్రంగానున్న నా ఉల్లమును
ఉత్తేజంగా మత్తగజంగా మత్తెక్కించే మాటలతో, పాటలతో
అనుకొన్న లక్ష్యం అందుతున్నవేళ పడేఆరాటంగా ఈ పోరాటం
ఎవరెస్టు శిఖరం అన్ని అవరోధాలు నిరోధించుకొని మరి ఒకటి రెండడుగులు వేస్తేచాలు
ఆ శిఖరాగ్రాన్ని అందుకోనున్నా పర్వతారోహకకునికిఉన్నంత ఆనందంగా ఉన్నది నాకు.

క్రమ సంఖ్య : 329 ధారావాహిక సంఖ్య : 9815

H ప్రణాళికా బద్ధంగా ప్రవర్తించకున్న ప్రహేళికమైనా బ్రద్దలు కావలసినదే
ప్రవర్ధమానంగా ప్రకాశమానంగా పరిభ్రమించకున్న భ్రమగానే మిగిలిపోతావు
ప్రశ్నించవీలులేని ఆ వాలులేని పర్తినాధులైనా ప్రణాళికా బద్దంగానే ప్రవర్తిస్తారు
ప్రగల్భాలుపలికి దగుల్భాజి బిరుదుకు ఆస్కారం ఈయవద్దు ఆ పురస్కారము
వద్దెవరికి.

క్రమ సంఖ్య : 330 ధారావాహిక సంఖ్య : 9816

సహస్ర ఎకరములు కొల్లేరులో మాకున్నది పొలం ఆ పొలమంతా ఉన్నది జలం
అక్కరలేదు అట హలం
అని కాదది హాలాహలం లేని విధాన్యపు విత్తులు వియత్తలం నుండి కురిసే మెరిసే
వర్షధారలే దానికి బలం
మత్స్యముల కూనలే కానవచ్చేవి తక్కినవి అట ఈనవు పక్షులు లక్షలుగా లక్ష్యంగా
లభిస్తాయి
కాని సాయి సాయములతో నేనది ఈసడించని ఈశ్వర సాయీశ్వర సాహిత్యమును
ధ్యేయంగా ఎంచి ఆనందిస్తుంటాను.

క్రమ సంఖ్య : 331 ధారావాహిక సంఖ్య : 9817

Hసరయూ నదీతీరం తీర్థపు సర్వసన్నద్ధ సందర్భంకో, నిబద్ధంకో కాదది ప్రారబ్ధం
సరకుగొనను నేను నానా విధ విమర్శలను విప్పి తిరిగి వారికే అప్పజెప్పగలగటం
సరసమను, విరసమను, విధియను, నిధియను నా మదికి తోచినవిధంగా వర్తించటమే
నా తక్షణ కర్తవ్యం
సరదాలు, సాహిత్య సరదాలు పర్తి పరదాలమాటున సాగించిన సవ్యసాచిగా
సాయిసాహిత్యం సాగించటమే నా తక్షణ ధర్మం.

క్రమ సంఖ్య : 332 ధారావాహిక సంఖ్య : 9818

గోదావరి పుష్కరాల్లో పుష్కలంగా పుణ్యం ఆర్జించాను, అర్థించాను ఆ అధి దేవత
లందరిని ఏలన
నన్నేలు శ్రీరాముని గురువైన విశిష్టుడైన వశిష్టునిపేర
సప్తఋషులలోను ఉత్కృష్టుడైన వశిష్టమహర్షి పేరు పరంగా తరలించిన
వారిపేర ప్రవహించే వశిష్ట నేడీ సాయ సాగరంలో సంగమించి సాగరసంగమం అయిన
అంతర్వేది పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహుడు వెలసిన ఆ ఆలయ సమీపంలో
స్నానమాచరించి పితృదేవుల తరింపజేసినవాణ్ణి గాన అదే వంశస్థుడనైన నేను సూర్యవంశ
క్షత్రియుడను మా గోత్రం వశిష్ట గాన
నా ఆ రాముడు సాయిరాముడుగాన నాకు అందరికన్న అందున స్నానమాచరించే
హక్కు ఉన్నవాణ్ణి కాబట్టి అంటున్నా
నా జన్మస్థలమూ అదే అంతర్వేదికి ఆలంబనమైన అంతర్వేదిపాలెం ఇవన్నీ నాకు
ఎనలేని బలం ఒసగిన వరాలు.

క్రమ సంఖ్య : 333 ధారావాహిక సంఖ్య : 9819

Hప్రతి ఉషోదయం నాకు నవోదయం సాయిసాహిత్య సంప్రదాయోదయం
ప్రతిపాదిత ధ్యేయం అడుగడుగున సాహిత్య సాయుజ్య సామీప్యంకు
చేరువౌతుంటుంది
ప్రతి అడుగు ఆరడులను ఆరగించి అరగించుకొంటూ ఆ వృత్తాలన్నీ ఆవృత్తం
చేసుకొంటూ ఉంది
ప్రతి పదము, పల్లవి ఉల్లమును ఊహలతో ముంచెత్తి గొంతెత్తి అంతర్గతంగా
పాడింపజేస్తుంటుంది.





క్రమ సంఖ్య : 334 ధారావాహిక సంఖ్య : 9820

నే ధరించేది అవధరించేది కాదు పూలహారం అది పదహారం దానికిలేదు పరిహారం
ఆ పద సుమహారం పరిమళాలు పరిచయస్తులను సైతం ముంచెత్తుతుంటాయి
కడకాపరిమళాలు పర్తిచేరి పరిసమాప్తం ఔతుంటాయి కాని వెంటనే
నా మస్తకమొక్క మొక్కవోని విధంగా మరిన్ని పూలు దినదినం పూచి
కొత్తకొత్త సౌరభాలు విరజిమ్ముతూనే ఉంటవి వాటికదే దినచర్య, దివ్యచర్య కాగా
వాటితో అవి తమ తమ జన్మసాఫల్యం పొందుతుంటాయి.

క్రమ సంఖ్య : 335 ధారావాహిక సంఖ్య : 9821

ఎంతరుచిగా ఉన్న శుచి లేకపోతే భుజించలేరు కొందరు
శుచిగాఉంటే రుచిపచిలేకున్నా తినడానికి ఇష్టపడతారు మరికొందరు
శుచి, రుచి రెండు ఉంటే ఇక చెప్పేదేమిటి? నప్పలేదని అనలేరెవరూ
సాయిలో మమత, మహిమ, ప్రేమ ముప్పొద్దుల ముప్పేటగా ఉన్నట్టు
ఆయన భజనలు భగవంతంగాని బలవంతం కాదు భార్యాభర్తలకు ఆనందంగా
సాగుతుంది సాయిసాయములు ముప్పేటకు తోడునప్పేటి బడుగులు ఒప్పేటి
ఒప్పందం అది అందుకే సాటిరారెవరూ సాయికి.

క్రమ సంఖ్య : 336 ధారావాహిక సంఖ్య : 9822

అయోధ్య నుండి అయోగ్యులను ఆవలికి బంపి యోగ్యులను అందు జొప్పించినగాని
ఆలయం విషయం తక్కిన వారిని ఒప్పించలేం మెప్పించలేం అయినా, కాకున్నా,
కదనమైనా
వెనుదీయక కనకరామాలయం నిర్మిస్తే ఆర్యులందరు ఆనందిస్తారు అభాగ్యులుగా
మనుచున్నవారు
తమ జన్మభూమి జన్యుభూమియైన భారత్‌కు బాధలనుండి విముక్తి పొందితే బాబా
సైతం ఆనందిస్తారనుకుంటా.

క్రమ సంఖ్య : 337 ధారావాహిక సంఖ్య : 9823

Hచల్లకు వచ్చి ముంత దాచటమెందుకన్నది ఓ ఆర్యోక్తి
చల్లగ సాయి ఆశీర్వాదాలు అందుకోగానే కలుగు అందరకు ముక్తి
చల్లగ చల్లగ విత్తులు ఎత్తుకు పెరిగితే వాటికి వస్తుంది శక్తి
చల్లకపోయినా ఆదరణ, ప్రేమ, మమతలతో బాబా సమక్షమున కలిగేది భక్తి.

క్రమ సంఖ్య : 338 ధారావాహిక సంఖ్య : 9824

పుట్టపర్తి పుట్టెను పుడమిలో ఆపై అదే పుట్టపర్తిలో ప్రేమ పుట్టెను
ఆ ప్రేమను పట్టి బంధించి సత్యసాయి పుట్టి ఆ ప్రేమతో మమేకమైపోయెను
మున్ముందుగ ప్రేమ పుట్టెనా? సత్యసాయిబాబా పుట్టెనా? లేక బాబా పుట్టి ప్రేమ పుట్టెనా? అన్నది నాకు తేలని ప్రశ్న
అయినా పుట్టి మునిగేదేమీ లేదు సాయి, ప్రేమ ఒకేసారి జనించిన కవలలు అనుకొందాం.

క్రమ సంఖ్య : 339 ధారావాహిక సంఖ్య : 9825

హిమాలయాలను, బంగాళాఖాతాన్ని, ఆకసాన నున్న నక్షత్రాలను
ఎవరు ఏలా ఖరీదు చేయలేరో ఆలాగే సత్యసాయిని కూడ ఎవరూ కొనలేరు
కాని దానిని నిజమని ఎవరూ వినలేరు, విని మనలేరు, విన్నామన్నా కాదది నిజం
అందుకే ఎవరైనా, ఎవరినైనా కొనగలమంటే కాదది యథార్థం ప్రేమతోనే సాయిని కొనగలరు, బంధించగలరు.

క్రమ సంఖ్య : 340 ధారావాహిక సంఖ్య : 9826

ఎవరికైనా కనిపెంచినవారే కాదు తల్లిదండ్రులు
కనిపించని భగవానుడే అసలు తల్లి తండ్రి ఎవరికైనా
దేవునిదయతో గాని మనం జన్మించలేం తల్లి తండ్రి పరికరాలు మాత్రమే
అందుకే భగవాన్ బాబా నాకు ప్రత్యక్ష తల్లిదండ్రి కాకున్నా పరోక్ష "మా" సాయిమా

క్రమ సంఖ్య : 341 ధారావాహిక సంఖ్య : 9827

టైమ్‌పాస్ రాయళ్లకు టైమ్‌బాంబు పెట్టామన్నా చీమకుట్టదు
కాలక్షేపకారులకు కాలం విలువ తెలియక కాలరాచేస్తారు దాన్ని
కాలుడొస్తాడన్నా కదలరు, మెదలరు అట్టివారు, కాలం విలువ తెలిసిన సత్యసాయి
ఒక్క క్షణమైనా ఆలస్యం లేకుండా దర్శనమిస్తారు భక్తులకు.



శ్రీ సాయి సుధా మాధురి

క్రమ సంఖ్య : 342 ధారావాహిక సంఖ్య : 9828

నిజాలుగా నీడలు నీలినీడలు, గాలి జాడలు నీటి బుడగలు
చెరకు గడలు, వెదురుగడలు, జొన్నపొత్తులు, వెన్నమీగడలు
ఇవన్నీ ద్వంద్వ పదాలుగా సాగుతున్నా మరికొన్ని కొత్తపదాలు పుట్టుకొచ్చాయి
అవి సాయి సాయములు, మమత మహిమలు, ప్రేమ ప్రేమపేరణలు ఇవి ద్వంద్వ పదాలే కాని ద్వంద్వార్థములు లేనివి.

క్రమ సంఖ్య : 343 ధారావాహిక సంఖ్య : 9829

కలసిఉంటే కలదుసుఖం అన్నది నానుడి కాదు అది బ్రతుక్కే ఒరవడి విడిపోతే పడిపోతావు విరగ్గొట్టబడి పోతావు
అదృష్టం కొలది ఆంధ్రమాత ఒక్కటైనది రెండు మూడు దశాబ్దాల తరువాత
నేడు భరతమాత విడిపోయి బంగ్లాదేశ్, పాక్‌దేశాలుగా ఎన్ని అగచాట్లు పడుతుందో తెలియందికాదు
సాయి అన్నారు ఓ సందర్భంలో ఓ రోజు అఖండ భారతం మరలా ఏకమౌతోందని తిరిగి ఆంధ్రమాతకూడ విడిపోయి ఇక్కట్ల పాలుజేయ ఎవరికున్నది హక్కు?

క్రమ సంఖ్య : 344 ధారావాహిక సంఖ్య : 9830

దినం సాయంకాలం ఐదుగంటల నుండి ప్రాతఃకాలం ఐదుగంటల వరకూ
ఖైదుగా నేను సాయిబాబా బాబాయిని బందించేస్తాను ఆ కాలంలో అది అకాలమే
అయినా వారు నన్ను ఆవహించి ప్రవహింపజేస్తుంటారు పదాలను పదిలంగా పదివేల పాటలకు వరంగా
దాన్ని నేను సద్వినియోగం యోగబుద్ధితో బద్ధకం లేక ఒద్దికగా సద్దుచేయక పాటల రూపంలో
ఆ రూపములకు దీపికగా జ్ఞాపికగా పదశిల్పాలను చక్కగా చెక్కి ఆ చిక్కువిడదీసి
ఆపై రంగులద్ది రంగవల్లులుగా పుస్తకంలో ముద్రింపజేసి సాయి ముముక్షంకు గవాక్షం తెరుస్తుంటాను.

క్రమ సంఖ్య : 345 ధారావాహిక సంఖ్య : 9831

దృఢశరీరం వాడైనా ఊబశరీరం వాడైనా ఊబిలో దిగినవేళ
దిగువకు పోవలసినదేకాని పైకి రాలేనివిధంగా నాలోని సాయిసాహిత్యం సాగువేళ
నే నెన్నెన్ని విధాల విరమించాలనుకొన్నా విరమించలేక అందులోనే రమిస్తున్నా
అది సత్యసాయి సాహిత్యఊబిలో చిక్కుకొన్నవాణ్ణి అయినా ఇది నా అదృష్టంగా సాయి నా కొసగిన సంపదగా భావిస్తా.

క్రమ సంఖ్య : 346 ధారావాహిక సంఖ్య : 9832

Hనా ఆశ, శ్వాస సత్యసాయి సాహిత్యమే అది సంద్రంలా అంతులేనిది కావాలన్నదే నా ఆశయం
నా ఆశ, విశ్వాసం విశ్వంలో మరొకరు సాయినిగూర్చి ఇంతగ ఇన్ని పాటలు లిఖించలేరని
నా ఆశ, ధ్యాస అది సాయిసాహిత్యం నాకు కారాదు ప్రయాస అన్నదే
నా ఆశ అశనిపాతం కారాదు ఆ శనిపాతంకు నే బలికారాదని సాయిని వేడుకొంటూ వారిని వాడుకొంటున్నా.

క్రమ సంఖ్య : 347 ధారావాహిక సంఖ్య : 9833

దేశంలో ఏ అంచుకు వెళ్లినా రాయంచలు లభ్యంకావు రాక్షస అంశలవారే ఉన్నారెందరో
కాని ఒక్క తావు కలదు అట మాత్రం కలదు ఒక రాయంచ ఏమా తావు! అనుకొంటున్నారా!
ఎందుకు తొందరపడతారు చెపుతా వినండి ఆంధ్రదేశంలో అనంతపురం అందు పుట్టపర్తి
ఆ పర్తిలో ప్రశాంతినిలయం ఆ నిలయంలో నిలయదేవుడు, సాయిదేవుడు ఆయనే దేవుడు పంపిన రాయంచ.

క్రమ సంఖ్య : 348 ధారావాహిక సంఖ్య : 9834

ఉషాకిరణాల తాకిడికే నాకు ఉషారు వచ్చి ఉసూరుమంటున్న నా మనసు, కలం
కలకలం రేపేలా కలకాలం నిలిచేటి సాయి రచనల సారాంశం అంశంగా
ఏడు ఏడులనాటి నుండి నేటివరకు నాటిన నారు నేడు ఎదిగి ధాన్యమై నా ధ్యానానికి
తగిన ప్రతిఫలం అప్రతిహతంగా అందివచ్చి అపురూప సాయికావ్యమై కాలంతో మమేకంగా మిగిలిపోయింది.

క్రమ సంఖ్య : 349 ధారావాహిక సంఖ్య : 9835

Hసత్యసాయిది దోర చూపు, దొర చూపు, ఆదరపు చూపు, చేపుకు వచ్చిన వరముల ఓరచూపు
కరములిడి శిరమున ఆశీర్వదించే ఆశీర్వాదపు చూపు, చూపులకే సురచిర చూపు, అచిరకాలంకు అర్థంకానిది ఆ చూపు
సమాదరించుటకు మాపు రేపు ఆనక అనని చూపు, ఆ చూపు చూపరులకు అంతుచిక్కని చూపు
సాయములు మమతలు అందిచుటకు అన్వేషణజరిపే చూపు, ఆద్యంతాలు లేనిది ఆ చూపు.





క్రమ సంఖ్య : 350 ధారావాహిక సంఖ్య : 9836

నాడు పంచవటిలో శ్రీరామునికి పర్ణశాల నిర్మించబడింది
నేడు పర్తిలోని ప్రశాంతినిలయంలో సాయిరామునికి నిర్మింపబడె మరో పర్ణశాల
నాది పర్ణశాల యనను కాని పర్తిప్రభువుల పదముల శాలగా ప్రసిద్ధి పొందాలన్నది నా ఆశయం
ఇది నెరవేర్చాలని నిలువెల్ల కనులుజేసుకొని కలలుకంటూ ఎదురుజూస్తుంటా
సాయీశా! నా పరమేశా! ఈడేరిన నా కోర్కెలు తీర్చే ఈశా!
నన్ను నా ఆశల ఆశయ అవకాశాలను మన్నించమని మరీ మరీ వెడుకొంటున్నా.

క్రమ సంఖ్య : 351 ధారావాహిక సంఖ్య : 9837

Hబాబా భాష ఆ గోష అదే నా పరిభాష నాకున్న భాగ్యం
ఆ అభిభాషణలే నాకు అత్యుత్తమ సర్వోత్తమ సౌభాగ్యం
దానితో నా సాయిసాహిత్యానికి కలుగునెంతో ఎంతెంతో ఆరోగ్యం
అది కననివారిది విననివారిదే అంటాను దౌర్భాగ్యం
ఆ భాగ్యం, సౌభాగ్యం, ఆరోగ్యం అందుకోనివారిదే నిర్భాగ్యం
ఇది ఎంచరెవరూ ఇంచుక కూడ పంచుకోరు అనుకోవటం అభాగ్యం
మనదికావలె పర్తినాధుని పదాలు పల్లవుల పవిత్ర పావన పర్తిభాగ్యం
ఇందు ఎవరికి ఏ విధ ఆరాటపోరాటాలు ఆనందం లేకుంటే జీవితం ఔతుంది మృగ్యం.

క్రమ సంఖ్య : 352 ధారావాహిక సంఖ్య : 9838

Hఇంటి బరువు మోసేది గోడలని, పరువు నిలిపేది కోడలని
ఇంటి కరువు తీరేది అందరు సమంగా బాధ్యతలు పంచుకోవటం
కంటినీరు కారకుండా మారకుండా జేసేది సాయి ఆధ్యాత్మికం
పంటికి పటికబెల్లం రుచినిచ్చేది నా సాయిసాహిత్య పలుకులు.

క్రమ సంఖ్య : 353 ధారావాహిక సంఖ్య : 9839

దేహం నుండి ప్రాణంపోవువేళ మహారాజునైనా దర్భలపై పరుండబెట్టటం తప్పదు
దుర్భలుడైనా, దుర్భేద్యుడైన దర్భల విషయంలో వ్యత్యాసాలుండవు ఉండునన్నా అది అత్యాసే
సామాన్యుడైనా సామంతరాజైనా సామ్రాట్ అయినా సాయిసమక్షంలో సమానులే
సాయి సాయములలో సాపేక్షకు ఆపేక్షకు ఉపేక్షలుండవు ఉత్ప్రేక్షలుండవు ఉత్పత్తుల ఉత్పలమాలలే వారి మాటలు చేతనలు చేతనాలే.

**క్రమ సంఖ్య : 354 ధారావాహిక సంఖ్య : 9840**

మృత్యువు మృదువైనది కాదు సత్యమైనది ముత్యము సత్యమైనది
సత్యసాయి సత్యమైనవాడు, నిత్యమైనవాడు, నాణ్యమైనవాడు, నవ్యమైనవాడు
సాయి సాయములసాటి ఆపాటి చేయగలవారెవ్వరు? ఏ పాటివారైనా అందున తక్కువే
సాయిది ఆధ్యాత్మిక సామ్రాజ్యం, సాయముల మమతల మణిహారం.

**క్రమ సంఖ్య : 355 ధారావాహిక సంఖ్య : 9841**

H ప్రణవంకు ప్రాణంకు విలువ కట్టలేరెవరూ
ప్రభల పేరుప్రతిష్ఠలుగల సత్యసాయికి వెలకట్టలేరు
ప్రశాంతినిలయానికి ఖరీదు కట్టవలెనన్న పడదు
ప్రపంచమంతా సోహం దాసోహం చేస్తున్నా సాయికి క్రయం కట్ట ఎవరితరం?

**క్రమ సంఖ్య : 356 ధారావాహిక సంఖ్య : 9842**

మైకాసురులు కొందరు మైకు చేతికి రాగానే మైకం వచ్చినట్టు
పూనకం వచ్చినట్టు రెచ్చిపోయి అవాకులు చవాకులుపేలి పేలిపోతుంటారు
ఆలాగాక చక్కని చిక్కని పదాలతో పదనిసల సంగీత పరంగా
క్లుప్తంగా ప్రసంగిస్తారు ప్రవచించినట్టు అట్టివారిలో సాయి అగ్రగణ్యులు.

**క్రమ సంఖ్య : 357 ధారావాహిక సంఖ్య : 9843**

H ఇష్టమైతే దూలమైనా దూదిలా తేలికగా ఉంటుంది
కష్టమనుకొంటే దూదికూడ దూలమై శూలమై బాధిస్తుంది
ఇష్టమైనది నాకు సాయిసాహిత్యం అందుకే అది అంత తేలిక నాకు
కష్టమనుకోను అందులో ఇబ్బందులు ఎన్నున్నా సిబ్బంది ఎందరున్నా అది నేనేవ్రాస్తా.

**క్రమ సంఖ్య : 358 ధారావాహిక సంఖ్య : 9844**

నా సాయిసాహిత్యానికి ఒరవడి సాయితో నా కలివిడి కారణం కావచ్చు
అది ఆయన తన తలనిడి తన తనయునిగా నన్నాదరిస్తున్నందుకు
సాయిసాహిత్య పీఠమున పీఠికగాజేసి ప్రాణప్రతిష్ఠ జేసినందుకు
కావ్యానికి కావలసిన కాసులు, ఊసులు, ఊహలు అన్నీ ఆయనే అందిస్తున్నందుకు.





**క్రమ సంఖ్య : 359 ధారావాహిక సంఖ్య : 9845**

H పంది పింది అనగా వరాహకూనయని, నంది పింది అనగా అవుదూడ, కంది పింది
అనగ లేతపప్పుదినుసు అర్థం కదా!
పందిరి మందిరమగునా అంటారు మందిరం కన్న మనసు ముఖ్యమైతే
పందిరి మందిరం ఎందుకుకాదు? అందరి ఆలోచనలరూపం పందిరియైతే అది
కావచ్చు కదా!
పందిరి పట్టెమంచంకు పందిరి ఎందుకన్నది ప్రశ్నకు సమాధానంగా సాయికి
మహిమతో పాటు మమత ఎందుకన్నట్టున్నది.

**క్రమ సంఖ్య : 360 ధారావాహిక సంఖ్య : 9846**

గురుపూర్ణిమనాటికి శ్రీసాయిసుధా మాధురి కావ్యం పద్దెనిమిది భాగాలకుగాను
తొమ్మిదివేల ఎనిమివందల నలుబదారు పూర్తియై ఇక ద్వాశత మాత్రం మిగిలియున్నది
గోకులాష్టమినాటికి ఏకశతతో ఏకాంతంలోనికి వెళ్లవచ్చునిక అని ఉన్నది
దుర్గాష్టమినాటికి అదిన్ని పూర్తికావించి నా మాట నేను నిలబెట్టుకొనుటకు నాకు
సాయి సదా సహకరిస్తారని ఆశిస్తా
ఆపై సాయిని కలసి వారు ఆనతిస్తే మరిన్ని భాగములు భారమైనా వెరువక వెనుకడుగు
వేయక సాగిస్తానని
సాయి సాక్షిగా నా మనసుకు నాకైనేను మాటిచ్చుకొంటున్నా మాటిమాటికి మాటలు
మార్చనివానిగా పేరు తెచ్చుకొంటా!

**క్రమ సంఖ్య : 361 ధారావాహిక సంఖ్య : 9847**

తొలుత గోదావరి పుష్కరాలకు నదిలో నీటిఎద్దడి ఉండునేమో అని ఊహించిన
ప్రభుత, ప్రజ
ఊహలను ఊహాతీతంగా అతీతశక్తుల పుష్కరమాత ఆశీస్సులతో నది నిండుగర్భిణీగా
మారిన వైనం
నీరదల పరంగా వచ్చిన వరదనీరు బురదగాయున్నా దురదలు లేక ఆ బిరుదులకు
బిరడావేసి కొరడాఝుళింపించి సాగరానికి సాగిపోయెను గోదావరి
గోదావరి వాసినైన నాకు పుష్కలంగా పదవరదవచ్చి పదముల పందేరం పర్తినాధులకు
జేసి కృతార్థుడనైతి.

క్రమ సంఖ్య : 362 ధారావాహిక సంఖ్య : 9848

Hధన్యోస్మి ధన్యోస్మి సాయినాధులకు ధన్యోస్మి మన మనస్వియే
ధనలక్ష్మి నాకు ఇంధనలక్ష్మి, పదలక్ష్మియే
ధన ధాన్యములు, వదాన్యములు, వర్ధమాన మాన్యములే
ధన, కనక, వస్తు వాహనములు కౌస్తుభమణులు నాకు సాయి పుస్తకములే.

క్రమ సంఖ్య : 363 ధారావాహిక సంఖ్య : 9849

Hఅనుమానం పెనుభూతం అవమానం పెనుశిరచ్ఛేదం
అనుంగుతనం తెలుగుతనంలా తరింపజేస్తుంది
అనూహ్యంగా సాయిసాహిత్యం సాగించిన నాకు ఆనందమే అందలం
అనల్పంగా అత్యంతభాగం అభ్యాగత తథాగతంగా తరింపబడిపోయింది.

క్రమ సంఖ్య : 364 ధారావాహిక సంఖ్య : 9850

Hవేరు వేరు భావాలవారు వేరు, వారు వీరు కాలేరు వీరు వారు కాలేరు
వేరువేరు ఆలోచనా విధానాలవారు వేలవేలు వారు వేరు వేరు
వేరుపడటం ఆపై వెలితిపడటం వారు వీరుగా వీరు వారుగా వీలుపడునా?
వేరు వద్దు దేవేరులు కలిసిమెలసి ఉండేదారులు చూడాలిగాని దారుణాలు కారాదవి
వేరుకుంపటలు ఆ లటపటలు చిటపటలతో చితికిపోవద్దు చితికిపోయేవరకూ
వేరు వారెవరున్నా లేకపోయినా సాయివారిలో వేరులేదు వారి దారులన్నీ ఒక్కటే.

క్రమ సంఖ్య : 365 ధారావాహిక సంఖ్య : 9851

ఎవరికివారు సాయి నన్నే అధికంగా ప్రేమిస్తారనో ఆదరిస్తారనో
ఊహించుకొంటూ ఆయా ఊహల్లో ఊగిపోతూ, తూగిపోతూ సాగిపోతుంటారు
కాని నిజానికి జనానికి తెలియదు వారు అందరిని అధికం ఆదరిస్తారని అందున ఎవరికెంత ఈయాలో
అంతే ఆదరణ ప్రేమను పంచుతారు అది వారి వారి యోగ్యతను బట్టి కాని పట్టుపట్టరు
తల్లి తనయులకు ఏ తనయునికి ఎంత అన్నము పెట్టవలె ఏ ఏ సమయాల్లో ఏమి చేయాలో
ఆలా చేస్తూ పిల్లలందరిని మురిపిస్తూ బాధలను మరిపిస్తూ "సాయిమా"లా మనమన "మా"లందరు చేస్తుంటారు.





క్రమ సంఖ్య : 366 ధారావాహిక సంఖ్య : 9852

ప్రతిజ్ఞ ప్రకారం పద్దెనిమి భాగాల్లోని సాయిసుధామాధురి
చరమభాగం నాల్గవ వంతు నాలుగు దినాలనాడే పూర్తిజేస్తిని
ఇక తక్కిన మూడవ భాగం వరకు పూర్తిచేయటంకు మూరెడు దూరంలో ఉన్నా
అర్ధభాగం పూర్తిచేయుటకు ఆమడ దూరం దుమారం లేపినా
సాయి సమీరంలో తక్కిన అర్ధభాగం భగవాన్ డెబ్బదిఎనిమిదివ జన్మదినం నాటికి
పూర్తికాగలదని ఆశిస్తున్నా ఆకాంక్షిస్తున్నా అర్థిస్తున్నా సాయిని ఆర్ద్రపు హృదయంతో.

క్రమ సంఖ్య : 367 ధారావాహిక సంఖ్య : 9853

నేను సాయిసాహిత్యానికి సాపత్యంలేని సామ్రాజ్యాధిపతిని
సాయి విశ్వాసం పొందాను కాని ఇవి కాలేదు విశ్వవ్యాప్తం ఆ ప్రాప్తం నాకులేదా?
కలదో లేదో గాని కలతలేదు నలతలేదు సాయి విశ్వాసం నాకు ముఖ్యం
కలడు కలండనెడివాడు కలడో లేడో అన్నది తాడోపేడో తేల్చుకోవలసినది
అది పోల్చుకోవలసిన తరుణం ఇదికాదు ఓ రోజు అది తప్పక వస్తుందన్నది
నా పరిపూర్ణ విశ్వాసం అది విశ్వమంత నిజం వినూత్న విదుషీమణిలాటి మణిమయం.

క్రమ సంఖ్య : 368 ధారావాహిక సంఖ్య : 9854

సత్యసాయి బాబానిగూర్చి భావము, భాష మదిలో జొరబడగానే
కన్ను కన్నమువేసి కరము కందిస్తుంది అదే కరము శరములాటి కలముకు అందిస్తుంది
ఆ కలము పుస్తకముపై నాట్యంజేసి అక్షరాలను అల్లి, అల్లిబిల్లిగాయున్న భావాలను
అక్షయమైన అక్షర శిల్పాలుగ చెక్కి నక్కియున్న నవ సాయిసాహిత్యానికి ఓ రూపు ఇస్తుంది.

క్రమ సంఖ్య : 369 ధారావాహిక సంఖ్య : 9855

Hనా కలం హలంగా మారి కోలాహలంగా కాగితాలపై దున్నేస్తుంది
నా కలంకు జలం సిరా సుజలాంగ సుపరిచిత వ్యక్తి వ్యవస్థగ
నా కలం నాట్యంజేసి నవగీతాలను వలగా అల్లి ఆవలకు నెట్టుతుంది
నా కలం కలకలం రేపే ఎన్నో గీతికల గీతాలకు రూపకల్పన జేసేస్తుంటుంది.

క్రమ సంఖ్య : 370 ధారావాహిక సంఖ్య : 9856

నా కనులకు కలానికి సాయి దృశ్యాలు అదృశ్యాలు కావ్య సాదృశ్యాలు లేని ఆ దృశ్యాలు
ఆదర్శ దృశ్యాలుగా ప్రదర్శనలేని ప్రవిత్ర దృశ్యాలుగా పలుతావుల్లో తావిలవెదజల్లుతూ
తాజా తాబేలుగా గాక కుందేలుగా పరుగులు బెడుతున్నా కుదేలుకాని దృశ్యాలవి
తాబేదారులను బేదారులు దారులుకాచి దోచుకోవాలన్నా దోచుకోని అపురూప
దృశ్యాలవి.

క్రమ సంఖ్య : 371 ధారావాహిక సంఖ్య : 9857

H కన్నీరు కాచనవుసరం లేదు దాచనవుసరం రాదు అది వచ్చేవేళ
కన్నీటిచుక్కలు నులివేడిగాను, ఉప్పగాను కూడ ఉంటాయి
కన్నీరు కావాలన్నవేళ రావు, కొనాలన్నా కాదు కన్నులు చెమర్చాలి
కన్నీరు రావాలంటే, కవిత్వం కావాలంటే మనసు స్పందించాలి చిందించాలది
కన్నీరు కనులనుండి కారకున్నా మనసు కార్చాలి కన్నీరు పన్నీరుగా
కన్నీరు మున్నీరుగా మునిగినవేళ నాకు వచ్చేది విచ్చేది నాలో సాయిసాహిత్యమే.

క్రమ సంఖ్య : 372 ధారావాహిక సంఖ్య : 9858

H చిన్నారి నవ్వు చిరుగన్నేరుపువ్వు నా చిరు చిరు పదాలు సాయిమా పాదాలకు
పారాణుల శ్రేణులు
చిన్నపోనివి అంతకన్నా పెద్దపెద్ద పదాలువ్రాసే వారికన్నా అవి నేకన్న కన్నెలాంటివి
చిన్నచిన్న సన్నసన్న పదాల పరదాల లోపల సన్నెకల్లు కాలుత్రొక్కి పెళ్లాడే పదాలివి
చిన్న చిమ్నివేసినా పెద్ద చిమ్నివేసినా దీపం కాంతినిచ్చుటలో వ్యత్యాసం చూపదు.

క్రమ సంఖ్య : 373 ధారావాహిక సంఖ్య : 9859

H పురము నా పురము కాపురము పర్తిపురము పుట్టపర్తిపురము
పురస్కారాలు ఎన్నిఉన్నా ఇచ్చినా అన్నిటికన్న పర్తిపురస్కారమే మిన్న నాకు
పురజనులు, గిరిజనులు, హరిజనులు, యువజనులు అందరూ కోరేదదే
పుష్కరాలకన్న పునీతం పుట్టపర్తి దర్శనం పుష్కల సాయిదర్శనం.





క్రమ సంఖ్య : 374 ధారావాహిక సంఖ్య : 9860

H నా సాయిసాహిత్యం పూర్వం నేడు అపూర్వం ఆ పర్వం నాకు పర్వదినం
నా సాయిసాహిత్య సేవనం సేనల సౌశీల్యం వానలకు వానప్రస్థంకాని నాకది
ఇంద్రప్రస్థం
నా సాయిసాహిత్య ప్రక్రియకు ఆ పరమక్రియకు కర్త, కర్మ, క్రియ సాయియే
నా సాహిత్యసౌరభం సౌగంధపుష్ప పదఫలపుష్ప పరీవాహకం నాకది పదపల్లకీ వాహనం.

క్రమ సంఖ్య : 375 ధారావాహిక సంఖ్య : 9861

H పుష్కరుడు ముష్కరుడు కాడు ముముక్షానికి కారణభూతుడు
పుష్కరుడు గోదావరిమాతకు గంగామాతలాటి మరి పదిమంది నదీమతల్లులకూ
తనయుడా?
పుష్కరుడు దయతో వైకుంఠునికి ద్వారపాలకులైన జయవిజయులకు
పుష్కర ప్రసాదం పుష్కలంగా సాయి దయ జోడించి నా వైకుంఠయాత్రకు సహకరించ
అర్థిస్తున్నా!

క్రమ సంఖ్య : 376 ధారావాహిక సంఖ్య : 9862

H పార్థుడు ప్రారబ్ధ శబ్దలబ్ధ కర్మలవాడు కాడు
పార్థుడు పావన అస్త్ర శస్త్ర శమీవృక్ష సమీప సమీక్ష వక్షములవాడు
పార్థుని ప్రాభవం అంతా కృష్ణపరమాత్మునిదే
పార్థునిలాటి నా ప్రాభవం పర్తిపరమాత్మే నా సర్వసాహిత్య సంపదల మూలం.

క్రమ సంఖ్య : 377 ధారావాహిక సంఖ్య : 9863

H కురిసేవి మేఘాలు, మెరిసేవి ఉరుములు, వ్రాసేవి కలాలు
మేఘాలు కురిసేది వాన, ఉరుములు, మెరిసేవి కాంతులు
కలాలు వ్రాసేవి సాయిపదాలు, సాయి చేసేవి సాయములు
ఆ సాయములతో పాటు సాయి కురిపించేది ప్రేమ, మమత, మహిమలు.

క్రమ సంఖ్య : 378 ధారావాహిక సంఖ్య : 9864

ప్రశాంతినిలయంలో దినం ఎందరో అతిధులుంటారు
అందు అతిరథులు, చితిరథులు, చిరు అతిథులు, దశరథులుంటారు
అందు ఎందరు సాయి ఆత్మీయఆశీర్వాదం పొందుతారు?అందరు పొందటం అసాధ్యం
అందుకు అందరి ఆతిథ్యం అందుకొన్న సాయియే అసలు అతిరథులు.

క్రమ సంఖ్య : 379 ధారావాహిక సంఖ్య : 9865

దృతి ఉద్రుతిగా ఉప్పెనగా మప్పెనా? అని చెప్పెనా? ఆ దృతి తప్పునా
దృతరాష్ట్రులైనా ధార్తరాష్ట్రులైనా ధారాదత్తం చేయుటలో వెనుకంజే
ధ్రువ నక్షత్రంగా దృతికి ఉద్రుతిగా దాతృత్వం సలుపగలరా?
దృఢమనస్కుడైన సత్యసాయి ఒక్కరే అన్ని దృతి, కృతి, భృతులనీయ సమర్థులుకారా?

క్రమ సంఖ్య : 380 ధారావాహిక సంఖ్య : 9866

Hనాకు కావలసినది నేకోరుకొనేది నీవు అవకాశమే లేని ఆకాశములో నక్షత్రం మెరిసేచుక్క
నేను వాంఛించేది వాదించేది నీవు జనులకుపయోగపడే మేఘమునుండి కురిసే నీటిచుక్క
అపుడుగాని పెరగదు మేదినిపై మనుజులకు పశుపక్ష్యాదులకుపయోగపడే మొక్క
నీవీలానే ప్రజకు పనికివచ్చే విద్యావైద్యజలాలందిస్తున్నందుకే గ్రక్కున నేనిడుతున్నా మొక్కవోని నా మ్రొక్కు తిప్పుకోకుండా గుక్క.

క్రమ సంఖ్య : 381 ధారావాహిక సంఖ్య : 9867

గోదావరి పుష్కరాలకు భాగ్యనగరం నుండి రాజమండ్రి వెడలి పుష్కర రేవులో
మూడు మునకలు వేయంగ తొమ్మిది తునకలకు నకలుగా గాని నకిలీగా గాక
నరకములకు పోవలసిన నేను నాకమునకు బాట బాబా దయతో ఏర్పడి ఆ మార్పిడికి
నేను సిద్ధమై సిద్ధిపొందిన వానిగ ఆ మునకలతో పునీతుడనై పుష్కరపుణ్యాన్ని నాణ్యంగా పుష్కలంగా అర్థిస్తున్నా.

క్రమ సంఖ్య :382 ధారావాహిక సంఖ్య : 9868

Hపుష్కర అభ్యంగనంకు అభ్యంతరం లేదు అది సభ్యప్రపంచం సభ్యం కాదనుకొన్నా
పుష్కరస్నానం పుణ్యం పునీతం అది హృదయమున్నవారికి నవనీతం నవ ఆధ్యాత్మికానికి ఆలంబనం
పుష్కర స్నానమాచరిస్తే పుష్కలంగా పుణ్యం పుణ్యాహవాచనమై పరిపూర్తి ఆర్తితో అది ఆచరిస్తే
పుష్కర జలయజ్ఞం కన్న నాకు పుట్టపర్తి ఆ పర్తినాథుని నాదం విని వారికి అభివాదం చేయుటే మిన్నగా భావిస్తా.





క్రమ సంఖ్య : 383 ధారావాహిక సంఖ్య : 9869

Hవిత్తు మొలకెత్తలేదు అది ఎదిగి మొల ఎత్తు వరకూ వచ్చినగాని విత్తమురాదు
విత్తములేకున్నా వియత్తలము వంక గుడ్లప్పగించి చూడవలసినదే ఏడ్వవలసినదే
విత్తు సత్తు విత్తము, చిత్తము చిత్తడికారాదు ఇత్తడికారాదు పుత్తడికావలె అపుడుగాని నీవు నీవు కాలేవు
విత్తు విత్తము లేకున్నా పర్తిలో పర్తినాథుని సేవలో ఆ సేవనంలో ఉన్న తరింపబడుతారు జనం.

క్రమ సంఖ్య : 384 ధారావాహిక సంఖ్య : 9870

Hకాదు రఘుపతి రాఘవ రాజారామ్ పతితపావన సీతారామ్
కాదు నాకు, సత్యసాయిరామపతి నా పతే రాజారామ, పవిత్రభావాల బాబా రామస్వభావాల సాయిరామ్
దయగల దేవుడైన సాయిరామ్ దయనీయుల నాదుకొనే దయారమ్
సర్వసాయముల సాయిరామ్ ప్రేమ మమతల మహిమలరామ్
నా మనసున మననమౌతున్న రామ్ సాయిరామ్.

క్రమ సంఖ్య : 385 ధారావాహిక సంఖ్య : 9871

సంగమం సంగమం అనురాగ సంగమం నింగి నేల సంగమం అన్నారో కవి
ఈ సాయికవి అంటున్నాడు అర్థిస్తున్నాడు అభ్యర్థిస్తున్నాడు సాయి అభ్యర్థిగా
అనురాగ సంగమంతో పాటు అభిమాన సంగమం ఆత్మీయ సంగమం ఆధ్యాత్మిక సంగమాలలో
సారంగంగా గాక సురంగంగా శ్రీరంగంగా ఆత్మరంగంగా ఆరాధనా సంగమంగా సాగమంటున్నా
సాయిసాహిత్య సంగమంగా, సాయముల సంగమంగా సంగమించి ఆ సంగమం
సాయితో రంగరించి, రచించి, వచించే సంగమంగా, సాయిసాహిత్య సాయముల సాగర సంగమంగా సాగుగాక!

క్రమ సంఖ్య : 386 ధారావాహిక సంఖ్య : 9872

ఎనుబోతులు ఎనుబదైనా, తినుబోతులు తొంబదైనా
విను వివేకవంతుడు ఒక్కడుచాలు, కను సాయిబాబాలాటి బాబాలు ఒక్కరుచాలు
అవనియంతా మార్పుతీసుకురావడానికి చనుము
అట్టి బాబా ఎవరన్నది ఎరిగి మరీ కదలుము కాదన్న కాగితంపూవు కావద్దు.

క్రమ సంఖ్య : 387 ధారావాహిక సంఖ్య : 9873

రఘురాముడవా? పరశురాముడవా? పరవశరాముడవా? పరువపురాముడవా?
బలరాముడవా? బాలరాముడవా? భలేరాముడవా? భక్తబాంధవ్యరాముడవా?
సాయిరాముడవా? సాయములరాముడవా? సాక్షాత్ రాముడవా? సాకేతరాముడవా?
సామరస్యరాముడవా? ఏ రాములకు సాపత్యంలేని రాముడవా? నిత్యరాముడవా?
అనునిత్యరాముడవా? అనిత్యంకాని రాముడవా? సత్యసంధత్వ రాముడవా?
సందోహాలకు సందేశాలిడే రాముడవా? సందర్భానుసారం ధనుర్బాణాలు లేని రాముడవా?

క్రమ సంఖ్య : 388 ధారావాహిక సంఖ్య : 9874

Hనాకున్నది నారికేళ వనము
నాకున్నది నారికేల బట్టటము
నాకు లేనిది పిసనారి తనము
నాకు లేనిది వింటినారి సంధించే తనము
నాకున్నది నరనారిలందరిని ఆదుకొను తనము
నాకు లేనిది వీరనారి సాయిమా తనము.

క్రమ సంఖ్య : 389 ధారావాహిక సంఖ్య : 9875

Hకార్తులన్న కావు కఠినపు కృత్తిక
కార్తుల్లో మృగశిరకు ముఖ్యమైనది మృత్తిక
కార్తి కార్తికి కవనమే నీ వృత్తిక
కార్తి అది ఏ కార్తి కానీ నా సత్యసాయి కవితలకది మాతృక
కార్తి కాదు కావలసినది సత్యసాయికి కావలసినది నా కవితా పుత్రిక
కార్తిలో ఏమున్నది కవితా కర్తవ్యంను ప్రకాశింపజేసేది సాయి చంద్రిక.

క్రమ సంఖ్య : 390 ధారావాహిక సంఖ్య : 9876

Hకామందులే కామాంధులైతే ఇంట వంటపనిజేసే పనిగత్తెల గతి అధోగతే
కానివారైన కొందరు బాబాలు, స్వాములు శిష్యులను వివిధ రకాల వేధింపులు సాధింపులు జేస్తుంటే వారిగతి ఔతుంది అదోరకం గతి
కాలములో ఆలాటివాటిని తట్టుకొని ఈ అవనిలో నిలబడ్డ దొడ్డబాబా సత్యసాయి బాబా
కాలహరణం చేయవద్దు అట్టివారిని గుర్తించి వారు బాల బాబాలు, భలే బాబాలైనా వారి దరిదాపులకు పోవద్దంటున్నా వారి మోసపూరిత మాటలు వినొద్దంటున్నా.





క్రమ సంఖ్య : 391 ధారావాహిక సంఖ్య : 9877

Hసమయానికి సమయం సహకరించదు సహకరించకున్న మాబాగే సంహరించకున్న చాలు
సమయం, అసమయాల్లో సస్యశ్యామలంగా సహకరించి సహనానికి సాక్ష్యంగా సాగుతుంది
సమయపాలన సత్యసాయి పరిపాలనలో ముఖ్యమైనది అతిముఖ్య ఘట్టం అదే ఆయన చట్టం అది ఆయనకు చుట్టం అదే భక్తులందరు కట్టబెట్టిన పట్టం
సమయానికి సరైన నిర్ణయాలు చేయటం చేసిన ఆ నిర్ణయాలను నిర్దిష్ట సమయం కన్నా ముందు పూర్తిచేయటం ఆయన ప్రత్యేకత.

క్రమ సంఖ్య : 392 ధారావాహిక సంఖ్య : 9878

జీవితంలో ప్రతిమార్పుకు ఓర్పు అవుసరం ఎవరికివారు చేసుకోవలసిన తీర్పు అది
కూర్పుతో కలిమి బలిమి చెలిమి కలిగినవేళ ఆ అదృష్టంను నులిమివేయబడరాదు
చేర్పుచేసి చెలియలి కట్టగా కట్టడిజేసినా కట్టుబట్టలతో వెడలినా
సాయి సాన్నిహిత్యంలో, సాంగత్యంలో సంప్రదాయంలో ఓర్పు మార్పు తీర్పు కూర్పుల కూటమి ఓటమిపొందదెన్నడు.

క్రమ సంఖ్య : 393 ధారావాహిక సంఖ్య : 9879

Hపాలు పాపాయిలకు బలం
పాపాలు పనిరాని వారికి బలం
పాలు మురిపాలు ముముక్షానికి బలం
పాలు బలపాలు బడిపిల్లలకు బలం
పాలు కోపాలు కోరికలవారికి బలం
పాలు మమతల ఉయ్యాల జంపాలు బాబాకు బలం.

క్రమ సంఖ్య : 394 ధారావాహిక సంఖ్య : 9880

రాజకీయ నాయకులు అనర్గళంగా ఉపన్యసిస్తారు ఉద్యమించువేళ
వారి గుండెగూటి నుండి గుప్పిస్తారు మాటలు అవి నోటినుండి దూసుకువస్తాయి
నాలాటి కవికి ఆలా మాటలు దూసుకువస్తాయి కాని అవి కలం ద్వారా
కాగితాలపై దూకి సాయిసాహిత్యానికి సాకారరూపం సంధింపజేస్తాయి.

క్రమ సంఖ్య : 395 ధారావాహిక సంఖ్య : 9881

సాయి సుద్దులు సుడిగాలిలా చుట్టేస్తాయి నను నిత్యం
ఆ సుడిగాలిలో కూడ వడివడిగా వాటిని బంధించి కాగితంపై ఖైదుజేస్తాను
అది సవ్వడిచేయని సుడిగాలి నా సుడిబాగున్నవేళ ఆ సుడిగుండంలో చిక్కుకుంటాను
ఎడాపెడా పెడార్థాలు ఏమీలేక కాగితంపడవపై పయనించేస్తుంటాడు ఈ బడవ పుట్టపర్తి వరకూ.

క్రమ సంఖ్య : 396 ధారావాహిక సంఖ్య : 9882

సాయిసాహిత్యం నాకు వేడుక కాదు, వాడుక కాదు అది నడయాడి వస్తున్న నడమంత్రపు సిరి కాదు
వాడు వాడవాడలా వాడనీయక నాకు వాంఙ్మయాన్ని అందిస్తున్నవాడు
అది నన్నొదలని కదలని ఆత్మల అవినాభావ భావవీచికల సూచిక
ఆ వీచికలు సూచికలు కావు మరీచికలు అవి మరో మహత్తర మమతల వీచికలు.

క్రమ సంఖ్య : 397 ధారావాహిక సంఖ్య : 9883

బాబా భైరవుడు కాడు కాలభైరవుడు కాడు కాంచన భైరవుడు బాబా
కాంచగలిగితే ఆయనలో కాంచనం లాంచనంగా గాక చేలాంచలంగా చేతిలో తిష్ఠవేసి ఉంటుంది
అదే చేతితో చేతనమైన పసిడిపదాలు బంపి నన్నును అచేతనునిగాజేసి
సర్వేసర్వత్రా సర్వచేతనాలకు సమర్పించి అవి నా ద్వారా లోకానికి అందించ నా ఆయువు పెంచుతుంటారు సాయి.

క్రమ సంఖ్య : 398 ధారావాహిక సంఖ్య : 9884

రాదు లేదు ఎన్నడు సంద్రమునకు దరిద్రము కాదది క్షుద్రము
అది నిత్యం నిండుకుండలా అలలతో అలరారే నిర్నిద్రము
ఆలానే ఆ సాయి మహిమలకు అంత్యముండదు ఆద్యంతము అవి ప్రేమ, మమతల ఉత్పాదకాలు
సాయిప్రేమ, మమతలు అవి ధారావాహికం ధరణిలో వాటికిరాదు లోటు, లేదుఏచేటు.





క్రమ సంఖ్య : 399 ధారావాహిక సంఖ్య : 9885

శ్రీ సత్యసాయి బాబావారిగూర్చి నే లిఖించే కవితలు కల్పనలు కావు
అవి అల్పములు కావు, స్వల్పములు కావు, సాహిత్య అనల్పములు
అవి అత్యంత అపురూప సాయిస్వరూప సాహిత్య సాధనలు
ఇవి సాయి నా చేత ఆసేతు హిమాలయంలో లయంకావాలని లిఖించపజేస్తున్న మంచి ముత్యపు మంచుముక్కలు.

క్రమ సంఖ్య : 400 ధారావాహిక సంఖ్య: 9886

H విశ్వంను విశ్వసించి విశ్వంలో విహరిస్తాను
విశ్వంలో విశ్వసించదగ్గ మహామనిషి భగవాన్ సత్యసాయి గాన
విశ్వసిస్తాను అందుకే సాయిబాబా బాబాయిని బాబోయి గాక భక్తులకు బోయిగా మసలుతున్నందుకు
విశ్వంలోను వినువీధిలోను విఫణి వీధిగా గాక విశ్వాసమే నిశ్వాస వీధిగా విహరిస్తాను.

క్రమ సంఖ్య : 401 ధారావాహిక సంఖ్య : 9887

H పదివేల పాటలు పూర్తిచేసినవేళ ఇదో మైలురాయి ఇది మైనపురాయికాదు మౌనపు పునాదిరాయి
పదివేలు దాటి నలుబదినాలుగు పూర్తిచేసిన దినం పద్దెనిమిది భాగాలు పూర్తిచేసిన ఫర్లాంగుగా
పదికాలాల పాటు గుర్తుండే గుర్తింపు చిహ్నం చిన్నమెత్తుకూడ అన్నపానీయాలులేక అలమటించలేదు
పదివేలు పదివేలని పదే పదే ప్రకటించనిక ఆ దశ దాటిపోయి ఆ గడప దాటుతానని లోగడే తెలిపితిని అది అయినదంతే.

క్రమ సంఖ్య : 402 ధారావాహిక సంఖ్య : 9888

H పరప్రజ, పురప్రజ, ప్రజానాయకులు ప్రభలమైన
పర్తిప్రభుపై లిఖించిన ఈ సాయిసుధా మాధురి కావ్యం జూచి విని
పరవశించారే కాని పరిహాశించ లేదు ఒక్కరూ చిక్కని చక్కని అంతుచిక్కని ఈ శైలి రీతి
పరికించి పరిపరి విధాల స్తుతించారు ప్రస్తుతించారు అక్షరజ్ఞానం అంతగాలేని నాకు సాయి దయతప్ప అన్యంకాదని ఆశ్చర్యపోయారు.

**క్రమ సంఖ్య : 403 ధారావాహిక సంఖ్య : 9889**

భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబానుగూర్చి మరిన్ని వేలపాటలు వ్రాయుటకు
మత్ కలం సిద్ధం సంసిద్ధం, లేదు అందున ఏ నిషిద్ధం నాకు కావలసినదది ప్రసిద్ధం
అందుకు కావలసిన వనరులు వరుసగ సాయియే సమకూరుస్తారని నా ఆశ, ఆశయం
అంతిమంగా ఇరువదినాలుగు భాగాలు కావాలన్నది నా ధ్యేయం వాల్మీకి రామాయణం
ఇరుదినాలుగువేల శ్లోకాలని వినికిడి నే కనీసం ఆ సంఖ్యతోపోటీ కాకున్నా
సాయిరామాయణం అందున సగంగా అర్ధవేయినూటపదారులతో ప్రతిభాగం
అప్రతిహతంగా సాగాలన్నదే నా అంతిమ ఆశయం.

**క్రమ సంఖ్య : 404 ధారావాహిక సంఖ్య : 9890**

Hనా కరములు నరములు నీరసించినవే కాని నశించలేదు అని నే వసించుటలేదు
అల్ప కర నరములతో నే నివసించుటలేదు
నా కరములకు నరములకు సాయి కనికరములు వారి ఆశీర్వాద వరములున్నవేళ
నా కరములు నరములు నవ్యకరములై యవ్వన నరములై నడిపిస్తాయి నా కలాన్ని
కలకాలం ఏ కలవరం లేకుండా
నా కరములు నరములు జోడించి సాయికి మ్రొక్కుతున్నా ఎక్కడున్నా వాటి నీరసాన్ని
ఓడించినందుకు.

**క్రమ సంఖ్య : 405 ధారావాహిక సంఖ్య : 9891**

Hవీరేంద్ర, సురేంద్ర, ధీరేంద్ర, ఉపేంద్ర, సాయేంద్ర,
ధర్మేంద్ర, సాయములేంద్ర, ముముక్షముల మునీంద్ర, మానవతా మహేంద్ర
సాధనల శోధనల శైలేంద్ర, పక్షీంద్ర, యతీంద్ర, రక్షాబంధ క్షామ నివారణేంద్ర
నీరజేంద్ర, రాజేంద్ర, శిరోజేంద్ర, ఆధ్యాత్మిక శిఖరేంద్ర సత్యసాయేంద్ర.

**క్రమ సంఖ్య : 406 ధారావాహిక సంఖ్య : 9892**

వీక్షణలు పర్యవేక్షణలు పర్తినాధులకు క్రొత్తకాదు అందు నత్తనడకలేదు
నిరీక్షణలుండవు తక్షణ రక్షణలే కార్యకర్తల నుండి సాయి స్వీకరిస్తుంటారు
పక్షపాతాలు పాతకాలు ఉండవు పరితాపాలుండవు పరిమితులకు లోబడే సర్వం
జరుగుతుంటాయి
అక్షయ అక్షరాల పరీక్షలతో సాయి సమక్షంలో ముముక్ష గవాక్షం తెరిచేఉంటుయిసదా!





**క్రమ సంఖ్య : 407 ధారావాహిక సంఖ్య : 9893**

ఆధునిక అక్షరాల శిల్పిని కాని ప్రాచీన పద్యముల శిల్పిని కాను
ఆది శ్లోకము రచించ రాదు పద్యము అల్ల నా వల్ల కాదు అయినా
ఆద్యంతము ఆధునిక గేయములతోనే నిను పూజించు అక్షర అర్చకుణ్ణి అర్భకుణ్ణి
అయినా సాయీశా! నా ఈశా! నన్ననుగ్రహించిన నవపరమేశా! పర్తి ఈశా! నమోనమః

**క్రమ సంఖ్య : 408 ధారావాహిక సంఖ్య : 9894**

ధనుర్భంగం జేసే నాడు దశరథరాముడు
మౌనభంగం నేడు సాయిరాముడు చేయకున్న నిర్దిష్ట సంఖ్య
సాయిసాహిత్య భంగం నేడు నేను కావించాను
ఇక కాబోవు భంగములతో భంగపడనని బాబాకు మాటిస్తున్నా.

**క్రమ సంఖ్య : 409 ధారావాహిక సంఖ్య : 9895**

Hసాయియే నాకు ప్రసాదం, మహాప్రసాదం, సాహిత్యప్రసాదం
సాదాసీదా ప్రసాదం కాదు సాయిది అమృత ప్రసాదం, అసాధ్య ప్రసాదం
సాక్షాత్ భగవాన్ ఆదిత్య ప్రసాదం, అభిమాన ప్రసాదం, అపురూప ప్రసాదం
సాధ్యాసాధ్యాలెరుగని సమన్వయ సర్వనివేద ప్రసాదం ఈ సాయిప్రసాదం.

**క్రమ సంఖ్య : 410 ధారావాహిక సంఖ్య : 9896**

జరుగుబాటు కొందరిది, తిరుగుబాటు కొందరిది
ఎగిరిపాటు మరికొందరిది, ఏమరుపాటు ఇంకొందరిది
ఏ పాటులేనివారు మరికొందరు, సాపాటు మాత్రం జేసేవారు ఎందరో
సాయి మాత్రం అన్ని పాటులు ఆర్థికపాటుతో పాటు ఆధ్యాత్మికపాటు,
ఆప్యాయతల పాటుతో పాటు పాటలు వారి సొంత సొత్తు ఎంత ఎత్తుకు
ఎదిగినా ఏ ఎత్తులు గమ్మత్తులు లేక
కిమ్మత్తులతో కింకర్తవ్యం అనుకోక అందరిని ఆదుకొనే సాయికి సాటి లేరెవరూ!

**క్రమ సంఖ్య : 411 ధారావాహిక సంఖ్య : 9897**

బ్రహ్మచేసిన బొమ్మను కాను నేను బాబా జేసిన బొమ్మను
నే గుమ్మరించే కవితలన్నీ నెమ్మది నుండి నెమ్మది నెమ్మదిగా
గుమ్మపాలలాటి, పాలకోవలాటి పదాలన్ని పర్తినాధుని గుణగణాలను
వర్ణించే, వరించే, వచించే ప్రవచనాలే కావాలికాని అన్యం కారాదు.

**క్రమ సంఖ్య : 412 ధారావాహిక సంఖ్య : 9898**

Hబాబా బిరుదాంకితుడు కాడు బీజాంకురుడు
బాబా భాష్యకారుడు కాని భాషా ఆకారుడు కాడు
బాబా బేషజాలేవీ లేని ఏ విషబీజము కాని భాషేంద్రుడు బాబా భాషలనేకం
బాబా భాషలకు వక్రభాష్యం లేదు అవి ఆత్మ పరమాత్మల సక్రమ భాష్యమే.

**క్రమ సంఖ్య : 413 ధారావాహిక సంఖ్య : 9899**

శతమానంభవతు శతాయుష్ ప్రతిష్ఠతిగా ప్రత్యుత్పత్తిగా ప్రతి పద ఉత్పత్తితో
పద్యోత్పత్తిగాకున్న పాటల ఉత్పత్తిలో ఉత్ప్రేక్షాలంకారాలతో
పర్తిప్రభువుల పాటల పారవం సాగుతున్నవేళ శతలు శతశతలు వెతలన్నీ
అధిగమించి అధిగమించి అందు రమించిగాని విరమించని వర కరములు నావి.

**క్రమ సంఖ్య : 414 ధారావాహిక సంఖ్య : 9900**

సాయిమా "మా" మాత్రమేకాదు మమతల జామాతగా
మహిమల కూజితే గాని కూనకాదు కానరాని కుంజరమే పంజరము లేదు
అవని అంతా ఆయనదే, అంతర్గత ఆధ్యాత్మిక గని, ఆయన సరంజామా అంతా ప్రేమ
ఆయనో ప్రేమకాసారం దాన్ని సాకారంజేసుకొన్నవాడే సత్యసాయి.

**క్రమ సంఖ్య : 415 ధారావాహిక సంఖ్య : 9901**

Hవజ్రవైఢూర్యాలు, గోమేధికాలు సాయిసాహిత్య పలుకులు
రత్నాలరాశులు ఆ ఊసులు, ఊహలు అవి ఊహాతీతాలు
అవి పరువపు పనస ఓంకార వనమాలికల మూలికలు
అవి కందమూలములు కావు కమనీయ విందుల పసందుల పదాలు.





**క్రమ సంఖ్య : 416 ధారావాహిక సంఖ్య : 9902**

నేడు అందమైన అరుణ అంగారక గ్రహాన్ని వీక్షించ అనుగ్రహించమని
అందలి కీలక ప్రాంతాలు స్వచ్ఛంగా అగుపించులాగున కరుణించమని
ఈనాడు సాయంసంధ్య దాటగానే ఆ సందడి పెందలకడనే తిలకించి
పులకించి పోవాలని
గ్రహాలనాయకుడైన సాయిని ఆ సాయము చేయమని అభ్యర్థిస్తున్నా
ఆ గ్రహాల యుద్దంకు నేను సన్నద్దం కావాలని ఆ భూగోళానికి అత్యంత
సామీప్యంకు ఎన్నో వేలవత్సరాల తదుపరివచ్చే
ఆ అరుదైన అవకాశాన్ని జారవిడచుకోని ఆ జాడలను నీడలను వీడనని
వాడుకకాని ఈ వేడుకను విడువరాదని అందుకు నీ దయ
దయచేయమంటున్నా ఆ దయకోసం
ఎదురు చూస్తూచూస్తూ ఎదను పదునుకు తెచ్చుకొని పర్తిప్రభువును వేడ
నేడు సంసిద్ధుడనయ్యాను.

**క్రమ సంఖ్య : 417 ధారావాహిక సంఖ్య : 9903**

కష్టే ఫలే అన్నది ఆర్యోక్తి, కొందరు నష్టేఫలిగా కూడ మార్చగలవారున్నారు
నష్టపడ్డా తిరిగి శ్రమించి అది వ్యవసాయం కాని, వ్యాపారం కాని, విద్య కాని
ఏదైనాకాని తిరిగి పునరంకితమై లాభాల బాట నడిపించగలవారూ ఉన్నారు
అట్టివారిలో అగ్రగణ్యులు సత్యసాయివారు ప్రారంభంలో పాలుమాలినా కడకు
విజేతే ఔతుంటారు.

**క్రమ సంఖ్య : 418 ధారావాహిక సంఖ్య : 9904**

పుట్టపర్తి పుట్టినది రాయలసీమలో కాని నేడది రత్నాలసీమ కాదు రాళ్లసీమ
గుళ్లు, గోపురాలు, మూపురాలు, కాపురాలు, జవరాలు, పావురాలుతో పాటు
వరాలు కురిపించే రత్నాకరవంశజుడు సత్యసాయి సాయములతో
అయ్యేను నేడది వెనుకటి రత్నాలసీమ రాయలసీమ రాయలేలిన సీమ
విలువల ప్రాతిపదికన వెలలేని సీమగా రూపాంతరం పొందె సాయిబాబా పర్యవేక్షణలో
రాటుదేలెను రాయలసీమ రత్నాలసీమ యత్నాలేవీ లేకుండా స్వయంభవంగా సాయి
అభయంతో.

క్రమ సంఖ్య : 419 ధారావాహిక సంఖ్య : 9905

పులిహోర హోరెత్తిస్తోంది జిహ్వను పులకరింపజేస్తోంది
దద్ధరిల్లుతోంది దద్దోజన భోజనం ఆ దధి భోజనం
చక్కర్లు కొట్టిస్తోంది చక్రపొంగలి పొంగింప జేస్తోంది మంది మనసులను
ఇవన్ని వైష్ణవ చిత్రాన్నములు కాని పర్తిలో చిత్ర అన్నములుండవు
అట అన్నీ విచిత్ర మహిమలు, మమతలు, ప్రేమలు పరవళ్లు త్రొక్కుతాయి
అన్నిటికన్న ముఖ్యమైనది సాయి సాయములైన విద్య, వైద్యం, జలం జనాలకు
పంచటమే.

క్రమ సంఖ్య : 420 ధారావాహిక సంఖ్య : 9906

Hసాయిసాహిత్యం సాకుతున్నవాణ్ణి దాన్ని దాచినవాణ్ణి, దోచినవాణ్ణి
కాని దోషివాణ్ణి కాను, దోషం ఉన్నవాణ్ణి కాను, రోషం ఉన్నవాణ్ణి
సాయిసాహిత్యానికి ద్రోహం చేయనివాణ్ణి, ద్రోణివాణ్ణి
సాయిసాహిత్యంలో దొడ్డవాణ్ణి, దొరగుణం ఉన్నవాణ్ణి ద్రోణునియందు ఏకలవ్యుణ్ణి.

క్రమ సంఖ్య : 421 ధారావాహిక సంఖ్య : 9907

శ్రమించను అని విశ్రమించను విశ్వనీయతను సాయిసాహిత్యంతో సాధించాను
అది వినువీధికి ఎగసిన జ్వాలగా జాజ్వల్యంగా మారెను
అది కాదు విఫణివీధి అది వినూత్న వీధిగా
నవ్యసుధలకు మాతృకగా అందుకు ప్రతీకగా ప్రతీపదం రూపొందుతోంది.

క్రమ సంఖ్య : 422 ధారావాహిక సంఖ్య : 9908

ఔతున్నా చేరువ నిర్యుద్ధ సంధికి ఆ గ్రంధికి, ఆ పురంధ్రికి
అనగ ప్రప్రథమంలో నిర్ణయించుకొన్న ధ్యేయం పద్దెనిమిది భాగాలు
ఒక్కొక్క భాగానికి అయిదువందల ఏబదిఎనిమిదిగా అంటే
అర్ధవేయిన్నూటపదారుల పాటల పాఠవం సాయి పీఠంకు పీఠికగా సమకూర్చటం.





క్రమ సంఖ్య : 423 ధారావాహిక సంఖ్య : 9909

గీతాచార్యుని బోధనలువిన్న అర్జునుడు ఆర్యార్జునుడై
అందలి సారాన్ని గ్రహించి యుద్ధకార్యోన్ముఖునిగా మారెను
సాయిరాముడే కాదు సాయికృష్ణుడైనా సత్యసాయి బోధనలు
ఆకళింపుజేసుకొని అరగించుకొంటున్న నేనున్నూ పద్దెనిమిది అక్షౌహిణీల సేనలతో
తలపడి తలపండినవానిగ విజేయుడైన రీతిగా భీతి, పాపభీతి గలవానిగా
పద్దెనిమిది భాగాలుపూర్తిజేసి విజయునిగా విజేయుడను సాయికి విధేయుడను
కాబోతున్నా!

క్రమ సంఖ్య : 424 ధారావాహిక సంఖ్య : 9910

Hకలకాలం నా మదిలో కొలువైయుండేది, సత్యసాయి నివసించే గది
ఆ ఆ ఆకారం సాకారంగా సకాలంలో సాయిసాహిత్యానికి
మూలకారణంగా ముద్రితమై యుంటుంది
ఆపై అది అనేక అక్షయ అక్షరరూపాలుగా రూపాంతరం చెంది
సాయిసుధా మాధురి భాగాల్లో భాగస్వామ్యం బాబాగారి పరంగా పొంది
అందున ఆయనలో మమేకమై పోతుంటుంది.

క్రమ సంఖ్య : 425 ధారావాహిక సంఖ్య : 9911

Hసాయియన్న సాయిసాహిత్యమన్న నా కెనలేని వ్యామోహం
ఆ పదాలు ఆపదలన్ని అధిగమించి అవి నా మది హృదినుండి ప్రవహించే ప్రవాహం
అవి నను నిరంతరం నవతరంగా నడిపించే నిత్యనూతన ఆవాహం
సాయి భక్తులసందోహంకు సాయిసందేశం వారి సంతసంకు లేదెట్టి సందేహం.

క్రమ సంఖ్య : 426 ధారావాహిక సంఖ్య : 9912

బాబా సాహిత్యం బండరాయి అంతటి బరువైనది, ఘనమైనది, కదలించ వీలులేనిది
అయినా సాయిదయతో ఆ బండరాయిని సైతం భ్రమగా సంభ్రమగా పదాలనే
చిరుచిరు చినుకులుగా చల్లినా చల్లచల్లగా దానికి చలనం కలిగించవచ్చనే ఆశతో
నేను పదులు, వందలు, వేలు వేకువ నుండి వేకువ వరకూ పద నీటిచుక్కలతో
పెనుప్రవాహంగా దాన్నిమార్చి ఆ బాబా భాషా బండనుకూడ కదలించగలిగినందుకు
నేనెంతో ఆనందిస్తున్నా "కృషితో నాస్తి దుర్భిక్షం" ఆర్యోక్తికి ఆలంబనగా ఆచరించి
నిరూపించుకొన్నా.

**క్రమ సంఖ్య : 427 ధారావాహిక సంఖ్య : 9913**

ఎన్నడెన్నడో ఎటనెటనో ఎందెందునో ఎందరికో ఎదలలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను
సాయి ప్రత్యక్షమై వారి వారి మనోభీష్టాలను వాంఛితాలను మనసా! వాచా! నెరవేర్చే
నేర్పరిగా కూర్పరిగా
కూరిమిగా ఓరిమిగా ఓదార్పుతో మార్పు వారిలో కలిగించి కాగలకార్యాలు గంధర్వులే
జేసినటుల
సాయి వారికార్యాలు కార్యార్థిగా గాక పుణ్యార్థిగా పూర్తిజేసి వారలను తన సమక్షంకు
రప్పించుకోవటం సాయి ఆనవాయితి అదే ఆయన నిజాయితి.

క్రమ సంఖ్య : 428 ధారావాహిక సంఖ్య : 9914

Hముత్యంలాటి ముఖము ఆరాధనల ఆణిముత్యంలాటి ముఖము
ముముక్షంకు సూచిక ఆ సముఖము సుముఖము ఆ సాయిముఖము
ముఖమేకాదు సాయిముఖము ప్రముఖము అదికాదు సాముద్రికము
ముద్దులొలికే నాశిక నాకమునకు మధ్యనున్నది మిథ్యకానిది ఆ ముఖము.

**క్రమ సంఖ్య : 429 ధారావాహిక సంఖ్య : 9915**

ఎండమావులంటే ఎండిన మావులుకావు ఎడంగాఉన్న మావులు
భ్రమకు తావులు ఆ తావుల్లో తావిలు ఉండవు కరచరణాలు ముడుచుకొన్న
తాబేలు డిప్పకు సమానం తాబేదారుల దారుల్లాటివవి
సాయి ఆలాటి మరీచిక కాదు అది నవవీచిక మమతల వీచికకాని ప్రేమపాచిక
కాదు అదిన్నీ ప్రేమవీచికే.

**క్రమ సంఖ్య : 430 ధారావాహిక సంఖ్య : 9916**

Hతేజ వార్తలు కావవి అవి తాజావార్తలు రోజావార్తలు
తేజోవార్తలు మాజీవార్తలు కావు మారాజు వార్తలు
తేజా వార్తలు కార్తికార్తికి కర్తవ్యంచూపే వార్తలు ఆ వార్తలు కింకర్తవ్యం వార్తలు కావు
తేజావార్తలు తాజా వార్తలైనటుల సత్యసాయి సాయములు, తాజా
సాయములసామ్రాట్ సాయి.





**క్రమ సంఖ్య : 431 ధారావాహిక సంఖ్య : 9917**

వృద్ధుడనయ్యాను ఇంకను వృద్ధత్వం వృద్ధిపొందుతూనే ఉంది
వృద్ధాప్యంలోవచ్చే శారీరక ఇబ్బందులుండనే ఉన్నవి కుడిచేయి ఒకింత పక్షవాతంలాటిది
వచ్చేయున్నది
అయినా వ్రాయుటకు సహకరిస్తూనేఉంది, సహధర్మచారిణి సహిస్తూనే ఉంది, కలం
కదిలించుటకు కొదువలేదు
గృహలక్ష్మి గృహం ఏ ఇబ్బందులు పొరపొచ్చాలు లేకుండా నుడుపుకొస్తోంది
వ్యాపారం నడుపుటకు కొడుకులు కలసివచ్చారు వారు దాన్ని ఎన్నోవిధాల
అభివృద్ధిజేస్తూనే ఉన్నారు ధర్మపంథాన
ఇక నామనస్సు దృఢంగా ఆలోచనలు అమృతంగా అభిలషణీయంగా సాగుతూనేఉన్నవి
మరి సాయినిగూర్చి వ్రాయ సంకల్పించిన పద్దెనిమిదిభాగాలు అనగ పదివేల పైచిలుకు
పాటల్లో
తొంబదిఒక్కశాతం పూర్తియైనది మరి తొమ్మిదిశాతం సాయియే పూర్తిచేయించు
కొంటారు సందేహంలేదు తథాస్తు.

**క్రమ సంఖ్య : 432 ధారావాహిక సంఖ్య : 9918**

Hఏడు చేపలకథ కాదు నాది ఏడుచూపుల కథ ఏడుపులేని కథ ఇది కథకాని కథ
ఏడు కొరమేనుల కథకాదు ఏడు కొమరుల కథ ఈ నా కథ కంచికి వెళ్లని కథ
ఏడు ఏడులు కష్టపడి నష్టపడకుండా నడిపినకథ కాని నడమంత్రపు కథకాదు
ఆ సాయికథ
ఏడు ఏడులు నలుబదితొమ్మిది మరో ఏడున్నర ఏడుల తరువాత ఏరువాక సాగించిన
సాయిసాహిత్యంగా ముగించినదా కథ.

**క్రమ సంఖ్య : 433 ధారావాహిక సంఖ్య : 9919**

వేదాలు వేయికాదు అవి నాలుగు, అభివాదాలు అరువదికాదు ఆరు
సాయికి నా అభిరుచి అభివాదం ఒక్కటే అది సాహిత్యాభివాదం అందునలేదే
సంవాదం
సాయికి కలవు మూడు అధికార అభిమాన అభివాదాలు అవి ప్రేమ, మమత,
మహిమాభివాదాలు
మరి నా అభివాదాలు ఒకటి నుండి నేటికి వేయిన్నొకటి అభివాదాలుగా ఆదరణ
పొందాయి సాయిసమక్షంలో.

**క్రమ సంఖ్య : 434 ధారావాహిక సంఖ్య : 9920**

H సాయి తలపులతో తలబడతాను తలుపులు మూసిఉన్న వేసిఉన్న వేచిచూడను
సాయి తలంపులే నాకు తలంబ్రాలుగా చేవ్రాలుగా వీలుగా వాలుగా వీలునామాగా
సాయి తలపుల వలపులు ఆ పిలుపులు పిలువనక్కరలేకుండానే వచ్చి వ్రాలతాయి
సాయి తలపులు తలవని తలంపుగా ఇంపుగా సొంపుగా వంపిన జలప్రవాహంగా
నాలో ఆవాహనమై ఆతిథ్యమిస్తూనే ఉంటాయి.

**క్రమ సంఖ్య : 435 ధారావాహిక సంఖ్య : 9921**

హిందూ సంస్కృతికి సంకటము లేదు కాటకము లేదు అది రాదు
అది సంకుచితం కాదు దానికి పెంకితనము లేదు, మంకుతనమూ లేదు,
మంకీతనమూ లేదు
భారత పాకిస్తాన్‌లది వాస్తవంగా వాస్తవాధీనరేఖ కాదు వాస్తవ ఆక్రమణరేఖ
అదిదాటి ముందుకుపోకున్న ముందుముందు ఇబ్బందులెక్కువ కావటం ఖాయం
అందుకే భగవాన్ సత్యసాయిలాటి వారిని కోరి రెండు మూడు దేశాధినేతలతో
నేరుగా తీరుగా చర్చించి వారిని ఒప్పించే ప్రక్రియకు చుట్టమంటున్నా శ్రీకారం.

**క్రమ సంఖ్య : 436 ధారావాహిక సంఖ్య : 9922**

ప్రథమంగా మనం అమ్మానాన్నలకు అబ్బాయిగాను
మరొక అమ్మానాన్నలకు అమ్మాయిగాను పుడతాం
ఆపై ఆలుమగలమౌతాం అపుడు మనంకూడ అమ్మానాన్నలమౌతాం
తదుపరి తాత అమ్మమ్మలమూ కావచ్చు కాని
కావలసినది కాకమానదు రాకమానదు అందుకే సృష్టి పునః పునః
పునరావృత్తం అవుతూ సత్యసాయి, రాముడులాటి దేవుళ్ల వస్తూనే ఉంటారు.

**క్రమ సంఖ్య : 437 ధారావాహిక సంఖ్య : 9923**

H నా కల కరిగిపోలేదు, మరిగిపోలేదు, మురిగిపోలేదు
నా కల మిాదుమిక్కిలి పెరిగిపోయింది అది పరుగుపెడుతూనే ఉంది
నా కలను నా కలము ఏ కలకలము లేకుండా కాంచనం జేసింది
నా కల అది సాయికల, స్థానికకల, స్థాపకకల, కమనీయకల,
ఆ కల కలకాలం ఆలా సాగుగాక.





**క్రమ సంఖ్య : 438 ధారావాహిక సంఖ్య : 9924**

H ఏటాకీయైనా టూకీగా ఉండాలికాని హాకీ ఆటలా హార్డ్‌గా ఉండరాదు
ఏటాకీయైనా హార్టు టు హార్టు ఆ హార్టులో పార్ట్‌గా పరవసించాలి
ఏటాకీయైనా ట్రాక్ రికార్డుతో ఆ ట్రాక్‌ను ఎట్రాక్ట్‌చేయాలి
ఏటాకీకైనా టాక్‌తో ఎటాక్‌చేసి దాని పేరుప్రతిష్ఠలు పెంచాలి.

**క్రమ సంఖ్య : 439 ధారావాహిక సంఖ్య : 9925**

జయం సాయిది పరాజయం నాది జయాపజయాలు దైవాదీనాలంటారు కదా!
సాయి దైవంగాన జయం వారిది, నేను సాదాసీదా మనిషినిగాన పరాజయం నాది
రెండున్నర వేలదినాలు, అరువదివేల గంటలు, ముప్పదారు లక్షల క్షణాలుగా
మప్పిన అందరు ఒప్పిన ఇన్నివిధాల ఇన్ని శ్వాసనిశ్వాసాల విశ్వాసంతో విలసిల్లినది
ఈ సాయికావ్యం
ఇంతకాలం సలిపిన నా తపస్సుకు సాయి సాక్షాత్కారమే తరువాయి అది తరువాయి
భాగంగా తడబడరాదని
సాయిని మనసా! వాచా! వాంఛిస్తూ ఈ వాఙ్మయకావ్యాన్ని నేను వానప్రస్థానానికి
చేరిపోకముందే నీ సాక్షాత్కారాన్ని అందించముంటున్నా సాయీశా!

**క్రమ సంఖ్య : 440 ధారావాహిక సంఖ్య : 9926**

కష్టాలు, నష్టాలు, ఇష్టాలు అభీష్టాలు, అయిష్టాలు
ఇన్నిట మధ్య సాగినదీ సాయిసుధా మాధురి
ఇందు కష్టనష్టాలు, అభీష్టఅయిష్టాల మధ్య
ఇంధనంలాటి ఇష్టం వీటన్నిటిని త్రోసిరాజని
ఈ అన్నిటితోడు సాయీ ఆశీర్వాదమే అసలు బలంగా
ఈ బాబాగ్రంథం సాగిపోయింది ఇంకనూ సాగుతూనే ఉంది.

**క్రమ సంఖ్య : 441 ధారావాహిక సంఖ్య : 9927**

H నేడు సాయిసాహిత్య తరువు బరితెగించి మరీ విరబూసింది
నేడు ఈ తరువుకు ఏడేళ్లవయస్సు, యశస్సు వచ్చింది
నేటినుండి గాకున్నా రేపటినుండి పూచిన ఈ తరువు ఫలాలనీయబోతున్నది
నేడు ఈ ఫల రసాస్వాదంతో ఫలితంపూచిన తరువే అయ్యింది.

క్రమ సంఖ్య : 442 ధారావాహిక సంఖ్య : 9928

ప్రభుత్వాలు, పురపాలకసంఘాలు తమ తమ పట్టణాలను రాష్ట్రాలను
నందనవనాలుగా చేస్తామంటూ హామీలు గుప్పింస్తుంటారు
నందనవనాల మాటెట్లున్న పందులవనాలు చేయకున్న అదే పదివేలు
ఆలానే కొందరు స్వాములు బాబాలు తాము భక్తులకు ఏవేవో చేస్తామంటూ
హామీలు ఇస్తూ అవి చేయకపోవటం మాటట్లుంచి మాటలతో కాలక్షేపంజేస్తుంటారు
కాని సత్యసాయి బాబా ఏ హామీలు ఈయకనే భక్తులకు ప్రజలకు ఎన్నోవిధాల
మంచిపనులు జేస్తుంటారు.

క్రమ సంఖ్య : 443 ధారావాహిక సంఖ్య : 9929

Hవివాదం, నిర్వివాదం, గర్వవివాదం సర్వవివాదాలకు మూలం
వివాదరహితులు అందరికి ఔతారు హితులు, స్నేహితులు మరో మెట్టుఎక్కితే
పురోహితులు
వివాదం కారాదదో నినాదం దానికి అందరూ చెయ్యాలి అభివాదం
వివాదమన్న ఎట్లుండునో తెలీని వ్యక్తి మన దేశంలో సత్యసాయి బాబా ఒక్కరే.

క్రమ సంఖ్య : 444 ధారావాహిక సంఖ్య : 9930

Hనా మృతి నాకు సాయికృతి ఓ స్మృతిగా మిగిలిపోవాలన్నదే నా ఆశయం
నా మృతి అపుడుఔతుంది అమృతి ఆ మృతి ఏ కృతికి సాటిలేనివిధంగా స్వీకృతిగా
సాయి స్వీకరిస్తారని ఆశిస్తాను
నా మృతి నామమాత్రపు మృతి కారాదని ఆ మృతి ఓ ప్రత్యేక మృతిగా అది
సాయిసాహిత్యానికి ఓ ప్రత్యేక కృతిగా
నా మృతి తర్వాతకూడ నే జీవించినవాడనౌతానని మీ అందరికి మనవి జేసుకొంటున్నా.

క్రమ సంఖ్య : 445 ధారావాహిక సంఖ్య : 9931

Hఅవి అవినాభావపు సాయినిగూర్చి నే లిఖించేవి యవ్వనగీతికలు కావు ఎవ్వరూ
లిఖించలేని గీతికలు
అవి ఆయన గుణగణాల వెలుగుల దీపికలు మరియు జ్ఞాపికలు
అవి గీతగోవింద గీతికలు నీలిచంద్రికా చంద్రికలు ఇనుని ఇంద్రికలు
అవి సాటిలేని సాయిసాహిత్యపు పునాదులకు బలమైన భాషా బాబారూపు ఇటుకలు.





క్రమ సంఖ్య : 446 ధారావాహిక సంఖ్య : 9932

సాయిసాహిత్యం సానబట్టిన వజ్రంలా అందలి పదాలు వజ్రపుతునకల్లా
మెరుస్తున్నాయని సంకేతాలు సాంకేతికంగాజూచినా కనిపిస్తూనేఉన్నాయి కాని
సంతకాలు కాలేదు సొంతం సాకేతరామరూప సాయిరామ విరచిత ఈ కావ్యం
సొంతగడ్డపై గడ్డు పరిస్థితులుదాటి దొడ్డ ప్రభావంతో ఆసేతు హిమాచలం చలించి
ప్రజ్వలింపబడి పోబోతున్నాయి.

క్రమ సంఖ్య : 447 ధారావాహిక సంఖ్య : 9933

నా కవితావేశం కాదిది నాకు నవతావేశం ఇది సమతావేశం పురాతన సన్నుతి ఆవేశం
ఇది నాలో నడుస్తున్న సనాతనావేశమే కాని సన్నబడ్డ ఆవేశం కాదు
నా ఆవేశం ఆశయాల ప్రాతిపదికగా పర్తినాధునికి ప్రీతిగా రచిస్తున్న ఆవేశం
ఇది ఆవేశకావేశాల ఆవేశం కాదు, అభినయ ఆవేశం కాదు ఇది ఆత్మనుండి ఉద్భవించే
అసలు ఆవేశం.

క్రమ సంఖ్య : 448 ధారావాహిక సంఖ్య : 9934

ఏతమేసి తోడినా ఏరు ఎండదన్నట్టు ఉన్నదున్నట్టు చెప్పాడోకవి
ఎదలోని పద ప్రవాహం ఎన్నిపాటలు వ్రాసినా తరగదు
మీదుమిక్కిలి పెరుగుతూనే ఉంటుందాప్రవాహం పర్తిప్రభువుపై పదివేల పాటలు
వ్రాసినా ఇంకా ఊరుతూనే ఉంది ఆ ఊట, అందుకు నిదర్శనం ఈ పద ప్రదర్శనం.

క్రమ సంఖ్య : 449 ధారావాహిక సంఖ్య : 9935

సమీక్షలకన్న ప్రతీక్షల కన్న ప్రతీక్షణం పద పేరుపులో
ప్రక్షాళన పరీక్షానాళికలోవేసి శుద్ధిజేసి పర్తినాధుని నాదం వినిపించుటలో
ప్రతీక్షించవద్దని ప్రతీక్షణం నాకై నేను నెమరువేసుకొని ఆలానే
సాయిసాహిత్యాన్ని సాగిస్తూ సాధిస్తున్నా నా నిర్దిష్ట లక్ష్యం లక్షణంగా.

క్రమ సంఖ్య : 450 ధారావాహిక సంఖ్య : 9936

Hఅది లలిత లలిత లాలిత్యం నా సాయిసాహిత్యం
అణిమాది సిద్ధుల శుద్ధుడైన సత్యసాయి ఆణిముత్యం ఇది అగణిత సత్యం
అట్టి సాయిచరితను చరితార్థంగా లిఖిస్తున్నా అనునిత్యం
అది దేనికి తీసిపోని తీపిపదాలతో అయినది దానికదే సాపత్యం.

క్రమ సంఖ్య : 451 ధారావాహిక సంఖ్య : 9937

విదురనీతులు వల్లిస్తే నిదురవస్తుంది విదుషీమణులకైనా, సాహిత్యాభిలాష లేనివారికి
సాయిసాహిత్యమైన చప్పన అది చప్పున రుచించదు, ఎద్దుకు అటుకుల రుచి తెలియనటుల
పొదగని గుడ్డు పిల్లకానటుల, పిల్లకాకికేం తెలుసు ఉండేలుదెబ్బ అన్నట్టు
అట్టి వారికి సాయిసాహిత్యం వినిపించటం నాదేతప్పు.

క్రమ సంఖ్య : 452 ధారావాహిక సంఖ్య : 9938

పచ్చికను మచ్చిక జేసుకోవచ్చుకాని పచ్చిఅబద్ధాలకోరు మచ్చిక కాడెన్నటికి
మచ్చిక అయ్యాడంటే అదో వింత మచ్చుతునక మాత్రం అట్టివాడు
పిచ్చుకే అయినా బ్రహ్మాస్త్రం ప్రయోగించవలసినదే
పిచ్చివాణ్ణిగా చేస్తాడు మనలను పచ్చి పచ్చి అబద్ధాలాడుతూ
పచ్చదనం, పచ్చని జీవితాలుపంచే పర్తినాధులకే దక్కుతుందా కీర్తి
పచ్చపచ్చని సాయములు జేసి పర్తిప్రభువులు సాయములకే పచ్చదనం తీసుకొచ్చారు.

క్రమ సంఖ్య : 453 ధారావాహిక సంఖ్య : 9939

Hకాంచుము కనులారా! కాంచన నా కవితలు కనులారా!
కాంచకున్న ఎంచకున్న వాటిని ఇంచుకకూడ కరడుకట్టును మీ కనులు
కాంచుటలో జాగుజేస్తే కన్నులు కాయలుకాయును ఆపై ఆపన్నులౌతారు
కాంచుట ప్రత్యక్షం పర్తినాధుని వీలుపడదుగాన నా కలము ద్వారా వీక్షించవచ్చు
ప్రతీక్షించకుడు ప్రతిక్షణం విలువైనదే.





క్రమ సంఖ్య : 454 ధారావాహిక సంఖ్య : 9940

Hఅడవిలో సింహాన్ని సంహరిస్తే అది మగతనమనిపించుకొంటుంది
అడ్డదారిలో బోనులోని సింహాన్ని సంహరిస్తే అది ఆడతనము అవుతుంది
అలానే భగవాన్ సత్యసాయిని పొగడేవారైనా, తెగడేవారైనా తేరగా చేయరాదు
అని, తెగడేవారైతే తగిన నిరూపణలతో చేయవచ్చు ఎదురుపడి కాని పరోక్షంలో కాదు
అది పొగడేవారి విషయంలో వర్తించికపోయినా ఎవరికైనా అది వర్తించే సూత్రమే.

క్రమ సంఖ్య : 455 ధారావాహిక సంఖ్య : 9941

Hఆదిత్యునిపై ఆధిపత్యం చూపగలనని ఎవరైనా అన్న అది వారి ఆత్మస్థైర్యాన్ని,
ఆత్మాభిమానాన్ని, ఆత్మవంచనజేసుకొని చెప్పవలసినమాటే గాని అన్యం కాదు
ఆలా కాదన్నవారి వాదన మాడిపోవలసినదే ఓడిపోవలసినదే నడయాడిపోయి నవ్వులపాలు కావలసినదే
ఆలాటివారు సత్యసాయి బాబాను సైతం హేళన చేయవచ్చు ఏ ప్రక్షాళన
వారికైవారు జేసుకోకుండానే ఎండగడతారు పరులనైనా పరమాత్మనైనా.

క్రమ సంఖ్య : 456 ధారావాహిక సంఖ్య : 9942

Hశరపరంపరగా పదాలుగుప్పించే పద విలుకాణ్ణి పదముల విలువలు తెలిసినవాణ్ణి
శరాఘాతమైనా తట్టుకొంటాగాని శరపరంపరల పద ఘాతమైతేమాత్రం తిట్టుకొంటాను
శరద్రాత్రులైనా అమావాస్య రాత్రులైనా రాతలు పర్తిప్రభుగూర్చి కవితలు ఆపను
శరమైనా వరమైనా ఒరులతో నాకు పనిలేదు నా దేవదేవుడైన భగవాన్ సత్యసాయియే నాకు నిజవరం ఇది నిజం.

క్రమ సంఖ్య : 457 ధారావాహిక సంఖ్య : 9943

వనమైనా, యవ్వనమైనా ఎవ్వరం తప్పించుకోలేం అవి కరిగిపోవలసినదే కాలంలో కలిసి పోవలసినదే
రామ, సాయిరాములు ఆలాగాక కలకాలం ఉండేవారు వేరెవ్వరున్నా లేకున్నా ఉర్విపై వారుమాత్రం ఉండేవారే
శరీరం అశరీరవాణి రూపంగా కావచ్చు వారు శాశ్వతులు మనం అశాశ్వతులం
వారివారి వాణి గీర్వాణికి పొరాణిరూపంలో పరవశంగా పరుగులుపెడుతూ
ఆర్యావర్తమంతా అలరారుతూనే ఉంటుంది అనవరతం.

క్రమ సంఖ్య : 458 ధారావాహిక సంఖ్య : 9944

Hసాయి సాహిత్యాన్ని గతించిన దానిగాగాక స్వాగతించినదానిగానే ఎంచుతున్నాం సతతం
సాయిసాహిత్యానికి సాయితో సాన్నిహిత్యమే స్వావలంబనగా సాగుతోంది ఇది సత్యం
సాయిసాహిత్యానికి వారిచేయూత ఆశీర్వాదమే ఆయుస్సు నాకదే యశస్సు అన్నీ ఉషస్సులు
సాయిసాహిత్య ప్రక్రియలోనే పండినా ఎండినా దానిలో రాదు ఏ నైరాశ్యం ఇది నాకు ఆవశ్యం.

క్రమ సంఖ్య : 459 ధారావాహిక సంఖ్య : 9945

సాయిసాహిత్యంలోని నా కవితలు అన్నీ అద్వితీయాలని అనను
ద్వితీయాలు, అద్వితీయాలు ఉండవచ్చుకాని అద్వాన్నాలు మాత్రం ఉండవనుకొంటా
ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణులా విభజించుకొన్నా అవి సమశాతంగా ప్రశాంతంగా ఉండవచ్చు
ప్రశాంతినిలయ ప్రాంగణానికి ప్రాణం అననుగాని ప్రణవం అన్న తప్పు కాదనుకొంటాను.

క్రమ సంఖ్య : 460 ధారావాహిక సంఖ్య : 9946

కళ కళకోసమేకాని కాదు కాసుల రాశులకోసం అన్నది ఆనాటి తరం
కళ కళకోసము కాదు కాసులకోసమే అంటున్నది నేటి యువతరం
సాయిసాహిత్యం సాయికోసమే కాని సర్వుల సానుకూలత కోసం కాదు
కళ కళాహీనమైనా బాగు కాని కాసులహీనమైతే రాణించదన్నది నేటి ఉవాచ
సాయిసాహిత్యం సాయితోపాటు నాకు ఆత్మతృప్తినిచ్చే విలువైన ఔషధం
సాయిసాహిత్య సుధా మాధురిని అమితంగా ఆస్వాదించేది ఆశీర్వదించేది భగవాన్ సత్యసాయియే.

క్రమ సంఖ్య : 461 ధారావాహిక సంఖ్య : 9947

సాయి వాత్సల్యానికి వానప్రస్థంలేదు వత్సరాల పర్యంతం అది నిత్యయవ్వనంతో
తొణికిసలాడే వాత్సల్యానికి ప్రతిరూపం సాయివాత్సల్యంకు వాడటము లేదు
వాయనము అదికాదు వాయువేగమంత వేగంవీచే వాత్సల్యం సాయిది
వాత్సల్యంకు వాస్తవంగా వాస్తవాధీన రేఖ సాయి సమక్షంలో గిరిగీసుకొని ఉంటుంది సర్వకాలాల్లోను.





క్రమ సంఖ్య : 462 ధారావాహిక సంఖ్య : 9948

Hతాగలేదు కల్లు, వాగలేదు చొల్లు, ఆగలేదు ఇల్లు, రాగముతీయలేదు ఒళ్లు
సాగలేదు సాయిసాహిత్యపు ఆరళ్లు, త్రొక్కుతూనే ఉంది అది పరవళ్లు
కన్నీళ్లు కారడవికి వెళ్లినా ఆగవు అవి తిరుగుతూనే ఉంటవి సుళ్లు
భోగభాగ్యాలు బాబా ఈయకున్నా ఆధ్యాత్మికభాగ్యాన్ని అందించిన చాలు ఇక చాన్నాళ్లు.

క్రమ సంఖ్య : 463 ధారావాహిక సంఖ్య : 9949

Hసాయివాణిని నా వాణిగా జేసుకొని ఆకాశవాణిగా ఉచ్చరించగోరుతున్నా
సాయివాణి సాయములు వాణియై, వాణిజ్యము కాని వాణియై
సాయివాణి వాంఙ్మయ వాణియై, వాగ్గేయకార అమరవాణియై
సాయివాణి సాహిత్యసంగీతాల వాణియై, సారస్వతకారిణియై సాగువాణి సాయివాణి.

క్రమ సంఖ్య : 464 ధారావాహిక సంఖ్య : 9950

Hసాయికథ అది సాగుతున్నకథ కదులుతున్న కమ్మనికథ
అమ్మను మరిపించే కథ, అమ్ముగా దూసుకుపోయే కథ
సాయికథల కథనం ఆ కవనం కాంచన పవనం కాంచగలది ఆ కథ
వ్యధలను వేరుజేసే తల్లివేరులాటి కథ, కథలకే సుధ సాయికథ.

క్రమ సంఖ్య : 465 ధారావాహిక సంఖ్య : 9951

Hవిషమిచ్చి వినోదించరాదు వినిమయం వివరంగా విషయంచెప్పి వినోదించు
విషమ విషయాలుచెప్పి వినోదించబూనటం వివేకంకాదు విక్రయమూ కాదు
విషయపరిజ్ఞానం లేనివారే విషంలాటి విషయాలువిప్పి వినోదిస్తుంటారుగాని వారికి మిగిలేది పిప్పి
విషయగ్రాహ్యం అనూహ్యంగా ఉన్న సత్యసాయినిగూర్చి చెప్పేవేళ విషయాన్ని ఒకటికి రెండుసార్లు తెలుసుకొని మరీచెప్పు.

**క్రమ సంఖ్య : 466 ధారావాహిక సంఖ్య : 9952**

ప్రకృతి ప్రసాదించిన ప్రపంచాన్ని ఇది నా ఇల్లు, నా ఊరు, నా దేశం అని పంచేసుకొని
పెంచేసుకొంటున్నాడు స్వార్థం
కాని ఆకాశాన్ని పంచుకోలేడు కదా? నా కులం, నా మతం అంటూ, నాయకులం
అనుకొంటూ విర్రవీగుతుంటారు
విషయం పూర్తిగా అవగాహన అయిన తరువాత నేనీ సమాజంలో ఓ భాగంమాత్రమేనని
తెలుసుకొంటాడు
భగవాన్ సత్యసాయికి మతం, కులం లేదు మనం ఏకాకులంకాము సంఘజీవులం
భగవంతునికి బానిసలం అని బోధిస్తారు
దేవుళ్ల పేరులు వేరైనా వారు ఒక్కరే భగవత్ సాక్షాత్కారంకోసం పరితపిస్తాడుకాని
అల్లా, క్రీస్తు, కృష్ణుడని వ్యత్యాసాలు చూపడు పరోపకారంతోపాటు పరిస్థితుల
ప్రభావానికి పరితపిస్తాడు కాని
తక్కినవన్నీ తక్కువని గ్రహించి ఆ తుక్కును తగులబెడతాడు కాని తుక్కుకు
తగులుకోడు
నాచుమొక్కలు నదీప్రవాహంలో పెరగవు చిన్న చిన్న గుంటలు చెరువుల్లోను
మురుగు గుంటల్లో మాత్రం మొలుస్తాయి అన్నదే ఉదాహరణ.

**క్రమ సంఖ్య : 467 ధారావాహిక సంఖ్య : 9953**

త్రోవను నడువ త్వరపడండి ఏమా త్రోవ ఎక్కడికిపోతుందా త్రోవ?
త్వరపడమంటున్నావు తెలుపువయా తెరువరి, తెలుపుదు నుండవయా! ఆ త్రోవ
పుట్టపర్తిపోవు త్రోవ పరీవాహక చిత్రావతీ నదీ ప్రవాహపు ప్రశాంతినిలయానికి
పోవు త్రోవ
త్రోవ త్రోవ ఆ త్రోవ తోమాలసేవకన్న మిన్నయైన త్రోవ
త్రోవ నను బ్రోచే, కాచే పూచీగల త్రోవ పున్నమిత్రోవ పుణ్యపుత్రోవ
త్రోవలకెల్ల పూలత్రోవ బాబా త్రోవ, బాగైనత్రోవ, భేషైనత్రోవ
త్రోవనే పోవుము పారిపోవుము అది ఏ భేషజంలేని అది అక్కరలేని త్రోవ
త్రోవలలో ముముక్షం తొణికిసలాడే త్రోవ అదే సాయి సమక్షానికిపోవు త్రోవ.





**క్రమ సంఖ్య : 468 ధారావాహిక సంఖ్య : 9954**

సందరడగానే సందడి సన్నగిల్లి పోతుంది పుట్టపర్తి పల్లెలో ఆ రేపల్లెలో అది రేయి
పల్లెకాదు రాయిపల్లెకాదు
ప్రాతఃకాలం కాగానే పర్తిలో పునఃసందడి ప్రారంభమౌతుంది
బాబా దర్శనంకోసం బారులుతీరుతారు బాబాభక్తులు
సందడి సాయితోగాని సందడి పోవటంతోకాదు అందరికి అందుబాటు సాయి సందడే.

**క్రమ సంఖ్య : 469 ధారావాహిక సంఖ్య : 9955**

అర్ధరాత్రి అపరాత్రి అనిలేదు సాయిసాహిత్యం చిందించటానికి
ఏ రాత్రి కాదు నాకు వ్యర్థ రాత్రి పద పదార్థాలను పచనంజేసే రాత్రి
ప్రతిరాత్రి పదరాత్రి అది నాకు పావనరాత్రి ప్రత్యేకతల సాయిరాత్రి
కాని కాదది సామాన్యరాత్రి, అది నాకు సాధురాత్రి పద జాగరణల శివరాత్రి.

**క్రమ సంఖ్య : 470 ధారావాహిక సంఖ్య : 9956**

రాకెట్టు, బ్రాకెట్టు, జాకెట్టు, క్యాసెట్టు, తెలుగుతిట్టు, పెసరట్టు, ప్రతితిట్టు
ఓంద్రపెట్టు పడికట్టు పడవకట్టు కావు పావనతిట్టు
సాయితిట్టు పసిడితిట్టు ఇది బిగపట్టు శిగపట్టుగా పట్టు పట్టవద్దు
అయనను తిట్టుతోకాదు ఆ కట్టు, ఏ కట్టు కట్టడిచేయదు ముట్టడి చేయదు
జేకొట్టు జేబుకొట్టు లేక చీకొట్టు ఏ కొట్టుకొట్టినా ముట్టినా ఆయన
మన వశమయ్యే తిట్టు రహస్యం రట్టుజేస్తా అది ప్రేమతిట్టు అదే ఆయన్ను చేపట్టు.

**క్రమ సంఖ్య : 471 ధారావాహిక సంఖ్య : 9957**

మానవుల వారసత్వం వానరత్వమంటారు
కాని నా వారసత్వం సత్యసాయీత్వం అంటాను
అదే సాయిసాహిత్య కవిత్వమంటాను అని వింటాను మరే తత్వమైనా నాకు నచ్చదు
నాకు నచ్చేది, నే మెచ్చేది నా మనసు విచ్చేది, వినేది సాయిరామతారక మంత్రం.

క్రమ సంఖ్య : 472 ధారావాహిక సంఖ్య : 9958

Hకాడు సత్యసాయి ఆరడుగులవాడు ఆరడులు లేనివాడు
ఐదడుగులవాడు అందరికి అయినవాడు, వాడు లేనివాడు కాడు
వాడులేని తావు లేదు, వాడు లేకివాడు కాకివాడు కాడు, ఏకాకివాడు కాడు
నాకు నాలుగుమూలల ఉన్నవాడు వాడు సాయిదేవుడు నేడు.

క్రమ సంఖ్య : 473 ధారావాహిక సంఖ్య : 9959

Hసుదతికి సీమంతం ఏ పంతం లేని సుందర వసంతం
సురుచిర సుమధుర సుందర గేయరచనే నాకు వసంతం
సుజనులకు సాయములు చేయుటే సాయికి వసంతం
సుమధుర భావాలతో బాబాను కవితల్లో బంధించుటే నాకు అసలు వసంతం.

క్రమ సంఖ్య : 474 ధారావాహిక సంఖ్య : 9960

Hపర్తి పుట్టపర్తి సత్యసాయి పుట్టిన పుణ్యశాల
పర్తి పుట్టపర్తి ముముక్షం ముద్రించే టంకశాల
పర్తి పుట్టపర్తి ఆధ్యాత్మికం వండి వడ్డించే వంటశాల
పర్తి పుట్టపర్తి సాయములు చేసేటి సాయిరాముని పర్ణశాల
పర్తి పుట్టపర్తి పదములు, పురుషార్థ పాటలునేర్పే పాఠశాల
పర్తి పుట్టపర్తి పాల గుణములు పితికే గోశాల
పర్తి పుట్టపర్తి ప్రేమలుపెంచి పోషించే హృదయశాల
పర్తి పుట్టపర్తి విశ్వంలోని బాబా భక్తులుండే నిలయశాల.

క్రమ సంఖ్య : 475 ధారావాహిక సంఖ్య : 9961

Hఅలనాడు ధృతరాష్ట్రుడు పుట్టంధుడు నేడున్నారెందరో పుట్టంధులు
అలనాడు గాంధారి పట్టపురాణి కలరు నేడెందరో పట్టపురాణులు శ్రేణులు
అలనాడు ధర్మరాజొక్కడు, నేడు ఆధర్మరాజులెందరో ఉన్నారు
అలనాడు ఇంతి కుంతి ఒక్కతే, నేడు కుటిలపు కుంతిలెందరో
అలనాడు దానకర్ణుడొక్కడే, అందరూ దానవ కర్ణులే కుంభకర్ణులే నేడు
అలనాడు అర్జునుడొక్కడే నేడు కలరు ఎందరోదుర్జనులు
అలనాడు అయోధ్యారాముడొక్కడే, నేడు కలడు కలడు కలండనెడి
సాయిరాముడున్నాడు
అలనాడు రాక్షసులున్నారు, నేడున్నారు ఎందరో ఆధునిక రాక్షసులు.





క్రమ సంఖ్య : 476 ధారావాహిక సంఖ్య : 9962

ఎవరైనా ధ్యానం జేసుకొనువేళ తెలియక దాన్ని అనుకోవచ్చు
పిలిచినవేళ పలుకకున్న అది పరధ్యానమని పొరపాటుపడతాడు
జొన్నవిత్తులను విన్నవిత్తులుగా కసాయి కత్తులుగ చూస్తారు కొందరు
మరికొందరు అన్నమును వరివిత్తులని విపత్తుల అర్థంకూడ చెప్పగలరు
ఆలానే సాయిచేయు సాయములను సైతం వేరువేరు అర్థాలు చెప్పి
భక్తులను బాబాను వేరుజేసే కార్యానికి శ్రీకారంచుట్టే కార్యకర్తలుంటారు.

క్రమ సంఖ్య : 477 ధారావాహిక సంఖ్య : 9963

Hకాము మేము మా మమ ముముక్షంకోరని అనాధలం కాని అనూరాధలం
అనుకోని బాధలం
కాముడు కాడు వీడు, వీడు వాడుకాడు, వాడు నేడు ఈడులేని జోడు గోడు లేనివాడు
కాముఖము ప్రముఖమేయైనా నాడు నేడు జోడుగుర్రాలపై స్వారీగా
వ్యాపార వ్యాస కవితల్లోను చేస్తున్నవాణ్ణి
కాము కానేకాము సాయికి ధీటు ఏ కోణంనుండి తిలకించిన నేనో నల్లని తిలగింజను,
సాయి జనరంజని.

క్రమ సంఖ్య : 478 ధారావాహిక సంఖ్య : 9964

Hచిత్రమైనది మనసు విచిత్రమైనవి వివిధ విషయాల మనుష్యుల మనస్తత్వం
చిత్రావతి తీరదేవుడు సుదూర దేవుడు కాడు, సుమధుర దేవుడు
చిత్రమైనవాడు ఆ సాయిదేవుడు చిత్రమైనది మా బంధం ఆ అనుబంధం
చిత్రంగా చిటికివేళ నా ఊహలు ఊహాతీతంగా చితిమంటల నిత్యనిజంగా
చిత్రిత చిత్రం ఈ చిత్రం చిత్రాలకే విచిత్రం చిత్రావతీ నాధుల చిత్రాలు
చిత్రిస్తున్నా ఆ చిత్రాలకు అక్షరరూపం ఇచ్చి అక్షయంగా ఆశీర్వదించి అక్షింతలు
చల్లినట్టుగా.

**క్రమ సంఖ్య : 479 ధారావాహిక సంఖ్య : 9965**

Hఅత్తరుచల్లినా నెత్తురు నెత్తురే, మెత్తురా ఎవరైనా నెత్తురుజూచి
అత్తిల్లు అత్తిల్లే, తల్లిల్లు తల్లిల్లే తల్లక్రిందులుగా ఆలోచించినా అదిమారదు
అత్యుత్తమ అత్తలూ ఉన్నారు కాని వారు కోటికి ఒకరో ఇద్దరో తక్కినవారంతా
అసలు అత్తలే పోట్లగిత్తలే
అత్యంత అత్యావస్థలలోను సత్యసాయిలాటి ఉత్తమస్వాములు అవనికంతా ఒక్కరే.

**క్రమ సంఖ్య : 480 ధారావాహిక సంఖ్య : 9966**

Hకామందులు, కామాంధులు, జరాసంధులు ఎందరో పంథాలే లేని
పందులున్న ఈలోకంలో
కాని మంచివారు ఉన్నారు వారెవరన్నది తెలుసుకోవటమే కష్టం
కాసులకు లొంగని బాబాలు స్వాములు లేరన్నది పచ్చి నిజం
కాలంలో వాటికి,వేటికి లొంగని స్వామి ఒకరున్నారు వారే భగవాన్ సత్యసాయి బాబా.

**క్రమ సంఖ్య : 481 ధారావాహిక సంఖ్య : 9967**

Hగౌరవనీయురాలైన విద్యావతి, రూపవతి, సౌజన్యవతి, గాయత్రి, సావిత్రి,
సత్యవంతులు బలవంతులు, నీతిమంతులు, క్రాంతిమంతులు, కాంతివంతులు,
సామంతులు
జగమెరిగిన జవానులకు దళితుల దళవాయికాని కాదాయన ఎవరికి భజంత్రి
మనుష్యులకు, పురజనులకు, పరజనులకు, గిరిజనులకు, ఏ జనులకైనా
కాదాయన మంత్రి
ఆవ్వాలన్నా అవ్వక, ఆనక కావాలన్నా కాలేరు ఆయన ఏనాడు కంత్రి
భగవాన్ సాయికి మించిన మంచివారు, మహిమల, మమతలవారు లేరు ఈ ధరిత్రి.

**క్రమ సంఖ్య : 482 ధారావాహిక సంఖ్య : 9968**

Hధ్యేయాలేవైనా ఆ అధ్యాయాలన్నిట ఉన్నది సాయిసాహిత్య ధ్యేయమే
ధ్యేయాలు నా ధ్యేయాలు దెయ్యాలుకావు, కయ్యాలుకావు అవి సాయికావ్యాలు
ధ్యేయాలు మంచివైతే సాయియే సంహరింపబడే ఆ ధ్యేయాలకు సహకరిస్తారు
ధ్యేయాలే లేని దెయ్యాలకు సాయి సహకరించేదేమిటని ధ్యేయంలేనివాడు వాడ్కికైవాడు
సంహరింపబడ్డట్టే.





**క్రమ సంఖ్య : 483 ధారావాహిక సంఖ్య : 9969**

సత్యసాయిది కాగితాల కోటకాదు అది ఆధ్యాత్మిక కంచుకోట
గొంతుచించుకొన్నా, ఎంతో అసూయ పెంచుకొన్నా సాయికోట కూల్చలేరు, కాల్చలేరు
కూల్చాలనుకొన్నవారే కాల్చబడి బూడిదైపోతారు ఆ బూడిదను ప్రోగుజేసి
అందు అమృతంచల్లి ఆయనే అట్టివారిని పునర్జీవింపజేస్తారు అదే సాయి స్థాయి.

**క్రమ సంఖ్య : 484 ధారావాహిక సంఖ్య : 9970**

పంజరం, కుంజరం, వంజరం పంజరం చిలుకను బంధించే బంధిఖానా
కుంజరం బహుబలవత్తరమైనది ఊరేగవచ్చు అంబారి ఏనుగుకు కరము కరవాలము
తొండమే
వంజరం సముద్రంలో లభించే రుచికరమైన ఓ మత్స్యంపేరు, చేపల్లో అది ముత్యం
చేదు నిజాలివి
పంజరం, కుంజరం, వంజరం ఏదీకాదు సాయి, కాని సాయములుజేసే నిరంజనం
అందుకే ఆయనకు మ్రొక్కాలి అందరం అది సుందరం సుమధురం సాయికి
ఆయుధం ప్రేమ
ఆ ప్రేమప్రేరణకు ఉపవాచకాలు, ఉపమానాలు, ఉపమేయాలు, మమత, మహిమలు.

**క్రమ సంఖ్య : 485 ధారావాహిక సంఖ్య : 9971**

Hపురుషత్వం కన్న పౌరసత్వం ముఖ్యం
ముద్దలకన్నా ముముక్షత్వం ముఖ్యం
సాయిపై భక్తికన్న వారి భజనలు సాయములు ఆస్వాదించటం ముఖ్యం
సాయి సాయములకన్న సాయిసాహిత్యం నాకు సఖ్యం, ముఖ్యం అదేనాకు ప్రాముఖ్యం.

**క్రమ సంఖ్య : 486 ధారావాహిక సంఖ్య : 9972**

ఉప్పుకప్పురంబు నొక్కపోలిక నుండునని రుచులజాడలు వేరని
పురుషులలో పుణ్యపురుషులుందురని మనలో లేరుకాని మన వేమన అన్నాడు
అదే వేమన నేడున్నయెడల ఆ పద్యానికి మరోపాదం పంక్తిజేర్చి
సాయిబాబా బాలబాబాలని, బాబాలలో భలే బాబాలుకూడ ఉంటారని ఉటంకించి
ఉండేవాడు.

**క్రమ సంఖ్య : 487 ధారావాహిక సంఖ్య : 9973**

ఏ కాకులు ఏకాకులు కావు, ఏ కాకులైనా గుంపులు గుంపులుగానే ఉండి
గుబాళిస్తుంటాయి
ఏ కోకిలైనా ఏకాకిగానే ఉంటుంది కోకిల కూజితం రజితం కాదు అది పసిడి కూజితం
కాకులకు పరాకులు చిరాకులు ఎక్కువ, పుకారులు ఎక్కువే, అదిమక్కువే వాటికి
సాయినిగూర్చి లేనివి, కానివి పుకారులు చేసేవారు కాకులు, ఉన్నవి ఉన్నట్టు
చెప్పేవారు కోకిలలు
అందుకే అట్టి కాకులు కాకతప్పదు ఎప్పుడైనా, ఎక్కడైనా వారు ఏకాకులు
అందుకే అభ్యర్థిస్తున్నా అట్టివారిని కాకులు కాకుండా, ఏ కాకులు కాకుండా
కోకిలలు కమ్మని నా కమ్మని అభ్యర్థన.

**క్రమ సంఖ్య : 488 ధారావాహిక సంఖ్య : 9974**

సురాంగనలు పరాంగనలు సురపురుషులు పరపురుషులు
సురరాజు సాయిరాజుకాడు, పరరాజు సాయిరాజు
సత్యసాయి పరమ ప్రేమలుపంచే రాజు అవి కని పెంచే రాజు
అవనిలో అవి కనిపించనివేళ ఆయన వాటిని కనుగొని పెంచిపోషిస్తున్న పావనుడాయన.

**క్రమ సంఖ్య : 489 ధారావాహిక సంఖ్య : 9975**

దౌష్ట్యం, దౌర్జన్య దౌర్భాగ్యాలన్ని నికృష్టం, అరిష్టం
దైన్యం దైనందిన కార్యం కారాదు ఎవరికైనా
దైవకార్యాలలో సాయికార్యం కాగలకార్యం గంధర్వులే జేసినట్టు
దైవమైన సాయికార్యంజేస్తే దైవసహాయం మనకు లభిస్తుంది.

**క్రమ సంఖ్య : 490 ధారావాహిక సంఖ్య : 9976**

Hనాకు మోక్షం సాయి సమక్షం ఆ గవాక్షం అది ప్రత్యక్షం, పరోక్షం ఏదైనా భావిస్తా
బాబా ప్రత్యక్షం
నా ముముక్షం సాయి క్షేమంతో మమేకమై అనేకానేక లాభాపేక్ష సాపేక్ష నాకు రక్ష
శ్రీరామరక్ష
నా సాయిసాహిత్యం నాకు సాపత్యంలేని సామ్రాజ్యాధిపత్యం కట్టబెట్టి నా కట్టకడపటి
కోర్కెకు శ్రీకారం చుట్టింది
నా సర్వేశ్వరుడైన సత్యసాయికే నాపై సర్వహక్కుభుక్తాలను వారికే భుక్తంగా
ధారాదత్తం చేస్తున్నా హృదయపూర్వకంగా అపూర్వంగా.





**క్రమ సంఖ్య : 491 ధారావాహిక సంఖ్య : 9977**

నాడు రామునిదయ నా దయ అన్నాను నేను, నేడు రాటుదేలి రాయిగా మారిన ఆ
అయోధ్యారాముని దయ
ఉదయించక అది ద్రవించక సాయిరాముని దయ దరహాసంగా ఆదరహాసంగా
నాప్రోల మోకరిల్లింది మోకరిల్లిన దయకు మోకాలడ్డు వెర్రివాణ్ణి కాను అందివచ్చిన
ఆ దయ నాలో ప్రతిఉదయం ఉదయిస్తూనేఉంది ఉదారంగా కాని ఉదాసీనంగా కాదు.

**క్రమ సంఖ్య : 492 ధారావాహిక సంఖ్య : 9978**

మోము నగుమోము ఆ మోము మోహనం నాలో అది అయ్యింది ఆవాహనం
ఆవాహనం నాకు విరహం కాదు వివేక వినయాలరూపం ఆ స్వరూపం
ఆధ్యాత్మికానికి ఆవలిఒడ్డు సత్యసాయి ఈవలిఒడ్డు నేను ఒడ్డూపొడవు ఎంతోఉన్న
నేను ఉన్మత్తుడను , ఉత్తమత్తుడను
అత్యవసరంగా సత్యసాయి సమక్షంజేరిన నాకు అనుకోకుండా వారి ఉదారదయ
అదృష్టంగా ఆయాచితంగా లభించింది నాకు.

**క్రమ సంఖ్య : 493 ధారావాహిక సంఖ్య : 9979**

సాయిపై నా ప్రేమ, అభిమానాలు అవి గోదారిపొంగు నేనే గోవుపాలస్వచ్ఛతలో సరంగు
అది గోరువంక కూజితం గోరింతలాటి కాషాయరంగు పూజితం
నాకు ఏ సాధాలు అక్కరలేదు సాయిసుధా మాధురి సౌధాల సౌలభ్యం ఉన్న చాలు
సాయి నాకు కనిపించిన దైవం కలిసొచ్చిన దైవం కవితలకు కారణమైన దైవం.

**క్రమ సంఖ్య : 494 ధారావాహిక సంఖ్య : 9980**

Hసాయితో నా బంధం సుమధుర సుమగంధం
సాయిసుధా మాధురి అనుబంధంతో అతుక్కుపోయిన బంధం
సాయి సుద్దులు అర్థంచేసుకోలేని మొద్దును కాను ముద్దును
సాయిప్రేమ నాకు మద్దెలమ్రోత కాదు మృధుమధుర మృదంగ నాదం.

క్రమ సంఖ్య : 495 ధారావాహిక సంఖ్య : 9981

నా సాహిత్యాలయంలో మూలవిరాట్ సత్యసాయి
మూలస్తంభం సత్యసాయి, ధ్వజస్తంభం సత్యసాయి
ఆ ఆలయంలో పూజారిని నేను, నేను నిత్యం హారతినిచ్చేది ఆ సాయికి
ఆ ఆత్మాలయంలో ఘంటారావం, శఠగోపురం, సర్వపూజలు సాయియే
ఆ సాహిత్యసామ్రాజ్యంలో సత్యసాయియే సామ్రాట్ నేను ఒక దళవాయి
ఆ గుడిలో శంఖానాదం సాయియే ఇందున ఏ శంకలు లేవు ఇది నిశ్శబ్ద నిశ్శంక.

క్రమ సంఖ్య : 496 ధారావాహిక సంఖ్య : 9982

రక్షించేవాడు శిక్షించేవాడు భగవానుడు, భక్షించేవాడు రాక్షసుడు
ఏమీ చేయనివాడు నపుంసకుడు, చేతలే లేనివాడు చేతకానివాడు
సాయములు చేయువాడు సాయిరాముడు సాక్షాత్ రాముడు
ప్రేమ, మమ, మమతలు మహిమలు పంచేవాడు సాగరమంత
సాయము చేసేవాడు వాడు సదరు సాయిరాముడు.

క్రమ సంఖ్య : 497 ధారావాహిక సంఖ్య : 9983

Hవితరణలకు వివరణలక్కరలేని ఆవరణం ప్రశాంతినిలయం
వితరణ లేనివాడు వివేకి కాడు మిదుమిక్కిలి అవివేకి
వియత్తలంకు వెళ్లిన తరువాత నీ వితరణలే నిన్ను గుర్తుంచుకొంటాయి
వితరణల్లో వివాదాలు లేక వివిద విధ వితరణలు జేసిన సత్యసాయి ధన్యులు వదాన్యులు.

క్రమ సంఖ్య : 498 ధారావాహిక సంఖ్య : 9984

ధ్వంసం విధ్వంసం ద్వంద్వపదాలే కాని రెంటిమధ్య వ్యత్యాసం ఎంతోఉంది
అత్యాశ అనుకోకుంటే ధ్వంసం విధ్వంసానికి మొదటిమెట్టు
నిత్యాశగా నిమిత్తమాత్రంగా పదాలను ధ్వంస విధ్వంసాల నుండి
విద్వత్‌గా మార్చి సాయి పాదాల చెంతనుండి కావ్యంగ జేసి కార్యాన్ని పూర్తిజేస్తుంటాను.





క్రమ సంఖ్య : 499 ధారావాహిక సంఖ్య : 9985

Hఈ మధ్య మేధోమధనాలు జేస్తున్నారెందరో కాని దానితో పాటు వేదోమధనం మరింత అవుసరం
ఈ మధ్య ఆ అవుసరాన్ని అతిగా యతిగా గుర్తించినవారు అందుకు తగినచర్యలు తీసుకొంటున్నవారు సత్యసాయి
ఈ మధ్య మధ్యయుగాలవారిని ఆక్షేపించేవారే వాటి విలువలు అర్థంజేసుకొని ఆచరించటం ఆనందదాయకం
ఈ మధ్యయైనా ఏ మధ్యయైనా మిధ్యకానివి ఏ విద్యయైనా సాయిలా సాగించాలన్నది అందరి అభిప్రాయం.

క్రమ సంఖ్య : 500 ధారావాహిక సంఖ్య : 9986

నీటిమీద ఈదే బాతు పడవకు ప్రతిరూపమన్న తప్పుకాదు కదా!
గాలిలోఎగిరే పక్షిని విమానమన్న ఒప్పు అగుకదా! తప్పుకాదు కదా!
మరి మట్టిమీదఉన్న సత్యసాయిని ఎట్టివానిగ సంభోదించాలి?
ఈదువానిగాను, ఎగిరేవానిగాను, సాయములుజేసేటి సాక్షాత్
భగవానుడు బాబా అని అంటాను.

క్రమ సంఖ్య : 501 ధారావాహిక సంఖ్య : 9987

ఓయ్యారిభామ ఉయ్యాలలూగుతున్నట్టు
సాయి పాదాలువద్ద నా పదాలు ఒయ్యారాలుపోతూ ఊగిపోతాయి
ఆ పదాలు ఆపదలేవీ లేక సాయి పాదాలుతాకి
ఆ పాదాలకవి మ్రొక్కి మ్రుక్కినా చక్కగానే సాగుతుంటాయి.

క్రమ సంఖ్య : 502 ధారావాహిక సంఖ్య : 9988

గట్టిగా గుట్టుగా బెట్టుగా తిట్టుగా గాక సాయిపదాల పట్టుగా
పట్టుబట్టి ఒట్టుపెట్టిన వానిగా అన్నిభాగాలు
ఏ విభాగాలు విభేదాలు లేకుండా సయోధ్యగా సాయిసుధా మాధురి సంగ్రామంగా
పర్తిగ్రామంలో వెలసిన వెలలేని దేవునికి నైవేద్యంగా నా కావ్యం సాగుతోంది.

క్రమ సంఖ్య : 503 ధారావాహిక సంఖ్య : 9989

వజ్రం వజ్రమేకాని అది ఉండవలసినది ఉంగరంలో
లేక పసిడిహారంలో కాని పూలహారంలో కాదుకదా!
నా సాయిసాహిత్యంలోని పదాలు మాలగాజేసి మూలల్లోగాక
సమూల సాయిసాహిత్యంలో సాగింపజేస్తేనే దాని అందం ఆనందం
లేనియెడ వజ్రం విలువైనదైనా గుర్తింపు రాణింపు లేనటుల
వాంజ్మయంలోని పదాలకు గుబాళింపు లేక
గుమ్మటమైన గులాబిలా గాక వట్టిదాని ముల్లుగా వట్టిపోవలసినదే తిట్టుకోవలసినదే
అందుకే వజ్రమైనా వజ్రపులాటి మాటలకైనా స్థానం ముఖ్యం ప్రాముఖ్యం అంటున్నా.

క్రమ సంఖ్య : 504 ధారావాహిక సంఖ్య : 9990

మార్గం మంచిది కానపుడది దుర్మార్గమౌతుంది, మార్గం మంచిదైతే సన్మార్గం ఔతుంది
ఆ మార్గాలమధ్యనుంటే సన్మార్గ దుర్మార్గాల మధ్యలో ఉన్నట్టుఔతుంది
అది మంచిచెడుల మిళితం ఆర్య, సూర్యచంద్ర చంద్రికల ఇంద్రికల ఇరుకున గాక
ఆ ఇరుసులో పడకుండాలంటే భగవాన్ సత్యసాయిని భజిస్తే
ఆధ్యాత్మికం భుజించినట్టుగా అనర్థాల ఆకలితీరి ఈ కలియుగాన
కనకమును కాంచిన కనకపు ఆలోచనలకు చేరువౌతారెవరైనా.

క్రమ సంఖ్య : 505 ధారావాహిక సంఖ్య : 9991

ప్రతి ఉదయం అభ్యుదయంగా అభ్యంగనం నా పదాలకు జేయించి
మీ పాదాల మోకరిల్లజేయటమే మోక్షంగా నేను భావిస్తా బాబా
ఆ భావనను ముభావంగా ఉంచదు అవి ముంచదు ముందుముందు కూడ
ముందుచూపు లేకుండానే నేనే కార్యం తలంచను ఆపై ఆ అనర్థాలకు తలవంచను.

క్రమ సంఖ్య : 506 ధారావాహిక సంఖ్య : 9992

నాకు నేను సాయిమా సాయముతో అక్షర సాక్షాత్కారంపొంది
అక్షయమైన పరువపు పదాలు పల్లవులు ఉల్లమునుండి
ఊగిసలాటగా గాక ఉత్తమపదాలు మాలగాజేసి నీ మ్రోల ఉంచుటకే
ఉబలాటపడి అదిలాటిబాట అనుకోకుండా నా ఆత్మ ఆడే పాడే
పాతపాటగానే భావిస్తుంటాను.





క్రమ సంఖ్య : 507 ధారావాహిక సంఖ్య : 9993

Hసాయిమా మా మా అందరికి మా, అందని చందమామ కాదు
సాయిమా అందరికి అందుబాటున నున్న చల్లని చూపుల చేపుల చందమామ
సాయిమాకు సాకారంగా నా అక్షర ఆకారంతో అంజలిఘటిస్తూ
సాయిమా సాహిత్యానికి సాయి సహకారం అర్థిస్తూ ప్రార్థిస్తున్నా.

క్రమ సంఖ్య : 508 ధారావాహిక సంఖ్య : 9994

Hప్రతి ప్రభాతం నాకు సాయిసాహిత్య సుప్రభాతం
ప్రతి పదము పరమపదమై వెలిగే అది నాకు అభిజాతం
ప్రతిక్షణం నాలో నలుగుతున్న నవ ఆధ్యాత్మికానికది సంజాతం
ప్రతి ఆలోచన వెనుకనున్నది "సత్యసాయి" అనుగుణపు అభిమతం.

క్రమ సంఖ్య : 509 ధారావాహిక సంఖ్య : 9995

Hసమ్మె సమ్మతం కాదు వమ్ముచేయరమ్మ సుజనులారా!
సమ్మెటపోటుగా సమ్మెను భావించాలిగాని సమ్మతించ సమయం కాదిది
సమ్మెలు చేయరాదని సమ్మెచేయవలసిన కాలమిది కాదని, సమ్మెలకిది అకాలం
సమ్మెలు, సమ్మతులు, అసమ్మతులు ఏవీ ఎన్నడూలేని సంస్థ సత్యసాయి సంస్థ ఒక్కటే.

క్రమ సంఖ్య : 510 ధారావాహిక సంఖ్య : 9996

ఎండ వానలకు గొడుగు రక్షకావచ్చు కాని పిడుగుపడువేళ గొడుగు కాపాడగలదా?
ఏ ఎండకాగొడుగు పట్టేవారిని సైతం సాయి ఏమీ అనడు కానీ ఆత్మీయత చూపడు
అయినవారికి ఆకు కానివారికి కంచం వేయడు వేసినట్టు కనిపిస్తాడు
ఆ కనికట్టు మన బోంట్లకు తెలీదు అది ఆయన పడికట్టు ఒక్కపరికూడ
తన్ను దూషించినవారిని తన్నుపొగిడే విదూషకులనుకూడ ఏమీ అననివారు సత్యసాయి
కాని నిజంగా పిడుగుపడువేళ తప్పక రక్షించే సాయి రక్షకుడేకాని కాదు భక్త భక్షకుడు
సాయి ఆధ్యాత్మిక శిక్షకుడు, శివుని మూడోకన్నుకున్న శక్తికలవాడు
విష్ణుచక్రము సంధించగల సమర్థుడు మన భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి సాయిబాబా.

**క్రమ సంఖ్య : 511 ధారావాహిక సంఖ్య : 9997**

H వరుస విజయాలున్న అపుడుపుడు అపజయాలు లేకున్న విజయాలకు విలువుండదు
వన్రైన సాయిసాహిత్యంలో ఆణిముత్యం అగణిత సత్యం భగవాన్ సత్యసాయియే
వదలనుగాక వదలను సాయిని విదల్చను, విధిని తల్లక్రిందులుజేసైనా సాయిని
వదరుబోతును కాను వనదేవతగా విను దేవత నాకు సాయిమా మాత్రమే!

**క్రమ సంఖ్య : 512 ధారావాహిక సంఖ్య : 9998**

న్యాయవ్యవస్థకు చిహ్నం తుల, ఆ తుల అతలాకుతలం కారాదు
అది తులనాత్మకమా కాదాయన్నది వేరు విషయం
అతులితమైన ఆ వ్యవస్థ అస్తవ్యస్థం కారాదు
ఆ పోరాటం పదిలం పదికాలాలకు న్యాయం నీరసపడరాదు
ఆలానే సాయి ధర్మ వ్యవస్థ, మహిమల వ్యవస్థ, మమతల వ్యవస్థ దేదీప్యంగా
దివ్యంగా వెలగాలని ఆ వ్యవస్థ వెలలేని వ్యవస్థగా ఇంకనూ పెరగాలని ఆశిద్దాం అందరం.

**క్రమ సంఖ్య : 513 ధారావాహిక సంఖ్య : 9999**

H తీరుగా అబ్బవలెగాని తేరగా రారాదు సాయి ఆప్యాయత అది నీరుగారరాదు
తీరుబాటుగా రాదది, తీరుగుబాటుతోను రాదు తరుగులేని ఆ ప్రేమ
తీరుబాటే కాదు బాబాప్రేమ, తిరుగులేనిదాప్రేమ, అదో ప్రేమధామం
తీరు తెన్నూ లేనిదికాదు సాయిప్రేమ తిరుమలేశుని ప్రేరణతో
పారాయణతో అబ్బినదా ప్రేమ.

**క్రమ సంఖ్య : 514 ధారావాహిక సంఖ్య : 10000**

పదివేలు పద్దియములు పర్తినాధునిపై పదునైన నా వేలు పదిలంగా పాటలురూపంగా
రూపుదిద్దుకొనేలా లిఖించింది ఇది లలాటలిఖితం కాదు సాయి లిఖితం
అది ఉచితంగా ఆయన అందివ్వటం ఎంతో ఉచితంగా ఉంది, ఉదారంగాఉంది
సాయి సారధ్యంలోసాగే సాయిసాహిత్యానికి సాధన, బోధన బాబాయే ఆయనే నాకు దిక్కు
ఏ దిక్కుకుపోయినా ఆయన దిక్కు నాకు దక్కకపోదు దానికెపుడు చుక్కెదురుకాదు
వద్దనుకున్నా వచ్చి ఒళ్లోవాలిపోతాయి వాటమైన ఆ పదాలు, ఆ పదాలకు ఆపదలు
ఉండకుండా కాపాడుతుంటారు సాయి.





**క్రమ సంఖ్య : 515 ధారావాహిక సంఖ్య : 10001**

H లెక్కలు కాకిలెక్కలు, లేకి లెక్కలు కావు ఇవి ఏకాకి లెక్కలుకావు, పదిపన్నెండువేలు పాటల లెక్క ఇది
లెక్కలులేని, ఎక్కాలు అక్కరలేని, ఎకసెక్కాలులేని, అవి ఎరుగని లెక్కలివి అంతు చిక్కనివీ లెక్కలు
లెక్కలేనన్ని కాకున్నా లెక్కకుమించి, లక్ష్యాలకుమించి లక్షణంగా లిఖించినవీ సాయిసాహిత్య తరంగాలు
లెక్కపెట్టవచ్చు వేళ్లమీద ఇన్ని వ్రాసినవారిని అని వెదికినా ఎన్నడూ ఎవరూ కానరారన్నది నా లెక్క.

**క్రమ సంఖ్య : 516 ధారావాహిక సంఖ్య : 10002**

సాయి అనురాగాలు వినురాగాలు కావు, విబూదిరాగాలు, విబుధరాగాలు
అవి రాగాలకే అనురాగాలు ఆత్మీయతలకే అనురాగాలు ఆప్యాయతారాగాలు
అవి విరాగాలుకావు వినువీధి రాగాలు విపులరాగాలు విస్తృత రాగాలు
అవి ఎన్నటికి తరుగని అక్షయరాగాలు అమృతరాగాలు నా పాలిట పావనరాగాలు.

**క్రమ సంఖ్య : 517 ధారావాహిక సంఖ్య : 10003**

H నాకలం మొరాయించలేదు ఇంతవరకు ఇక వ్రాయలేనని ఎన్నడు
నా కలానికి సాయికవితలన్న ముద్దు అందున కాదెన్నడు అది మొద్దు
నా కలం కార్చేది కవితలకన్నీరు కాని సిరా కాదు అది సాయివరాల పన్నీరు
నా కలం కారుణ్యం, సాయికారుణ్యం ఒలకబోసి చిలకబోసి కలగలిపి అక్షరాలు అల్లుతుంది అక్షయంగా.

**క్రమ సంఖ్య : 518 ధారావాహిక సంఖ్య : 10004**

H సాయి కవితల గానం అది మంజీరనాదమా? కంజీరవేదమా? ఆ రెంటి అనువాదమా?
సాయికవితలు కథలుకావు అవి వెతలుకావు కారణాలుగల కాంచన కావ్యాలవి
సాయిసాహిత్యం ఆగని అర్ణవ అలలు అలుపు సొలుపులేక సాగే ఆ అలలకు సారూప్యం ఈ సాహిత్యం
సాయిసుధా మాధురికి మధురిమే కాని మదనతాపం లేదు వదనరూపమే కాని.

క్రమ సంఖ్య : 519 ధారావాహిక సంఖ్య : 10005

నా నిలువెల్లా వెల్లువగా వెల్లకిలాగాక విల్లులోని బాణాలుగా బాబా భాషాపదాలు
అనుసంధాన మౌతుంటాయి
అవి అనుకున్న లక్ష్యాన్ని ఛేదించి ఏ శోదింపు, వేదింపు, బాదింపు లేకుండానే ఎండ
వేడిమిలను లెక్కించకుండా
చల్లదనాన్ని చల్లగా సాగనంపి పదభాండంనుండి పదాలను బంపి ఆ రొంపినుండి
వాటికి విముక్తికలిగించి
చక్కని చిక్కని అంతుచిక్కని సాయికావ్యానికి కారణభూతమౌతూ
నభూతో నభవష్యతికి బాటలు వేస్తుంటాయి.

క్రమ సంఖ్య : 520 ధారావాహిక సంఖ్య : 10006

సాయి ప్రియమైనవాడు కాని కాదు సాయి ప్రియం ఆయన దర్శనంకాదు ఖరీదెక్కువ
మక్కువ అందుకే అందరికి వెలలేని ఆయన్ను చూడ్డానికి వెల అక్కరలేదు
వెలవెలపోనక్కరలేదు దవ్వు నుండి కాని దగ్గరనుండి కాని చూడ్డం ఖాయం ఆ కాయం
పుట్టపర్తి నెలవు నాకు నెలనెలా కలలోలా గాక ఇలలో నా ఇనుడైన సాయిని
తిలకిస్తుంటాను.

క్రమ సంఖ్య : 521 ధారావాహిక సంఖ్య : 10007

నరులకు వరకట్నం, నారీలకు కన్యాశుల్కం అవి రెండూ ఉల్కాపాతంలా పాతకములే
సనాతనమొకటైతే అధునాతనము మరొకటి నాగుపాములోని విషంలాటి విషయాలవి
కాని సాయిని చూడబోవంగ ఖర్చు ఏమీ ఉండదు ఆ సరకు సరకుగొనదు ఎవ్వరిని
ఆ దర్శనం ఉచితం
ప్రదర్శనాలెరుగనిదీ దర్శనం, దర్శనీయం సాయిదర్శనం దక్కు, అందరికాయనే
దిక్కు ఏ దిక్కుకు పోయినా!

క్రమ సంఖ్య : 522 ధారావాహిక సంఖ్య : 10008

పర్తిప్రభువే నాకు పులకింత ఆ పులకింత వెల ఎంత అన్నది అదికాదా! నవ్వింత!
నన్ను నువ్వెంత నీ సాయి స్థాయి ఎంత అన్నట్టు ఇబ్బందిపడిపోతాను
సాయిచంద్రుడు స్థాపక తాజా ఇంద్రుడు, తేజా ఇనుడు వినుడిది
సాయి దయ, సాయములు జూచి బెదరిపోతున్నారు తక్కిన బాబాలు, స్వాములు.





క్రమ సంఖ్య : 523 ధారావాహిక సంఖ్య : 10009

శరీర నలతలో భాగంగా గూడు సలుపటంతో దానిగోడును నేను నిర్లక్ష్యం చేస్తున్నానని
నిర్లజ్జగా నిలదీసి తనగోడును తెలుపుతూ గోడుగోడున విలపించకున్నా
తన్ను నిరీక్షింపజేస్తున్నానని అపవాదు వేస్తూనేఉంది నిత్యం అది నే జూస్తూనే ఉన్న
కాని నా నిర్దిష్ట లక్ష్యమైన పదివేల పాటలు పర్తిప్రభువులపై పూర్తియైనవి గాన
ఇకమరి పద్దెనిమిది భాగములు పూర్తిచేయుటకు స్వల్ప సంఖ్య అనగ నలుబదిలోపలే
ఉన్నవిగాన
అది కొలది దినాల్లోనే పూర్తిజేసి నీ గోడును పట్టించుకొనని నన్ను నేనే గోడననుకొన్నా
నిన్ను నిలదీయగోరుతున్నా.

క్రమ సంఖ్య : 524 ధారావాహిక సంఖ్య : 10010

పరులపై కసిపెంచుకొన్నవాడు తనకైతాను మసి నుసి ఔతాడు
సమసిపోతాడు తనకుతానే సమస్య ఔతాడు సమాప్తంకూడ కావచ్చు
అందుకే సాయిపై కసిగాకున్నా అసూయపెంచుకొంటే అట్టివారే మట్టియైపోతారు
సాయి స్థాయికి మరే బాబాలైనా చేరాలనుకొంటే గుండె చెరువుజేసుకొన్నా అది
గండిపడ్డం ఖాయం.

క్రమ సంఖ్య : 525 ధారావాహిక సంఖ్య : 10011

Hకలవరము కాదది కలల వరము కాని కాదు కండకావరము
కలకండ కావరము కాకుండాలి, కలతల కాపురము మూపురము
కలడు కలండనెడి వాడు కలడో లేడో అన్నవాడు కలడన్నవాడు సాయివాడు
కలకాదు నిజము కమలము కలువము చెలువము కవలలై కాంచుము
కథానాయక సాయీశా!

క్రమ సంఖ్య : 526 ధారావాహిక సంఖ్య : 10012

Hఊహాతీతుడు ఊసుల కతీతుడు ఉపమాన ఉపమేయాల కతీతుడు
ఊర్ధ్వమున నుండి ఉద్భవించినవాడు ఊళ్లు ఏళ్లు ఏళ్ల తరబడి ఏల గలవాడు
ఊగిసలాటలేవీ లేనివాడు ఆధ్యాత్మికం పంచుటలో అది పెంచుటలో
ఊర్వసులు రంభలు ఊడిపడినా చలించనివాడు ఉత్తర దక్షిణాలు తూర్పు
పడమరలలోను
ఊరకనే ఉచితంగా ఆయాచితంగా అందరికి అన్నీ అందిస్తున్నవాడు సత్యసాయి నేడు
ఊకదంపుడు ఉండదు అంతా ఏకదంపుడు ప్రేమ, మమత, మహిమ ఆసేతు
హిమాచలం అవనికంతా అందిస్తున్నవాడు నేడు సాయి ఒక్కడే!

క్రమ సంఖ్య : 527 ధారావాహిక సంఖ్య : 10013

దోహదపడుతుండవచ్చు సత్యసాయి సాహిత్యంగూర్చి ఎందరో
ద్రోహము చేస్తున్నవారు ఉండవచ్చు, సాయికి దండలేస్తున్నవారు ఉండవచ్చు
దౌహిత్రి, పౌత్ర, పుత్ర, పుత్రికనై నేను సాయిసుధా మాధురి పత్రిక దొరగా దొరనై
దొరగా దోహదపడుతున్న నేనున్నూ అందున ప్రథముణ్ణి కావాలని ఉవ్విళ్లూరుతున్నా.

క్రమ సంఖ్య : 528 ధారావాహిక సంఖ్య: 10014

Hసన్నివేశాలు సన్నబడిపోతాయి ఆవేశాలకులోనైతే
సన్నిహితత్వం సాయితో కోల్పోతే నా సాహిత్యం సన్నబడిపోతుంది
సన్నికలు ఎన్నికలు ఎన్నటికికావు నిజ ప్రజాస్వామ్యానికి పునాదులు
సన్నిహితులకు, స్నేహితులకు, పురోహితులకు బహుమతులు
బహుదా బాబా బహుకరిస్తుంటారు.

క్రమ సంఖ్య : 529 ధారావాహిక సంఖ్య : 10015

రహదారి రాజబాట వీటిపై వాటి వాటిపై అశ్వములు, రథములు, ఏనుగులు
నడవచ్చు నాడు
నేడు ఎన్నో ఆశ్వకశక్తిగల యంత్రశకటములు రహదారిపై నడుస్తున్నాయి, నీటిదారిపై
పడవలు పరుగులుతీస్తున్నాయి
మరి సాయి ఊహలతో, ఊసులతో, మహిమలతో మహిలో
ప్రేమ, మమతలతో ఆధ్యాత్మిక బండిని పావనంగా నడిపిస్తున్నవాడు సాయి.

క్రమ సంఖ్య : 530 ధారావాహిక సంఖ్య : 10016

ఆధ్యాత్మిక బంధం ఆత్మావలోకనాబంధం, కాళ్లకు బందం, కళ్లకు బంధం
కళలకు బంధం, కరములకు బంధం, కనికరములకు బంధం కడకు
వరములకు బంధం కాని సాయిసుధా మాధురి నడకకు బంధం వేయలేక
తాను బంధింపబడిపోయి నాకు బందీగా చిక్కిపోయారు సత్యసాయి.

క్రమ సంఖ్య : 531 ధారావాహిక సంఖ్య : 10017

వెలలేని కర్పూరము వెలిగించలేను నీకు హారతీయ భారతీయ బాబా
మనసునే ముద్ద కర్పూరముజేసి, మనమున తళుక్కున మెరిసే భావమునే
చెకుముకిజేసి, పదమునే పల్లవిగామార్చి, ప్రమిదగా ఆత్మనే అరచేతిగా జేసుకొని
హారతిస్తా స్వాగతిస్తా నీవు గూడుకట్టి నిలువఉన్న నా గుండెలో బాబా!





క్రమ సంఖ్య : 532 ధారావాహిక సంఖ్య : 10018

శ్రీ సాయిసుధామాధురి పద్దెనిమిదిభాగాల భాగోతమా? భాగవతమా?
అనవరతం సాగే సాహిత్య వ్రతమా? సాయీ ఆదేశమా?
పర్తిప్రదేశంలో ప్రవేశానికి ఇది మూల సూత్రమా? సాహిత్య మాలా ఆత్రమా?
సాయీ గాత్రమా గోత్రమా? పరమ పాత్రమా అది పాత్రోచితమా లేక యాంత్రికమా?
సాయిసుధా మాధరి కన్యకు మంగళసూత్రమా?

క్రమ సంఖ్య : 533 ధారావాహిక సంఖ్య : 10019

Hఎంతో యంత్రాంగం మంత్రాంగం సాయికికలదు ఆ సామికి ఆ ఆ సామికి లేనిదిలేదు
ఎందరో భక్తులు సాయివారి శక్తులు, మహిమలుజూచి తరించటం ఆనందించటం
ఆనవాయితి
ఎందుకో ఎవరికివారికి వారివారికి తలో ప్రత్యేక అనుభూతి అనుభవం
ఎందున లేనిదీ విచిత్రం చిత్రవిచిత్రం చిత్రావతీనదీ చిత్రమనవలెనా మరేమనవలెనో?

క్రమ సంఖ్య : 534 ధారావాహిక సంఖ్య : 10020

దాపులు దరిదాపులకు వస్తూ చేపులకు చేరువౌతూ మాపులు, రేపులు, ఆనక, అనక
ప్రథమ నిర్దిష్ట లక్ష్యం లక్షణంగా అధిగమించి, ద్వితీయ లక్ష్యంను అద్వితీయంగా
అధిరోహిస్తూ
సామదానములేకాని దండోపాయంతోగాక దండలు దండములతోగాక ఆధ్యాత్మిక
దండీలతో
గుండీలూడిపోతున్నా పట్టించుకోక పట్టుపట్టి పర్తినాధుని గానమును నిదానముగా
నినదిస్తున్నా.

క్రమ సంఖ్య : 535 ధారావాహిక సంఖ్య : 10021

పతి పలకరింపు సతికి ఆనందం, సతి పలకరింపు పతికి ఆనందం
నాకు పర్తిపతి పలకరింపు ఆనందం, మహదానందం
ఆ ఆనందాన్ని అధిగమించే ఆనందం పుడమిని లేదు
అది పురోగమించే ఆనందం ఆ ఆనందం అర్ణవమైనవేళ
ఆ అలలు అ ఆ ఇ ఈ లుగా మారి సాయిఇనుడు,
సాయిచంద్రులతో మమేకమై పోతుంటాను.

క్రమ సంఖ్య : 536 ధారావాహిక సంఖ్య : 10022

Hపుట్టపర్తిలోని ప్రశాంతినిలయమే నాకు వినూత్న భాష్యంచెప్పే విశ్రాంతినిలయం
పుట్టెడు దుఃఖాన్నైనా అది పుట్టిముంచి గట్టిజేసి గడుచుదనంగా పారద్రోలుతుంది
పుట్టంధులుతప్ప స్వామి ప్రేమ, మమతలు, మహిమలు మహిలో కాననివారులేరు
అట్టివారు రారు
పుట్టిననాటినుండే పట్టపురాణిగా వెలిగినవారు, కలిగినవారు సైతం పర్తిని ఆశ్రయించక
తప్పదు.

క్రమ సంఖ్య : 537 ధారావాహిక సంఖ్య : 10023

నినాదమైనా నిదానంగా నినదించవలె నిదానమే ప్రధానం లేకున్న వివాదమైపోతుంది
అదెంతటి నినాదమైనా పునాదులకే ఇబ్బందిరావచ్చు వాదాలు వేదనలనే మిగిలిస్తాయి,
రగులుస్తాయి పగలు వగలు వదులుతాయి పరులకు అందుకే నీవుగాని ఎవరైనాగాని
సాయిగాని సత్కార్యములు సలుపువేళ సత్కీర్తి పొందాలిగాని అపకీర్తి రారాదు.

క్రమ సంఖ్య : 538 ధారావాహిక సంఖ్య : 10024

బడుగులైనా బాబా బాబాయిలైనా బాహ్యానికి లేహ్యంగా మెత్తగా ఉండాలికాని
ఏహ్యంగా, ఏవగింపుగా, కంపుగా కంపుకొట్టరాదు, ఇలలో ఇంపుగా కాని కప్పింపుగా
యుండరాదు
ఆరునూరైనా నూరారైనా మూడు పువ్వులారుకాయలుగా విలసిల్లాలి కాని
ముచ్చటైన ముముక్షం కాదది ఎవరిపక్షం అది సత్యసాయి స్వపక్షం స్వామిపక్షం.

క్రమ సంఖ్య : 539 ధారావాహిక సంఖ్య : 10025

విధివ్రాతలు లిఖించేది విధించేది విధాత, మంచిపనులు జేసేది మాంధాత
విధివ్రాత నా విధివ్రాత వ్రాసేది సత్యసాయిధాత, సాయివిధాత నుదుటవ్రాసేది
నావిధి ఆ పరంధాత
సాయిసాహిత్యం నే వ్రాసేది కలంతో కాగితంపై అహరహం హలంతో కోలాహలంగా
లలాటాన ఏ గలాటలేకుండా సాయియే తన సాహిత్యాన్ని నాద్వారా లిఖింపజేస్తున్నారు
ఇది నా విధివ్రాత.





క్రమ సంఖ్య : 540 ధారావాహిక సంఖ్య : 10026

ఏ దినమైనా సాయి భక్తులసమక్షంకు దర్శనమీయరాకున్నా
ఆ దినం వారికి అమావాస్యగా, వెలుగు లేని, రాని రోజుగా భావిస్తారు
అది దుర్దినం దిద్దుకోవీలులేని తప్పిదం జేసిన దినంగా బాధపడిపోతారు
బాగుపడమా ఇకఅని నివ్వెరపడిపోతారు కొందరైతే క్రిందపడి తలక్రిందులైపోతారు.

క్రమ సంఖ్య : 541 ధారావాహిక సంఖ్య : 10027

సాయి రానివేళ మద్దెలవాని శృతి కలవటంలేదు ఆ దృతి ఉదృతిగా ఉద్భవించాలిగాని
ఊసూరుమనరాదు కలికానికైనా కానరానిది ఉండరాదు మండువావారే మండుతున్నవేళ
తక్కిన భక్తుల మాట వేరే చెప్పాలా! తప్పాలా! వారు సాయిదర్శనం ఆ సందర్శనం
ఏమో సాయి ఎందుకురాలేదో అన్నది ఎవరికి అంతుచిక్కని చిక్కుముడి వీడని
ప్రశ్నల గొలుసుకట్టది.

క్రమ సంఖ్య : 542 ధారావాహిక సంఖ్య : 10028

సాయి ఆగమనం అందరికి ఆనందం పరమానందం పరులకది పరమాన్నం
ఆ ఆనందం సాయిరాకతో చూపుతో చేపుకువస్తాయి చేతులు కలుస్తాయి
కలసినచేతులు తాళలేనివేళ తాళగల కరతాళధ్వనులు ధ్వనింపజేస్తాయి
ఆ ధ్వని ధ్వనింపజేస్తుంది ప్రతిధ్వనిగా ప్రతిక్షణం అదే పనిగా పదేపదే.

క్రమ సంఖ్య : 543 ధారావాహిక సంఖ్య : 10029

Hఐశ్వర్యంకాదు కావలసినది ఈశ్వర్యం ఈర్ష్యారహితం కావలె
ఐశ్వర్యాలు అష్టైశ్వర్యాలైనా, అష్టదరిద్రాలైనా సమంగా స్వీకరించులాగున
ఐశ్వర్యం ఆధ్యాత్మిక ఐశ్వర్యం అతిగాగల యతియైనా సాయిని అనుగ్రహించమని
ఐశ్వర్యం అక్షర అక్షయ ఐశ్వర్యంకూడ అధికంగా అందించమని అర్థిస్తున్నా సాయిని.

క్రమ సంఖ్య : 544 ధారావాహిక సంఖ్య : 10030

హరిహరులు హరిహరాదులు దండెత్తివచ్చినా హరి హర పదాలు తలపడవు
"హ" కి "రి" కారము చేరిస్తే విష్ణువు "హ" కి "ర" కారం సరసన పెడితే శివుడేఔతాడు
రి, ర ల వ్యత్యాసం స్వల్పమేయైనా అల్పులకు ఆ ఇర్వురు దేవుళ్లు వేరువేరుగా
అగుపిస్తారు
కాని సాయికి శివకేశవ భేదములు లేవు ఆ విభేదాలు ఎవరికి ఉండరాదంటూనే
ఆపై అల్లా, క్రీస్తు, కృష్ణ అన్న మతముల మతలబులు లేక మందిఅంతా మతాబు
వెలుగులుగా వేరువేరు మతాలయెడ విముఖత చూపరాదన్నది సాయి ఉవాచ.

**క్రమ సంఖ్య : 545 ధారావాహిక సంఖ్య : 10031**

నా సాయిసాహిత్యం ఎందున ఎక్కడ ఏ సామ్యంలేక రసరమ్యంగా సాగాలన్నదే
నా ధ్యేయం ఆ ధ్యేయం ఆ అధ్యాయం పద్దెనిమిది భాగాలుగా పూర్తికావించి
పూర్తిజేశానని పరిపూర్తి ఆర్తితో నమ్ముతున్నా
ధ్యేయానికి తగ్గ కృషి, ధ్యేయాలు అందరూజేస్తారు కాని నాకులా సాయి ఆశీర్వాదం
ఎందరకు లభిస్తుంది? అందుకే ముందు
మానవకృషికన్న మాధవుడైన సాయి ఆశీర్వాదం ఆప్యాయత పొందమంటున్నా.

**క్రమ సంఖ్య : 546 ధారావాహిక సంఖ్య : 10032**

దైవానికి మహిమలుంటాయి దెయ్యానికి మంటలుంటాయి
దైవమైన సాయినామధేయ సామ్యం మత్‌నామధేయం సత్యనారాయణ రాజు
సందర్భానుసారం చిన్న సాయముజేసిన దుర్యోధనునికి
జీవితాంతం రాధేయుడు విధేయునిగా లేడా! ఆలానే
నా జీవితాంతం సాయికి విధేయునిగా ఉంటాను కాని విదేశీయుణ్ణి కాను కదా!
అందుకే సాయిది నాది విడిపోని బంధం, విడదీయలేని బంధం.

**క్రమ సంఖ్య : 547 ధారావాహిక సంఖ్య : 10033**

సాయికి ఒకింత బడలిక కలిగిన వెంటనే ఉలికిపడి తేరుకొనెనని వినికిడి
అది ఒడలికికాని సాయికి కాదన్నది సాయియే వాక్రుచ్చెను సాయి దర్శనంకోసం
భక్తులు చంద్రునికోసం చకోరపక్షుల్లా వేచివేచి ఉంటారు, చూచిచూచి
కన్నులు కాయలుకాస్తున్నా కాని వేసారిపోరు ప్రతీసారి ప్రమిదలోని వత్తిలా
సాయి భక్తులకు వెలుగునిస్తూ తనకు తాను సమిధ ఔతున్నా
సమధికోత్సాహంతో వచ్చి భక్తులకు దర్శనం ఈయటమే ఆయనకు ఆనందం
పరమానందం.

**క్రమ సంఖ్య : 548 ధారావాహిక సంఖ్య : 10034**

Hఊగిసలాట ఉన్నది భక్తుల ఉల్లములో స్వామి ఈ దినం దర్శనమిస్తారా లేదా యన్నది
ఊరెళ్లగలరా లేదు ఊళ్లనుండి వచ్చేసేవారు వారిలో ఉత్సాహం నిరుత్సాహం
ఊతముగా ఏతమువేస్తున్నా నీరురానివిధంగా మిళితంగా సమ్మిళితంగా ఓపిక
సన్నగిల్లకుండా
ఊతక్రగానే ఉత్సాహం తత్సారంచేయక, ఉసూరుమనక మౌనంగా వేచియుంటారు
యుగాలైనా భక్తులు.





**క్రమ సంఖ్య : 549 ధారావాహిక సంఖ్య : 10035**

నాకు లగ్నం శుభలగ్నం సాయిసాహిత్య సేవలో నిమగ్నం అయిన క్షణాలే
తక్కిన క్షణాలన్నీ నాకు నిమజ్జన క్షణాలుగా లెక్క
ఒక్క క్షణమైనా నాలో సాయిలేని క్షణం ఉండదు ఉన్నయెడ అది ఊడగొడతాను
ఆ క్షణాలన్నీ సంకలనంగా సంఘటితమై పదాల పేరుపు పల్లవుల పల్లకిగా మారినవేళ
నే బోయనై బాబా బాబాయిని మోయ బాబోయి యనక బాబా భావాల బాంధవ్యంలో
ఆ పద పల్లవులను మస్తకంనుండి పుస్తకంలోనికి తర్జుమాజేసి తరిస్తుంటాను.

క్రమ సంఖ్య : 550 ధారావాహిక సంఖ్య : 10036

అదిగో అల్లంత దూరాన సాయి అని ఎవరో నుడువంగ వడివడిగ కనులు అటు
తిరిగాయి
సాయి అల్లంత దూరం నాకది అల్లంఅంత ఘాటుగా అనిపిస్తుంది రివ్వున దవ్వునకు
రాగానే
బెల్లమంత తీయగా నా మనసు ఆనందిస్తుంది ఇక సాయి నా చెంతకువచ్చి
పలుకరించగానే పులకరించి తరించి తన్మయంగా ఆయనలో మమేకమైపోతుంది
మేను నేను.

**క్రమ సంఖ్య : 551 ధారావాహిక సంఖ్య : 10037**

అవని అంతా అణువులమయం నా అణువణువున అక్షయంగా అక్షరాలమయం
ఆ అక్షరాల నిండుగ సాయి అంతర్గతరూపం నిండియున్నది
ఆ రూపం మిళితమై సమ్మిళితమై సమ్మోహనంగా సాయిసాహిత్యానికి సాకారంగా
శ్రీ సాయిసుధా మాధురికి ఆకారంగా రూపుదిద్దుకొని సాయి చల్లని చూపుతో
పద్దెనిమిది భాగాలుగా, పర్వాలుగా పర్వతమంత ఎత్తుకు ఎదిగిపోయాయి.

**క్రమ సంఖ్య : 552 ధారావాహిక సంఖ్య : 10038**

వాన వరుణదేవుని సృష్టి అయితే వాగ్దానాల వాన రాజకీయదేవుళ్లు సృష్టి
మహిమలు మమతలు సాయి సృష్టి, ప్రేమలు సాయములు సత్యసాయి సృష్టి
ప్రాణులు బ్రహ్మదేవుని సృష్టి, వృక్షాలు పెరగటం కూల్చటం, ఉప్పెనలు వాయుదేవుని
సృష్టి
సత్యసాయి సాయిసుధా మాధురి పద్దెనిమిది భాగాలు, పదివేలపాటలు నా సృష్టి ఇది
నా సాయి సరస్వతుల సమిష్టికి ప్రతిసృష్టి.

క్రమ సంఖ్య : 553 ధారావాహిక సంఖ్య : 10039

గజాననా నానాన్న నేనున్నూ నేడు నీపండగకు దండగ అనుకోక పుట్టపర్తికి కదలివచ్చాను
కదలివచ్చిన నాకు కదిలించి, నాలోని విఘ్నములుబాపి బాబాబాటకు నను మలచి
సాయిసుధా మాధురి అద్వితీయ, నిర్దిష్ట లక్ష్యమైన ఇరువదినాలుగు భాగాలకు
నీవున్నూ, సాయిన్నూ భాగస్వామ్యం స్వీకరించి నను కృతార్థుని జేయవేడుకొంటున్నా.

క్రమ సంఖ్య : 554 ధారావాహిక సంఖ్య : 10040

కొందరు సాయి భక్తుల్లో ముఖ్యులకు ప్రముఖులకు పంచపాళి కేటాయిస్తారు వేచియుండ
నేను అట కూర్చుని స్వామినిగూర్చి వ్రాసుకోవటం జూచిన ఒకరు ఏమిటి వ్రాస్తున్నారని అడిగారు
నేను స్వామినిగూర్చి ఇంతవరకు పద్దెనిమిదిభాగాలు వ్రాశాను పదివేల పైచిలుకు వ్రాశాను అని చెప్పగా
ఇవి సాయి మీకు డిక్టేట్ చేస్తారా అని అడిగారు అందుకు నేను డిక్టేట్‌చేయరు డెడికేట్ చేస్తారని సమాధానమిచ్చాను
అందలి అర్థం వారికి అర్థమైనదో లేదో అసలు దానిని వారు నమ్మేరో లేదో కాని
ఇది నిజం కాని నిజాలు చేదుగా ఉంటాయన్నది నాకు తెలుసు అది వారికి తెలుసో లేదో నాకు తెలీదు.

క్రమ సంఖ్య : 555 ధారావాహిక సంఖ్య : 10041

బెంగుళూరు శ్రీనివాసుద్వారా సాయినిగూర్చిన నా రుచిగల రచనలను స్వామివారి అభిరుచిమేరకు
వారి విశ్రాంతి మందిరంకు నే తరలివచ్చి విచ్చిన నా హృదయంనుండి వచ్చిన
పాటలను వారి మ్రోలవాలి వినిపించ కుతూహల పడుతున్నానని రాయబారమననుగాని
రాయంచలాటి సాయి సమక్షంకు వర్తమానమును ఈ వర్తమాన దినమున బంపియుంటి
అందుకు సాయి స్పందనకోసం వేచిజూస్తున్నా వేసారక ఈ సారికి గాకున్నా మరోసారికైనా
ఆ సారి కలను స్వాంతన ఏర్పడినపుడైనా సాయి విని వీక్షించి నను రక్షిస్తారని ఆశగా ఆశిస్తున్నా.





క్రమ సంఖ్య 556 ధారావాహిక సంఖ్య : 10042

ఎదతో ఎదురుచూపులు ముదముగ మదిచూపులతో హృద్యంగమంగా హృదిచూపులతో
నదీప్రవాహంగా ఆ చూపులు ఆగని అర్ణవపు అలలుగా అలజడులు రేపుతూ రేపు, మాపు, ఆనక అనక
వెనుకచూపులేక వెనుకడుగువేయక ముందుకు సాగిపోవటమే నా సాయిసాహిత్య లక్ష్యంగా
ఆ లక్ష్యం అలక్ష్యంచేయనీయక ఆదుకొంటుంటారు సాయి ప్రదక్షిణంగా పద పర్యవేక్షణతో.

క్రమ సంఖ్య : 557 ధారావాహిక సంఖ్య : 10043

ఎన్నడెన్నడో ఎటనెటను ఎందెందునో ఎందరికో ఎదలలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను
సాయి ప్రత్యక్షమై వారి వారి మనోభీష్టాలను వాంఛితాలను మనసా! వాచా! నెరవేర్చే నేర్పరిగా కూర్పరిగా
కూరిమిగా ఓరిమిగా ఓదార్పుతో మార్పు వారిలో కలిగించి కాగల కార్యాలు గంధర్వులే జేసినటుల
సాయి వారి కార్యాలు కార్యార్థిగా గాక పుణ్యార్థిగా పూర్తిజేసి వారలను తన సమక్షంకు రప్పించుకోవటం సాయి ఆనవాయితి అదే ఆయన నిజాయితి.

క్రమ సంఖ్య : 558 ధారావాహిక సంఖ్య : 10044

ఇది తుది గేయంకాదు నా మదికి మొదటి గేయమే సాయిసాహిత్యపు సుధామాధురిలో
ప్రథమగేయంకు ఎంతటి ప్రాముఖ్యమున్నదో ఈ చరమ పరమ పరమావధిగల పాటకు అంతే గౌరవం
ఇది నాకైనేను నిర్దేశించుకొన్న ధ్యేయం ఆ అధ్యాయం నేటితో ముగిసెనని నోటితో పలుకను
పలకమారిన నా హృదిలోని సాయిపలుకు మరి రావన్నది నే హామి ఈయలేను
ఈ దినమే ద్వితీయ ధ్యేయమైన అద్వితీయ ఆ సాయి సుధలు
మరింత ప్రవహించి ప్రవచించి పరీక్షలో ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణుడను కాగోరుతున్నా!